ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, మార్చి 21, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- IV నంబరు --6

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 30

## TUESDAY, THE 21st MARCH, 2006

12 L.A. VI S. VOL-- IV No. - 6

30 - Phalgun, 1927 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : ఇరవైనాల్గవరోజు )
మంగళవారము, మార్చి **21, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. ప్రభుత్వ బిల్లు

1. 2006, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

5. లఘు చర్చ

శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపై (కొనసాగింపు)

&&&&&&

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The adjournment motion notice given by Dr. G. Vijaya Rama Rao and others regarding inadequate medical facilities to the patients in the Government Hospitals in Telangana Region has been disallowed.

The adjournment motion notice given by Sri Nomula Narasimhaiah and others regarding proper implementation of Mid Day Meals Programme by involving the DWACRA Groups with required budget provision in the light of the directions of the Supreme Court has also been disallowed.

The adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding proper implementation of Mid Day Meals Programme with required budget provision in the light of the directions of the Supreme Court has also been disallowed.

The adjournment motion notice given by Sri G. Kishan Reddy regarding abnormal increase in the price of cement adversely affecting the construction activity in the state has also been disallowed.

The adjournment motion notice given by Sri Komireddi Ramulu regarding establishment of Maize Corn Petroleum Industry at Metpally has also been disallowed.

The adjournment motion notice given by Sri L. Raja Rao regarding the need to control the acquisition of properties in benami names by non-tribals in scheduled areas has also been disallowed.

Today is very busy day like every other day. Now, we go to the question hour.

(INTERRUPTIONS)

అన్ని ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిస్‌ఎలౌ అయినాయి. After the reply, we are getting on to the regular budget, where all these issues can be raised.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): మధ్యాహ్న భోజన పథకానికి మూడు నెలలకు ఒకసారి నిధులు కేటాయిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: ఎడ్యుకేషన్ డిమాండ్స్ ఉన్నాయి. అందులో మిడ్ డే మీల్స్ ప్రోగ్రామ్‌పై మాట్లాడవచ్చు.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): అధికారులు లేరు, మందులు లేవు.

MR. SPEAKER: All these can be taken up in the demands. బడ్జెట్ డిమాండ్స్ ఆల్‌రెడి మూవ్ అయ్యాయి. After the reply, the demands will be taken up for discussion.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు): స్టేట్‌మెంట్ ఇవ్వమనండి సర్. ప్రజలు ఆందోళనలో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్: డిమాండ్స్‌పై మాట్లాడేప్పుడు మీ అభిప్రాయం తెలపండి.

డా. జి. విజయరామారావు: డిమాండ్స్‌లో మాట్లాడటానికి అవకాశం ఉన్నదా?

మిస్టర్ స్పీకర్: అవకాశం ఉన్నది.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఒక్క ఇష్యూపైన కూడా సంపూర్తిగా చర్చ జరగలేదు. జనం ఆందోళనలో ఉన్నారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): ఒక్క డిమాండ్ కూడా ఈనాటివరకు చర్చకు రాలేదు.

MR. SPEAKER: We have the other provisions. You can utilise those options.

శ్రీ నోముల నర్సింహయ్య: యుటిలైజ్ చేసుకోవటానికి ఏ ఆప్షన్స్ ఉన్నాయి? పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది.

MR. SPEAKER: All the options are before you. You have to utilise those options. చర్చించటానికి అవకాశాలు, మార్గాలు మీ ముందు ఉన్నాయి. దయచేసి వాటిని ఉపయోగించుకోండి. Let us get on to the Question Hour.

DR. G. VIJAYA RAMA RAO: Only one issue is continuously overlapping on the daily business. అనేక అంశాలు మరుగునపడిపోతున్నాయి.

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన అంశాలపై మాట్లాడటానికి అవకాశాలు ఉన్నాయి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఇది గవర్నమెంట్‌కే అవమానకరం.

మిస్టర్ స్పీకర్: ఈరోజు క్వశ్చన్ అవర్ తరువాత immediately we will take up the discussion on demands.

శ్రీ నోముల నర్సింహయ్య: మధ్యాహ్న భోజన పథకంగురించి ప్రభుత్వాన్ని స్పందించమనండి.

మిస్టర్ స్పీకర్: మరలా స్పందించటం ఏమిటి? డిమాండ్స్ మూవ్ అయ్యాయని నేను చెప్పాను. ఆ సందర్భంలో మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: డిమాండ్స్ చర్చకు వస్తున్నాయా?

మిస్టర్ స్పీకర్: డిమాండ్స్ చర్చించినట్లయితే వివరంగా సబ్జెక్ట్‌పైన మాట్లాడవచ్చు. ఎడ్యుకేషన్ డిమాండ్స్‌లో మిడ్ డే మీల్స్‌పైన మాట్లాడవచ్చు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: కావాలని ఏ డిమాండ్స్ డిస్కషన్‌కు రాకుండా చేస్తున్నారు. ఇదేమి పద్ధతి?

శ్రీ నోముల నర్సింహయ్య: అన్యాయం అవుతుందని గ్రహించి పేద పిల్లలకోసం సుప్రీంకోర్ట్ డైరెక్షన్ ఇచ్చింది. డ్వాక్రావారిని తీసివేసి వేరేవారికి ఇస్తున్నారు.

డా. జి. విజయరామారావు: గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందటంలేదు.

MR. SPEAKER: Samething applies to you also Vijaya Rama Rao garu. We will straight away go to discussion on demands after completing the reply. Please cooperate.

శ్రీ నోముల నర్సింహయ్య: మేము కోఆపరేట్ చేస్తాము. ప్రజా సమస్యలు వారు చూడాలి. ఏ పద్ధతిలో కూడా ఈ సమస్యలు చర్చకురావటం లేదు.

MR. SPEAKER: You cannot continue like this. సీరియస్‌నెస్ ఉందని అన్నారు. మీరు ఇచ్చిన ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ చదివి విన్పించాను. డిస్‌ఎలౌ చేస్తూ చర్చించటానికి మార్గాలు చూపించాను.

శ్రీ నోముల నర్సింహయ్య: మినిస్టర్‌గారిని ఒక మాట చెప్పమనండి సర్.

శ్రీ చాడా వెంకటరెడ్డి: మూడు నెలలకు ఒకసారి ఇస్తున్నారు, నెలకు ఒకసారి ఇవ్వటంలేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: You meet me in my chambers, we will sort it out.

శ్రీ నోముల నర్సింహయ్య: ఒక్క మాట చెప్పమనండి సర్. పేద మహిళలు, పేద విద్యార్థులు ఉన్నారు. ఇంత కంటే ప్రధానమైన సమస్య లేదు.

మిస్టర్ స్పీకర్: నా సూచనను కూడా మీరు దయచేసి వినండి. I gave you all the options. ఈ పద్ధతిలో హౌస్ ముందుకు తీసుకురావాలనే ఒక మాట చెప్పారు. దానికోసమే you meet me in my chambers, I will sort it out. సమస్య పరిష్కారం కావాలనే మీరు అంటున్నారు. సభముందు చర్చకు రావాలని అంటున్నారు. Today, itself we will find a way out.

శ్రీ నోముల నర్సింహయ్య: స్టేట్‌మెంట్ ఇప్పించండి. మంత్రిగారిని తమరివద్దకు పిలవండి. మీ ఛేంబర్‌కు మంత్రిగారిని పిలవండి.

మిస్టర్ స్పీకర్: అదే, we will sit and sort it out.

శ్రీ నోముల నర్సింహయ్య: మీ ఛేంబర్‌కు మంత్రిగారిని పిలవండి. గవర్నమెంట్‌తో మీటింగ్ పెట్టించండి. అన్యాయం జరుగుతోంది సర్.

MR. SPEAKER: We will sit and sort it out అంటే అదే కదా? పరిష్కారం కోసమే ఇదంతా చేస్తున్నాము. Now Question No. 5230 (91). Minister for Rural Development & Urban Land Ceiling.

(INTERRUPTIONS)

ఉ. 8.40

అవునండీ....... పరిష్కారం కొరకే కదా ఇప్పుడు ఈ చర్యలు తీసుకోవడం? మీ సమయం వృథా చేయడం కోసం కాదు కదా? Now, we will get on with the business of the House and today itself we will find a way out. చెప్పాను కదా? దయచేసి కూర్చోండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టం క్రింద ఖాళీగా ఉన్న భూముల కేటాయింపు

ప్రశ్న నెం.91(5230)

Sri P. Keshav (Uravakonda), Yanamala Ramakrishnudu(Tuni), K. Kala Venkata Rao (Unukuru )& Ch. Rajeswara Rao (Siricilla) - Will the Minister for Rural Development, BCW & ULC be pleased to state:

a) Whether it is a fact that the Government has issued a G.O.No.456 exemptiing allotment of vacant lands under Urban Land Ceiling Act;
b) Whether it is also a fact that the Government has laid some stipulations for the exemptions in the G.O., if so, the details thereof; and
c) Whether it is also a fact that vacant lands are being allotted against those stipulations?

**MINISTER FOR RURAL DEVELOPMENT, BCW & ULC (SRI D. SRINIVAS):**

a) Yes, sir.
b) The surplus land will be regularized in the name of the land owners or his successors under the following stipulations:

   i) The surplus land is vested with the Government
   ii) The surplus land not allotted to any Government Department or not required to be retained with the Government.
   iii) The land must be free from litigation and is in possession of the land owners / declarants.
   iv) Compensation amount to be paid by owners / declarants as per prescribed rates.
   v) The unexempted land should be delivered to the Government unconditionally.

c) No, sir.

శ్రీ పి.కేశవ్: స్పీకర్ సార్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. కాబట్టి దీనికి కొంత బ్యాక్‌గ్రౌండ్ కూడా ఇవ్వాల్సిన అవసరముంది. భూమి పరిమితమైనది కాబట్టి కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకరించకుండా వుండాలనే ఉద్దేశంతో ఆ రోజున కేంద్ర ప్రభుత్వాలన్నీ భూమికి సంబంధించి ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకొచ్చారు. తద్వారా రాజ్యాంగంలో ఈ క్విటబుల్ డిస్ట్రిబ్యూషన్ జరగాలనే స్ఫూర్తిని ఏదైతే పొందుపరిచారో ఆ స్ఫూర్తితో ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. కేంద్రం చేసిన చట్టాన్ని ఆంధ్ర రాష్ట్రం కూడా యూజ్ చేస్తూ వస్తోంది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ అర్బన్‌ల్యాండ్ సీలింగ్ యాక్ట్ క్రింద ఆ సిటీని బట్టి లేదా ఆ నగరాన్ని బట్టికొన్ని లిమిట్స్‌ను విధించడం జరిగింది ఎందుకంటే ఈ లిమిట్ అనేది ఎక్కువ వున్న భూమి ప్రభుత్వానికి చెందాలని, ఆ విధంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని, పెరుగుతున్న అవసరాలను బట్టి లేకపోతే ప్రభుత్వాల మీద వచ్చే రకరకాల రిక్వెస్ట్‌లను బట్టి ప్రభుత్వాలు కొన్ని ఎగ్జెంప్షన్స్ ఇవ్వడానికి గాను.....

మిస్టర్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవరండీ....... రిపిటీషన్స్ లేకుండా ప్రశ్నలడగండి........

శ్రీ పి.కేశవ్: సార్, బ్యాక్‌గ్రౌండ్ ఎందుకు చెబుతున్నానంటే క్లారిటీ వుండాలని.... అంతే తప్ప రిపిటీషన్ చేయాలని లేదు సార్..... ప్రభుత్వాలకు వచ్చిన రెప్రజెంటేషన్స్‌ను బట్టి లేకపోతే పెరుగుతున్న ప్రజా అవసరాలను బట్టి లేకపోతే కోర్టు లిటిగేషన్స్ విషయంలోనూ అన్‌డ్యూలీగా గవర్నమెంట్స్ కొన్ని స్టాండ్స్ తీసుకున్నాయి. ఆ రోజున వున్న ముఖ్యమంత్రి అంజయ్య గారు కావచ్చు, చెన్నారెడ్డి గారు కావచ్చు ఒక నిర్దిష్టమైన పాలసీ పెట్టి జనరల్ ఎగ్జెంప్షన్స్ ఇచ్చారు. ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రి

ఎన్ టి రామారావు గారు కూడా ఇదేరకమైన ఇబ్బందులు ప్రజలకు కలిగినప్పుడు ఒకప్రత్యేక పాలసీని ఎస్టాబ్లిష్ చేశారు. వెయ్యి గజాలు ఏదైతే ఎగ్జెంప్షన్ అన్నారో ఆ రోజు ఎన్ టి రామారావు గారు సొసైటీలు ఏవైతే నిరుపేదలకు భూములు ఇస్తున్నాయో అటువంటి వాటికి ఎగ్జెంప్షన్ ఇవ్వవచ్చని ఇచ్చారు. తరువాత చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత దాని మీద చాలా స్పష్టమైన జి ఒలు ఇష్యూ చేయడం జరిగింది. 455, 456 అని చెప్పి. అయితే నగరాలలో చాలా మందికి ఈ చట్టం గురించి తెలియదు. అందువల్ల ప్రభుత్వానికి చెందిన సీలింగ్ భూమిని చాలా మంది నిరుపేదలు కొన్నారు. అందువల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. ఆ భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకుంటే కష్టమౌతుంది కాబట్టి అలాంటి భూముల్లో చిన్న చిన్న ఇళ్లు కట్టుకున్న నిరుపేదలకు చెందిన స్థలాల రెగ్యులరైజేషన్ కోసంథర్డ్ పార్టీ క్రింద భూమి యజమానులు కాకుండా వున్న వాళ్ల కోసం జి ఒ 455 ఇచ్చారు. 456 జి ఒ మాత్రం ప్రభుత్వానికి రావలసిన భూమికి సంబంధించి జారీ చేయడం జరిగింది. సరే, చాలా కోర్టు లిటిగేషన్స్ వున్నాయి కాబట్టి వాటిని తగ్గించడం కోసం హైదరాబాదు సిటీకి సంబంధించినంతవరకు థౌజండ్ స్క్వేర్‌మీటర్స్‌కు మంచి వుంచడానికి అవకాశం లేదు. 456 జి ఒ లో ప్రభుత్వం క్లియర్‌గా ఒక ఎగ్జెంప్షన్ ఇచ్చింది. ఏమని 300 శాతాన్ని ఎక్సెస్‌గా వారు పెట్టుకొని మిగిలినది ప్రభుత్వానికి స్వాధీనం చెయ్యాలని. దానిలో మంత్రి గారు ఒకటి చాలా స్పష్టంగా చెప్పారు. ఏయే కండిషన్స్ సార్ అంటే ఐదు కండిషన్స్ అని చెప్పారు. " (I) The land must be vested with the Government. (ii) The land must be free from litigation and is in possession of the land owners / declarants. (iii) The unexempted land should be delivered to the Government unconditionally. "

సార్, ఇక్కడ నాలుగువేల గజాలు మించి వున్న భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని ఈ జి ఒ లో వున్న కండిషన్. సార్, ప్రభుత్వం ఈ రోజు దానికి విరుద్ధంగా ఎగ్జెంప్షన్స్ ఇస్తున్నది. సార్, మేము అడుగుతున్నాము...... ప్రభుత్వానికి ఎగ్జెంప్షన్స్ ఇచ్చే అధికారం ఎక్కడ నుంచి వచ్చిందనేది మనం ఒకసారి చూస్తే........ యాక్టులో ఒక ప్రొవిజన్ వుంది. సెక్షన్ 20 (1A) అనే క్లాజ్ వుంది. రెమిడియల్ నేచర్‌తో ఇచ్చిన క్లాజ్‌సార్ అది..... దాని ప్రకారం ఎట్టి పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వవచ్చనేది చెప్పారు. ప్రజా ప్రయోజనాలు కలిగివున్నప్పుడు మాత్రమే , లేకపోతే అన్‌డ్యూ హార్డ్‌షిప్ వున్న వ్యక్తికి అదే భూమి అయిపోయిందో ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ఇబ్బందులు పడవచ్చు కాబట్టి ఇవ్వాలని వుంది. ఇచ్చేటప్పుడు కూడా స్పష్టంగా ఆ యొక్క కారణాలు నమోదు చేసి ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. కాని ఈ రోజున ప్రభుత్వం ఇస్తున్న ఎగ్జెంప్షన్స్ చూసినట్లయితే వాటినన్నింటిని తుంగలో తొక్కింది. నాలుగువేల గజాలకు పైబడిన భూములకు మినహాయింపులు ఇవ్వడం చేసింది. కోర్టు వివాదాల్లో వున్న భూమికి మినహాయింపులు ఇవ్వడం జరిగింది. నాలుగువేల గజాలకు పైబడి ప్రభుత్వానికి రావలసిన భూమికి సంబంధించి ఒకే కుటుంబానికి 70 వేల గజాలు, లక్షా రెండు వేల స్క్వేర్ మీటర్లకు ప్రభుత్వం ఎగ్జెంప్షన్ ఇవ్వడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏ పరిస్థితుల్లో, ఏ ఉద్దేశంతో ఆ యాక్ట్ తెచ్చారో, ఆ స్ఫూర్తిని ఈ ప్రభుత్వం తుంగలో తొక్కేవిధంగా ఎగ్జెంప్షన్స్ ఇస్తూ పోయింది సార్..... ఈ రోజు ప్రభుత్వానికి చెందవలసిన భూమికి సంబంధించి ఎగ్జెంప్షన్స్ ఇచ్చిన దానికి సంబంధించి నేను రెండు కేసులు చెబుతాను. ఒక కేసులో తీసుకుంటే..... మొన్ననే మనందరం చూశాము..... రు. 350 కోట్లకు దాదాపు మూడు ఎకరాలు అమ్మారు. దానికన్న ముందున్న ది దానికన్నా ప్రైం ల్యాండ్ సార్...... మన ముఖ్యమంత్రి గారు గతంలో వున్న ఇంటి ఎదురుగా వున్న భూమి సార్......

(అంతరాయం )

వారికున్న ఆవేదన ఏమిటంటే చాలా పెద్ద స్కామ్ ఇది కాబట్టి ఆయన కూడా దీనిపై మాట్లాడాలనుకుంటున్నారు. సార్ రు. 350 కోట్లకు ఆ భూమిని అమ్మారు. కోర్టు వివాదాల్లో వున్న భూమిని, ఒరిజినల్ ఓనర్ ఎవరనేది తెలియలేదు కాబట్టి ఆ భూమి ప్రభుత్వ భూమి అని జిల్లా కలెక్టర్ లేఖ రాశారు. నయినా కూడా ఆ భూమిని ఈ ప్రభుత్వం ప్రైవేట్ యజమానులకు కట్టబెట్టింది. సార్, ఇంకొకటి..... దాని ప్రక్కనే వున్న ఆరు ఎకరాల భూమి సార్..... అంటే రు. 700 కోట్ల రూపాయల ఖరీదు చేస్తుంది. ఒకటి రు. 300 కోట్లది..... ఇది రు.700 కోట్లు.... అంటే రెండూ కలిపి సమారు వెయ్యి కోట్ల రూపాయలు ప్రభుత్వానికి రావలసిన సొమ్మును ఈ రోజు అప్పనంగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారు. అట్లాంటి జి ఒ లు చూస్తే....

మిస్టర్ స్పీకర్ః మీరు స్ట్రెయిట్‌గా క్వశ్చన్ అడగండి. దానికి మినిస్టర్ గారు సమాధానం ఇస్తారు. ఆ తరువాత ఫర్దర్ ఇన్‌ఫర్మేషన్ కావాలంటే అడగండి. ఇది షార్ట్ డిస్కషన్ కాదు. ఇది క్వశ్చన్ అవర్. You straight away put the questions.

శ్రీ పి. కేశవ్ః సార్, తమరు చెప్పినట్లు క్వశ్చన్స్ అడుగుతాను. సమాధానం వచ్చిన తరువాత మళ్లీ అడుగుతాను. ఎన్ని ఎకరాల/స్క్వేర్ మీటర్ల భూమిని ఇప్పటి వరకు ఈ చట్టం నుండి మినహాయింపు ఇవ్వడం జరిగింది? వాటి విలువ ఎంత? ఆ వివరాలను సభ ముందు పెట్టగలరా? ప్రభుత్వం ఈ కాంపెన్జేషన్ అమౌంట్‌ను పెంచుతూ ప్రభుత్వం సంవత్సరం క్రింద జి ఒ ఇచ్చిన మాట వాస్తవమేనా? దానిని అమలు చేయకుండా వున్న విషయం కూడా వాస్తవమేనా? ప్రభుత్వ భూములను, కోర్టు వివాదాలలో వున్న భూములను ఎన్నింటిని మినహాయింపు ఇవ్వడం జరిగింది? అయితే వాటి వివరాలు ఏమిటి?

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, నేను చేయవలసిన పని కేశవ్ గారు చేశారు. I am thankful to him to some extent. వివరంగా యాక్ట్ గురించి చాలా క్లియర్‌గా చెప్పారు. యాక్ట్ యొక్క పరిధిని, దానిలో వున్న రూల్స్ అండ్ రెగులేషన్స్ అన్నీ కూడా కేశవ్ గారు చెప్పారు. బాగానే వుంది. మా ప్రభుత్వం యాక్ట్‌ను అధిగమించి ఎక్కడా, ఏ పని కూడా చేయలేదు అధ్యక్షా. ఎక్కడా ఆ రకమైన ఎగ్జెంప్షన్స్ ఇచ్చి వుంటే యాక్ట్ కాని లేదా వారు ఎస్టాబ్లిష్ చేసిన ప్రిసిడెంట్స్ కాని వారు తీసుకున్న నిర్ణయాలు కాని వాస్తవంగా చెప్పాలంటే ఈరోజున అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కు సంబంధించి absolutely తెలుగుదేశం గవర్నమెంటు ఏ నిర్ణయాలతో అయితే ముందుకు పోతూ వుందో మేము టోటల్‌గా దానిపైనే డిపెండ్ అయిపోతున్నాము.
ఉ.8.50

మేము తెచ్చిన ఛేంజ్ ఏమంటే ......

(అంతరాయం )

నూరు శాతం కాంపెన్జేషన్ పెంచడం జరిగింది. మొన్న ఫిబ్రవరి 15 నుంచి ఈ వంద శాతం కాంపెన్జేషన్‌ను అమల్లోకి తీసుకరావడం జరిగింది. అది మినహా absolutely వారు ఫ్రేమ్ చేసిన గైడ్‌లైన్స్, వారు చేసిన రూల్స్ ప్రకారమే జరుపుతున్నాం . మేము ఏదైనా undue గా రూల్స్‌కు విరుద్ధంగా చేశామని స్పెసిఫిక్‌గా కేసు వ్రాసి పంపిస్తే నేను దానికి జవాబు పంపిస్తాను.

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నలు స్పెసిఫిక్‌గా వున్నాయి. ఎన్ని స్క్వేర్ మీటర్ల భూమిని ఈ చట్టం నుంచి హైదరాబాదు నగరంలో ఇచ్చారు? ఆ జీ.ఓ. ల వివరాలు తెలుపగలరా? రెండు – ధరలు పెంచుతూ, కాంపెన్జేషన్ ఎమౌంటు పెంచుతూ ప్రభుత్వం జీ.ఓ. ఇస్తే దాన్ని నిలుపుదల చేసి ఫిబ్రవరి 15 నుంచి అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా? ప్రభుత్వ భూములను, కోర్టు వివాదాలలో వున్న భూములకు మినహాయింపు ఇవ్వడం జరిగిందా? అని ఈ మూడు ప్రశ్నలను అడిగాను. అధ్యక్షా, వీటికి మంత్రిగారు సమాధానం ఇచ్చారని మీరు సంతృప్తి చెందితే ఇక నేనేమీ అడగను.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, బేసిక్‌గా టోటల్‌గా ఎంత ఇచ్చారని అడుగుతున్నారు. వివరాలు తెప్పించుకుని వారికి పంపిస్తాను.

(ఈసందర్భంగా వివరాలు వెంటనే చెప్పాలని టిడిపి సభ్యులు డిమాండ్ చేశారు. )

క్వశ్చన్‌లో ఆ ప్రస్తావన లేదు. అయినా ఫిగర్స్ ఇప్పుడే వచ్చాయి కాబట్టి చెబుతున్నాను. టోటల్‌గా 652 హెక్టార్లను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఇంతవరకు కలెక్ట్ చేసిన ఎమౌంటు రూ. 180 కోట్లు . రిసీవ్ చేసుకుని మా దగ్గర పెండింగులో వున్న అప్లికేషన్స్ 10572 వున్నాయి. దీన్ని పొడిగిస్తూ పోయాం, ఎందుకంటే అది వారికి తెలుసు, మాకు తెలుసు . Because of various requests from poor people, అలాగే అనవసరమైన ఇబ్బందులకు గురైన వారి నుంచి వస్తే, మూడు మాసాలు, ఆరు

మాసాలు పొడిగిస్తూ వచ్చాం . కాంపెన్జేషన్ నూరు శాతం పెంచడం జరిగింది, similar requests were there . అయితే ఫైనల్‌గా ఏదో ఒక స్టేజీలో దీన్ని ఇంప్లిమెంటు చేయాలనే ఉద్దేశ్యంతో ఫిబ్రవరి 15 నుంచి పెంచిన నూరు శాతం కాంపెన్జేషన్‌ను ఇంప్లిమెంటు చేయడం మొదలు పెట్టాం . మేము రెగ్యులరైజ్ చేసిన భూములలో కోర్టు వివాదాలలో వున్న ఏ భూములను కూడా రెగ్యులరైజ్ చేయలేదు. కోర్టుల నుంచి క్లియరెన్స్ వున్న భూములను మాత్రమే రెగ్యులరైజ్ చేశాం .

శ్రీ పి. కేశవ్ ః స్పీకర్ సార్, మంత్రిగారు చెప్పారు . 652 హెక్టార్లంటే బహుశా హైదరాబాదు మొత్తం అమ్మేసినట్లే . మంత్రిగారు ఒకటి చెప్పారు, తెలుగుదేశం ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రిగారు ఏవైతే గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేశారో అదే ఇంప్లిమెంటు చేస్తున్నామన్నారు . నిజంగా వాటిని ఇంప్లిమెంట్ చేస్తుంటే మేము అభినందించి వుండే వాళ్లం . ఆ జీ.ఓ. లో ఏముంది సార్? ఈ మాటను మళ్లీ అడుగుతున్నాను సార్, మంత్రిగారు కట్టుబడి వుంటారా, వెనక్కిపోతారా, అన్నది ఈ సభలో చెప్పాలి. ఆరోజు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు గారు జారీ చేసిన జీ.ఓ. ఏమి చెబుతోందంటే, నిరుపేదలు ఎవరైనా ప్రభుత్వ భూముల్లో తెలిసో తెలియకో ఇళ్లు కట్టుకుని వుంటే రెగ్యులరైజ్ చేయమని చెబుతోంది. అది కూడా మూడు వేల స్క్వేర్ మీటర్లు మించడానికి వీలు లేదని ఆ జీ.ఓ. స్పష్టంగా చెప్పడం జరిగింది. కాని ఈరోజు ప్రభుత్వం దానికి మించి ఇచ్చిన దాఖలాలు నేను చెబుతాను. కోర్టు వివాదాలలో వున్న భూములను ఇచ్చేశారు. అదే విధంగా ఫ్యామిలీకి ఒకటే ఇవ్వాలని చెబితే, ఒకే ఫ్యామిలీని డివైడ్ చేసి 3000, 3000, 8000, 8000 స్క్వేర్ మీటర్స్ ఇచ్చారు. ఎగ్జాంపుల్స్ మంత్రిగారు అడిగారు కాబట్టి నేను చెబుతున్నాను. జీ.ఓ. నెం 1744 లో 6001, 6001, 6001స్క్వేర్ మీటర్స్ చొప్పున ఐదుమంది వ్యక్తులకు ఇచ్చారు, ఇది ఒక ఉదాహరణ . 1755 జీ.ఓ లో 1483, 1483, 1483 స్క్వేర్ మీటర్స్ చొప్పున ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు వ్యక్తులకు ఇచ్చారు. అలాగే జీ.ఓ. 1551 లో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు ఇచ్చారు. లంగర్ హౌస్‌లో సర్వే నెంబర్ 198 లో జీ.ఓ. 1854 ద్వారా 3161 స్క్వేర్ మీటర్స్ ఇచ్చారు. అధ్యక్షా, ఫ్యామిలీ అన్న దానికి యాక్ట్‌లో నిర్వచనం చాలా క్లియర్‌గా వుంది. According to Section 2(f) of the Act Family explanation: A person means individual wife or husband as the case may be or such individual and their unmarried children. కుటుంబంలో తల్లిదండ్రులు, పెళ్లికాని పిల్లలుంటే వారికి ఒక యూనిట్ ఇవ్వాలని వుంది. కాని ప్రభుత్వం యధా రాజ్యంగా, వారికి నచ్చిన వారికి, వాళ్లు మెచ్చిన వారికి , వాళ్లకు ఇచ్చిన వారికి ఇచ్చారు.

MR. SPEAKER : Keshav garu, do you want discussion on this issue ? This is Question Hour.

శ్రీ పి. కేశవ్ ః క్వశ్చన్ అవర్‌లో వాస్తవాలు సభాదృష్టికి తీసుకరాకూడదని ఎక్కడైనా వుందా సార్?

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చన్ అవర్ ఎలా నిర్వహించాలో మీకు తెలియదా? క్వశ్చన్ అవర్ ఎలా నిర్వహించాలో should I quote the Rules for you? Should I enlighten you on the Rules?

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, కోర్టు వివాదాలున్న భూముల విషయం కూడా చెప్పమన్నారు కాబట్టి చెబుతున్నాను. ఒక ఉదాహరణ చెబుతున్నాను, 12.12.2005 న జీ.ఓ. 2136 ను జారీ చేసి 12261 స్క్వేర్ మీటర్స్‌కు ప్రభుత్వం ఎగ్జంప్షన్ ఇచ్చింది. ఇది in no other place than Jubilee Hills. రూ. 1.45 లక్షలు ఎక్కడైతే రేటు పలికిందో అక్కడ వుంది ఈ భూమి . ఈ భూమి విలువ రూ. 350 కోట్లు . ఈ భూమి వివాదంలో ఉందంటూ హైదరాబాదు జిల్లా కలెక్టర్‌గారు స్పెషల్ చీఫ్ సెక్రటరీగారికి ఒక లేఖ వ్రాశారు. The Special Chief Secretary to the Government, Revenue Department has issued orders entrusting the LG Case ie., Land Grabbing Case bearing No. 140/89 and batch to the Learned Advocate General of Andhra Pradesh, Hyderabad for defending the case in the Special Court ......

MR. SPEAKER: Yes. You have brought it to the notice of the House.

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, మంత్రిగారు అడిగారు కాబట్టి మేము చెబుతున్నాం . చేతులెత్తి మొక్కుతున్నాం, చెప్పడానికి అవకాశం ఇవ్వండి. 4.12.2005 నాడు హైదరాబాదు జిల్లా కలెక్టర్ గారు స్పెషల్ చీఫ్ సెక్రటరీగారికి లెటర్ వ్రాస్తూ, ఇది ప్రభుత్వ భూమి, వివాదాంలో వుంది, దీని కోసం కోర్టులో పోరాటం చేయండని అడిగితే, ప్రభుత్వం అదే నెల 13 వ తారీఖున ఏమి చేసిందంటే, ఈ భూమిని కొంత మంది ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ ఆర్డర్స్ ఇచ్చారు ఉన్నటువంటి రూల్స్‌కు, గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా . ఎటువంటి లిటిగేషన్స్ వుండకూడదంటే, అన్ని లిటిగేషన్స్ వున్న భూములను, ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతోంది ప్రభుత్వం . తెలుగుదేశం ప్రభుత్వం ఏమి చేసిందో అదే మేము చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. మరి ఇప్పుడు దీనికి సమాధానం ఇవ్వమనండి.

శ్రీ డి . శ్రీనివాస్ ః అధ్యక్షా, మళ్లీ ఒకసారి అదే చెబుతున్నాను. వారు చేసిందే మేము చేశాం . వారు ఫ్రేము చేసిన గైడ్ లైన్స్‌నే మేము ఫాలో చేశాం . Absolutely దీంట్లో ఏమాత్రం తేడా లేదు. 3000, 3000 అని ఏదైతే ఇచ్చామన్నారో కేశవ్‌గారు దానికి సమాధానం చెబుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు గారు as a Chief Minister, 10వేల స్క్వేర్ మీటర్స్ వరకు ఇవ్వవచ్చని వారు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు జారీ చేసే దానికంటె ముందు ఒకటి, రెండు ఇష్యూస్‌లో ఆ రకంగా వచ్చిన దృష్ట్యా, గవర్నమెంటు నుంచి ప్రపోజల్స్ వచ్చిన తర్వాత ఈ రకంగా పది వేల స్క్వేర్ మీటర్స్ వరకు ఇవ్వవచ్చని వారు ఆదేశాలు జారీ చేశారు. As far as I know, ఏదైతే లిటిగేషన్‌లో వున్న ల్యాండ్ అని అంటున్నారో ఈ మధ్య కాలంలో పేపర్లో వచ్చింది గనుక , I do not have straight away information , but still for information of the House, మైసూరారెడ్డిగారికి సంబంధించిన ల్యాండ్ అని నేను అనుకుంటున్నాను, అదేనో కాదో నాకు తెలియదు గాని ........

(ఈ దశలో టిడిపి సభ్యులు – రాజశేఖర్ రెడ్డిగారి ఇంటి ఎదురుగా వున్నది – అని అన్నారు. )

రాజశేఖర్ రెడ్డిగారి ఇంటి ఎదురుగా వుండదు అది, ఇంకా ఇవతలికే వుంటుంది.
ఉ.9.00

ల్యాండ్ గ్రాబింగ్ కేసులో కన్‌సర్న్డ్ పార్టీస్ హైకోర్టుకు వెళ్లాయి. None other than the Supreme Court has given a direction. ఈ ల్యాండ్ మదన్‌లాల్‌కు సంబంధించిన ల్యాండ్ ప్రయివేటు ల్యాండ్ అని చాలా క్లియర్‌కట్‌గా సుప్రీంకోర్టుడైరెక్షన్ ఇచ్చిన తరువాత రెగ్యులరైజేషన్ చేశాము. గవర్నమెంట్ ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఖచ్చితంగా చేయలేదు.

శ్రీ వై. రామకృష్ణుడుః అర్బన్ ల్యాండ్ సీలింగ్ క్రింద జి.ఒ. 456ను ఫాలో కాకుండా ఇండివిడ్యువల్‌గా వారికి నచ్చిన వారికి జి.ఒ.లు ఇచ్చి వందల ఎకరాలు ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టిన సందర్భాలున్నాయి. ఆ ఇన్ఫర్మేషన్ ఇక్కడ పెట్టవలసిన అవసరం ఉంది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ సదుద్దేశం ఏమిటంటే గవర్నమెంట్ ల్యాండ్ పబ్లిక్ ఉపయోగార్థమని స్పిరిట్ ఆఫ్ ది యాక్ట్ ఉంది. ఇన్ని వందల ఎకరాలు ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడం వల్ల అవి పేద వారికి ఏమి ఉపయోగపడతాయి? పబ్లిక్‌కు సంబంధించి ఏమైనా ఉపయోగం ఉందా? జి.ఒ.456ను వాయిలేట్ చేశారు. ఇది6 వేల కోట్ల రూపాయల స్కామ్. యదార్థం కాదా? ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కాని భారతదేశ చరిత్రలో కాని రు.6వేల కోట్ల స్కామ్ జరగలేదు. ప్రభుత్వం స్థలాలన్నీ అమ్ముకుంటున్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్‌ను, జి.ఒ. 456 యొక్క స్పిరిట్‌ను ప్రక్కకు పెట్టి ఇష్టం వచ్చిన వారికి ఇష్టం వచ్చినట్టుగా ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని జిఒలు ఇచ్చారు? ఎంతమందికి ఎలకేట్ చేశారు? వాటి వల్ల పబ్లిక్‌కు ఉన్న ఉపయోగమేమిటి? శాసనసభలో వివరాలు పెట్టాలి. సిటింగ్ జడ్జి చేత జ్యుడిషియల్ ఎంక్వైరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకర్ రావు (వర్ధన్నపేట): అధ్యక్షా, ............

శ్రీ డి. శ్రీనివాస్: అర్బన్ ల్యాండ్ సీలింగ్ అంటే వారికి ఎంత అర్థమైందో మాకు కూడా అంతే అర్థమైంది.

(అంతరాయం)

దయాకర్ నీకు అర్థం కాదు, ఊరుకో. ఆ స్పిరిట్‌ను అప్రిషియేట్ చేస్తున్నాము. కాని our spirits are higher than that. ఇంతకాలం అవకాశాలు ఇస్తూ ఇబ్బందులున్న వారిని రెగ్యులరైజ్ చేస్తున్నాము. జాప్యం చేస్తూ, నెగ్లెక్ట్ చేస్తూ ప్రాపగాండా ఏమి చేస్తున్నారు? రిపీల్ చేస్తే మా ల్యాండ్స్ మాకు ఉండిపోతాయని అంటున్నారు. రాంగ్ మెసేజ్ సర్క్యులేట్ అవుతుంది కాబట్టి శాంక్టిటీ ఆఫ్ ల్యాండ్ సీలింగ్ ప్రభుత్వపరం కావాలి. దానిలో ఎవరైనా కొనుగోలు చేసే వారు అనుకోకుండా కన్‌స్ట్రక్షన్ చేసి పర్మిషన్స్ తీసుకొని చేసిన తరువాత ఎవరికీ ఇబ్బంది కలుగకుండా ఉండాలని జెన్యుయిన్ పీపుల్‌కు ఇబ్బంది కలుగకుండా ఉండాలని జి.ఒ.456 వారే తెచ్చారు. దానిలో మూడు వేలు, పది వేల రూపాయలనే సాంప్రదాయం వారే పెట్టారు. అవి ఇంకా ఎక్కువ కాలం సాగించడం బాగలేదు. ఎవరు రెగ్యులరైజ్ చేయదలచుకున్నారో వారికి సమయం చాలా ఇచ్చాము. కాబట్టి వంద శాతం కంపెన్సేషన్ పెంచి స్టాప్ చేశాము. ఎక్కడా స్కామ్స్ లేవు. మాకు ఎటువంటి భయం లేదు. ఏ జిఒలైనా చూపించడానికి మాకు ఎటువంటి భయం లేదు. రూల్సు ప్రకారం చేస్తున్నాము. మేము 1వెయ్యి 60 హెక్టార్లు పబ్లిక్ పర్పసెస్ కొరకు ఇవ్వడం జరిగింది. 14 వేల అప్లికేషన్స్ రెగ్యులరైజేషన్సు చెందిన 500 స్క్వేర్ మీటర్సు ఇవ్వడం జరిగింది. దేర్ ఆర్ టు ఇష్యూస్. పేదవారు దిక్కులేని వారిని మోసం చేస్తే కొనుక్కొని ఇళ్లు కట్టుకున్న వారికి, పెద్ద ఇన్‌స్టిట్యూషన్సు వచ్చి ప్రభుత్వ పరంగా డెవలప్‌మెంట్, ఎంప్లాయ్‌మెంట్‌లో అవకాశాలు ఇచ్చే వాటికి అటువంటి సంస్థలకు ఇవ్వాలని మొదటి నుండి ఉంది. అలాగే ఇచ్చాము. స్పెసిఫిక్‌గా జిఒలు అడిగితే ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వై.రామకృష్ణుడు

శ్రీ పి. కేశవ్: మంత్రిగారు మిస్‌లీడింగ్ ఆన్సర్ ఇచ్చారు.

MR. SPEAKER: Any one of you.

శ్రీ పి. కేశవ్: మీరు కూడా కొంత ఫ్లెక్జిబుల్‌గా ఉండాలి. మంత్రులు సభను తప్పుదోవ పట్టిస్తే మాకు మరల అవకాశం ఇవ్వాలి. మీరు ఎప్పుడూ ఒకే మూడ్‌లో ప్లజంట్‌గా ఉండాలని కోరుకుంటున్నాము. మా వైపు చూస్తే బాగుంటుంది. హైకోర్టు , సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని అన్నారు. జిల్లా కలెక్టరుగారు ప్రభుత్వానికి తే.31.12.2005న ఇది ప్రభుత్వం భూమి అని హైకోర్టులో పెండింగు ఉంది. తే.13.12.2005న వివాదంలో ఉండగానే ప్రభుత్వం ఎగ్జమ్షన్ ఇచ్చింది. ఇప్పుడు సుప్రీంకోర్టు ఏమైనా క్లారిటీ ఇచ్చిందా? సభ ముందు పెట్టమనండి. ఇది ఖచ్చితంగా ప్రభుత్వ భూమి అని పోరాడుతూనే ఆ రోజుకు అది ప్రభుత్వ భూమిగా పేర్కొన్నా, ప్రభుత్వం మరొక వైపు ఎగ్జమ్షన్ ఎలా ఇచ్చింది? గతంలో పది వేల స్క్వేర్ మీటర్సు ఎగ్జమ్షన్ ఇచ్చారని చెబుతున్నారు. దానిని కోర్టు డైరెక్షన్ ప్రకారం ఇచ్చారేమో అది కూడా సభ ముందు పెట్టమనండి. వి హావ్ నో అబ్జక్షన్. ఎట్టి పరిస్థితులలో నాలుగు వేలకు మించి ఇవ్వడానికి లేదు. జి.ఒ. 2065లో 1లక్షా70 వేల స్క్వేర్ మీటర్సు వీటికి లెక్కలు కట్టాలంటే నా ఊహకు కూడా అందడం లేదు. జి.ఒ. 2136లో 13 వేల స్క్వేర్ మీటర్సు, జి.ఒ.1816లో 2లక్షల 71 వేల స్క్వేర్ మీటర్సు, జి.ఒ. 2042లో 2లక్షల 72 వేల స్క్వేర్ మీటర్సు స్కీమ్ కాస్ట్ లక్షా 40 వేలు, భూములలో లక్షలలక్షలు ఎగ్జమ్షన్ ఇవ్వమని ఏ చట్టంలో ఉంది. ప్రభుత్వానికి ఇబ్బంది ఉంటే మాకు ఇబ్బంది లేదు. Section 20 makes it very clear that

the exemption may be granted in two situations. రఘువీరా రెడ్డిగారు వ్యవసాయం తప్ప ప్రతిదీ మాట్లాడుతారు. Exemptions may be granted in two situations. Firstly where there is a public interest to which the land is being put or is proposed to put. ఏ పబ్లిక్ ఇంట్రస్టో చెప్పమనండి. Secondly where the power of exemption is not a right conferred on the State Government, but at the same time it is coupled with duty to exercise such power in a reasonable and fair manner failing which it attracts judicial review.
2లక్షల 74 వేల స్క్వేర్ మీటర్సు ఇవ్వడంలో ఒక్కొక్క జి.ఒ. వెనుక ఏమి ప్రయోజనం ఉందో, ఏమి మతలబు ఉందో తెలియాలి.
ఉ. 9.10

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా ....

(Interruptions from Sri Nomula Narasimhaiah)

MR. SPEAKER: What is this? Everybody is trying to pressurise the chair. No, this is not done. As per the rule, you are not entitled. Inspite of that I have been giving you opportunity. వారు క్వశ్చన్ అడిగారు, మినిస్టర్ గారు సమాధానం చెబుతున్నారు. సప్లిమెంటరీస్‌కి ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వాలని రూల్ ఏమైనా ఉందా? నర్సింహయ్య గారు! మీరు రోజు చూస్తున్నారు. అటలీస్ట్ 10 క్వశ్చన్స్‌లో 5 క్వశ్చన్స్ పైన మీకు సప్లిమెంటరీస్‌కి అవకాశం వస్తుంది. You have to appreciate that. అది కాకుండా You cannot compel the chair all the time. ప్రతి ఒక్కరూ ఈ విధంగా ఒత్తిడి చేస్తే then I have to start quoting the rules and none of you will get opportunity. అవును అండి రోజు మీకు అవకాశం ఇస్తున్నాను. ఫస్ట్ క్వశ్చన్‌కి అరగంట అయిపోయింది.

(Interruptions)

This is not proper Narasimhaiah garu. నేను ఫ్లెక్సిబిలిటీ అడాప్ట్ చేస్తున్నాను. Going by the mood of the House, if there is need I will alllow the Members to speak. ఒక సభ్యుడు లేచి ప్రశ్న అడగగానే మినిస్టర్ గారు సమాధానం ఇవ్వకుండానే మీరందరూ లేచి మాట్లాడితే ఎట్లా? You can only make a request. All the Questions are important. మాకు మాట్లాడడానికి అవకాశం రావడం లేదు అంటే ఎట్లా? క్వశ్చన్ అవర్‌లో ఒకొక్క పార్టీకి ఇన్ని క్వశ్చన్స్ ఉంటాయి. అందులో మీరు మాట్లాడాలి. You cannot force the chair. మీ అందరికీ అవకాశం వచ్చినప్పుడు ప్రొటెస్ట్ తెలపండి.

(Interruptions)

అవునండీ! 9.30 వరకు ఒకటే ప్రశ్న కంటిన్యూ చెయ్యమంటారా? What is this?

(INTERRUPTIONS)

Let the Minister reply. You please resume your seats. మినిస్టర్ గారిని సమాధానం ఇవ్వమనండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఏద్దైతే జూబ్లిహిల్స్ కేస్ గురించి చెప్పారో, ప్రభుత్వ పరంగా ల్యాండ్ గ్రాబింగ్ కోర్టులో ఏ కేసు కూడా పెండింగ్‌లో లేదు. The matter is under the examination of the A.G. సుప్రీంకోర్టు డైరెక్షన్ మేరకు అది తేవడం జరిగింది. పది వేల స్క్వేర్ మీటర్లు ఒకటి రెండు ఇన్సిడెంట్స్‌లో ఎక్సెప్షన్ ఇచ్చామని అన్నారు. As an exception, orders were signed by the then Hon'ble Chief Minister - 10,000 sq. mts హైదరాబాదులో, 15 వేల స్క్వేర్ మీటర్లు విశాఖపట్నంలో, విజయవాడలో 15 వేల స్క్వేర్ మీటర్లు, గుంటూరులో 20 వేల స్క్వేర్ మీటర్లు, వరంగల్‌లో 20 వేల స్క్వేర్ మీటర్ల వరకు కూడా మనం ఇవ్వవచ్చు అనేది అర్డర్స్‌లో సంతకాలు చేశారు. నేనేమి కాదనడం లేదు. దానికి వాళ్లు అన్ని గైడ్స్‌లైన్స్

ఫ్రేం చేశారు. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం మేము నడుస్తున్నాము. స్పెసిఫిక్ గా ఎవరికైనా, ఏదైనా అన్యాయం జరిగి ఉంటే మా దృష్టికి తీసుకురమ్మనండి. తప్పకుండా మేము ఇన్‌ఫర్మేషన్‌ని సమర్పిస్తాము. దాంట్లో ఏమాత్రం వెనకకి పోయే క్వశ్చన్ లేదు In fact, this government has taken a decision - దీనికి అంతం ఏదో ఒక స్టేజ్‌లో చెయ్యాలి. లాజికల్ కంక్లూజన్ అర్బన్ ల్యాండ్ సీలింగ్‌కు రావాలి. ఇవ్వాల్సిన గడువు ప్రజలకు ఇచ్చిన తరువాత ల్యాండ్ టేకోవర్ చెయ్యవలసిందే. Otherwise the basic urban land ceiling అనే కాన్సెప్ట్‌లో విలువ లేకుండా పోతుంది కనుక we are on that move. In fact, you have to appreciate the Government. అదే కాకుండా ఊరికే ఆరోపణలు చేసి, జుడీషియల్ ఎంక్వయిరీ అని అదని, ఇదని అంటే ఎట్లా? వారిని స్పెసిఫిక్‌గా ఇవ్వమండి. మేము వివరాలు ఇవ్వకపోతే అప్పుడు చెప్పండి. We are ready to accept it.

(INTERRUPTIONS)

MR. SPEAKER: It is already 9.15 Narasimhaiah garu.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పదవ నెల వరకు ఒక లక్షా యాభై వేల గజాలకు మూడు జి.ఒలతో ఎగ్జెంప్షన్ ఇచ్చారు. జి.ఒలను ఒకసారి చూసుకోమనండి. ఎందుకంటే, జి.ఒలు చదువుతూ కూర్చుంటే సమయం సరిపోదు. సి ప్రశ్నకు లేదండీ అని జవాబు చెప్పారు. నిబంధనల ఉల్లంఘన జరగలేదు అంటున్నారు. జరగకపోతే ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారో చెప్పమనండి. రెండవది, పేదవాళ్లకు సంబంధించి పది గజాల స్థలం ఇవ్వమంటే, కట్టొద్దు అని చెప్పి నిషేధం విధించారు. మూడవది, ఏవైతే గైడ్‌లైన్స్ ఫ్రేం చేశారో, దాంట్లో ఇస్తాము అన్నారు. గవర్నమెంట్ అనేది కంటిన్యుయస్ ప్రాసెస్. వీరు (తెలుగుదేశం) ఊడిగం చేస్తే ఇటు పంపించారు. వారు ఎవరికి ఊడిగం చేస్తున్నారు. వాళ్లను ఎందుకు పెట్టారు ఇక్కడ? వారు కూడా ధనవంతులకు ఊడిగం చేస్తే, వారి పరిస్థితి అంతకంటే దారుణం అవుతుంది. ఈ భూములకు సంబంధించి సభా కమిటీ వెయ్యమనండి. ఎవరికి ఇచ్చారనేది తెలుస్తుంది. ఏ రకమైన రైట్స్‌తో పెద్దలకు ఇచ్చారో చెప్పమనండి. వివరాలు చెప్పడంలో తప్పు లేదు. గైడ్‌లైన్స్‌లో అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కు సంబంధించి మనం అడాప్ట్ చేసినప్పటికీ ఏమాత్రం సవరణలు తీసుకురాకుండా ఇది చేయడానికి వీలు లేదు. చట్టానికి సవరణ లేకుండా ఇవి చేసే హక్కు ఎవరు ఇచ్చారు. చట్టానికి వ్యతిరేకంగా ఉంది. సార్, హౌస్‌కమిటీ ఖచ్చితంగా వెయ్యమనండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ, గత తెలుగు దేశం ప్రభుత్వ కాలంలో ఇచ్చిన జి.ఒలను మేము నూటికి నూరు పాళ్లు అమలుపరుస్తున్నామని అన్నారు. తెలుగుదేశం వాళ్ల వైపు నుండి ప్రశ్నలు ఎట్లా ఉన్నాయంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినతరువాత అనేక మార్పులు చేసి, లక్షలాది గజాలకి సంబంధించి ఏదైతే ఉందో అక్రమంగా జి.ఒలు విడుదల చేసి భూములను అన్యాక్రాంతం చేసి ధారాదత్తం చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఈ రకమైన పద్ధతులలో ఎన్ని జి.ఒలు విడుదల చేశారని స్పెసిఫిక్‌గా అడగదలచుకున్నాను. అలాగే, గత గవర్నమెంట్‌లో ఏ రకంగా భూములు అన్యాక్రాంతం చేశారు? ఈ గవర్నమెంట్ వచ్చినతరువాత ఎన్ని భూములను ధారాదత్తం చేశారు? అర్బన్ సీలింగ్ యాక్ట్‌కు వాల్యూ లేకుండా పోయింది. మంత్రి గారు దానికి ఇంపార్టెన్స్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము, ఈ గవర్నమెంట్ చిత్తశుద్ధితో ఉంది అని చెబుతున్నారు. మేము రెక్టిఫై చేస్తున్నాము అని అన్నారు. దీనికి సంబంధించి ఒక హౌస్ కమిటీ వేసి పూర్తిగా చర్చిస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.జి.విజయరామా రావు: అధ్యక్షా, పట్టణ భూగరిష్ట చట్టంకి సంబంధించి గతంలో కాంగ్రెస్ పార్టీ 1972లో ఈ రాష్ట్రంలో ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ని తెచ్చింది. గ్రామీణ ప్రాంతంలో ఇది ఇంప్లిమెంట్ చేసే సందర్భంలో ఆనాడు శ్రీ పి.వి. నరసింహారావు గారు వారి పదవిని పోగొట్టుకున్నారు. ల్యాండ్ సీలింగ్ సక్రమంగా ఇంప్లిమెంట్ కాలేదు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు పట్టణానికి సంబంధించి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి సీలింగ్ చట్టాలను చిత్తశుద్ధితో, అంకితభావంతో ఇంప్లిమెంట్ చేయక .. పేద వాళ్లకు ఇళ్ల స్థలాలు లేని వాళ్లకు, భూమి లేని వాళ్లకు భూమి ఇస్తామని అనేక చట్టాలు తెచ్చిన

తరువాత కూడా ఈ చట్టాలకు తూట్లు పొడవబడింది కాని పేదలకు మాత్రం భూమి అందించలేదు. అది ఎక్కడా ఇవ్వలేదు. వారు ఏదైతే చేశారో, వారి స్పిరిట్‌ను, వారి జి.ఒలను తూచాతప్పకుండా పాటిస్తాము, ఎక్కడా వాయెలేట్ చెయ్యలేదు అని మంత్రిగారు చెప్పారు. గతంలో టి.డి.పి చేసిన చట్టాలను, నిర్ణయాలను మేము ఫాలో అవుతున్నాము అన్నారు. వాయెలేట్ చెయ్యలేదని అంటే అర్థమేమిటి సార్? ప్రజలకు ఏమి వాగ్దానాలు ఇచ్చారు ఎన్నికల ముందు? ఎన్నికల ముందు టి.ఆర్.ఎస్ పార్టీ అనేక సందర్భాలలో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరం చుట్టూ, రంగారెడ్డి జిల్లాలో వేలాది కోట్ల ప్రభుత్వ భూములను ధనవంతులకు తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తుందని మీరు, మేము గగ్గోలు చేశాము, వ్యతిరేకంగా పోరాటం చేశాము.

ఉ.9.20

మిస్టర్ స్పీకర్ః ఇది ప్రశ్నోత్తరాల సమయం .

డా.జి.విజయరామారావుః సర్, ఈనాడు 34,311 చదరపు మీటర్లు హైదరాబాదు నగరంలో ఉంది. ఇది దాదాపు 32 వేల కోట్ల రూపాయల విలువైనటువంటి ప్రభుత్వ భూములను దనికులకు, ధనవంతులకు దారాధత్తము చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నారంటే మీరు పెట్టిన జి.వో అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ః విజయరామారావుగారూ, ఇది డిబేటు కాదండి. ఎన్ని సార్లు చెప్పాలి మీకు. మీరు జనరలైజ్ చేస్తే ఎట్లా? మీరు సబ్జెక్టుపైన ఎన్నైనా ప్రశ్న అడగండి.

డా.జి.విజయరామారావుః హైదరాబాదు, సికింద్రాబాదు రాజధాని నగరంలో చాలామంది ఇళ్లులేని పేదవారు లక్షలాదిమంది ఉన్నారు. ఇండ్ల స్థలాలు లేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మరి వారికి, కార్మికులకు ఇండ స్థలాలు ఇవ్వకుండా ధనిక వర్గాలవారికి చట్టాలను వయలేట్ చేస్తూ ఇండ్ల స్థలాలు ఇవ్వడం ఎంతవరకు న్యాయం? ఇప్పుడు న్యాయం జరగాలంటే, పేదవారికి ఇండ్ల స్థలాలు దొరకాలంటే ఈ ఇష్యూ హౌస్ కమిటీ ద్వారా ఎంక్వయిరీ చేయించాలి.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, ఈరోజు 2003లో ఇండివిడ్యువల్స్‌కు 10 వేల చ.కి నుండి, ఇన్‌స్టిట్యూషన్స్‌కు అన్‌లిమిటెడ్ అమౌంట్‌కి ఇచ్చుకున్నారు. - I will forward these papers to you. దీనిని మీకు క్లియర్‌గా చెబుతున్నాను. నేను వారి గౌరవాన్ని కాపాడుతున్నాను. బజారులో పెట్టడంలేదు. అయితే అధ్యక్షా, ఇప్పుడు ఈ ఆర్డర్స్‌ను మీ ముఖ్యమంత్రిగారి సంతకంతోబాటు ఉందయ్యా. ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు. అవి సభముందు పెడతాము.

(Interruptions)

MR. SPEAKER: What is this? You cannot dictate like this. You have to go through the chair. వారు సమాధానం చెప్పనివ్వండి. How can you start dictating like this? మినిస్టర్‌గారూ మీరు చెప్పండి. వారిని సమాధానం చెప్పనివ్వండి.

(Interruptions)

శ్రీ డి శ్రీనివాస్ ః అధ్యక్షా, ఈ ఆర్డర్ కాపీ మీకు పంపుతున్నాను ఆ మాట చెబితే సిగ్గు చేటవుతుంది. అధ్యక్షా, Now, I would like to go on record. నేను అదే చెబుతున్నాను. అది కంటిన్యువస్ ప్రాసెస్. కొన్ని నిర్ణయాలు వారు తీసుకున్నారు. ఆ నిర్ణయాలకు తోడు మేము మరికొన్ని నిర్ణయాలు చేశాము. ఆ తరువాత కొన్ని ఛేంజెస్ తేవాలనుకొన్నప్పుడు కాంపెన్సేషన్ డబుల్ చేసి దానిని ఇంప్లిమెంట్ చేస్తున్నాము. అప్పుడు వారు విచ్చలవిడిగా 9 వేలు ఆ పైన చాలామిందికి ఇచ్చుకున్నారు. ఇది

ఇట్లా రూల్ ప్రకారం జరగడానికి వీలు లేదన్న ఉద్దేశంతోటి ఉదాహరణకు అనిల్ భవానీ తండ్రి నారాయణ భవానీ విషయం తీసుకుంటే వారికి 9039 ఇచ్చారు. వాసవీ అకాడమీకి 40 వేల పైచిలుకు ఇచ్చారు వీటన్నింటి తర్వాత ఏమి చేశారంటే ఈ రకంగా జరిగితే బాగుండదనే భావనతో స్పెషల్ సెక్రటరీగారి ద్వారా ఒక నోట్ సర్క్యులేట్ అయింది. They sought the orders of the then Revenue Minister and the Chief Minister. దీనిలో క్లియర్‌గా ఈ పరిస్థితి ఉంది కాబట్టి 10 వేల వరకు ఆ ఇండివిడ్యువల్స్‌కు, అన్‌లిమిటెడ్‌గా ఇన్‌స్టిట్యూషన్స్‌కు మనం ఇచ్చే అవకాశం కనబడుతుంది కనుక దీనిపైన కొన్ని ఆర్డర్స్ వేయాలని ఫైల్ సర్క్యులేట్ అయినప్పుడు రెవిన్యూ మినిస్టర్‌గారు, ఛీఫ్ మినిస్టర్‌గారు దానిని " May be agreed. We will not issue Government Order. Only individual cases will be cleared. " ఈ అప్రూవ్ చేశారు. దానిమీద జీ.వో ఇష్యూ చేయకుండా వ్యవహారం జరుగుతూపోయింది. Because this is a Government Order nobody can deny it. I will send a copy of this to you. కనుక, అధ్యక్షా, దీని ప్రకారం మేము ఈవేళ క్లారిటీతో చెబుతున్నాను. దేర్ ఆర్ టూ ఇష్యూస్. రాజకీయం వేరు. ప్రభుత్వం వేరు. ప్రభుత్వం అనేది కంటిన్యువస్ ప్రాసెస్. వాళ్లు కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. తీసుకొన్నప్పుడు ఏనాటికైనా ప్రజలకు మేలవుతున్న నిర్ణయం అనే భావనతో చేస్తున్నాము. ఒక టైమ్ వచ్చింది దానిపై పరిమితులు మేము తగిస్తూ పోయాము. కాంపెన్సేషన్ ఎక్కువ చేశాము. ఫైనల్‌గా ఈ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్‌ను లాజికల్ కంక్లూజన్‌కు తీసుకొచ్చి ఎక్సెస్ గవర్నమెంటు ల్యాండ్‌ను టేకోవర్‌చేసే దిశలో నడుస్తుంది. ఆ రకంగా మేము అమ్మాలని అనుకొంటే మా ఆలోచన వేరే ఉండేది. ఎవరికి ఏ ఇన్ఫర్మేషన్ కావాల్సినా, ఆ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దానికి ఈ హౌస్ కమిటీ వేయవలసిన అవసరం లేదు. I will pass on a copy of it to you.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ రోజు ఈ ల్యాండ్‌కు ఎందుకు ఇంత ఇంపార్టెన్స్ వచ్చిందో మీరు ఆలోచించాలి. నా పేరు కూడా కోట్ చేశారు. నా పేరు కోట్ చేసినపుడు దీనికి నా వివరణ ఇవ్వవలసిన బాధ్యత నా మీద ఉంటుంది. ఈ రోజు ఒకసారి జూబ్లీ హిల్స్‌లో ఐదున్నర ఎకరాలను 375 కోట్ల రూపాయలకు అమ్మారు. ఇది ప్రభుత్వం ఆక్షన్ వేసింది నేను ఇంటికి పోయేటప్పుడు చూశాను. అదంతా గవర్నమెంటు ల్యాండ్ కావున, అవన్నీ బోర్డులు పెట్టి, ఒక ప్రొహిబిటరీ బుక్ పెట్టి అక్కడి ఎం .ఆర్.ఓ ఒకసారి ట్రాన్స్‌ఫర్ అయితే ఆ ప్రొహిబిటరీ బుక్‌లో ఎంటర్ చేసి తరువాత వచ్చిన ఎం .ఆర్.ఓకు హేండోవర్ చేసేవాళ్లు. మరి ఈ రోజు హైదరాబాదులో మొత్తం ల్యాండ్‌ను ప్రైవేట్ వ్యక్తులు బోర్డులు పెట్టే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు విజయరామారావుగారు ఒక మాట అన్నారు. మంత్రిగారి సమాధానం ప్రకారం 65 లక్షల చదరపు మీటర్లను ముఖ్యమంత్రి రెగ్యులరైజ్ చేసుకున్నారు. అందులో వారు చెప్పిన లెక్కల ప్రకారం 50వేలు చదరపు మీటరు చొప్పున వేసుకొంటే 32,000 కోట్ల విలువైన భూమి అందులోని రెండు జీవోలలో ఇష్యూ చేసిన మాట వాస్తవం . ఇది ఎవరూ చెప్పడం లేదు. 455,456 జీవోలు థర్డ్ పార్టీకి అంటే ఒక సర్‌ప్లస్ సీలింగ్ ఉన్న ల్యాండ్‌ను వేరేవారు ఎవరైనా ఆక్యుపై చేసుకొని ఉంటే ఆవిధంగా అమ్మినాగాని, వాళ్ల ఆక్యుపేషన్‌లో ఉంటే దానికి జి.వో.నం .455 ఇష్యూ చేశారు. రెగ్యులరైజేషన్‌కోసం జి.వో నం .456 ఇష్యూ చేశారు. నేను ముఖ్యమంత్రిగా తొమ్మిదిన్నర సంవత్సరాలు ఉన్నాను. నాకు తెలిసినంతవరకు నేను ఎవరికీ కూడా ఒక్క సెంటు భూమి ఎవ్వరికీ ఇవ్వలేదని నా అభిప్రాయం .ఒకవేళ ఎక్కడైనా ఇచ్చి ఉంటే పెట్టమంటున్నాను. కానీ మంత్రిగారి సమాధానం చూస్తే ఆయన చెప్పిన సమాధానం నేను ముఖ్యమంత్రిగా జీవో ఇచ్చానని కాదు. ఫైల్లో ఎక్కడో ఉంది. ఇప్పుడు విజయరామారావుగారు అడిగారు. ఆ లోటు ఏదైతో ఉందో దానిని సరిచేసుకోవచ్చునని. కానీ ఆ నెపంతో ఆ భూములన్నీ అలా అమ్మివేస్తామనడం చాలా దారుణం, బాధాకరం . అధ్యక్షా, మీద్వారా నేను అడుగుతున్నాను అధ్యక్షా, మీరిచ్చిన సమాధానం చూస్తే మీరు ఒక ఆన్సర్ ఇచ్చారు.

ఉ.9.30

ఒక వెయ్యి స్క్వేర్ మీటర్లు ఉంటే దానికి 300 స్క్వేర్ మీటర్లు అదనంగా ఇవ్వొచ్చని, వేకెంట్ ల్యాండ్ ఉంటే మూడు వేల స్క్వేర్ మీటర్లు ఇవ్వొచ్చని చాలా స్పష్టంగా జి.ఒ. 464లో ఉంది. నేను కొన్ని మాత్రం చదివి వినిపిస్తాను.

| జి.ఓ.నెం . | స్క్వేర్ మీటర్లు |
|---|---|
| 1744 | 3005 |
| 1755 | 13,356 |
| 1757 | 4046.86 |
| 1758 | 10,855.17 |
| 1759 | 35,171.78 |
| 1816 | 2 లక్షల72 వేల91 |
| 1817 | 8093 |
| 1854 | 15,807 |
| 1855 | 16,794 |
| 1859 | 82,430 |
| 2042 | 2 లక్షల 72 వేల 622 |
| 2049 | 44,046 |
| 2065 | 1 లక్షా 71 వేలు |
| 2066 | 47 లక్షల 6 వేల743 |

ఈ విధంగా ఇరవై జి.ఓల ద్వారా పది లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరు వందల అరవై నాలుగు స్క్వేర్ మీటర్లు ఇచ్చారు. ఇరవై కేసులను చెబుతున్నాను. ఇరవై కేసులలో జి.ఓలను వయోలేట్ చేశారు. దీని వాల్యూ ఒకసారి చూసుకోండి. లక్షా నలభై అయిదు వేల రూపాయలకు ఒక స్క్వేర్ యార్డ్‌ను అమ్మారు. పది లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరు వందల నలభై నాలుగు స్క్వేర్ మీటర్లకు ఎంత డబ్బు అవుతుంది? ఇది ఒక్కటే అయిదు వేల కోట్ల రూపాయలు. దీనిని బట్టి చూస్తే కనీసం ఈ ల్యాండ్‌కు యాభై వేల రూపాయల చొప్పున వేసుకుంటే అయిదు వేల కోట్ల రూపాయలకు పైగా అవుతుంది. మొత్తం హైదరాబాదులో ప్రైవేట్ ల్యాండ్స్ అప్పజెప్పుతున్నారు. క్యాష్ అండ్ క్యారీ ఆర్గనైజేషన్ ఒకటి వచ్చింది. నేను తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి కాపాడిన భూమిని మీరు ప్రైవేట్ ఏజెన్సీకి ఇచ్చారు. వారు క్యాష్ తెచ్చి మీకు ఇస్తే, మీరు ఆర్డర్స్ ఇచ్చారు. అతను క్యారీ చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం సక్రమంగా చేశారని అంటున్నారు. ఆల్ పార్టీస్ ఎక్కడ ఉన్నారు? మేము ఏమి చేశాము, మీరు ఏమి చేశారు? మొత్తం ఫైల్స్ అన్నీ తీసుకొచ్చి పెట్టమనండి. కాదంటారా ఒక సిట్టింగ్ జడ్జి ద్వారా జుడీషియల్ ఎంక్వయిరీ వేయించండి. కొన్ని వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిన మాట వాస్తవం. ఇందులో తప్పు లేదు. తొమ్మిదిన్నర సంవత్సరాలు సెంటు భూమిని పోకుండా కాపాడితే, అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే విచ్చలవిడిగా అమ్ముకొని , పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి ఈ రాష్ట్రాన్ని దగా చేశారు.

(మైక్ కట్‌చేయబడింది)

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Let the Minister reply. మినిస్టర్ గారు సమాధానం చెబుతారు.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఒక పాలసీకి సంబంధించిన క్వశ్చన్ కాబట్టి నేను డీటెయిల్డ్‌గా పోలేదు. చంద్రబాబు నాయుడు గారు కొన్ని జి.ఓలు చదివి వినిపించారు. నేను కూడా కొన్ని జి.ఓలు చదువుతాను. G.O.No. 183, Febreuary, 2003, 9039 ...

(INTERRUPTIONS)

G.O.No. 420, 18.3.2003, 40,113, G.O.No.1032, 28,906, G.O.No. 1052, 1,36,598, G.O.No. 1050, 77,000 అధ్యక్షా చదువుతూ పోతుంటే ఇట్లా చాలా ఉన్నాయి. This is very clear. ఈ ప్రభుత్వం అనాడు అన్ని రకాలుగా ఇచ్చారు. జూబ్లిహిల్స్ చెక్‌పోస్టు దగ్గర ఆక్షన్ అయ్యింది. గజం భూమి ఒక లక్షా నలభై ఒక్క వేలకు పోయింది. We are proud of it. మా గవర్నమెంట్ యొక్క క్రెడిబిలిటీ పెరిగింది. ల్యాండ్ వాల్యూ పెరిగింది. ఈరోజు ఆ ల్యాండ్ అంతా ప్రభుత్వ పరంగా తీసుకోవాలనే భావనతో ఒక లాజికల్ కన్‌క్లూజన్‌కి వస్తున్నాము. I am very very specific. If there are any specific allegations, kindly let them give to us. We will definitely reply. దాంట్లో పొరపాట్లు ఉంటే ఖచ్చితంగా సరిదిద్దుకుంటాము. ఊరికే దుమ్మెత్తి పోయడం వల్ల వచ్చేది ఏమి లేదు. లాజికల్ కన్‌క్లూజన్‌కు తెచ్చే దిశలో మా ప్రభుత్వం నడుస్తుంది.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 4625 ....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య గారు, వెంకట రెడ్డి గారు మినిస్టర్ రిప్లై ఇచ్చారు. స్పెసిఫిక్ అలిగేషన్ ఉంటే పంపించమని చెప్పారు. That is the option now. If you want to register ....

(INTERRUPTIONS)

They have not agreed. If you want to register your protest, you can. This is Question Hour. Government has not agreed for House Committee. ఏదైనా స్పెసిఫిక్ అలిగేషన్ ఉంటే స్పెసిఫిక్ రిఫరెన్స్ ఉంటే పంపించమని చెప్పారు. We will take action అన్నారు. We are going to the next Question now. If you are not happy you can register your protest. ఆ తరువాత ఏమి ఉండదు. You cannot continue the same subject.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నిరసన తెలపడానికి కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల ప్రజల ఆస్తిని దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లు ఉంది. రెండింటికీ కలిపి హౌస్ కమిటీ వెయ్యండి. వేసి విచారణ జరిపించండి. ఏమిటి సార్ ఇది?

MR. SPEAKER: That has not been agreed. That has not been agreed.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇంతకు ముందు జరిగిన డీవియేషన్స్‌కి, ఇప్పుడు జరిగిన డీవియేషన్స్‌కి, యాక్ట్‌కి సంబంధించి ఏమి లేకుండా చేసినందుకు హౌస్ కమిటీ వేయమనండి. ఇది కాకపోతే, జుడీషియల్ ఎంక్వయిరీ చేయించమనండి. ఏదైనా సరే పూర్తి వివరాలతో గతంలో జరిగిన తప్పులను, ఇప్పుడు జరిగిన తప్పులను బయట పెట్టి ప్రజాధనం కాపాడాలని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Government has not agreed. You can register your protest. That is the only option.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇది ప్రొటెస్ట్ కాదు.

MR. SPEAKER: Then I am sorry, you are misusing the mike. నేను చెప్పాను మీకు. మీరు డిమాండ్ పెట్టారు. They have not agreed. అంతే that is the only option. మీకున్న ఆప్షన్స్ చెప్పాను.

శ్రీ నోముల నర్సింహయ్య: హౌస్ కమిటీ వేయమనండి.

మిస్టర్ స్పీకర్: మీ నిరసనను తెలియజేయడానికి మైక్ వాడండి అని చెప్పాను. That is the option ....

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రజల ఆస్తిని కాపాడాలి కదా!

(ఈ సందర్భంగా తెలుగుదేశం, సి.పి.ఐ(యం), సి.పి.ఐ పార్టీ సభ్యులు వెల్ వద్దకు వచ్చారు)

(Continued interruptions)

ఉ. 9.40 (తెలుగుదేశం, సిపిఐ, సిపిఐ(ఎం)పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎం.ఏ.గఫూర్ : ఇవన్నీ ప్రజల ఆస్తులండీ !

MR. SPEAKER: The Minister says in any specific allegation he will get it enquired.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : జి.ఓ.లు వయలేట్ చేశారు.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారి దగ్గర ఏదయితే రికార్డు ఉందో, దానిని నాకు పంపిస్తామన్నారు. అవి నా దగ్గరకు వచ్చిన తరువాత ఆ వివరాల్ని మీకు పంపిస్తాను. ఏదైనా స్పెసిఫిక్‌గా ఉంటే మీరు చెప్పండి, he said he will get it enquired. For House Committee they said 'No.'

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, గౌ.సభ్యులకు నా అప్పీల్ ఏమిటంటే, క్వశ్చన్ అవర్ తొమ్మిదన్నర కాదు, పదిన్నర కాదు, ఒక్కొక్కసారి పదకొండు గంటల వరకు పోతోంది. ఇప్పుడు కూడా మొదటి క్వశ్చన్‌కే 70 నిమిషాలు అయింది. అయినా మళ్లీ ప్రొలాంగ్ చేసుకుని పోతున్నారు. దీనిని Question Hour అనాలా, Question Day అనాలా. దాని కోసం రూల్స్ ఏమైనా మార్చాలా? ప్రతి రోజు సభ్యులు క్వశ్చన్ అవర్‌లో తమ అవకాశాల్ని కోల్పోతున్నారు. ఇది చాలా దురదృష్టం. ఈరోజు పోస్టు చేసిన క్వశ్చన్స్ కూడా ఈ రోజువి కాదు. గతంలో పోస్ట్‌పోన్ అయినవి. నా అప్పీల్ ఏమిటంటే, దీనికొక లాజికల్ ఎండ్ ఉండాలి. వారు హౌజ్ కమిటీ కావాలని, తెలుగుదేశం వాళ్లు జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని అంటున్నారు. కాని అలా అడిగే హక్కు వారికి లేదు. కారణం, గతంలో వీళ్లు సిబిఐ ఎంక్వయిరీ అడిగితే మేము వేశాము. ఏమయింది సార్? వాళ్ల వాదనలు ఏమయ్యాయి? తెల్ల మొఖాలు వేశారు. ఇదంతా కేవలం ప్రభుత్వాన్ని బ్లాక్‌మేయిల్ చేయడానికి లేకపోతే ఈ వేదికను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం అన్నది, మిస్‌యూజ్ చేయడం అన్నది కరెక్టు కాదు. వారితో నా అప్పీల్ ఏమిటంటే, దయచేసి ఇటువంటి vested interests పెట్టుకుని వాళ్లు ఇక్కడ సభా సమయాన్ని వృధా చేస్తుంటే దయచేసి మీరు కూడా అలౌ చేయవద్దు. సభ కేవలం వాళ్ల సొత్తు కాదు. సభలో చాలా మంది సభ్యులు ఉన్నారు. నా రిక్వెస్టు ఏమిటంటే, నెక్స్ట్ క్వశ్చన్‌కు పోవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం )

MR. SPEAKER: Your demand for House Committee has been denied.

(అంతరాయం కొనసాగింపు )

శ్రీ ఎం.ఏ. గఫూర్ : వాళ్లు (తెలుగుదేశం పార్టీ సభ్యులను చూపిస్తూ) తప్పు చేస్తే, మీరు కూడా తప్పు చేస్తారా? గతంలో వాళ్లకు వ్యతిరేకంగా కొట్లాడాము. ఇప్పుడు కూడా కొట్లాడుతున్నాము.

MR. SPEAKER: Please get back to your seats.

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 09.43 AM)

(టీ విరామనంతరం సభ తిరిగి ఉదయం గం.10.05 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌ.సభాపతి ఉన్నారు )

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు ): సార్, మంత్రిగారు జి.ఓ. కాపీలు ఇస్తామన్నారు. వాటిని ఇస్తే సరిపోతుంది

MR. SPEAKER : They have said they will send. Please get back to your seats. All the Floor Leaders will get a copy of this. I will forward the copy to all of you.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, హౌజ్ కమిటీని వేయమనండి.

శ్రీ చాడ వెంకట రెడ్డి : సార్, హౌజ్ కమిటీని వేయమనండి.

(ఈ దశలో సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలకు చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గర నిలబడి అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారు చెపుతున్నారు. కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్ : సార్, జి.ఓ. కాపీలు మీకు పంపిస్తున్నాను.

(కాగితాలు గౌ.సభాపతికి అందచేయడమయింది)

MR. SPEAKER : G.O. copy which has been sent by the Government will be forwarded to all the Floor Leaders.

(ప్రతిపక్షాల నుండి అంతరాయం )

మీరు కూడా అదే అడుగుతున్నారు కదా ! I will forward this copy to all of you.

(జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు, హౌజ్ కమిటీ వేయాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీల సభ్యులు నినాదాలివ్వసాగారు)

MR. SPEAKER : Copies will be sent to all the Floor Leaders.

(హౌజ్ కమిటీ వేయాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీల సభ్యులు డిమాండ్ చేయసాగారు)

మినిస్టర్ చెప్పారండీ, స్పెసిఫిక్‌గా ఏదైనా ఉంటే ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. రెండవది, జి.ఓ. కాపీ ఏదయితే ఉందో, దాని కాపీలను ఫ్లోర్ లీడర్స్ అందరికీ పంపిస్తామన్నారు. This is the version. పంపిస్తామని చెప్పారు.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా .....

(ఉభయ కమ్యూనిస్టు పార్టీలు వెల్ దగ్గర నిలబడి అంతరాయం కొనసాగిస్తూనే ఉన్నారు)

MR. SPEAKER : You please get back to your seats. ఈ విధంగా వెల్‌లోకి రావడం బాగోదు. The Government is reacting. You please get back to your seats.

శ్రీ డి. శ్రీనివాస్ : సార్, నేను చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. ప్రధానంగా, కమ్యూనిస్టు సోదరులు పేద వర్గాల గురించి ఆందోళన పడుతున్నారు. ఆక్యుపేషన్‌లో ఉన్న పేద వర్గాల వారి నుండి భూములు లాక్కొని వారిని చెల్లాచెదురు చేసి, వారికి కాకుండా చేస్తున్నారని చెప్పారు. బిపిఎల్ కింద ఉన్న పేద వర్గాలు ఎవరయితే అక్కడక్కడ సర్‌ప్లస్ ల్యాండ్స్ ఆక్యుపై చేసుకున్నారో, వారి దగ్గర నుండి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా రెగ్యులరైజ్ చేస్తున్నాము. .......

(కమ్యూనిస్టు పార్టీల నుండి అంతరాయం )

వినండయ్యా, let me complete. పేద వర్గాలకు కాని, లేబర్ క్లాస్‌కు కాని ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం చేస్తున్న రెగ్యులరైజేషన్ టైమ్‌లోనే వారు అప్లికేషన్స్ ఇచ్చి, ఎటువంటి ఇబ్బంది లేకుండా రెగ్యులరైజ్ చేసుకుంటే బెటర్. లేకపోతే ఆ తరువాత అనవసరంగా ఎవరైనా కోర్టుకు పోవడం వంటి వ్యవహారాలు జరుగుతాయి. నేను ఇప్పుడు చెప్పినట్లుగా అటువంటి కాలనీలు ఏవయితే ఉన్నాయో అక్కడ చేయడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. Let them write to us. We will definitely reply to them. వారి దగ్గర నుండి ఒక్క రూపాయి కూడా కలెక్టు చేయకుండా రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. అంతే కాకుండా నేను ఇంకొక మాట కూడా చెపుతున్నాను. ఏదైనా స్పెసిఫిక్ ఛార్జెస్ ఉంటే చెప్పండి. అంతే కాని హౌజ్ కమిటీ, హౌజ్ కమిటీ అనడం కరెక్టు కాదు. ఏదైనా స్పెసిఫిక్ ఛార్జెస్ ఉంటే, let them write to us. డిటేల్డ్‌గా మీకు పంపిస్తాను, వారికి పంపిస్తాను. దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. కాని కమ్యూనిస్టు సోదరులకు ఏదయితే ఫీలింగ్ ఉందో, ఆ ఫీలింగ్ గురించి ఏ మాత్రం ఆందోళన పడవలసిన అవసరం లేదు. As far as weaker sections are concerned, I will talk to them. వాళ్ల దగ్గర ఏదైనా ఉంటే చెప్పమనండి, మేము తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము.
ఉ.10.10

శ్రీ నోముల నర్సింహయ్య : ఆ రెండు జీవోలను రద్దు చేయండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ, Minister is very categorical. బీద వాళ్లకు రెగ్యులరైజ్ ప్రాసెస్ ఏ విధంగా ఉందో వారు చెప్పారు. ఇది ఏ పద్ధతిలో ఇష్యూ చేశారో ఆ ఆర్డరు కాపీ నాకు పంపించారు. దానిని ఫ్లోర్ లీడర్సుకు పంపిస్తున్నాను. ఫ్లోర్ లీడర్సుకు కాపీ సర్క్యులేట్ చేస్తున్నాను. Please get back to your seats. I will give it to all of you.

( అంతరాయం)

SRI D. SRINIVAS: I am once again appealing to the Members of the House - వీకర్ సెక్షను మీద ఇంట్రెస్టు ఉన్న వాళ్లకి చెబుతున్నాను. ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుంది. చాలామందికి రెగ్యులర్ చేసుకునేందుకు అవగాహన లేదు. మనందరం కలిసి అవగాహన ఇచ్చి, డబ్బులు లేకుండా బి.పి.ఎల్. ఫ్యామిలీస్ అన్నింటికీ ఒక్క రూపాయి కాంపెన్సేషన్ లేకుండా రెగ్యులర్ చేస్తున్నాము. ఇదివరకు చాలా చేశాము. ఇంకా చేస్తాము. ఎటువంటి ఇబ్బందీ లేదు. కాని మొగుణ్ణి కొట్టి మొగసాల కెక్కినట్లు, భూ కుంభకోణం అంటున్నారు. అటువంటివి ఏవైనా ఉంటే దయచేసి, రెండు రాసి ఇవ్వండి. ఊరికే ఎందుకు మాట్లాడతారు? Let them point it out. ఫలానాది ఉందని రాసి ఇవ్వమనండి. తగిన విధంగా ముందుకు వస్తాము. ఇంత ట్రాన్స్‌పరెన్సీ ఉంది. ఎవరూ తప్పించుకునే పరిస్థితి లేదు. నా ఒపీనియన్‌లో హౌస్ కమిటీ అక్కర లేదు. As far as weaker section housing colonies are concerned ఏదైతే థర్డ్ పార్టీ గాని, సర్‌ప్లస్ గాని వున్నాయో వాటిని అన్నింటినీ subject to the condition that if they apply for it, we will regularize it.

(సర్వశ్రీ పాతూరి రామయ్య, సున్నం రాజయ్య, జి. దేముడు మరియు వామ పక్షాల సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లారు.)

MR. SPEAKER: Now, please get back. గవర్నమెంటు స్టాండు వారు చెప్పారు. It has been very clear. మీతో మాట్లాడతాను అని కూడా చెప్పారు. Now, you have to leave it there.

(అంతరాయం)

రామయ్య గారూ, చెప్పారు కదా. వీకర్ సెక్షను ఇష్యూస్‌ని రెగ్యులర్ చేస్తామని ఇంకా ఏదైనా ఉంటే గవర్నమెంటు మాట్లాడతామని అన్నారు. Now we have to leave it there. మిగతా ఇష్యూస్, ఎందుకు ఇచ్చారు, దేనికి ఇచ్చారు అనేది ఆర్డరు కాపీ పంపించారు. ఫ్లోర్ లీడర్సుకు సప్లయి చేస్తాము. You kindly go back to your seats. Lot of other issues are there. దీనిలో స్పష్టంగా చెప్పారు. ఇంకా ఏదైనా స్పెసిఫిక్‌గా ఉండి, ఫరదర్‌గా దీని పైన డిమాండు ఉంటే గవర్నమెంటు మీతో మాట్లాడతామని చెప్పారు. ఆ విధంగా మీకు ఫెసిలిటీ ఇచ్చినట్లు అయింది. దీనిని మీరు ఉపయోగించుకోండి. మీతో మాట్లాడతానని చెప్పడం, సందేహాలు ఉన్నా, ఏ అభిప్రాయాలు ఉన్నా గవర్నమెంటుతో మాట్లాడండి. He said that he would talk to you. The issue will be settled. ఆర్డరు కాపీ మీకు పంపిస్తారు. ఇంకా ఇష్యూస్ ఉన్నాయి. Lot of other issues are there. రిప్లయి ఉంది. We have to complete the debate. ఇది బాగుండదు. Coming to the podium is not a good practice. Kindly you go back to your seats. దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : శ్రీపాద సాగరు పైన 15 రోజులు, 16 రోజులు చర్చ జరిగింది. చర్చలో వాదప్రతివాదాలు రెండు వైపులా విన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ రోజున కనీసం సమాధానం చెబితే ప్రభుత్వ పక్షాన ఏం చెబుతారో అని చూస్తున్నారు. ఇదివరలో వారు కొన్ని కాగితాలు పంపితే అభూత కల్పనలని మా మిత్రులు మాట్లాడటం జరిగింది. ఇది ఎలా రుజువు చేస్తారో ఏమిటో అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. వారు చాలా వివరణాత్మకంగా తమ వాదన వినిపించారు. అధ్యక్షా, దానికి సమాధానం ప్రభుత్వ పక్షాన రావలసి ఉంది. ప్రజానీకం అక్కడ తప్పు జరిగిందా? లేదా? తప్పు లేకుండా బురద జల్లుతున్నారా ఇవన్నీ తెలుసుకునే ఆస్కారం కలుగుతుంది.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

అధ్యక్షా, సమాధానం వినడానికి వారు తయారుగా లేరు. సమాధానం వింటే వారు చేసిన అభూత కల్పన లన్నీ హుష్ అని కాగితం ముక్కల్లా ఎగిరిపోతాయి అనే భయంతో అడ్డు తగలుతూ, పోడియంలోనికి ప్రవేశించి, సమాధానం ఎలాగైనా ప్రభుత్వ పక్షాన రాకుండా అడ్డుకోవాలనే కృతనిశ్చయంతో వచ్చినట్లు కనబడుతోంది. సభ నడుపుకోడానికి కాదు. వారికి అదనపు సమాచారం పట్ల ఆసక్తి లేకపోవడ ం దురదృష్టకరం. ఇప్పటికైనా మనవి చేస్తున్నాను. ఏ సమస్య అయినా, చంద్రబాబు నాయుడు గారూ, ఒక వేదిక మీద తేలిపోతుందా? సభలో చర్చ, ప్రతి చర్చ చేస్తే పరిష్కారం అయ్యాయా? పరిష్కారానికి మార్గాలు ఉండాలి. మీరు పట్టణ భూ గరిష్ట భూముల గురించి కొన్ని ఆరోపణలు చేశారు. మంత్రి గారు సమాధానాలు చెప్పారు. అధ్యక్షా, తమరు వింటున్నారు. జీవోలు చదివినపుడు ఏ జీవోలు ఏ పర్పస్ కోసం ఇచ్చారో చదివారు. అలాగే మంత్రి గారు ఇంతకు ముందు ఇచ్చిన జీవోలను చదివి వినిపిస్తారు. ఎవరికి ఇచ్చారు? ఎందుకు ఇచ్చారు? వారు సమాధానం చెప్పకుండా కావాలని వితండవాదం గా ఉంది. సభను సరిగా నడుపుకోడానికి, ప్రభుత్వం నుంచి తెలుసుకోడానికి ఎక్కడైనా ఉంటే తప్పకుండా నిలదీయవచ్చు. అందుకని కార్యక్రమాలకు అడ్డు తగిలి, సభను నడవకుండా చేయడం మంచిది కాదు. దయచేసి ఆలోచించాలి.

మిస్టర్ స్పీకర్ : నిన్న జరిగిన దానికి వారు జవాబిస్తారు.

( అంతరాయం)

The Government has made its stand very clear. Now, we will go to the reply.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రోశయ్య గారు ఒక మాట చెప్పారు. ఎల్లంపల్లి పైన చర్చ కావాలని. అదే మాదిరిగా శ్రీనివాస్‌గారు కూడా ఒక మాట చెప్పారు. మీరు ఎవిడెన్సు ఇవ్వండి, ఎంక్వయిరీ వేస్తాము అన్నారు. చాలా ఉన్నాయి. ఒక్క ఎవిడెన్సు మాత్రం కోట్ చేస్తాను, దాని పైన మీరు నిర్ణయం తీసుకోండి. The Government has issued G.O.Ms.No.2043, dated 28-11-2005. Para 3 of the Government Order says that " In the reference third read above, M/s Cyber City Builders and Developers, Secunderabad have represented that out of the above mentioned extent, which is proposed for exemption by the Special Officer and Competent Authority, U.L.C., Hyderabad, an extent of 36.35 acres is already in its possession by virtue of registered agreement of Sale cum G.P.A. No.11544 and 11545/05, dated 15-06-05 entered into with it by the legal heirs of late Sri Sreeramulu, the surpluse land holder. "

ఉ. 10 . 20

అంటే ఒక రియల్ ఎస్టేట్ కోసం ఈ పేరాలో మీరు చూస్తే, 36 ఎకరాల 35 గుంటలు ఇచ్చారు . ఇందులో స్పెసిఫిక్‌గా రీజన్ ఇచ్చారు . ఎగ్జాంపుల్ కూడా ఒకటి చెప్పాను . ఎగ్జాంపుల్ కాదు . రెండు జివోలు 455, 456 జివోలు చెప్పాను . ఇవి ఇచ్చిన తరువాత మీరు కొన్ని ఎగ్జాంపుల్స్ చెప్పారు . మేము అడిగేది ఎల్లంపల్లి గురించి చర్చించాల్సిన అవసరం ఉంది . అది కూడా క్లియర్ కావాలి . ఒక జుడీషియల్ ఎంక్వయిరీ వేయిస్తే, సిటింగ్ జడ్జి ద్వారా పెట్టండి . మేము చేసిన తప్పులు రిఫర్ చేయండి, ఇవి కూడా రిఫర్ చేసి మొత్తం రిఫర్‌చేసి ఎవరు తప్పులు చేస్తే జుడీషియల్ ఎంక్వయిరీలో వస్తుంది . ఎల్లంపల్లికి అందరం పోదాము . మాకు అభ్యంతరం లేదు . మేము ఆఫర్ చేస్తున్నాము . అప్పుడు జరిగినా, ఇప్పుడు జరిగినా, అవసరమైతే హైదరాబాద్‌లో మీరు ఎందుకు ఇచ్చారు, మేము ఎందుకు ఇచ్చాము అనేది మొత్తం ఎంక్వయిరీ వేయిస్తే జుడీషియల్ ఎంక్వయిరీలో మొత్తం తేలుతుంది . ఒక సిటింగ్ జడ్జి ద్వారా జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను .

డా వై . ఎస్ . రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడుగారు కోరినవిధంగా జుడీషియల్ ఎంక్వయిరీ సిటింగ్ హైకోర్టు జడ్జితో వేయడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు .

MR. SPEAKER: The rest of the questions are deemed to have been answered. Now, we will get on to the short discussion on Sripadasagar Project.

శ్రీ జి . కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అర్బన్ ల్యాండ్ సీలింగ్ కాకుండా మామూలు భూములకు కూడా ఎంక్వయిరీ వేస్తారా ?

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): We are also part of the House.

MR. SPEAKER: This is the demand, which has come and the Government has accepted to it. ఒకసారి యునానిమటీ వచ్చింది .

SRI AKBARUDDIN OWAISI: We should also be given opportunity and chance to speak.

శ్రీ జి . కిషన్ రెడ్డి : మిగతా ల్యాండ్ హోల్డర్లకు ల్యాండ్ ఎలాట్ చేశారు . అది కూడా ల్యాండ్ సీలింగ్ క్రిందకు వస్తుందా రాదా ?

MR. SPEAKER: When the matter is resolved, it is not necessary that every Member should speak on it.

డా జి . విజయ రామారావు : స్టేటస్‌కో మెయిన్‌టెయిన్ చేయకుండా సంవత్సరాల తరబడి ఎంక్వయిరీ జరిగితే ఏమవుతుంది ?

MR. SPEAKER: The demand has come from one quarter of the House and the Government has accepted to it. When the matter is settled, it is not mandatory to give opportunity for other Members also.

(INTERRUPTIONS)

The Government has agreed to the demand, which came up in the House. Kindly understand.

## ప్రభుత్వ బిల్లు

## 2006, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI PINNAMANENI VENKATESWARA RAO: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2006. "

MR. SPEAKER: Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2006. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ప్రశ్న నెం.91 (కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI: Till the judicial enquiry is completed no new G.O., should be issued and the G.Os. already issued should be cancelled.

(Interruptions from Sri G. Kishan Reddy)

MR. SPEAKER: The matter is closed and you just cannot continue like this.

SRI AKBARUDDIN OWAISI: What about the terms and conditions of the judicial enquiry?

MR. SPEAKER: It will come up. The matter is very clear. A demand has come in and the Government has agreed to it.

SRI AKBARUDDIN OWAISI: Lands have been issued to the builders. Atleast the constructions should be stopped till the judicial enquiry is completed.

DR. G. VIJAYA RAMA RAO: Sir, status quo must be maintained, other wise the builders will complete their constructions.

MR. SPEAKER: **The shorts notice questions have been postponed.** Now, we will start with the reply of the Government.

(INTERRUPTIONS)

The Government has agreed for the demand. Now, you leave it there.

SRI AKBARUDDIN OWAISI: Precious lands of Telangana region is going. Issuing of pattas has been banned in Hyderabad City but the G.Os., are issued for the builders and the construction companies.

MR. SPEAKER: Now, no more on this. We will get on to the reply.

SRI AKBARUDDIN OWAISI: What is the time frame for the judicial enquiry?

MR. SPEAKER: It will come up. The Government has agreed for the judicial enquiry and all these issues will come up. As far as the weaker sections housing is concerned, the Government has announced.

SRI Y. RAMAKRISHNUDU: Point of clarification.

MR. SPEAKER: There is no need for the clarification.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

The demand came from certain quarters. They wanted judicial enquiry and the Government came forward. I have made it very clear.

(INTERRUPTIONS)

You know that the Government has agreed for the judicial enquiry. You are also aware about the procedures that are followed in the judicial enquiry.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

ఉ.10.30

MR. SPEAKER: We will leave it there.

SRI AKBARUDDIN OWAISI: The constructions should be stopped.

MR. SPEAKER: Now, we will leave it there. Kindly understand. Let the Minister give his reply.

SRI AKBARUDDIN OWAISI: The construction should be stopped. No activity should go on.

MR. SPEAKER: You know that when once judicial enquiry is ordered what has to be followed or what has to be adopted will be decided. All this will be applied when once judicial enquiry is agreed upon. It has, already, been agreed.

SRI AKBARUDDIN OWAISI: The construction should be stopped. The land allotted to the builder should be cancelled. Big builders are given pattas.

శ్రీ పి. కేశవ్‌: తమరికి అర్థం అయింది చెప్పండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్‌: నేను ఏమి చెబుతాను.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్‌: మాకు అర్థం కాలేదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్‌: మీ డిమాండ్, జుడీషియల్ ఎంక్వయిరీకి వారు ఒప్పుకున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఇదే సమస్య అధ్యక్షా, 10 రోజుల నుండి సమాధానం చెప్పడానికి తయారుగా ఉన్నాను. ఏదో ఆటంకాలు పెడుతున్నారు. నేను ఏక సంధాగ్రాహిని. అష్టావధానిని కాదు. హౌజ్ ప్రశాంతంగా ఉంటే అనేక సమస్యల మీద ప్రభుత్వ పరంగా స్పష్టంగా సమాధానం చెప్పడానికి అవకాశం నాకు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

డా. జి. విజయ రామారావు: స్టేటస్‌కో మెయిన్‌టైన్ చేయడానికి సంవత్సరాల తరబడి అవుతోంది...

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI: The demand was made by the TDP.

MR. SPEAKER: It is not a question as to who has demanded. The question is the demand has been agreed upon. It has been agreed. Demand for judicial enquiry has been agreed upon. Now leave it there.

SRI AKBARUDDIN OWAISI: We welcome the announcement of judicial enquiry.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): జ్యుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకున్నాము. దీనికి ఇంకా రాద్ధాంతం ఎందుకు? టర్మ్స్ స్పీకర్‌గారు డిసైడ్ చేస్తారు. What is that we can do? ఎల్లంపల్లి మీద రిప్లయి ఉంది, ముఖ్యమైనది. వారు వద్దు అంటే ఏమి చేస్తాము. మేము ఏమి చేయగలుగుతాము.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: జ్యుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకున్నారు. దానికి నేను స్వాగతం చెబుతున్నాను. దానికి టర్మ్స్ అండ్ రెఫరెన్స్ మీరు ఫిక్స్ చేయాలి. అసెంబ్లీలో ఏమి జరిగిందో, దాని ప్రకారంగా, ఆ ప్రొసీడింగ్స్ అన్నీ పెట్టుకుని దాని ప్రకారంగా చేయాలి. అన్ని పార్టీలు కోరేదేమంటే ఆ జీ.ఓలన్నింటిని అబెయన్స్‌లో పెట్టండి. జుడీషియల్ ఎంక్వయిరీ పెట్టండి, తరువాత ఇంప్లిమెంట్ చేయండి. అంతవరకూ కన్‌స్ట్రక్షన్స్ ఆపండి. ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా అంతవరకూ జి.ఓని అబెయన్స్‌లో పెట్టాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Rules are there. Procedures are very clear. Whenever enquiry is ordered either through House Committee or through judicial process there are procedures to be followed. Definitely, procedures will be followed and adopted. ఆంబిగ్విటి ఏముంది. When it comes to the House Committee we can go through all the terms and conditions and we will decide. We cannot entirely decide the terms and conditions of the judicial enquiry. As far as judicial enquiry is concerned the concerned authority will look into the matter.

SRI AKBARUDDIN OWAISI: First of all, we welcome the decision taken by the Government and the Hon'ble Chief Minister. The second thing is that a few lands are allotted to the builders. Till the judicial enquiry goes on these G.Os should be kept in abeyance. No construction activity should be allowed by these builders and no lands should be allotted to these builders. Issue of pattas has been banned for poor people but issue of G.Os for builders is continuing. No further G.Os should be issued. Terms and conditions should be laid down. This is what we wanted to state.

MR. SPEAKER: That is enough. You have putforward your views.

డా. జి. విజయ రామారావు: ఈ జి.ఓలో ఉన్న లబ్ధిదారులు వేలాది ఎకరాలలో, వందలాది లబ్ధిదారులందరూ అందరూ తెలంగాణా వారు. తెలంగాణాకి సంబంధించిన భూములు. దీని స్టేటస్‌కో మెయిన్‌టైన్ చేయకపోతే, ఎంక్వయిరీలో వారు పర్మనెంట్ స్ట్రక్చర్‌తో వస్తారు. తరువాత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయించడం సంతోషిస్తున్నాను. ఇంతకుముందు బిల్డర్స్‌కి ఇచ్చిన మాట చెబుతున్నారు. ఇప్పుడు ఇచ్చింది ఉన్నాయని అంటున్నారు. ఈ రెండింటికి సంబంధించిన గతం, ఇప్పటి జీ.ఓ రెఫరెన్సెస్ ఇచ్చుకుంటూ బిల్డర్స్‌కి ఇచ్చినివి ఆపుకుంటూ ఆ రెఫరెన్స్ తమరు చెప్పిన ప్రొసిడ్జర్ కరెక్ట్. దానిలో విత్ రెఫరెన్స్‌టు సో అండ్ సోఅని క్లియర్ కట్‌గా పెట్టండి. భూముల దుర్వినియేగం అంటే ఎలా?

MR. SPEAKER: I will examine the entire proceedings.

శ్రీ చాడ వెంకటరెడ్డి: ముఖ్యమంత్రిగారు జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసినందుకు దానికి స్వాగతిస్తున్నాను. దీనికి సంబంధించి గత ప్రభుత్వ కాలంలో బిల్డర్స్ ఇతరులకు కేటాయించింది, ఈ ప్రభుత్వ కాలంలో జీ.ఓలన్నీ కూడా అబెయన్స్‌లో పెడుతూ, టైమ్ బౌండ్ పెడితే బాగుంటుంది.

శ్రీ జి . కిషన్ రెడ్డి: రాష్ట్రంలో ఈ రోజు, అర్బన్ ల్యాండ్ సీలింగ్ కాకుండా ఈ రోజు ఏ రకమైన పేపర్ యాడ్ లేకుండా ఏక పక్షంగా అనేక కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలకు, వ్యాపార సంస్థలకు ఇండస్ట్రీస్‌కి ల్యాండ్స్ అలాట్ చేశారు. ఈ రోజు ఐపిఏ భూములు, జహేజా గ్రూప్‌కానీ, ముధుకాన్‌కానీ, రాంకీ కానీ అనేక కంపెనీలకు ఇచ్చారు. జుడీషయల్ ఎంక్వయిరీలో అవన్నీ రావాలని కోరుతున్నాను.

MR. SPEAKER: You have made your point now.

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి): గౌరవనీయులైన అపోజిషన్ లీడర్‌గారిని తమ ద్వారా కోరేదేమంటే, వారు తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఎన్ని జుడీషియల్ ఎంక్వయిరీలు చేశారు? రిజల్ట్స్ ఏమి వచ్చాయి. కానీ వారు జుడీషియల్ ఎంక్వయిరీకి ఓ.కె. అన్నారు. అసలు ఇది ఏమీ లేదు. కండి దుడుపు చర్య మాత్రమే. అది అవసరం లేదు. ప్రభుత్వం ఏమి చేస్తుందో చేయనివ్వండి. That is an eye wash.

MR. SPEAKER: We will leave it there.

ఉ.10.40

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, జుడీషియల్ ఎంక్వైరీ వేసినప్పుడు వాటిపై వారు స్టే లు తెచ్చుకోవడం గతంలో చాలా సందర్భాల్లో చూశాము. నేను చంద్రబాబునాయుడు గార్ని కోరేది ఏమంటే దయచేసి మళ్లీ ఈ జుడీషియల్ ఎంక్వైరీ పై కూడా స్టే కోసం ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను.

MR. SPEAKER: We will leave it there. Minister for Irrigation.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, రఘువీరారెడ్డి గారు దారుణంగా మాట్లాడుతున్నారు. ఎంక్వైరీ గురించి మేమంతా డిమాండ్ చేశాము. ముఖ్యమంత్రి గారు ఇక్కడ లేరు. వారిని ఇక్కడకు రానీయండి. ఈ విధంగా చౌకబారు మాటలు మాట్లాడడం కరెక్ట్ కాదు. ఈ రోజు రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ కంపెనీలకు ఇచ్చారు. వారు కన్‌స్ట్రక్షన్స్ చేస్తున్నారు. అప్పటి వరకు, జారీ కాబడిన జి.ఓ.లను అబేయన్స్‌లో పెట్టండి. ఇది మా అందరి అభిప్రాయం. టైమ్ బౌన్డ్ ప్రోగ్రాం పెట్టుకొని జుడీషియల్ యింక్వైరీ చేయాలని మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, చౌకబారు కానే కాదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు చెక్ చేసుకోవాలని కోరుతున్నాను. ఒకవేళ ఏమైనా ఉంటే నేను రెక్టిఫై చేసుకోడానికి రెడీగా ఉన్నాను. జస్టిస్ సోమశేఖర్ కమీషన్‌పైన ఎందుకు స్టే తెచ్చుకొన్నారు? ఏలేరు భూములపై, ఐ.ఎమ్.జి. భూములపై ఎందుకు స్టే తెచ్చుకొన్నారు? వారి అత్త వేసిన కేసుపై ఎందుకు స్టే తెచ్చుకొన్నారు?

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: There is no response from the Government.

MR. SPEAKER: No more on this. Now, we are going to take reply on Short Discussion.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా లిబరల్‌గా స్పందించి జుడీషియల్ యింక్వైరీకి ఒప్పుకొన్నారు. జుడీషియల్ ఎంక్వైరీ ఏ అంశాలపై అంటే which have been raised here. It is very clear. దీంట్లో అనుమానం లేదు. ఏ ఏ అంశాలు రెయిజ్ చేయబడ్డాయో, ఏ ఏ అంశాలపై అనుమానాలు వచ్చాయో , వారి ప్రభుత్వంలోని కానీ, మా ప్రభుత్వం వచ్చిన తరువాతవికానీ దానికి కటాఫ్ డేట్ పెట్టి అక్కడి నుండి జుడీషియల్ ఎంక్వైరీ జరుగుతుంది. దీంట్లో మరో రకమైన ఆలోచన చేయనక్కర లేదు. మేము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాము. మా చిత్తశుద్ధిని, మా మంచితనాన్ని అప్రీషియేట్ చేయాలి. మేము ఊహించని రీతిలో ముఖ్యమంత్రి గారు ఒప్పుకొన్నారు. మళ్లీ దానికి మేము కండీషన్స్ పెడతాము, మేము చెప్పినట్లు ప్రభుత్వం నడపాలంటే ఇది జరిగేది కాదు. Whatever that has been discussed in the House. ఏ ఇష్యూలైతే ఈ సభలో రైజ్ చేయబడ్డాయో వాటన్నిటిని ఖచ్చితంగా టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో పెట్టడం జరుగుతుంది.

MR.SPEAKER : Now, before we get on to the reply of the debate on Sripada Sagar I give tea break for ten minutes and after tea break the reply will begin.

(The House then adjourned for tea break at 10.44 A.M)

**(The House met at 10.58 a.m. with the Hon'ble Speaker in the Chair)**

(Members belonging to all Opposition Parties started demanding for copies of the G.O.)

MR. SPEAKER : It is a judicial enquiry. It is not a House Committee. The way judicial enquiry goes on, you know. We will hand it over to judiciary. It will be given to them. They will take necessary action. Now, let us leave it here.

SRI AKBARUDDIN OWAISI : Only one word should be added Sir, that construction work will not be allowed. Otherwise, they will go ahead with the construction. Construction work should be halted at once.

(అంతరాయం)

MR. SPEAKER : Now the Government have agreed. You know there are certain norms to be followed. Certain issues have to be taken up. This will go on as per the normal practice. Whatever measures have to be taken up for a judicial enquiry, they will be taken care of.

SRI AKBARUDDIN OWAISI : Builders are going on with construction work sir. We want the construction work to be halted.

MR. SPEAKER : They have come forward for the judicial enquiry as per the request of the Members of this House. Now, once the judicial enquiry is ordered, you know what has to be followed. Because they have agreed for a judicial enquiry, basing on certain issues raised in this House, obviously, all these aspects will be covered in that. Why don't you understand this?

SRI P. KESHAV : The G.O. should be kept in abeyance.

MR. SPEAKER : We cannot keep conditions to judiciary. It will go on.

SRI AKBARUDDIN OWAISI : All the construction activity should be stopped. Kindly understand. Builders are going ahead with construction.

MR. SPEAKER : What is this? There should be some seriousness in this. I said, we cannot put conditions before the judiciary. We have certain limits, certain restraints and certain constraints. We all have to go by that. These are our issues. There has been practices. The conventions have to be followed. We just cannot go and say, do this or do that.

SRI P. KESHAV : The Government can enforce conditions.

ఉ.11.00

## లఘు చర్చ
## శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపై (కొనసాగింపు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, దయచేసి ఈ హౌస్‌ని ఆర్డర్‌లో పెడితే అన్ని సందేహాలకు, అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఉంది. గత 10 రోజుల నుంచి నాకు అవకాశం రావడం లేదు చెప్పింది చెప్పినట్లుగా చెప్పిందే చెప్పి కాలయాపన

జరిగింది. ప్రభుత్వ పరంగా ఇచ్చే సమాధానం కూడా ఓపికపట్టమని ఈ సభలో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేస్తే నేను ఇచ్చే జవాబులు ఏ మేరకు సరిగ్గా ఉన్నాయో, మీ ఆరోపణలు ఏ మాత్రం నిజం అవుతుందో తేలిపోతుంది దయచేసి ఈ హౌస్‌ని ఆర్డర్లో పెట్టమని నేను కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్: ఇప్పుడు శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపైన మినిస్టర్ రిప్లయి వున్నది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, వాళ్లకి రిప్లయి వినాలని ఉన్నట్టు లేదు, వాస్తవాలు తెలుసుకోడానికి ఇష్టం లేదు, ఆరోపణలు చేసి పోదామని అనే వాళ్లకు వాస్తవాలు తెలుసుకొనే ఇష్టం లేనట్టు వుంది. ఏదో ఒక ఇస్యూ, అసలు సమాధానం రాకుండా అడ్డుకుంటున్నారు.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపైన మాట్లాడుతున్నారండీ.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఇది ఎక్కడిది, అధ్యక్షా,

మిష్టర్ స్పీకర్: అందరూ మాట్లాడారు, ఎవ్విరి థింగ్ ఈజ్ ఓవర్, ఈ వైపున చర్చ క్లోజ్ చేయమని అన్నారు. No more speakers on Sripada Sagar Project. Minister will reply. After the reply, you will get clarifications. Everything is over. ప్రపోర్షనేట్ ఎవరికి ఎంత సమయం ఇచ్చారో చెప్పమంటే చెప్పి వినిపిస్తాను మీకు. సమయం అనేది ప్రపోర్షనేట్‌గా ఇస్తాము. ఆ సమయం ఎంత ఇవ్వాలో ఇచ్చాను. మీరు రిక్వెస్టు చేస్తున్నారు, నేను ఏమి చెప్పాను. You will be given time in clarifications. Dr.Janardhana Reddy Garu, now we have to go on. Today, the Minister will reply. After that clarifications.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, కనీసం ఈ రోజుకైనా ఈ పూటకైనా, ఈ సమయంలో అయినా నాకు సమాధానం ఇచ్చే అవకాశం ఇచ్చారు కాబట్టి మొదట మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ సభ లోపల నేను 10,12 రోజుల నుంచి వారు ఆరోపించిన అంశాల మీద జవాబు చెప్పడానికి నేను తయారుగా ఉన్నాను.

మిష్టర్ స్పీకర్: జనార్ధనరెడ్డిగారు మీరు మాట్లాడతామన్నారు. నేను చెప్పాను మీకు, 5 నిముషాలు కాని 5 గంటలు కాని, no, I am sorry. It is not agreed. You cannot all the time compel the Chair like this. I am soryy. నేను ఏ పార్టీకి ఎంత సమయం ఇచ్చానో నేను చెబుతాను. No, I am not allowing any more discussion on this subject. Reply by the Minister and then clarifications. The issue is very clear. మీరు ఇంకా కావాలంటే మినిష్టర్‌గారి రిప్లయి తరువాత, you seek clarifications. That's it. ఈ రోజు పూర్తి చేయండని రామకృష్ణుడుగారు మీరు చెప్పారు. Now, now more on this. I said no, Ramakrishnudu Garu. రిప్లయి అయిపోయినా తరువాత ఒక నిముషం కాదు 3 నిముషాలు క్లారిఫికేషన్ తీసుకోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఇప్పటికైనా ఈ హౌస్ ఆర్డర్లో వుంటే వాళ్లు లేవనెత్తిన ప్రతి అంశానికి ప్రతి ప్రశ్నకు ప్రతి సంశయానికి ప్రతి ఆరోపణకు ప్రభుత్వ పరంగా సమాధానం ఇవ్వడానికి తయారుగా ఉన్నాను. ఈ రకంగా10 రోజులుగా తయారు అయినప్పటికి కూడా నాకు ఈ అవకాశం ఇంతవరకు రాలేదు. ఇప్పుడు వచ్చింది, ఈ అవకాశం దృష్ట్యా నేను మొదలే చెప్పాను ప్రతి అంశానికి సమాధానం చెప్పిన తరువాత మళ్లీ ఏమైనా క్లారిఫికేషన్సు వుంటే మళ్లీ సందేహాలు వుంటే గతంలో మాదిరిగా ఇప్పుడు కూడా అన్నిటికి కూడా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. ఈ నెల 2వ తేదీన వేసిన ప్రశ్నకు

దానికి అనుగుణంగా జరిగినా ఈ సభ లోపల జరిగిన కార్యక్రమం వున్నదో రాష్ట్ర ప్రజలందరూ చూశారు. 2వ తేదీని ప్రశ్న వేసి ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం స్పష్టమైన సమాధానాన్ని ఇచ్చిన తరువాత కూడా తమ దగ్గర ఏదో కాగితం ఉందని ఆరోపణ చేస్తూ ఆ రోజు ఈ సభలోపల కాగితాలను మీకు ఇవ్వకుండా ప్రభుత్వానికి అందచేయకుండా బయటకు వెళ్లిపోయి పత్రికల వాళ్లకి మాత్రమే ఇచ్చి మళ్లీ మూడవ తేదీన హౌస్ లోకి వచ్చారు. మళ్లీ మూడవ తేదీన కూడా స్పష్టంగా మేము అడిగాము మీ దగ్గర ఆధారాలు వుంటే ఈ ప్రభుత్వానికి అంద చేయండి గౌరవ సభా అధ్యక్షుల ద్వారా అందచేస్తే దాని మీద పూర్తి సమాచారం ఇస్తామని చెప్పిన తరువాత దాదాపు 2,3 గంటలకు సమయాన్ని వృధా చేసి చివరికి కాగితాలు మీ ద్వారా పంపించడం జరిగింది. ఆరోజు వచ్చిన తరువాత బయటకువెళ్లేసి ఈ కాగితాలు దాదాపు 35 పేజిలు ఒక నోట్ ద్వారా మాకు అందచేసినారు. I will come back to that letter. But the point is this is for Yellampalli Lift Irrigation for 2 lakh acres in Karimnagar area. ఇది పూర్వపరాలు కొంత చెబితే బాగుంటుందనే ఉద్దేశ్యం . దీనికి ఏరకంగా అంకురార్పణ జరిగిందో ఎందుకు చేయవలసి వచ్చిందో అనేది ఈ రెండు మాటలు చెప్పకపోతే ఈ ప్రాజెక్టు విషయంలో అపోహలు ఉండడానికి ఆస్కారం వుంటుంది. దయచేసి నాకు అవకాశాన్ని ఇవ్వాలని చెబుతున్నాను. నేను మొదలే చెబుతున్నాను, ప్రతి అంశానికి ఈ సభ లోపల ప్రజలకు తెలియచేయడానికి ఎవరు ఏమి మాట్లాడింది తెలియచేయడానికి నాకు అవకాశం ఇవ్వాలని నేను కోరుతున్నాను. మీకు తెలుసు, మీరు నిజామాబాదు జిల్లా నివాసి, తెలంగాణా ప్రాంతం వారు, గోదావరిలో నీళ్లు ఎన్ని ఉన్నాయో నీళ్లు ఏ మేరకు మనం వాడుకోగల్గుతున్నామో ఏ మేరకు సముద్రం పాలు అవుతుందో నేను చెప్పాల్సిన అవసరం లేదు. గోదావరి జలాలు వాడుకోడానికి ముఖ్యంగా తెలంగాణాలో మెట్ట ప్రాంతం, ఎగువ ప్రాంతం, కరువు పీడిత ప్రాంతం, వెనుకబడిన ప్రాంతం దుర్భిక్ష ప్రాంతం, భుగర్భ జలం అడుగంటిన ప్రాంతం, వర్షపాతం తక్కువ ఉన్న ప్రాంతానికి ఎత్తిపోతల ద్వారా కాక మరేమోక్షం లేదనేది అర్థం చేసుకున్న ఈ ఎత్తిపోతల కార్యక్రమాలకు ఈ ప్రభుత్వం అంకురార్పణ చేసింది. ఇది 2004లో ఈ ప్రభుత్వం వచ్చిన మరుసటి రోజు నుంచే నీటిపారుదల రంగానికి ప్రాధాన్యత ఇస్తూ జలయజ్ఞాన్ని తీసుకొచ్చిన సంగతి జల యజ్ఞాలు కార్యక్రమం చేస్తున్న సంగతి మీకు బాగా తెలుసు.

ఉ.11.10

ఎల్లంపల్లి విషయంలో ఎగువ ప్రాంతమైన, వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణాకు ఇది హార్ట్ వంటిది. ఎల్లంపల్లి మాత్రమే తెలంగాణాకు శరణ్యం కాబట్టి దీనిని సత్వరం చేపట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జూన్‌లో మొట్టమొదటిసారిగా శాసనసభ సమావేశాలు జరిగేప్పుడు ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి ప్రజాప్రతినిధులందరూ కలిసి తీసుకువెళ్లిన సందర్భంలో కేవలం ఒక్క అరగంటలో ఒక నిర్ణయానికి వచ్చి మనం పునాది వేద్దామన్నారు. ఈ ప్రాజెక్ట్ చేపడదామని నిర్ణయించి జులై 27 నాడు, subject to correction, దీనికి పునాదిరాయి వేయటం జరిగింది. ఆనాడు మొదటి ఫేజ్‌లో బ్యారేజ్ నిర్మాణం, ఎన్.టి.పి.సి.కి ఆరున్నర టి.ఎమ్.సి.ల నీరు అందచేయాలనుకున్నాము. తరువాత రెండవ దశలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. దీనికి పునాదిరాయి వేసేప్పుడు అక్కడి ప్రజాప్రతినిధులు, ఇంజనీర్లు కొంతమంది కలసి ఇంకా పెద్ద డ్యామ్ కట్టాలని, హైట్ పెంచాలని మాట్లాడిన సందర్భంలో అక్కడికక్కడే దానిని 148 మీటర్ల హైట్‌కు పెంచే నిర్ణయాన్ని తీసుకుని ఆ రకంగా అంచనాలను తయారుచేయమని ఇంజనీరింగ్ అధికారులకు చెప్పటం జరిగింది. ఆవిధంగా ఆ కార్యక్రమం జరిగింది. ఆ రకంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను ఈ ప్రభుత్వం నిర్ణయించి త్వరితగతిన ఈ నదీజలాలను వాడుకునే దిశలో సాగునీరు అందించటంతోపాటు త్రాగునీరు అందించటానికి ప్రయత్నాలుచేసే ఒక బృహత్తర కార్యక్రమాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం చేపట్టింది. రెండు సంవత్సరాల కాలంలో కొన్ని, అయిదు సంవత్సరాల కాలంలో కొన్ని ప్రాజెక్టులను పూర్తిచేయాలని, అందుకు ప్రపంచంలోని క్రొత్త పద్ధతులను వినియోగించుకోవాలని అనుకున్నాము. గతంలో 10, 20, 30 సంవత్సరాలనుండి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉంటూ వస్తున్నాయనే అనుభవాన్ని గమనంలోకి తీసుకుని క్రొత్త పద్ధతుల్లో కార్యక్రమాలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినది.

అందులో భాగంగానే ఇ.పి.సి. సిస్టమ్ వచ్చింది. తెలుగుగంగ 20 సంవత్సరాలుగా అట్లానే ఉన్నది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే మొదటిసారిగా నీరు విడుదలచేయటం జరిగింది. ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్ట్ 1994లో మొదలుపెడితే 2004-05 వరకు నీరు ఇవ్వలేదు. ఎస్.ఆర్.బి.సి. పనులు చాలా సంవత్సరాలుగా నత్తనడక నడుస్తున్నాయి. ఇటువంటివి పునరావృతంకాకుండా, ప్రాజెక్ట్లు సంవత్సరాల తరబడి, దశాబ్దాల తరబడి పూర్తికాకుండా నిధుల కేటాయింపుతోపాటు క్రొత్త పద్ధతులను పాటించటం జరుగుతోంది. మేము గర్వంగా చెబుతున్నాము, డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఈ కార్యక్రమం తీసుకున్న తరువాత మొట్టమొదటిసారిగా 2 సంవత్సరాల కాలంలో, వచ్చే ఖరీఫ్ నాటికి దాదాపు ఏడున్నర లక్షల ఎకరాలకు నీరందించటం జరుగుతోంది. చరిత్రలో ఏనాడు రెండు సంవత్సరాల కాలంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టిన దాఖలాలు లేవు. నూతన విధానాలు, మెరుగైన విధానాలతో ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతోంది. ఈ రకంగా కార్యక్రమాలు జరుగుతుంటే ఈ సమస్య వచ్చింది. ఇదేమి సమస్య? త్వరితగతిన నదీజలాలను వినియోగంలోకి తెచ్చేవిధంగా ప్రాజెక్ట్లు నిర్మిస్తే వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. వాస్తవానికి ఈమధ్య కాలంలో జరిగిన ఎన్నికల ఫలితాలు కనపడుతున్నాయి. చాలాచాలా ఆరోపణలు చేస్తున్నారు. చాలాచాలా విషయాలు మాట్లాడుతున్నారు. పద్ధతులు, విధివిధానాలమీద మాట్లాడుతున్నారు. అడ్డుకోవటానికి న్యాయస్థానాలవద్దకు వెళ్లారు. బురదచల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఒక్క మాట చెబుతాను. మీకు తెలియనిది కాదు. ఈ హౌస్ ప్రొసీడింగ్స్ ఉన్నాయి. ఈ సమస్య వచ్చిన తరువాత లైబ్రరీనుండి అన్నీ తెప్పించుకుని చదివాను. ఇందులో ఏముంది? ప్రభుత్వపరంగా జలయజ్ఞం మొదలుపెట్టిన తరువాత ఏనాడు కూడా ఒక ప్రాంతంలో మరో 5,000 ఎకరాలకో నీరు కావాలనిగాని, మరో ఊరికో లేక మరో గ్రామానికో మంచినీటి వసతి కల్పించాలనిగాని, ఇప్పుడు చేపడుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా ఎక్స్టెన్షన్ కావాలనిగాని, మరింత మెరుగైన కార్యక్రమాలు తొందరగా చేయాలనిగాని ఏనాడూ వారు అడగలేదు. ఈ హౌస్లో ఆరోపణలు, తిట్లువంటి కార్యక్రమాలతో అడ్డుకునే ప్రయత్నం జరిగింది. 35 పేజీల నోట్ ఇచ్చి ప్రభుత్వపరంగా సమాధానం ఇవ్వమని కోరారు. First Page is about the question. I will come back to that later. Though Second Page is not a part of the question, they have written, "శ్రీపాదసాగర్ను స్కాన్స్కా సిమెంటేషన్ లిమిటెడ్కు అర్హత లేకున్నా బ్యారేజ్ కట్టబెట్టారు. మినిస్టర్గారు ఎంక్వైరీచేసి స్పీకర్గారికి చెబుతానని గత సెషన్లో చెప్పారు. ఇంతవరకు పెట్టలేదు"అని వ్రాసుకున్నది కూడా మాకు వచ్చింది. దీనితోపాటుగా ఇది కూడా వచ్చింది (ఒక పేపర్ చూపిస్తూ). ఫస్ట్ ఫేజ్ క్వశ్చన్వద్ద, ఆల్మోస్ట్ వెనుక భాగాన వారువ్రాసుకున్నది మాకు అందచేశారు, చాలా సంతోషం.

శ్రీ టి. దేవేందర్గౌడ్: లక్ష్మయ్యగారూ ఎప్పుడు ఇచ్చాము? ఈ కాగితం మేము ఇచ్చిందా, ఎవరైనా ఇచ్చిందా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: చెబుతాను, చెబుతాను, చాలా వివరంగా చెబుతాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్గారూ, ఏదైతే పేపర్ మీరు కోట్ చేస్తున్నారో ఆ పేపర్ మీకు ఛైర్ద్వారా పంపించబడినదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: Yes sir, గత సెషన్లో ఇచ్చారు. అక్టోబర్ 4 నాడు వీరు స్పీకర్ద్వారా వేసిన ప్రశ్నపై గందరగోళం సృష్టించి మీవద్ద ఉన్న కాగితం నిజమైన కాగితమా అని, ఇలాంటి కాగితాలతో ఈ ప్రభుత్వం అర్హత లేనివారికి అర్హత కల్పిస్తోందని ఆరోపణలు చేస్తూ వచ్చారు. మొదటిసారిగా ఈ ప్రభుత్వం జలయజ్ఞం మొదలుపెట్టిన తరువాత ఇలాంటి అనుమానాలు, ఆరోపణలు వస్తున్న తరుణంలో సాంకేతిక నిపుణలతో చర్చలు పెట్టాము. 2005 మార్చ్లో, it was the first or second debate, ఆ డిబేట్లో ఒక కాగితం చూపిస్తూ ఈ రకంగా చేశారని చెప్పారు. ఇది యధార్థం కాదు. ఇది యధార్థం కాదని, అన్ని అర్హతలను పరిశీలించి ఆమోదముద్ర వేయటం జరిగిందని, మీ అనుమానాలకు, ఆరోపణలకు ఆస్కారం లేదని చాలా స్పష్టంగా చెప్పాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇక్కడ మన ముందు ఉన్న సబ్జక్ట్ శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్. మేము రెండవ విషయంగా జలయజ్ఞంగురించి అడిగాము. జలయజ్ఞంపై డిస్కషన్ పెట్టినప్పుడు మీ ఫిలాసఫీ అంతా చెప్పండి. మీ ఫిలాసఫీ ఆ టైమ్లో

చెప్పండి. అది వేరే సంగతి. ఇప్పుడు శ్రీపాదసాగర్‌గురించి, ఐ.బి.ఎమ్. గురించి చెప్పమనండి. మీరు జనరల్ ఫిలాసఫీ చెబుతుంటే వినటానికి మేము రాలేదు. జలయజ్ఞంగురించి కావాలంటే తరువాత మాట్లాడదాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వారు చాలాకాలం స్పీకర్‌గా, మంత్రిగా ఉన్నారు. వారు మాట్లాడేప్పుడు నేను అడ్డుతగలలేదు. ఒకటి, రెండుసార్లు క్లారిఫికేషన్ కోసం అడిగాను. కొంచెం పేషెన్స్‌తో వినాలి. శ్రీపాదసాగర్‌గురించే మాట్లాడమంటున్నారు. దానిగురించే మాట్లాడతాను. 35 పేజీలలోని రెండవ పేజీలో ఇది ఉందని చెబుతున్నాను. దీనికి సమాధానం చెప్పాలా, వద్దా? వాస్తవాలు కూడా వినకుండాపోతే ఎట్లా? ఇది తప్పు. ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ప్రతిసారి వచ్చి ఇక్కడ ఒక కాగితం ఉందని అంటున్నారు. వారు ఇచ్చినప్పుడు నిజంగా .................. (అంతరాయం)

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): ఎప్పుడు ఇచ్చామో చెప్పమనండి సర్.

ఉ.11.20

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, తమరి ద్వారా ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ వైపు నుండి మీరు అనేకమైన మాటలు మాట్లాడారు. విషయాలను వివరించే ప్రయత్నం చేశారు. కేవలం మీరు ఇంత సేపు ఇన్ని మాటలు మాట్లాడిన తరువాత మేము రెండు మాటలుమాట్లాడుతుంటే వినడానికి కూడా ఓపిక లేకపోతే ఎట్లా? అధ్యక్షా, ఎల్లంపల్లి గురించి మాత్రమే కాకుండా అక్కడా ఇక్కడా అనేక విషయాలు వివరించారు. వివరించే సందర్భంలో మేం అడ్డు తగల లేదు. తమరు అనుమతించారు. వాళ్లు మాట్లాడుతున్నారు. సంబంధిత మంత్రి వివరించేప్రయత్నం చేస్తున్నప్పుడు వారికి కూడా అవకాశం వుండాలి కదా? దయచేసి నేను వారిని కోరేది ఒకటే. మీ గౌరవ సభ్యులైనటువంటి సుబ్బరాయుడు గారున్నారు. ఆయన బాధ్యత కలిగిన మనిషి. మంత్రిగా కూడా పని చేశారు. భగవంతుడు ఆయనకు పెద్ద గొంతు ఇచ్చాడు. అందువల్ల ప్రతి సారి ఎవరు మాట్లాడుతున్నప్పటికి కూడా పెద్దగా కేకలు వేస్తూ వుంటే ఇది ఎం మర్యాదా ? దేవేందర్ గౌడ్ గారూ, మీరు కాని చంద్రబాబు నాయుడు గారు మీరు కాని ఆలోచించండి. ఇది సాంప్రదాయబద్దంగా వుంటుందా? జవాబులు విన్న తరువాత మీకు సందేహాలు ఏమైనా వుంటే అడగండని మొదటే స్పీకర్ గారు మనవి చేయటం జరిగింది. కనుక దయచేసి వారిని జవాబులు చెప్పనివ్వండి. మీకు సందేహాలుంటే మరల తీర్చుకునే ప్రయత్నం చేయవచ్చు. కనుక ఈ రన్నింగ్ కామెంట్రీ ఏదైతే వుందో అది పద్ధతి కాదు. మా వైపున ఎవరైనా చేస్తూ వుంటే మేం చేయి పెట్టి ముఖ్యమంత్రి గారు, నేను దయచేసి ఆగమని మా వాళ్లను ఆపుతున్నాము. కాని మీరేం చేశారు? ఒక మర్యాదపూర్వకమైన సాంప్రదాయాన్ని అనుసరించాలి. కాని ఏమీపట్టనట్లుగా కూర్చొని వెనుక వాళ్ల కేకలు వేస్తూ వుంటే, లేకపోతే కొన్ని సందర్భాలలో కొందరు మిత్రులైతే లెగకపోతే లెగండి లెగండి ఇట్లానా? ఇది పద్ధతి కాదు. దయచేసి గౌరవప్రదంగా సభను నడుపుకుందాము.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, రోశయ్య గారు ఏదైతే చెప్పారో మాకు అబ్జెక్షన్ లేదు. వారు కూడా సబ్జెక్ట్ మాట్లాడితే మంచిది. నేను కాని, మా పార్టీ డెప్యూటీ లీడర్ కాని మాట్లాడితే ఎక్కడ కూడా డీవియేషన్ వుందేమో మీరే చూడండి. మీరుకూడా సబ్జెక్ట్ మాట్లాడితే మేము వింటాము. అట్లా కాకుండా మీరు సబ్జెక్ట్ కాకుండా జలయజ్ఞం, ఇంకొకటి మాట్లాడుతున్నారు. అది కూడా మాట్లాడండి. మాకు అబ్జెక్షన్ లేదు. కాని, దానికి మీరు సెపరేట్‌గా డిబేట్ పెట్టండి.అంతేకాని ఈ విధంగా ఇక్కడ తీసుకురావడం కరెక్ట్ కాదు. మీరు సబ్జెక్ట్ డీవియేట్ అయినప్పుడు తప్ప అదర్‌వైజ్ మేము అబ్జెక్ట్ చేయడం లేదు. ఇదే రోశయ్య గారు కాగితాల గురించి చెబుతున్నారు.కాగితాల గురించి మేము గట్టిగా అడిగితే ఇప్పుడు కాదు లాస్ట్

సెషన్‌లో ఇచ్చామంటున్నారు. అంటే మీరుమొత్తం లాస్ట్ అసెంబ్లీలోమాట్లాడింది కరెక్ట్ కాదు.మేము కొన్ని డాకుమెంట్స్ గవర్నమెంటుకు మీ ద్వారా పంపించాము.ఇంకొక సీల్డ్ కవర్ కూడా ఇచ్చాము. ఆ సీల్డ్ కవర్ మీ దగ్గర వుంది. డాకుమెంట్స్ వారికి పంపించారు. అది రెఫర్ చేస్తే మేము అబ్జెక్షన్ చేయడం లేదు. మేము చేయి లేపి మాట్లాడుతున్నట్లు రోశయ్య గారు చెబుతున్నారు. రోశయ్య గారూ, ఈ హౌస్‌లోఎవరు ఏమి మాట్లాడుతున్నారనేది ప్రజలందరూ చూస్తున్నారు. ఆ అవస్త మాకు లేదు. అది వారు గుర్తు పెట్టుకోవాలి.రోశయ్య గారు వయసుకు తగినట్లు హుందాగా వుండాలి. కాని కావాలని రెచ్చగొట్టేవిధంగా మాట్లాడడం మంచిది కాదని స్పీకర్ గారి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య: సార్, ఒకటే. జనం చూస్తున్నారనేది వాస్తవం. చూస్తున్నారు..... ఎప్పటికప్పుడు తీర్పు ఇస్తున్నారు. పూరుకోవటం లేదు. బాబు గారూ, మీరు ఎంతో బాధ్యత కలిగిన ప్రతిపక్షనాయకులే కాకుండా తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన మీరు గుండె మీద చేయివేసుకొని చెప్పండి. మీ ప్రక్కనున్న మిత్రులు లెగండి లెగండి అనేది మీరూ చూస్తున్నారా లేదా? అది సబబేనా? వెనకన వున్న వారి సభ్యుడు సుబ్బరాయుడు గారు ఎప్పుడు పడితే అప్పుడు పెద్ద గొంతు వేసుకొని మంత్రులకు అడ్డం వస్తూ వుంటే మీరు ఎప్పుడైనా సూచించేదానికైనా సుబ్బరాయుడు గారూ, కాస్త ఆగండి, వాళ్లను జవాబు చెప్పనివ్వండి అని ఎప్పుడైనా చెప్పారా అధ్యక్షా, సలహా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ..........

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Let the Hon'ble Minister will give his reply. The Hon'ble Members can seek clarifications later.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సార్ నేను చాలా విషయాలు మాట్లాడదామనుకున్నాను. సమస్య రాకముందు. కనుక పూర్వాపరాలు మాట్లాడడం కోసం నాకు మూడు, నాలుగు నిమిషాలు ఇవ్వండని చెప్పాను. కాని రెండు మూడు నిమిషాల్లోనే పూర్తి చేశాను. తరువాత I came to the subject. I came to the number of papers sent through you, Sir. ఆ విషయాలు మాట్లాడుతున్నాను తప్ప ఇంకొక విషయం మాట్లాడడం లేదు..మొదటి పేజీ గురించి తరువాత మాట్లాడతాను. రెండవ పేజీలో వీళ్లు రాసుకున్నది ఇలా వుంది. ఇది కూడా గత అక్టోబర్‌లో వచ్చిన ప్రశ్నకు సమాధానంగా నేను చెప్పిన సమాచారాన్ని తప్పు అని వాళ్లు ఏదో కాగితం ఇచ్చి ఈ కాగితం ద్వారానే ఈ ప్రభుత్వం స్కాన్‌స్కా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అర్హత కల్పించిందని ఆరోపణ చేస్తూ ఆ అంశాన్ని ఇందులో మెన్షన్ చేశారు. కాబట్టి ఇది 35 పేజీల్లో ఒక పేజీగా చేర్చారు. కాబట్టి దానికి సరియైన క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరమున్నదన్న ఉద్దేశంతో ఇస్తున్నాను. ఇది కోర్టు అక్టోబర్‌లో వేసిన ప్రశ్నకు వాళ్లిచ్చిన సర్టిఫికెట్ ఏదైతే వుందో ఈ సర్టిఫికెట్ చూపించారు. సో, ఈ సర్టిఫికెట్ మీరు మీ చేతులతో నాకు పంపించారు. దీనికి సమాధానంగా మొన్న ఏడవ తేదీన నేను మీ దగ్గరికి స్వయంగా వచ్చి దీని రెప్లై మీకు ఇచ్చాను. This is part of the House, now. It is not any more under somebody's custody. ఇప్పుడు దీనిపై ఎవరి కస్టడీ లేదు. ఇది హౌస్ కస్టడీలో వున్నది అధ్యక్షా. ఇది ప్రస్తావించినప్పుడు దాని మీద క్లారిఫికేషన్ ఇవ్వవచ్చు. కాని దీనివల్ల వారు ఏమేమో చేస్తున్నారని చెప్పడానికి చెబుతున్నాను తప్ప అసత్యమని కాని, అబద్దమని కాని వారు చేస్తున్న ఆరోపణల్లాగా వుండదు అధ్యక్షా. అంతేకాకుండా ఇదే సర్టిఫికెట్ చూపించారు(అంటూ ఒక సర్టిఫికెట్‌ను సభలో చూపించారు.) నేను ఆ రోజు ఓపెన్ డిబేట్‌లో చెప్పాను. ఏమని చెప్పాను? ఈ రోడ్ వర్క్, సర్టిఫికెట్‌తో సంబంధం లేకుండా ఇరిగేషన్ వర్క్స్‌తో సంబంధం వున్న సర్టిఫికెట్స్, ఎక్స్‌పిరియన్స్, విధి విధానాలు, టర్నోవర్ అన్నీ వున్నాయని, అన్నింటినీ నిర్ధారించిన తరువాతనే ఆ కంపెనీకి ఇచ్చామని మేము చెబితే వినలేదు. చాలా గోల చేశారు. ఓపెన్ డిబేట్‌లో గోల చేశారు. తరువాత చివరికి మేము ఫైల్స్ పెట్టడానికి నిర్ణయించకపోయేసరికి కూడా ఆరోజు గోల చేస్తే అది అయిపోయిన తరువాత పత్రికల వారికి మేము సర్టిఫికెట్స్ చూపించాము. మీడియా వారికి ఆ సర్టిఫికెట్స్ మేము

చూపించడం జరిగింది. అయినా కానీ వారు శాటిస్‌ఫై కాలేదు.అక్టోబర్‌లో జరిగిన ఈ సభ సమావేశాలలో కూడా ప్రశ్న రూపంగా తీసుకొచ్చి గోల చేసి ఈ సర్టిఫికెట్ ఇచ్చారు. దీనిలో ఏముంది అధ్యక్షా? ఏదో తొమ్మిది కోట్లు అని, ఇది రోడ్ వర్క్ అని, ఈ సర్టిఫికెట్‌తో మాత్రమే ఎంపిక చేశారని ఆరోపణ చేస్తూ మొదలు ఓపెన్ డిబేట్‌లో, తరువాత ఈ హౌస్‌లో సభా సమయాన్ని వృధా చేశారు. నేను ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం దగ్గర వున్న సర్టిఫికెట్స్‌లో కనీస అర్హతా, నియామకాలు అన్నీ వున్నాయి. అందుకే ఈ పేపర్స్ అన్నీ మీ దృష్టికి తెచ్చాను. ఇందులో చాలా స్పష్టంగా అన్ని అర్హతలు కలిగి వున్నా..అన్ని నియమనిబంధనలు వున్నా..... ఆ విషయాన్ని ఈ ప్రభుత్వం బాధ్యతాయుతంగా చెప్పినా వినకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, నమ్మించేందుకు మేము మోసం చేస్తున్నామని చెప్పేవిధంగా సభను తప్పుదోవ పట్టించడమేకాకుండా ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపించేవిధంగా కాలయాపన చేస్తూ ఈప్రాజెక్టులను అడ్డుకోవడానికి చేస్తున్న సంగతిని మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేయడానికి నేను ఇది చెబుతున్నాను. ఇది గత అసెంబ్లీ సమావేశాలు జరిగినన్ని రోజుల నుండి జలయజ్ఞం మొదలైన రోజుల నుండి నేను చెప్పిన వాదనకు బలం వుందని, నిజం వుందని, యదార్థం వుందని చెప్పడానికే ఈ ఉదాహరణ చెప్పాను. మొదలు ఈ హౌస్ ప్రొసీడింగ్స్‌లో చూస్తే వారి ఆరోపణలు, వారి యొక్క మాటలు ఒకటి కూడా సరిగా లేవు. ఈ రోజు ఈ కాగితం ఇచ్చారు. ఈ కాగితాలు బోగస్ కాగితాలు అని నేను సభాముఖంగా చెబుతున్నాను.

(Interruptions)

MR. SPEAKER: You make a note of it. After that you can seek clarifications. Let the reply is completed. After that you can seek clarifications.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, రిప్లై చాలా వుంది. చాలా విషయాలు చెప్పాలి. వాళ్లకు అంత తొందర ఎందుకు? అధ్యక్షా, మొత్తం సమాధానం చెప్పిన తరువాత ఎన్ని ప్రశ్నలు అడిగినా సమాధానం చెబుతాను. నాకు ఏమీ అరమరిక లేదు. దాచేముచ్చట లేదు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, ఈ హౌస్‌లో ఏదైనా సబ్జెక్ట్ డిస్కషన్‌కు వచ్చినప్పుడు సంబంధిత పేపర్స్ తమరికి ఇచ్చినప్పుడు వారి సమాధానం పంపితే దానిని స్పీకర్ గారు అయితే చూసుకోరు కదా? ఆ మ్యాటర్ అంతా తమరికి తెలియదు కదా? అందుకే రెయిజ్ చేసిన సభ్యునికి పంపించాలి సర్ ఇది. సో, అదిమాకు పంపితే కరెక్ట్‌గా వుందా లేదా అనేది మేము క్లారిఫై చేసుకోగలుగుతాము. అందుకే మేము తమరికి పంపేది కదా సార్?

ఉ.11.30

అయితే వారు ఈరోజు చెబుతున్నారు, కాని మాకు అది ఇవ్వలేదు. రోడ్డు వర్క్ చేసిన వ్యక్తికి మీరు ప్రాజెక్టు వర్క్ ఇచ్చారన్నది వాస్తవం . I can recollect what I told on that day. ఆ కాగితాన్ని కనీసం ఈరోజైనా పంపించమనండి, అది ఇస్తే ఈరోజు కాకపోయినా రెండు రోజుల తర్వాత మేము స్టడీ చేసి వస్తాం . ఈనాడు వీళ్ల ఎంతో తెలివిగా చేస్తున్నామనుకుంటున్నారు. వీళ్ల కొంత మంది పార్ట్‌నర్స్‌ను కలుపుకుంటున్నారు ఒక్కొక్క ప్రాజెక్టులో . తర్వాత కూడా ఇంకా చాలా విషయాలు వస్తాయి. దేవాదుల విషయంలో ఎలా చేశారు, రైల్వే కాంట్రాక్టులు ఏవిధంగా చేశారు, వారితో అండర్‌టేకింగ్‌లు కూడా తీసుకున్న మహానుభావులున్నారు . కాబట్టి let them send that copy .......

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, చాలా సంతోషం . కాగితాలు పంపమంటున్నారు, మీకు ఇచ్చామని చెప్పిన తర్వాత పంపమని అడుగుతున్నారు. అవి మీ కస్టడీలో వున్నాయి. That is the property of the House and it can always be verified. ఈ పత్రాలు పంపించకముందు, ఈ పత్రాల మీద ఆరోపణల చేస్తున్న నేపథ్యంలో నేను ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నాను. మొదటి రోజు నుంచీ వారు చెబుతున్న దాంట్లో వాస్తవం లేదు. వారు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. మీరు ఇచ్చిన కాగితాలకు విలువ లేదు. ఎక్కడెక్కడి నుంచో కాగితాలు తీసుకొచ్చి ఇస్తూ ఈ సంవత్సరమంతా దీని మీదే మాట్లాడారు.

మేమేమో ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆలోచిస్తుంటే దాన్ని అడ్డుకోవడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ఇక్కడ మాట్లాడినపుడు గాని , వేరే చట్ట సభలలో మాట్లాడినపుడు గాని , బయట మాట్లాడినపుడు గాని ఆరోపణలు చేస్తూ, కాగితాలు ఇస్తుంటే అందులో వాస్తవం లేదని నిరూపించడానికి, ఈ విధంగా మీరు చేయొద్దు అని చెబుతూ, ఈ విషయాలను ప్రజలకు తెలియజేయడానికే చెబుతున్నాను.

అధ్యక్షా, 35 పేజీలలో రెండు పేజీలు అయిపోయాయి. దీని మీద ఆరోపణలు చేస్తూ, చట్టసభలలో, అసెంబ్లీలో ఈ ప్రశ్న వచ్చిన తర్వాత చర్చ, చర్చ ఎన్ని రోజులు జరిగిందంటే, పాపం ఎంత ఆందోళన వారికి! చాలా ఆందోళన . ఇక్కడ సమాధానం రాకముందే, ఇక్కడ వాస్తవాలు తెలియజేయకముందే , ఢిల్లీకి వెళ్లి ఆరోపణ చేశారు. అక్కడ ఏమి చేశారు, నిన్న ప్రస్తావన వచ్చింది, ఇంతకు ముందు కూడా ఆ ప్రస్తావన వచ్చింది. కాబట్టి ప్రభుత్వపరంగా ఈ కార్యక్రమం మీద మాట్లాడవలసిన అవసరం వుంది. ఎఐబిపి విషయానికి సంబంధించి నేను నిన్న హౌస్‌లో చదివాను . వాళ్లు పార్లమెంటులోని రాజ్యసభలో ఎఐబిపి విషయాన్ని ప్రస్తావించారు. ఏమంటే, ఇందులో అవినీతి జరిగిందని. అక్కడ స్పీకర్‌గారికి నోటీసు ఇవ్వడమేమో ఎఐబిపి ఎక్స్‌టర్నల్ అసిస్టెన్స్‌లో అవినీతి జరిగింది, దీన్ని అడ్డుకోవాలంటూ ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయం కూడా ప్రస్తావించారు. అది వాళ్ల విజ్ఞతకే వదలేస్తున్నాను. ప్రజల్లో ఒక భ్రమ కలిగించడానికి, వీళ్లు చెప్పింది నిజమేనని ప్రజలకు నమ్మకం కలగాలనే ఉద్దేశ్యంతో ఈ చట్టసభలో చెప్పవలసిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. అది వాళ్లకే వదలేస్తున్నాను. ఎక్స్‌టర్నల్ అసిస్టెన్స్ గురించి నిన్ననే చెప్పాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇంకా ఎఐబిపి క్రిందకు తీసుకొని రాబడలేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఇంతవరకు ఎక్స్‌టర్నల్ అసిస్టెన్స్ కోరలేదు. అయినప్పటికీ కూడా కేవలం దుష్ప్రచారం కోసమే దీన్ని రాజ్యసభలో రెయిజ్ చేశారనే వాస్తవాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ఎఐబిపి ఫండ్స్ గురించి ఎంక్వైరీ చేయమన్నారు. ఎంత దురదృష్టకరం అధ్యక్షా . 2004-05 వరకు గత ఏడెనిమిది సంవత్సరాలలో ప్రభుత్వపరంగా రూ. 867 కోట్లు ఖర్చు పెడితే, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఫేజు -1, ప్రియదర్శినీ జూరాల, సోమశిల, నాగార్జునసాగర్, అన్నమయ్య ప్రాజెక్టు, మద్దివలస, ఎర్రకాలువ, కానుకూరు కెనాల్, గుండ్లవాగు, మద్దిగడ్డ, వంశధార ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ............ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 21 మాసాల కాలంలో రూ. 267 కోట్లు ఖర్చు చేస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ఎఐబిపి క్రింద వచ్చిన గ్రాంటు కేవలం రూ. 92 కోట్లు మాత్రమే . గతంలో నడుస్తున్న పనులకు, నేను ఇంతకు ముందు చెప్పిన ప్రాజెక్టులు ఏవైతే వున్నాయో వాటి క్రింద ఆ మొత్తాన్ని ఖర్చు పెడితే వారు ఏమని ఆరోపణ చేశారు అధ్యక్షా? దీని మీద ఎంక్వైరీ కావాలని. We are prepared to put an enquiry on this. మీ కాలంలో రూ. 867 కోట్లు అయ్యాయి. ఈ 21 మాసాల కాలంలో రూ. 267 కోట్లు అయ్యాయి. కేంద్రం నుంచి గ్రాంటు క్రింద వచ్చింది మాత్రం రూ. 92 కోట్లే . అసలు ఇది పార్లమెంటులో లేవనెత్తవలసిన అంశమా? కేవలం దుష్ప్రచారం చేయడానికి, ఇందులో అవినీతి జరిగింది ఎంక్వైరీ వేశారని చెప్పడానికి అన్ని సాధనాలను, అన్ని వాహనాలను వాడుకుంటున్నారు . వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికి చెబుతున్నాను, ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, అక్కడి చట్టసభలు వేరు, ఇక్కడి చట్టసభలు వేరు. ఆ మెంబర్స్‌కు వుండే రైట్స్ ప్రకారం వాళ్లక్కడ ఇష్యూస్‌ను రెయిజ్ చేస్తారు. ఏదైనా ఒక లైను కోట్ చేయడానికి బాగుంటుంది కాని ఈవిధంగా పార్లమెంటులో జరిగిన దానిమీద, మెరిట్స్, డీమెరిట్స్ మీద మినిస్టర్‌గారు మాట్లాడడం ఇది మంచి సాంప్రదాయం కాదు. వారికుండే రైట్స్ ప్రకారం వాళ్లు రెయిజ్ చేస్తారు అక్కడ, మాకుండే రైట్స్ ప్రకారం మేము ఇష్యూస్‌ను రెయిజ్ చేస్తాం ఇక్కడ . పార్లమెంటులో రెయిజ్ చేసిన అంశాన్ని రెఫర్ చేస్తూ మినిస్టర్‌గారు దానిమీద స్పీచ్ ఇవ్వడం కరెక్ట్ కాదు. దీని మీద మీరు రూలింగ్ ఇవ్వవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, పార్లమెంటులోని రాజ్యసభలో గల తెలుగుదేశం పార్టీ సభ్యుల ఉద్దేశ్యమేమంటే, రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్ర నిధులు రానీయకుండా చేయాలని . రాష్ట్రానికి ద్రోహం చేసే విధంగా చేశారు

కాబట్టి దాన్ని ఖచ్చితంగా ఇక్కడ చెప్పవలసిన అవసరం వుంది. ఆ డబ్బులు ఈ ప్రాజెక్టులకు వాడుకోకున్నా, వాడుకున్నట్లు చూపించి ఫండ్స్ రాష్ట్ర ప్రభుత్వానికి రానీయకుండా రాష్ట్రానికి ద్రోహం తలపెట్టడానికే వారక్కడ ఈ కార్యక్రమాలను చేపట్టారు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, రూలింగ్‌కు సంబంధించి నేను అడిగిన విషయం చాలా స్పష్టంగా వుంది. మాపార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి జరిగిందనే విషయాన్ని అక్కడ రెయిజ్ చేశారు. రెయిజ్ చేసే హక్కు వారికి వుంది. వారి హక్కును ప్రశ్నించే హక్కు ఈ చట్టసభకు లేదు. ప్రశ్నించడమే కాదు, రెఫర్ చేసే హక్కు కూడా లేదు. కావున దాని మీద మీ రూలింగ్ అడుగుతున్నాను. మీరు రూలింగ్ ఇవ్వండి, లేదూ ఏ చట్ట సభలలో మాట్లాడినా ఇక్కడ ఆ విషయాలను మాట్లాడవచ్చని మీరు రూలింగ్ ఇవ్వండి .

MR. SPEAKER : The matter is very clear. The issue being raised by the Minister was the issue which was already raised in Parliament. Now the question is that whether it can be questioned here or not. What I am stating is that you can take reference of that issue, but you cannot question that issue.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మీరు రూలింగ్ ఇచ్చే ముందు నా అభిప్రాయం కూడా చెప్పాలి కదా! నా అభిప్రాయం చెప్పిన తర్వాత మీరు రూలింగ్ ఇవ్వండి, I will abide by it. మంత్రిగారు కేవలం రెఫరెన్స్ ఇవ్వడమే కాదు నిన్న మొత్తం లెటర్ చదివారు. అక్కడ జరిగినటువంటి ప్రొసీడింగ్స్‌ను ఇక్కడ చదివారు. దానికి మీరు రూలింగ్ వ్యతిరేకంగా ఇస్తారా? అధ్యక్షా . ఇవ్వండి, we will abide it.

MR. SPEAKER : First I will take part of your advise. A Member is at liberty to make a reference of the issue that was raised in the Parliament, but it cannot be questioned here in this august House. As a matter of fact, I want to make it very very clear that we have no powers to question the issues being raised or debated in the Parliament however sensitive and utmost important they are.

SRI Y. RAMAKRISHNUDU : I request the Chair that ఎందుకంటే లెటర్ అంతా కూడా చదివి, ఈ లెటర్ ఏవిధంగా ఇచ్చారు, ఇక్కడ అవినీతి జరగకున్నా జరిగినట్లు ఇచ్చారు అని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇవన్నీ అంటుంటే what does it mean Sir?

ఉ.11.40

శ్రీ వై. రామకృష్ణుడు: పార్లమెంటులో ఉండే పార్టీస్ అని కిరణ్‌కుమార్ రెడ్డిగారు చెబుతున్నారు. వాళ్లు అక్కడ మాట్లాడే అవకాశం వారికి ఉంది. ఈ రోజు మేము మాట్లాడుతున్నాము. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇలా మాట్లాడడమేమిటి అంటే ఎలా ఉంటుంది? What does it mean?

MR.SPEAKER: What did you understand? What I have told is that we should not create any ambiguity or any kind of confusion on a matter like this. I have made it abundantly clear. The Member is also very clear. We have certain well established privileges and conventions according to which we have to run this House. This House is the property of all the Members.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః మీ ఇష్టం వచ్చినట్లు నడిపించుకోండి.

మిస్టర్ స్పీకర్ః వాటీజ్ ది కన్‌ఫ్యూజన్ హియర్ జనార్ధన్‌రెడ్డిగారూ? మీరు ఇలా చెప్పడం ఏమిటి? యు కెనాట్ క్వశ్చన్. దానిలో అనుమానాలు ఎందుకు? మీరు ప్రశ్నించడానికి వీలు లేదు. రిఫరెన్సు కొరకు వాడవచ్చు. I have made very very clear that the matter is of utmost importance and sensitive. I have told you that one can take reference of of what was transpired in the Parliament, but at the same time one cannot question that issue.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, రామకృష్ణుడుగారు ఉత్తరం గురించి ప్రస్థావన తెచ్చారని అన్నారు. రాజ్యసభ ఉపాధ్యక్షులకు ఒక రాజ్యసభ మెంబర్ వ్రాసిన ఉత్తరం నకలు తీసుకువచ్చి ప్రస్తావన చేయడంలో రాజ్యసభను కించపరచడం కాని పొరపాటుగా కాని ఉంటుందా? మీరు గవర్నమెంట్ కాగితాలు ఒరిజినల్సు ఉన్నాయని మీరు చాలాసార్లు చెప్పారు. ఈ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యుడు రాజ్యసభ ఉపాధ్యక్షుల వారికి , రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉత్తరం వ్రాశారని అన్నారు. అది బయటి నుండి వ్రాశారు. రాజ్యసభలో చర్చించిన ఉత్తరం కాదు. దానిని క్వోట్ చేస్తే తప్పు అంటే ఎలా?

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః నమస్కారము.

శ్రీ కె. రోశయ్యః జనార్ధన్ రెడ్డిగారూ , నాకు నమస్కారం అక్కరలేదు. సభ మొత్తం మీకు నమస్కారం చేస్తుంది. మమ్ములను అంటే అన్నారు. స్పీకరుగారిని కూడా మీ ఇష్టం వచ్చినట్టు సభ నడపండి అంటే ఎలా? ఇది ఏ మాత్రం బాగాలేదు. ఫర్ ఎ మాన్ లైక్ యు.

MR.SPEAKER: You please listen to me. You wanted me to give a ruling. Everybody has to abide by the ruling given by the Chair. Do you like to seek further opinion on my ruling or is there any confusion on my ruling.

శ్రీ వై. రామకృష్ణుడుః లెజిస్లేటివ్ మినిస్టరుగారు మాట్లాడుతూ అక్కడ రాజ్యసభ వైస్‌ఛైర్మన్‌కు వ్రాసిన లెటర్ అని అన్నారు. అది లెటర్ కాదు, అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు. ఈ సభ ముందు మేము రెయిజ్ చేయబోతున్నామని నోటీసు ఇచ్చారు. నోటీసు ఇచ్చి పర్మిషన్ అడిగిన దానికి లెటర్ అని ట్విస్ట్ చేయడం మంచిది కాదు.

శ్రీ కె. రోశయ్యః రామకృష్ణుడుగారు మాట్లాడుతూ లెటర్ వేరు, నోటీసు వేరు అని అన్నారు. నాకు అభ్యంతరం లేదు. లెటర్ అనకూడదు, నోటీసు అనాలంటే నేను కూడా కరెక్ట్ చేసుకుంటాను. వారికి ఇచ్చిన నోటీసు కాపీని ఇక్కడ ప్రస్తావన చేశారు.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః రోశయ్యగారు నా పేరు తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్ః మీరు ఇలా చేస్తే ఎలా? అందరి పేరు కూడా తీసుకుంటారు. ప్లీజ్ అడ్వయిజ్ ది మెంబర్.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

(ఈ దశలో డా. ఎన్.జనార్ధన్ రెడ్డిగారు పోడియం వద్దకు వచ్చి కూర్చుని సభకు అంతరాయం కలిగించసాగారు.)

You will not be allowed like this. Kindly advise your Members to restrain themselves.

(టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

రామకృష్ణుడు గారు రూలింగ్ అడిగారు. ఈ విధంగా చేస్తే ఎలా? This is not proper. Such kind of things cannot be tolerated. It is unfortunate. I have already made it abundantly clear.

(కాంగ్రెసు సభ్యులు కొంతమంది వెల్ వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ కె. రోశయ్య: ఈ సభలో మాజీ మంత్రిగారు అయి ఉండి ఈ విధంగా అంతరాయం కలిగించడం ఏ మాత్రం బాగాలేదు. సర్దుబాటు చేయండి. సభలో కార్యక్రమాలు నడిపించాలి.

మిస్టర్ స్పీకర్: రూలింగ్ ఇమ్మంటారు, రూలింగ్ ఇచ్చిన తరువాత ఇది ఏమిటి? ఒకవైపు పార్లమెంటరీ విధానాలపై రూలింగ్ అడుగుతారు. తరువాత ఇలా వచ్చి కూర్చుంటారు.

(టిడిపి సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు.)

నాపేరు తీసుకున్నారు నేను మాట్లాడుతానని, నాకు హక్కు ఉందని అంటే it is totally wrong. Nobody has named you. If the Member disrupts the proceedings of the House while naming him, he can make an appeal to the Chair with the permission of the Chair.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: నన్ను ఎకిలి చేశాడు సర్.

MR.SPEAKER: For the past few days, I have been observing that you are continuously disrupting the House. You are a very senior Member of this august House. It is not good on your part.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: యామ్ ఐ నాట్ ఎ మెంబర్ ఆఫ్ దిస్ హౌస్?

MR.SPEAKER: I am only advising you to maintain restraint. జనార్ధన్ రెడ్డిగారూ నా పేరు తీశారు నేను మాట్లాడుతానంటే ఎలా? This is not proper. You have been given ample time to speak on the subject. Now we will leave the subject here only.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ ఎమోషన్ చాలా బాధాకరము. రికార్డు చూడండి. మీరు అంటే మాకు గౌరవం ఉంది. ఇదే హౌస్‌లో రోశయ్యగారు చదువుకుంటూ టకీమనీ లేచి లెటర్ వ్రాశారని మాట్లాడడం, మెంబర్‌ను కించపరిచే విధంగా మాట్లాడడం ఇవన్నీ ఏవిధంగా ఉన్నాయంటే అనవసరంగా రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి. రికార్డ్సు చూడండి కిరణ్ కుమార్ రెడ్డిగారు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నామని మాట్లాడుతున్నారు. ఆ లెటర్ ఒకసారి చదివించమనండి. దానిలో ప్రభుత్వంలో ఉన్నవారు సాగునీటి ప్రాజెక్టులలో, ఇరిగేషన్‌లో అవినీతి జరిగిందని చెప్పడం తప్పా? అధ్యక్షా, ఒక రోజు చెప్పాము. ఇప్పుడు చెబుతున్నాము. రేపు చెబుతాము. ఎఐబిపి ఫండ్సు ఇవ్వవద్దని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డబ్బులు ఇవ్వవద్దని ఎక్కడైనా చెప్పామా? మీ ఉద్యోగాలకు భయపడి ఢిల్లీలో మీరు ఏమి మాట్లాడలేకపోతున్నారు. కం .

ఉ. 11.50

ఇటీవలి కాలంలో ఒరిస్సా యిస్యూ కానీయండి, యితర యిస్యూస్ కానీయండి వచ్చినప్పుడు మేము మాట్లాడుతున్నాము.

MR. SPEAKER: You have made your point clear Chandrababu Naidu Garu. Issue is not that.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను మిమ్ములను కోరేది ఒకటే. శాసనసభలో యివతలి వారికి చెప్పినట్లుగానే అవతలి వారికి కూడా చెప్పగలుగుతే ఈ సమస్య రాదు. వారు మమ్ములను వెకిలి చేయడం, ఎగతాళి చేయడం చేసినప్పుడు వారిని కండెం చేస్తే మా వారు కూడా కంట్రోల్‌లో వుంటారు. మీరు రెండు పక్షాల ఎడల సమ భావంతో వుండి కంట్రోల్ చేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను. అవతలి వారు రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ కావలసిందిగా , డీవియేట్ కాకుండా వుండవలసిందిగా మా పార్టీ వారిని కోరుతున్నాను.

MR. SPEAKER: As far as any member making allegations or counter-allegations is concerned, I have been making it very clear. When noticed --whether it comes from this side or that side, I have been expunging whenever unparliamentary has come in.

( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ నుండి యింటరప్షన్స్ )

వన్ మినిట్ మినిష్టర్ గారూ, whenever unparliamentary has come in and whenever the members brought it to my notice--ఎవరైనా సభ్యులు నా నోటీసుకు తీసుకువచ్చినప్పుడు immediately I am saying that it would be expunged and it is a standing instruction that anything which is unparliamentary, will be expunged. Now that is one aspect of the issue. The second and most important aspect of the issue is how do you respect the Chair and how do you take the Chair's rulings. Unless the ruling is honoured and preserved, the House will not be able to function in the way in which it is supposed to be. If any member from this side or that side has any objection, he can definitely raise it. But ultimately when you start challenging the Chair, let me enlighten the members that the Chair cannot be in a helpless position. The Chair can never be in a position where the dignity of the House cannot be maintained. The Chair has got enough powers, inherent powers and powers to discipline the members. జనార్ధనరెడ్డిగారూ, మీకు అభ్యంతరం వున్నా ఇన్‌హెరెంట్ పవర్స్ ఎందుకు ఉపయోగించడం లేదంటే just to ensure that some fairplay is followed and just to see that members are given adequate time. ఒక పార్టీకి యింత సమయం అనేది రూల్స్‌లో వున్నా at times we go beyond that just for a matter of level playing opportunity ఫెయిర్ ప్లే కొరకు చెప్పడం జరుగుతోంది. If anybody thinks that this is the weakness of the Chair, I have to set the record straight that I will be compelled to exercise those powers to see that order of the House is maintained. I request all the members--and this is to all the members, left side or right side, to please be restrained. I have been observing for some time the kind of gesticulations and challenges which some members are putting forward to the Chair, is not a proper thing. I make it clear that this will not be allowed. I request all the members kindly to cooperate with the Chair.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా I never questioned the right of the Hon'ble Members of Parliament, myself being a member of this august House. I am quite aware of it. A notice was given and it has come back to the State Government asking for comments. వాళ్లు ఏమి రెయిజ్ చేశారు ఆ నోటీస్‌లో? ఎఐబిపి క్రింద అవినీతి జరుగుతున్నదని, టెండర్స్‌లో అక్రమాలు జరుగుతున్నాయని........

(INTERRUPTIONS)

MR. SPEAKER: Yes, you have made a reference.

SHRI PONNALA LAKSHMAIAH: This has come to the State Government. హౌస్‌లో వున్నవారు ఈ ప్రభుత్వం వచ్చిన 22 మాసాలలో ఎప్పుడూ ఎఐబిపి గురించి అవినీతి జరిగిందని పేపర్లలో కానివ్వండి, హౌస్‌లో కానివ్వండి,

ప్రైవేటుగా కానివ్వండి మన వారు ఎవరూ ప్రస్థావించలేదు. ఎప్పుడు ప్రస్థావిస్తున్నారు అధ్యక్షా? మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ నుండి ఈ లెటర్ వచ్చింది.

( ఇంటరప్షన్స్ )

MR. SPEAKER: They have got a notice from the Government of India. That is what he is making clear.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR.SPEAKER: On what rule Janardhan Reddy Garu? Please read out the rule.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం యొక్క క్లారిఫికేషన్ కొరకు వ్రాశారు.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఒక్క నిముషం అవకాశం యివ్వండి.

MR. SPEAKER: What is the rule that you are quoting?

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, రూల్ నంబర్ 302(1). "A point of order shall relate to the interpretation or enforcement of these rules or such articles of the Constitution as to regulate the business of the House..." అధ్యక్షా, మీరు ఒక రూలింగ్ యిచ్చారు. పార్లమెంట్ సభ్యులు యిక్కడికి వచ్చి సమాధానం చెప్పలేరు కదా సర్. ఇక్కడ లేని సభ్యులు యిక్కడ ఎక్స్‌ప్లనేషన్ యివ్వలేని పరిస్థితి వచ్చినప్పుడు వారిని గురించి మాట్లాడే హక్కు ఈసభకు వుంటుందా, లేదా అనే విషయం రూలింగ్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: You have raised your point.

Dr. N. JANARDHAN REDDY: Can Members of Parliament come here and explain their stand here? Please give a ruling Sir.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా,

MR. SPEAKER: On which rule?

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, Rule 24 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. "The Chief Minister or any other Minister, whether he has previously taken part in the discussion or not shall, on behalf of the Government, have right of explaining the position of the Government at the end of the discussion." పదకొండు గంటల డిస్కషన్ జరిగింది. గవర్నమెంట్ ఎక్స్‌ప్లనేషన్ యివ్వకుండా వారు పదేపదే అడ్డుపడుతూ వుంటే ఎలా? Let the reply be over. Then if they have got any questions, they can raise. Let the reply be over.

MR. SPEAKER: Two issues have come up before the House. మీరు చెప్పేది whether rights of the Members of Parliament can be questioned. I made it abundantly clear. They cannot be questioned. What the Minister is referring to is the letter, which he has got from the Ministry of Water Resources, Government of India. He is making a reference to that.

(INTERRUPTIONS)

DR.N.JANARDHAN REDDY: It is not a reference.

MR. SPEAKER: Please listen to me. అదే చెప్పారు, చెబుతున్నారు, మరలా చెబుతారు. That is the letter he has received from Ministry of Water Resources. Secondly, as Kiran Kumar Reddy Garu said, the Minister and the Chief Minister will definitely reply at the end of the debate. So the Minister is replying to the debate. In the course of the debate he is making a reference to the matter related to the subject.

డాక్టర్ యన్. జనార్ధన రెడ్డి: ఆ లెటర్ తెప్పించుకొని చూడండి. Let it be placed before the House.

మిస్టర్ స్పీకర్: మీరు టెక్నికల్‌గా మాట్లాడితే if you keep talking like this and if you talk technically, there will be lot of things which will curtail you.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఇది కాలయాపన తప్ప మరొకటి కాదు. ఒక ఆరోపణ , రాష్ట్ర ప్రభుత్వంలో ఎఐబిపి క్రింద అవినీతి జరిగిందని రాజ్యసభలో నోటీస్ యిచ్చిన నేపధ్యంలో , కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ యివ్వవలసిందిగా కోరిన నేపధ్యంలో నేను యిదంతా చెప్పవలసి వస్తోంది. వీరు గత 21 మాసాల కాలంలో ఏనాడు కూడా ఎఐబిపి మీద మాట్లాడని వారు, అవినీతి ఆరోపణ చేయని వారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎఐబిపి క్రింద నిధులను తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్న నేపధ్యంలో యిది జరిగింది. ఏ నేపధ్యం అధ్యక్షా? వచ్చింది రు. 92కోట్లు. దీనిలో అవినీతి జరిగిందని దేశ స్థాయిలో నోటీసు యిస్తే మీ పార్టీపరంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుతున్నట్లుగా జనం అనుకుంటారా? మీరే ఆలోచించండి. ఒకవైపు సాగునీటి పధకాలను సత్వరమే పూర్తి చేయాలని మేము ప్రయత్నిస్తున్నాము.

( ఇంటరప్షన్స్ )

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR. SPEAKER: Kindly listen. వారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తూ పార్లమెంట్ సభ్యుల హక్కు అని చెప్పారు. The Minister said that it has come from the Ministry of Water Resources. That is the issue he is quoting now.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఈ ప్రస్తావన వచ్చింది కాబట్టి ఈ వేదిక ద్వారా రాష్ట్ర ప్రజలకు , ఆరోపణ చేసిన మహానుభావులకు ఎఐబిపి నిధులకు సంబంధించి అవినీతి యిసుమంతయినా లేదని చెప్పదలచుకున్నాను.

SHRI CH. RAJESWARA RAO: I am on point of order.

MR. SPEAKER: Let us get back to the subject now.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, మనం విధి విధానాలకు వ్యతిరేకంగా పోతున్నామని ఆందోళనతో మనవి చేస్తున్నాను. తమరు సమయం యివ్వక తప్పదు.

మ.12.00

మిస్టర్ స్పీకర్ః రాజేశ్వరరావుగారూ, మీరు చెప్పండి. ఒక నిమిషం మీరు వినండి. Kindly listen to me. The issue relating to rights of Parliament and Assembly was raised. I made it very clear. There is no ambiguity. What the Members of Parliament have spoken in the House cannot be questioned here. They are very

entitled to raise the matters. Even here మనం మాట్లాడుకున్న విషయాలన్నీ with permission of the Chair members are at liberty and they enjoy certain privileges. This is part of the privileges. The privileges we enjoy obviously derive from Parliament. మనం ప్రతిదానికి పార్లమెంటును ఉదాహరణగా తీసుకుంటాము. ఆదర్శంగా తీసుకొంటాము. అటువంటి పార్లమెంట్‌లో మాట్లాడిన సభ్యులను మనం ఇక్కడ ప్రశ్నించడంలాంటివి ఏమీ ఉండవని స్పష్టంగా చెబుతున్నాను. But you can make a reference to the issue.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావుః అధ్యక్షా, మీ రూలింగ్ చాలా స్పష్టంగా ఉంది. సుస్పష్టంగా ఉంది. అంతకు ముందు జరిగిన చర్చను దృష్టిలో పెట్టుకుని మీరు స్పష్టమైన రూలింగ్ ఇచ్చారు. దానిని గౌరవ మంత్రిగారు పాటించడంలేదనేదే నా బాధ . అధ్యక్షా, వన్ సబ్‌మిషన్. పార్లమెంట్‌లో గౌరవసభ్యులు వారికి ఉండే హక్కులను ఉపయోగించి ప్రాజెక్టుల విషయం మాట్లాడినప్పుడు అక్కడి ప్రభుత్వం నుంచి ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ చర్చల సందర్భంగా వివరణ కోరారు. ఆ సమాచారాన్ని ఈ సభ ముందు ఉంచకుండానే పెట్టకుండానే గౌరవ మంత్రిగారు దానిని ఆధారం చేసుకొని ఇక్కడి పార్లమెంటు సభ్యులు దురుద్దేశాలతో, ద్రోహబుద్ధితో మాట్లాడారని గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. దానిని ప్రశ్నిస్తున్నారు. చర్చిస్తున్నారు. ఆ కాగితాలు నా ముందు లేవు. ఇది పార్లమెంటు, శాసనసభల సత్‌సాంప్రదాయానికి దారి తీయదు. దయచేసి మీ అధ్యక్షతన మీ రూలింగ్‌ను అమలుపరచే విధంగా మళ్లీ రూలింగ్ ఇవ్వాలని చెబుతున్నాను.

MR.SPEAKER: Minister will make only a reference. But he will not question what was raised in Parliament.

SRI PONNALA LAKSHMAIAH: I will 100% abide by the ruling of the Chair, Sir. I will only bring the matter to the notice of the House so that the people must get the information. The issue of corruption was raised. I said very categorically that there is no corruption and no irregularity was committed in the use of funds of AIBP. ఇది కూడా మన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం నుండి నోటీస్ వచ్చిన సందర్భంలో ఈ వాస్తవాన్ని తెలియజేయడానికి చెబుతున్నాను. చాల సంతోషం . స్కెన్‌స్కా అయిపోయింది. ఎఐబిపి అయిపోయింది. ఈ చట్టసభల హక్కును పుస్తకాల నుండి కూడా చూపించారు. 35 పేజీల చరిత్ర. ఇప్పటివరకూ రెండవ పేజీ అయిపోయింది. ఈ ప్రాజెక్టును 1.1.2005న 935 కోట్ల రూపాయలతో రాష్ట్రప్రభుత్వానికి సి.ఇ గారు లెటర్ రాస్తూ దీనికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇమ్మన్నారు. రాష్ట్రప్రభుత్వం 19.1.2005లో లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు నీటి సరఫరా చేసే విధంగా ఇ.పి.సి క్రింద ఓపెన్ క్యాటగిరిలో టెండర్లు పిలవడం జరిగింది. 1వ తేదీన రాష్ట్రప్రభుత్వానికి 935 కోట్ల రూపాయలతో వచ్చిన దానిని సెక్రటేరియేట్‌లో ఎక్స్‌పర్ట్స్ చూసి ఇది లైన్ ఎస్టిమేట్ అని దీనికి కాంపొనెంట్స్, పూర్తి వివరాలుంటే బాగుంటుందని పూర్తి వివరాలతో డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ పంపించమని జనవరి, 22 వతేదీన రిటర్న్ పంపించారు. దురదృష్టం ఏమిటంటే, వాస్తవం ఈ రకంగా ఉంటే మా స్టేట్‌మెంట్‌లో 22వ తేదీన రిపోర్ట్ పంపించామని మేము స్పష్టంగా తెలియజేసినా ప్రతిపక్షనాయకులు గాని ఇతర సభ్యులు గాని ఆ ప్రస్తావన తీసుకురాలేదు. ఇది ప్రభుత్వం దగ్గర ఉందన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఫిబ్రవరి, 1వ తేదీన లక్షా ముప్పై ఆరు వేల ఎకరాల టెండర్ ప్రాసెస్‌ను రెండు లక్షలకు పెంచాలని , నిర్ణయం తీసుకొని ఆ విధంగా రెండు లక్షల ఎకరాలకు టెండర్లు పిలవడం జరిగింది. 14 వ తేదీన బిడ్ క్లోజింగ్ డేట్. 15 వ తేదీన టెక్నికల్ బిడ్ ఓపెన్ అయ్యింది. టెండరు క్లోజ్ అయిన తరువాత ఈలోగానే 12 న తేదీన ఎస్.ఇ గారు రెండు లక్షల ఎకరాలు, రు.17 వందల 57 కోట్ల 18 లక్షలకు సి.ఇ గారికి పంపించారు. I am not able to see the figure. But am quoting it. 13వ తేదీన సి.ఇ గారు ఆ ఎస్టిమేట్స్ రాష్ట్రప్రభుత్వానికి పంపించారు. ఇది ఆ స్టేట్‌మెంట్‌లో చాలా క్లియర్‌గా ఉంది. 14వ తేదీన ఓపెన్‌చేసిన తర్వాత 15వ తేదీన టెక్నికల్ బిడ్స్ ఓపెన్ చేసిన తరువాత ఎస్ .ఈ గారు మా స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా చెప్పారు. ఐబియం బెంచ్ మార్క్ పెట్టారు. ఎన్ని ప్యాకేజీలు చేశాము. అక్కడ పొరపాటు జరిగిందని చాలా స్పష్టంగా చెప్పాము. ఆ పొరపాటు త్వరలోనే సీఈగారు, ఎస్ఈగారు దొరకకపోతే టెలిఫోన్ మీద 15వ తేదీన సమాచారం అందజేస్తే అక్కడ ఉన్న డీఈ ఎస్ఈగారికి ఒక లెటర్ పెట్టారు. It is a fact on record. I do not have to go into it. Let us come back to 3rd page.

(INTERRUPTIONS FROM DR.N.JANARDHAN REDDY)

SRI PONNALA LAKSHMAIAH: I think all the time is answered. All the dates and I think all the time is answered on your dates. ఈ రకంగా ఇది ఉంటే ఈ ముప్పై పేజీలలో ఇది యాజిటీజ్‌గా . ఇప్పుడు పేపర్ ఇచ్చారు కాబట్టి ఈ 35 పేజీల గురించి మాట్లాడకపోతే బాగుంటుంది. మీరు పేపర్లు ఇచ్చారు, ఎక్కడినుంచి తెచ్చారనే విషయం ప్రజలకు తెలియాలి కదా. ఆ పేపర్ల గురించి చెప్పడానికి కాదు. మూడవ పేజీలో వాస్తవంగా 1757 కోట్ల 18 లక్షలకు రెండు లక్షల ఎకరాలకు మొదటి పేజీ, రెండవ పేజీ కూడా అప్పటికే మూడవ పేజీ మాత్రం ఈ రిపోర్టు అబ్‌స్ట్రాక్ట్‌కు మూడు పేజీలు ఉన్నాయి starting from 3rd page. ఇక 5వ పేజీలో ... it is not tallying with the papers available with the Government. It does not contain the signature of S.E. The signature of S.E. is different from that available in Government record. అంటే ఈ రెండు పేపర్లలో దీనికి మూడవ పేజీ ప్రభుత్వం దగ్గర అయితే లేదు. ప్రభుత్వం దగ్గరున్న వాటిలో ఎస్ .ఈ గారి సంతకానికి, ఈ సంతకానికి తేడా ఉంది ఇది మీ దృష్టికి తీసుకరావడానికి చెబుతున్నాను. అలాగే పేజి 6లో ఇది ఏ రకంగా వచ్చిందో ఎట్లా వచ్చిందో సమాధానం వాళ్లే చెప్పాలి. డాక్యుమెంట్స్ ఫ్యాబ్రికేట్ చేశారా, లేకపోతే ఇన్ని రకాలుగా తయారు చేస్తారా, కిందివాళ్లు ఏమైనా తీసుకొని చేస్తారా అని . ఇవి చర్చించాల్సిన అవసరం ఉంది. ఒక మాట మా దగ్గర సాధారణంగా బంగారం దొంగతనం అయితే ఏమి కన్‌ఫ్యూజన్ అక్కరలేదు. నేను మొత్తం చెప్పినా తరువాత వారికి అవినీతి అనే పదం తప్ప ఇంకొకటి కనపడదు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: ఒక పద్ధతి ప్రకారం జరగాలని నేను ఈ పాయింట్ రెయిజ్ చేస్తున్నాను so that the debate will go on in a meaningful way. మేము ఇచ్చినప్పుడు మీకు పంపించినటువంటి పేజీలలో రెండు సెట్స్ ఉన్నాయి. మొదట పంపించిన దానిలో 1366 కోట్లకు, ఒకటి 1725 వాళ్లు చెబుతున్నారు. ఈవిధంగా మేము టోటల్‌గా ఒకటి తరువాత ఒకటి పంపించాము. మీరు దానిని ఏ ఆర్డర్‌లో పెట్టుకున్నారో, ఏ పేజీ చెబుతున్నారో ముఖ్యంగా కన్‌ఫ్యూజన్ కాకుండా దయచేసి పైన ఉన్న హెడ్డింగ్‌లను చదివి చూడండి so that we can verify and reply will be easy. ఆ విధంగా ఈజీగా జరుగుతుందని మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: చాలా సంతోషం . క్లారిఫికేషన్ కావాలంటున్నారు. ఇది నేను తీసుకొని చదువుతున్నది కాదు. మీ ఆఫీసునుండి వచ్చిన 35 పేజీలే. ఇది సెక్రటరీ గారి లెటర్. కావాలంటే దానిని గురించి కూడా చెప్పాను. రూ.1751 కోట్లు. అది కూడా వెరిఫై చేయండి . 1750 కోట్లు ఏదైతో ఉందో మూడవ పేజీలో ఈ రకంగా ఉందని చాలా స్పష్టంగా చెబుతున్నాను.

**మ 12.10**

I will come back to it. Kindly wait for some more time. ఎప్పుడు ఏమేమి ఇచ్చారో, ఎప్పుడు ఏమి రాశారో తెలియదు కదా అధ్యక్షా. I will leave it to them. Sir, in Page no.6....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మళ్లీ పేజ్ నెంబర్ 6 కి వెళ్లారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:– Yes. 4 and 5 I have already commented upon. పేజ్ నెంబర్ 4, 5 అయిన తరువాత 6 కదా. మీరు మాకు పంపిన from TDP అని రాసిన కాగితాలే. పేజ్ నెంబర్ 6 ఏమి ఉంది? The report accompanying cost estimation for Phase-I and II, work : lifting to irrigation of 2.00 lakh acres of ayacut in upland areas of Karimnagar Dist. Amount of estimate....రు.1366 కోట్లు అని రాసి ఉంది. ఇది టోటల్లీ డిఫరెంట్‌గా ఉంది. It is a fabricated one. It is a copy of the estimate the Chief Engineer had with him for want of 1.36 lakh acres

and it is also not the copy of the estimate for 2.00 lakh acres that the Government had with it. హెడ్డింగ్ ఫార్మేట్ కూడా తప్పు ఉంది. మరి ఈ కాపీ ఎక్కడి నుంచి వచ్చిందో? అదే విధంగా the name of the work is 2.00 lakh acres. The matter is also for 2.00 lakh acres. The value has been put as Rs.1366 crores. But the spacing of letter and lines are totally different. This definitely a fabricated one. ఇది ఎక్కడి నుంచి వచ్చిందో వారే చెప్పాలి.

(అంతరాయం)

Sir, with regard to Page No.7, second page of the abstract. This page is really concocted and false. This is our ఆరోపణ. ఎందుకంటే 2 లక్షలు ఉన్న abstract లో రెండవ పేజీ ఈ రకంగా తయారు చేసి పెట్టారు.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి (అద్దంకి):– అవన్నీ ఎందుకు? ఫైల్స్ పెట్టమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:–పెడతాము. ఏదో కాగితం ఇచ్చి, ప్రజలను తప్పుదోవ పట్టించి, సభా సమయం వృధా చేసి చివరకు ఈ విధంగా మాట్లాడుతున్నారు. Page No.8. Sir, this is third page of that. This page is not in the estimate for 2.00 lakh acres and it is also not in the estimate for 1.36 lakh acres. I do not know as where from this page has come. ఇది ఎక్కడి నుంచి వచ్చిందో ఇన్‌వెస్టిగేట్ చేయవలసిన అవసరం ఉంది అని నేను భావిస్తున్నాను. పేజె నెం 9, Sir, this is an advertisement in the newspaper about the tender process. ఇది ఎక్కడి నుంచి వచ్చిందో, ఎలా వచ్చిందో? ఎవరికీ అభ్యంతరం లేదు.

(అంతరాయం)

మీరు ఇచ్చినవి మీకు తెలియకపోతే నేనేమి చేయాలి?

Sir, Page No.10, This is something about the IBM Value, name of the work. The Superintending Engineer stamp is there, but it was not signed by him. ఇది ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదు. ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు. This paper is not available with the Government. పాపం చాలా కష్టపడ్డారు కానీ కోరిలేట్ కావడం లేదు.

(అంతరాయం)

Page no.11. ఇది Irrigation Scheme for lifting water from Godavari River, Karimnagar Dist. to irrigate 2.00 lakh acres of upland areas of Karimnagar Dist. Details of some components, entire format, details of development of existing tanks and the amount shown are totally different. It is definitely a fabrication. ఇది details of some component. ఇందులో మీద ఈ కాంపొనెంట్స్ ఏమి ఉన్నాయో, దీనికి 2 లక్షలు అని రాసి ఉంది. This is incorrect. This is nothing but fabrication. ఎక్కడి నుంచి పట్టుకు వచ్చారో వారే సమాధానం చెప్పాలి.

(అంతరాయం)

Page No.12, Sir, this page is not available either with the Chief Engineer or with the Government.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– ఏది అది?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:– (ఇది అని ఒక పేపర్ తెలుగు దేశం శాసన సభ్యులకు చూపిస్తూ) లేకపోతే మళ్లీ లొల్లి పెడతారేమో. మళ్లీ టైమ్ వేస్ట్ అవుతుంది. ఆయనకు లొల్లి పెట్టుకోవడమే తెలుసు కాబట్టి చూపించాలి.

Page 13, Sir this is a print out from the internet and the changes and the amendments as of 17th March. 17 మార్చి న అది ప్రొడ్యూస్ చేశారు.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- స్పీకర్ సర్ పేజ్ 13 ఏమయింది?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- అధ్యక్షా, అది Siemens India నుంచి డౌన్‌లోడ్ చేసిన ఒక పేపర్. అది కూడా 17 న డౌన్‌లోడ్ చేసింది. ఆ తరువాత కూడా ఉన్నాయన్న సంగతి మర్చిపోయారేమో? వారి దగ్గర నుంచి తీసుకోవచ్చు, ఎవరైనా చేయవచ్చు.అది కూడా అక్కడ డౌన్‌లోడ్ చేసిన పేపర్.

Page no.14, Sir, it is very interesting. This is a letter written by Dy. EE to SE, regarding the wrong IBM value. Corrected IBM upload చేశామని. డి.ఇ.ఇ గారు ఎస్.ఇ గారికి రాసిన లెటర్. డెఫినెట్‌గా ఈ కాగితాలు ఎక్కడి నుంచో దొంగిలించినట్లు కనపడుతోంది. డి.ఇ.ఇ గారు ఎస్.ఇ గారికి రాసిన లెటర్ బయటకు ఎట్లా వచ్చింది? ఒక ఉదాహరణ చెబుతాను. మా దగ్గర ఎప్పుడైనా బంగారం దొంగతనం అయితే పోలీసులు ఏమి చేస్తారంటే ఎత్తుకుపోయిన వాడిని పట్టుకోలేక కష్టం అని కొన్నవాళ్ల దగ్గరకు పోయి పట్టుకుంటారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అది కూడా బోగస్ అని చెప్పవచ్చు కదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- మీరు పెట్టేవన్నీ బోగస్ కాదా? ఏది బోగసో, ఏది రైటో మీకే తెలియదు. ప్రభుత్వం దగ్గర లేనప్పుడు మీరు క్రింద ఆఫీసు నుంచి దొంగతనం చేసినప్పుడు ప్రభుత్వ పరంగా పెట్టుకుని చూడాలి. It is a fact that this letter has obviously stolen.

Sir, then I come to Page No.15. పేజ్ 15 కి వస్తాను. Sir, this is a letter written by SE to Siemens Ltd. This is on 18th with regard to correction.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- డి.ఇ.ఇ నుంచి ఎస్. ఇ కా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- చేతితో రాసిందా సార్. అది డేట్ చెప్పమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- చేతితోనే రాయబడింది. Page No.15

(అంతరాయం)

దీనిలో కూడా డేట్ కరక్షన్ అని 17 నుంచి 18 చేశారని ఆరోపణ చేశారు. This written by SE to Siemens India Ltd. 17 ని 18 చేశారని ఇదే లెటర్ డిఇఇ లెటర్ చూస్తే ఇది ఎస్.ఇ గారికి రాసిన లెటర్. క్రింద డేట్ ఉంది అది 18 అని ఉంది. పైన 17 అని ఉంది. ఎవరు పొరపాటు చేశారో ఏమో నాకు తెలియదు కానీ 18 అని రాశారు. అది కూడా పెద్ద ఇష్యూ చేశారు. Sir, if you believe, they does not believe in that and if you does not believe, they believe in that.

(అంతరాయం)

వితండ వాదం అట్లా ఉంది. వారు ఇచ్చిన కాగితాల మీదే నేను మాట్లాడుతున్నాను. వేరే మాట్లాడడం లేదు.

Page 16, Sir, this is a letter again from SE to C1 India Ltd. regarding corrected IBM value. Regardingఅని చెప్పి రు.1725.55 అని వేశారని.

Sir, then Page No.17, this is a general abstract from administrative sanction.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి:- 16 వ పేజీ డేట్ చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- అవి వాళ్ల దగ్గర ఉన్నాయి కదా. మళ్లీ నన్ను ఎందుకు అడుగుతున్నారు? వారు ఏమి ఇచ్చారో తెలియదు. ఎందుకు రాసిందో తెలియదు. ఇక్కడకు వచ్చి మళ్లీ నన్ను అడుగుతున్నారు. ఎక్కడ నుంచి దొంగతనం చేసిందో కూడా తెలియదు

మ . 12.20

ఎక్కడ నుండి దొంగతనం చేసిందో, అది కూడా తెలియదా? అధ్యక్షా, పేజ్ నం . 17 .... Sir, this is with regard to Irrigation Scheme for lifting Godavari for 2.00 lakh acres.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఒక్క నిముషం .

SHRI PONNALA LAKSHMAIAH: This is the abstract for administrative approval, not signed by any body as per our records.

:

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, కన్‌ఫ్యూజన్ ఎందుకు వచ్చిందంటే,మా డెప్యూటీ లీడర్ కొన్ని డాక్యుమెంట్స్ ఎటెస్టేషన్ చేసి పంపించారు. కవరింగ్ లెటర్ పెట్టిపేజ్ నంబర్స్ మీరు వేసి పంపించారు. మంత్రిగారు ఆ పేజెస్ చదువుతున్నారు. అందుకని కన్‌ఫ్యూజన్‌గా వుంది. డాక్యుమెంట్స్ అన్నీ వున్నాయి. మేము చెప్పేదే యాక్సెప్ట్ చేస్తున్నారు. మాకు అనుమానం అవసరం లేదు. మాకు కావలసిన డాక్యుమెంట్స్ పేర్లు చదువుతే సరిపోతుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వారు చాలా కాలంగా పరిపాలనా అనుభవం వున్నవారు, సిద్ధహస్తులు. ఇందులో వ్యత్యాసాలు, అసత్యాలు, కాగితాలలో వారు యిచ్చిన వాటిలో ఎలా వుందో నిరూపిస్తూ వుంటే ' మేము చెప్పింది వాస్తవం అని అంగీకరిస్తున్నారు' అని ప్రజలను మరలా ఒకసారి మోసం చేయాలని వారు చూస్తున్నారు. I leave it to them. I cannot repeat. అధ్యక్షా, పేజ్ నంబర్ 17, ఇది Irrigation scheme for lifting Godavari river water for 2.00 lakh acres. ఇది 1688. 86 కోట్లకు వున్నది. పేజ్ నంబర్ 17 మాత్రం the same abstract of administrative approval proposal is not signed by anybody and that is the position in our records. I do not know where they got it. సగం సంతకం వున్నది ఎక్కడి నుండో పట్టుకువచ్చారు. Normally, it is not signed.

Sir, పేజ్ నంబర్ 18 this is again for 2 lakh acres in upland areas of Karimnagar Dist. This is the estimat sent by the SE to CE and CE to the Government. Obviously the CE has to sign the it. But in the paper of produced by Telugu Desam Party, the signature of CE is not available. Sir, however, the figures are tallying. This paper must have stolen from the subordinate offices and this establishes their

evil intention of collecting information to misquote, misguide or to mislead the House. మా ఎస్టిమేట్ ఏదయితే వుందో దాన్ని క్రింది స్థాయి అధికారుల నుండి దొంగతనంగా తీసుకువచ్చి యిక్కడ సబ్‌మిట్ చేస్తున్నారు అధ్యక్షా. ఈ రకంగా ఈ కాగితాలు .....

( ఇంటరప్షన్స్ )

After completing I will come back .

( ఇంటరప్షన్స్ )

పేజ్ నంబర్ 19 అధ్యక్షా. ఈ పేపర్ గవర్నమెంట్ దగ్గర లేదు అధ్యక్షా. ఇది ఎక్కడి నుండి తీసుకువచ్చారనేది తెలియదు. Page No. 19 which shows IBM value of three components. టెండర్ నోటీస్ ప్రొక్యూర్‌మెంట్ నంబర్ 10, 4, 9 ఈ రకంగా వుంది. పేజ్ నంబర్ 20 అధ్యక్షా, This is the letter from SE to Joint Venture Company. ఈపేజ్ ప్రభుత్వం దగ్గర వున్న పేజ్ మాదిరిగా వుంది. ఎక్కడి నుండి వచ్చిందో వారే చెప్పాలి. Very interesting to see this three page letter....ఈ కాగితం ఏదయితే వుందో అది వారు యిచ్చిన కాగితమే. ఈ పేజ్ ఎలా వుందో తమరు కూడా గమనించండి. ఈ పేజ్‌లో టైపింగ్, ఫాంట్, స్పేసింగ్ ఎలా వుందో, ఎక్కడి నుండి తెచ్చారో, ఎట్లా ఫ్యాబ్రికేట్ చేశారో వారినే అడగండి. యస్ఇ నుండి యాక్సెప్టెన్స్ లెటర్ యివ్వండి అని వ్రాసిన లెటర్‌కు రెండవ పేజీ అధ్యక్షా. మొదటి పేజ్, మూడవ పేజ్ టైపింగ్, స్పేసింగ్, ఫాంట్, కలర్ యింటెన్సిటీ ఒక తీరుగా వుంది. మధ్యలో రెండవ పేజ్ Totally different. It is totally a fabricated one.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: హెడింగ్ చదవండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: 22వ పేజ్, 23వ పేజ్, 24వ పేజ్, 24 నుండి 29 పేజెస్ వరకు, మిగతా పేజెస్ అన్నీ కాని ......

( ఇంటరప్షన్స్ )

I am not yielding. నేను 16 రోజులుగా మాట్లాడాలని చూస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, డౌట్ ఎందుకు వచ్చిందంటే వారు పేజ్ నంబర్ రిఫర్ చేస్తున్నారు. ఆ లెటర్స్ మా దగ్గర లేవు. మీకు విడి, విడి డాక్యుమెంట్స్ పంపిస్తే మీరు కవరింగ్ లెటర్‌తో యిచ్చారో, ఆయన వ్రాసుకున్నారో తెలియదు గాని , మేము అడిగింది హెడ్‌లైన్స్ రిఫర్‌చేయండి అని. కానీ ఆ విధంగా రిఫర్ చేయడం లేదు. యాక్సెప్టెన్స్ లెటర్‌ను రిఫర్ చేస్తూ ఫ్రంట్ పేజ్, బ్యాక్ పేజ్ మధ్య డిఫరెన్స్ వుందని అంటున్నారు. ప్రింటింగ్ మ్యాటర్ ఏముందో చెబితే బాగుంటుంది. యాక్సెప్టెన్స్ లెటర్ కాబట్టి మ్యాటర్ వుంటుంది, అది చెప్పాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఎంత దురదృష్టకరం అంటే , ఆయనకు 25 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధిగా అనుభవం వుంది. ప్రతి దానిలో మోసమే, ప్రతి దానిలో ఛీటింగ్ సర్. ' మా దగ్గర లేదు.

( ఇంటరప్షన్స్ )

మీరు పంపించారేమో తెలియదు ' అని అంటారు.

MR. SPEAKER: You leave it there. Let the Minister continue with his reply.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను ప్రతి పేజ్ పైన వున్న అంశం చదివిన తరువాతే వివరాలు చెప్పాను. వారు పంపించిన దానిలో వారికి స్పష్టత లేదు. నేను హెడింగ్ చదివి వినిపించిన తరువాతే చెప్పాను. నేను చాలా స్పష్టంగా చెప్పాను. పేజ్ నంబర్ 20, అది యస్ఇ గారు కష్టపడి యిచ్చిన మూడు పేజీల యాక్సెప్టెన్స్ లెటర్. ఒకటవ పేజ్, మూడవ పేజ్ టైప్, స్పేసింగ్, ఇంటెన్సిటీ ఆఫ్ ది లెటర్స్ ఒక రకంగా వుంటే, మధ్య పేజ్ టైపింగ్, స్పేసింగ్ వేరే రకంగా వుంది. ఆ పేజ్ ఎక్కడి నుండి వచ్చిందో చెప్పాలని చెప్పాను. నేను మిగతా పేజెస్ గురించి కామెంట్ చేయలేదు. ఇవి క్రింది స్థాయి నుండి తెచ్చిన పేపర్స్ . 35 పేజెస్‌లో కన్‌కాక్టెడ్, ఫ్యాబ్రికేటెడ్ , అసంబద్ధమైన పేజెస్ సృష్టించి తెచ్చి మీకు యిచ్చారు. మరలా ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి ' షేమ్, షేమ్ ' అంటూ కేకలు )

యస్ఇ గారు ఐబియం లోడ్ చేయడంలో పొరబాటు చేశారని, దాన్ని సరిదిద్దడానికి చర్యలు తీసుకోండని చెప్పాము అని చెప్పిన తరువాత కూడా యస్ఇ లెటర్ ఒకటి యిందులో యిచ్చారు. యస్ఇ ఏమి వ్రాశారు? జూలై 31, 2005 నాడు ' ఈనాడు' లో వచ్చిన వార్తకు కౌంటర్ యిచ్చారు యస్ఇ. వార్త రాగానే కౌంటర్ యిచ్చారు. వారు అది జరిగింది, ఇది జరిగింది అంటూ ఆ లెటర్‌ను ఉటంకిస్తున్నారు.
మ.12.30

ఈ లెటర్‌ను ఒకసారి మీకు పాయింట్ బై పాయింట్ చెపుతాను. ఈనాడు దినపత్రికలో 48 గంటల కథా యల్లంపల్లి స్టేజ్ 2, ఫేజ్ 1 అని వచ్చిన దానికి ఎస్.ఇ. 31వ తేదీన కౌంటర్ ఇచ్చాడు. ఆ లెటర్‌ను కనుక లెక్కపెడితే, 23,24 లైన్లు లేకపోతే 26 లైన్లు ఉంది. అందులో కనీసం 12,13 inconsistences ఉన్నాయి. I am not saying anything. ఇంగ్లీష్ నాకు పూర్తిగా hundred per cent అర్థమవుతుందని నేను చెప్పలేను కాని, నాకు తోచిన మేరకు, ఇక్కడ చూస్తున్న మేరకు ఈ లెటర్‌లో అన్ని inconsistences ఉన్నాయి. అన్ని inconsistences ఉన్న లెటర్‌లోని ఒక అంశాన్ని పట్టుకుని ఆరోపణలు చేస్తూ ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. ఇదేమి లెటర్ అంటే S.E. to Prl.Secretary to Irrigation. నేను చిన్న పొరపాటు అని, పెద్ద పొరపాటు అని కాకుండా ఉన్న inconsistences చెప్పుతున్నాను. Sir, SE is not supposed to write a letter to the Principal Secretary. He is only supposed to write a letter to CE. సి.ఇ.కి వ్రాయాలి. సి.ఇ. ప్రభుత్వానికి పంపుతాడు. అది మొదటి అంశం.

రెండవ అంశం, ఇక్కడ చాలా స్పష్టంగా ఉంది అధ్యక్షా. ఏమని అధ్యక్షా, నంబర్ వన్ ... he told that the news published in Enadu Daily Newspaper, dt. 31-7-2005 is not correct and baseless. Sir, I am not trying to attribute anything here.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అది బోగసా, కాదా చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : చెపుతాను. చాలా సంతోషము. ఎక్కడెక్కడి కాగితాలో తీసుకుని వచ్చి గంటల కొద్దీ, రోజుల కొద్దీ మాట్లాడింది వాళ్లు. ఇప్పుడు నన్ను వివరణ అడుగుతున్నారు. చాలా సంతోషం. చెపుతాను. ఈ ఉత్తరాన్ని బేస్ చేసుకునే మీరు ఆరోపణలు చేశారు. అటువంటి ఉత్తరంలో ఎన్ని inconsistences ఉన్నాయో చెపుతున్నాను. ఓపికతో వినండి. దాని తరువాత ఏది మంచో, ఏది చెడ్డో అన్నది ప్రజలే నిర్ణయిస్తారు. దాన్ని మీరు అర్థం చేసుకుంటే బాగుంటుంది.

ఇక రెండవ inconsistency is... No pressures are received from higher officers to this office. .. అని చాలా స్పష్టంగా చెప్పాడు. మూడవది, 1.36 లక్షల ఎకరాలు అని టెండరు నంబరు 3లో లోడ్ చేశారని ఇందులో మెన్షన్ చేశారు. టెండరు నంబరు 3 1.36 లక్షల ఎకరాలకు చేసింది. వాస్తవమే.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : మంత్రిగారూ, ఆ లెటర్ కరక్టేనా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది కరక్టో కాదో తెలియకుండా మీరెందుకు ఆరోపణలు చేశారు? ఈ లెటర్‌లో ఉందని ఆరోపించి, ఇప్పుడు అది కరక్టో కాదో చెప్పమని నన్ను అడగటం ఏమిటి అధ్యక్షా? అది కరక్టో కాదో ముందే తెలుసుకుని ఈ సభలో ప్రస్థావించే విజ్ఞత మీకు ఉండవలసింది. అందులో ఉన్న inconsistences గురించి చెపుతున్నాను. మూడవ దాని గురించి నేను చెపుతున్నాను. టెండరు నంబరు 3 లో 1.36 లక్షల ఎకరాలకు లోడ్ చేశామని అందులోనే మెన్షన్ చేశారు. తరువాత sentence ఏముంది? 19వ తేదీన టెండరు నంబరు 4, 2004-05... for an ayacut of 2.00 lakh acres. ఇచ్చామని చెప్పారు. మొదట్లో టెండరు నంబరు 3లో 1.36 లక్షల ఎకరాలు అని వ్రాశాడు. తరువాత ఏమో ........19 వ తేదీన రెండు లక్షల ఎకరాలకు టెండరు నంబరు 4 అని వ్రాశాడు. మీరు రికార్డ్స్ తీయండి అధ్యక్షా. మన స్టేట్‌మెంట్‌లో గాని, వారు మెన్షన్ చేసిన దాంట్లో కాని, రికార్డుల్లో కాని, Tender Number 4 is for 1.36 lakh acres not for 2 lakhs అని ఉంది. ఆ విధంగా టెండరు నంబరు 4 రెండు లక్షల ఎకరాలకు కాదని రికార్డుల్లో ఉన్నాడు. ఇది వాస్తవం కాదు. అంతకు ముందు టెండరు నంబరు 3 లో 1.36 లక్షల ఎకరాలకు ఇచ్చామని చెపుతున్నాడు. ఆ 1.36 లక్షల ఎకరాలు ఇచ్చిన టెండరు నంబరు 3ను తనంతట తానే క్యాన్సిల్ చేశాడు. ఆ తరువాత 19వ తేదీన 1.36 లక్షల ఎకరాలు అని టెండరు నంబరు 4 లో కోట్ చేసి, ఇక్కడ మాత్రం రెండు లక్షల ఎకరాలు అని వ్రాస్తున్నాడు. This is in writing. దీనికి Corrigendum ఇచ్చాడు First, February వ తేదీన. 1.36 లక్షల ఎకరాల నుండి 2 లక్షల ఎకరాలకు కంప్యూటర్‌లో చేశామని. అది టెండరు నంబరు 4. అదే ఎస్.ఇ. Corrigendum ఇచ్చాడు. అంటే ఇది నేను ఎందుకు చెపుతున్నాను అంటే... to prove the inconsistency officer. ఈ లెటర్‌లో పూర్తిగా ప్రస్ఫుటమవుతున్నది. టెండరు నంబరు 3 ఇచ్చాడు, క్యాన్సిల్ చేశాడు. టెండరు నంబరు 4లో 1.36 లక్షల ఎకరాలు అని ఇచ్చాడు, దానిని రెండు లక్షల ఎకరాలకు పెంచుతున్నట్లుగా addendum ఫస్ట్ ఫిబ్రవరిన ఇచ్చాడు. టెండరు నంబరు 4లో మాత్రం రెండు లక్షల ఎకరాలు అని మాత్రం చెపుతున్నాడు. Number-5, Tender were already over and the work is under execution, Devadula project earlier an estimate for Rs.1344.50 has been prepared and submitted to Chief Engineer, Chintagattu Camp, Hanmakonda.... అని వ్రాశాడు. ఎస్.ఇ. సంతకం చేసి, సి.ఇ.కి గాని, ప్రభుత్వానికి గాని ఈ ఎస్టిమేట్ పంపలేదు అనేది ఇక్కడ స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. He has sent nothing to the CE in this regard. Nothing is there with the Government as far as that is concerned. అదే విధంగా .... IBM value adopted in internet based on the estimate is 1344.50 crores. అని తనంతట తానే లోడ్ చేసినట్లుగా చెపుతున్నాడు. ఇంకొక inconsistency ,,,,,,,,,,,,

శ్రీ కె. అచ్చన్నాయుడు : పిచ్చోడు కదా ........

శ్రీ పొన్నాలలక్ష్మయ్య : పిచ్చోడు అని మీరు అన్నారు. పిచ్చోడు అని రెచ్చగొట్టే ప్రయత్నం చేసిన వాళ్లు మీరు. ఒక ఎంక్వయిరీ ఆఫీసర్ వ్రాసిన పదం ఏమిటంటే, eccentric అని. That is part of the statement. eccentric అని అంటే అసంబద్ధం అని నాకు కొంత అర్థం అవుతున్నది. అర్థం కాకుండా నేనేమి చేసుకోలేను. వారి అర్థానికి వారినే వదిలిపెడుతున్నాను......

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు): అర్థానికి కాదు, విజ్ఞతకు .......

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది వారికి ఉంటే కదా ! IBM value was corrected as Rs.1727,50 crores... అని క్లియర్‌గా వ్రాశాడు. ఇదే కాకుండా, ఇదే ఎస్.ఇ. అదే లెటర్‌లో ప్రభుత్వానికి పంపకున్నా, కాగితం ఇచ్చుకుంటూ ఇంకొక రెండు అంశాలు చాలా స్పష్టంగా చెపుతున్నాడు. Further due to frequent changes of ayacut, the present provision made in the estimates are also found to be not sufficient. రూ.1725.50 కోట్లకు 18 మార్చి, ఐబిఎమ్ వాల్యూ కరెక్టు చేసి పెట్టిన తరువాత, దానిని సి.ఇ.కి గాని, ప్రభుత్వానికి గాని పంపలేదు. డైరక్టుగా దానికి కౌంటర్ పంపించాడు. దీంట్లో ఏమంటున్నాడు అంటే... The present provision made in the estimates are also found to be not sufficient అంటే రూ.1725.50 కోట్ల ఐబిఎమ్ ఏదయితే పెట్టారో అది ప్రొవిజన్స్‌కు సరిపోవడం లేదని ఇక్కడ మాట్లాడుతున్నాడు. The provision made for the estimate of Medaram Tank is also not sufficient. ఎస్టిమేట్‌లో రూ.1725.50 కోట్లు ఉన్నప్పుడు అది మేడారం ట్యాంక్‌కు ఈ ప్రొవిజన్ సరిపోదు, ఓవరాల్‌గా ప్రొవిజన్స్ సరిపోవడం లేదు ఈ ఎస్టిమేట్స్‌కు, ఇంకా కావాలి అనే మాటను ఎస్.ఇ. జూలై 31వ తేదీన , అంటే మార్చి 18వ తేదీన ఐబిఎమ్ వాల్యూ లోడ్ చేసిన నాలుగు నెలల, 12 రోజుల తరువాత ఆయన అంటున్నాడు. అంటే దాదాపు 24 లైన్ల కాగితంలో 12 inconsistences ఉంటే, వాస్తవాలకు విరుద్ధంగా వ్రాయబడితే, అందులో మంచి ఏమిటో, చెడు ఏమిటో తెలుసుకోకుండా, కుక్క తోక పట్టుకుని గోదావరి ఈదినట్లుగా ఆ లెటర్‌ను మీరు తీసుకుని మాట్లాడుతున్నారు.

(అధికారపక్షం నుండి హర్షాతిరేకం )

నేను ఇది ఎందుకు చెపుతున్నాను అంటే రకరకాల మనుష్యులు ఉన్నారు. మా ప్రభుత్వం రాగానే వీళ్లందర్నీ పట్టుకుని రాలేదు......

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అదే కుక్కతో సంతకాలు పెట్టించారు......

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మీరు పాదయాత్రలు చేశారు. చాలా సంతోషము. ఈ రకంగా ఇంత అసంబద్ధమైన కారణాలతో ఒక అధికారి వ్రాసిన ఉత్తరాన్ని ఉటంకిస్తూ, రూ.400 కోట్ల అవినీతి జరిగిపోయిందని గగ్గోలు పెడుతున్నారు. మేము చాలా స్పష్టంగా చెప్పాము. సరే, కొంత మంది 400 కోట్లు అన్నారు, ఆ తరువాత 700 కోట్లు అన్నారు. 400 కోట్లు అన్నవారే ఇప్పుడు 700 కోట్లు అంటున్నారు. ఈ విధంగా మారడానికి గల కారణాలు వారి అనుభవంలో జరిగిందేమో కాని ఇక్కడ మాత్రం జరగలేదు

**మ.12.40**

అయితే ఇటువంటి వాటిని కోట్ చేసుకుని మాట్లాడుతున్నారు. I will come back to them later. ఎస్టిమేట్ అంటే ఏమిటి? చాలా మాట్లాడుతున్నారు. ఇంకో మాట చెప్పాల్సిన అవసరం ఉంది. పేజ్ వన్ తర్వాత అన్నాను. పేజ్ వన్‌లో ఏముంది? వాళ్ల ప్రశ్న, నా సమాధానం. 35 పేజీలలో స్టార్ ఎల్.ఎ.క్యు. 5324. నాకు 3 లాగానే కనిపిస్తోంది. మళ్లీ మీరు 8 అంటారేమో. నాకు 5324 లాగానే కనిపిస్తోంది. కరెక్టు కాకపోతే కరెక్టు చేయండి. ఇందులో సర్వశ్రీ మారుతి, సిహెచ్. రాజేశ్వరరావు, టి. దేవేందర్‌గౌడ్, వి. నరేందర్‌రెడ్డి, నాగం జనార్దన రెడ్డి ఈ ప్రశ్న వేశారు. ఏమంటే...

1) Whether it is a fact that it has been shown through e-procurement open tender system in the internet that the estimated cost for the Sripadasagar Stage-II is Rs.1166 crores ; and

2) If so, the reasons for increasing the estimated cost to Rs.1737 crores ?

ప్రశ్న వేశారు, 2వ తేదీ వచ్చింది. ఫస్టు తేదీన వారు సస్పెన్షన్‌కి గురయ్యారు. 2వ తేదీ ఉదయం లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరు గారు వారిని హౌసులోకి తెచ్చారు. ఈ ప్రశ్న ఉందని తెలిసి కూడా ఆహ్వానించాము. దీనిలో ఫస్టు సిగ్నేచర్ మిస్టర్ మారుతి గారిది. వారు చాలా కాలం నుంచి తెలుసు. ఆయన ఎవరు? దాదాపు 35 సంవత్సరాలు, subject to correction, ఇరిగేషను డిపార్టుమెంటులో వివిధ స్థానాలలో ఉన్న వారు. ఆయన ఈ ప్రశ్న వేశాడు. దీని ద్వారా చాలా విషయాలు తెలుసుకోవాలనుకోవడంలో తప్పు లేదు. ప్రభుత్వం కూడా చాలా స్పష్టంగా సమాధానం చెప్పింది.

నేను ఒకటే అడుగుతున్నాను. రు.1166 కోట్లు అని ఎస్టిమేట్ ఇంటర్‌నెట్‌లో పెట్టింది వాస్తవమా అని అడిగేరు. ఇప్పటి వరకూ ఈ 16 రోజులు ఏమి చర్చ వచ్చింది అధ్యక్షా? 1366 మైనస్ ల్యాండ్ ఎక్విజిషన్, ఐబిఎం రు. 1344, 1757 కోట్ల 18 లక్షలు అందులోంచి తీసివేస్తే 1725.50, 935 కోట్లు. 935 కోట్లకు లైన్ ఎస్టిమేట్. దీనిని డీటెయిల్డుగా పంపించమని అడిగేము. సి.ఇ. వద్ద రూ.1 లక్షా 36 వేలకు అది ఉందని ప్రభుత్వానికి వచ్చిన ఎస్టిమేషన్. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇచ్చిన వాల్యూ. ఇవే ఉంటాయి గానీ, 1166 ఎక్కడ నుంచి వచ్చింది? ఎవరో తెలియని వాళ్లు ప్రశ్న అడిగితే అనుకోవచ్చు. దీనిలో ఇంత అవినీతి ఉందని గగ్గోలు పెట్టేరు. ఈ రు. 1166 కోట్లు ఎక్కడ నుంచి వచ్చిందో సమాధానం చెబుతారా?

డా. నాగం జనార్దన రెడ్డి : టైప్ మిస్టేక్ కావచ్చు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది తప్పు జరిగితే ఫరవా లేదా? కాని ఇంకో తప్పు జరిగిందంటే ఒప్పుకోరా? నేను అడుగుతున్నాను ఈ రు.1166 కోట్లు ఎక్కడ నుంచి వచ్చింది ఈ ఫిగర్. మీరు ఊహించి, కలగని ప్రశ్న అడిగి, ఈ సభా సమయాన్ని వృధా చేస్తున్నారని నేను ఆరోపిస్తున్నాను. సాంకేతికంగా తెలిసిన వారాయన. ఈ ప్రశ్న అడిగేరు, అడిగితే తప్పు పట్టడం లేదు నేను. పేపర్లో వచ్చిందన్నారు.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : మా క్వశ్చన్సును ఛాలెంజ్ చేయడానికి వాళ్లకు అవకాశం లేదు. ఎగ్జాక్ట్ ఫిగర్ మేము ఎప్పుడూ పెట్టం. ఎగ్జాక్ట్ ఫిగర్ పెడితే గవర్నమెంటు కూడా అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి, డెలిబరేట్‌గా ఆ ఫిగర్ పెట్టాము. డెలిబరేట్‌గానే ఆ ఫిగర్ పెట్టాము. వాళ్లు ఏ ఫిగర్ ఇస్తారో చూడటానికి ఇచ్చాము. ఈ రోజు మొత్తం చూస్తే గవర్నమెంటు ఇచ్చిన ఇన్ఫర్మేషనులో చాలా స్పష్టంగా ఉంది. మంత్రి రిటెన్‌గా ఒక ఆన్సర్ ఇచ్చారు. ఓరల్‌గా ఒక ఆన్సర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారు ఒక ఆన్సర్ ఇచ్చారు. స్టేట్‌మెంట్ ఒకటి ఇచ్చారు. అదే మేము పాయింట్ అవుట్ చేశాము. అందుకే మా వద్ద డాక్యుమెంట్సు ఎన్ని ఉన్నా ఎగ్జాక్ట్ ఫిగర్ ఆ రోజు పెట్టలేదు. డెలిబరేట్ గానే చేశామని మరొకసారి తెలియజేసుకుంటున్నాను.

( కాంగ్రెసు పక్షం నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు నేను ఎప్పుడూ కరెక్టు ఫిగర్సు పెట్టమని చెప్పారు. ఈ పేపర్సు అన్నీ ఫ్యాబ్రికేటెడ్‌వి పెట్టారా? చెప్పమనండి. సభా సమయాన్ని ఎందుకు వృధా చేశారు? ఏవి ఫ్యాబ్రికేటెడ్ పెట్టారో చెప్పమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను ఈ సభకు ప్రజలకు ..

( అంతరాయం)

అధ్యక్షా, మీరు విన్నారు, ప్రజలు వింటున్నారు. నేను దాని మీద కామెంట్ చేయడం లేదు. I am not going to judge this thing. People are better judges and you (Mr. Speaker) are the better judge here. అసలు ఎస్టిమేట్ అంటే అర్థం ఏమిటి? దాని పేరే ఎస్టిమేట్. అప్రాక్సిమేషన్. అని నాకు చెబితే నేను అర్థం చేసుకున్నాను. అంతకంటే నేను ఎక్కువ అర్థం చేసుకోలేదు. ఇ.పి.సి. సిస్టంలో, according to some experts who told me, an estimate is never a final thing. An estimate is an estimate till the work has been completed. అని మన కందరకూ తెలుసు. డిజైన్, ఫ్యాబ్రికేషన్, కంప్లీషన్ నిర్మాణ సంస్థకు అప్పజెబుతాం కాబట్టి లోయెస్టు ఎవరు కోట్ చేస్తే వారికి పనులు ఇచ్చే అవకాశాలు పరిశీలిస్తాం. ప్రభుత్వపరంగా ఎస్టిమేట్‌కి అవసరం లేదు. It has no relevance....అని గుర్తుంచుకోవాలి. కాని ఈ ఓపెన్ కాంపిటీషనులో వచ్చే వాళ్లు ఎవరైతే ఉన్నారో అందులో వేసిన లోయెస్టు ఏదైతే ఉందో, ఏ మేరకు సబబు గా ఉంటుందో మనము ఒక అవగాహనకు వచ్చి, ఒక ఇంటర్నల్ బెంచిమార్కుగా ... ఇ.పి.సి. సిస్టంలో ఎవరూ బెంచిమార్కు పెట్టడం లేదు. జెన్కో గాని, నేషనల్ హైవే గాని, ఇతర దేశాలలో గాని ఇంటర్నల్ బెంచిమార్కు లేదు. టెండర్సు కాల్‌ఫర్ చేస్తారు. లోయెస్టు వచ్చేక దానిని పరిశీలించి, లోయెస్టుకు ఇవ్వడానికి అంగీకారం తెలుపుతారు. అంగీకారం లేకపోతే మళ్లీ పిలుచుకుంటారు. మళ్లీ పిలుస్తారు. అంతేకాని ఇంటర్నల్ బెంచిమార్కు పెట్టరు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున జరుపుతున్న నేపథ్యంలో అన్నీ ఒక పద్ధతి వెంబడి ఉండటానికి అప్రాక్సిమేట్ ఎస్టిమేషన్ తీసుకుని దానికి అనుగుణంగా ఉన్నాయా లేదా, ఉంటే 5 శాతం ఎక్కువ ఇవ్వవద్దని ... గతంలో అయితే 8, 9, 10 శాతం కూడా ఇచ్చారు. అది కూడా 5 శాతం లోపు ఉండాలి. అది చేయడానికి చేసింది. గతంలో ఈ ఎస్టిమేట్స్ ఎన్నిసార్లు రివైజ్ చేశారు? ఎంత ఎస్కలేషన్ ఇచ్చారు?
మ .12 .50

అధ్యక్షా, ఎన్నిసార్లు మార్చారు ? 20 సంవత్సరాలు పని జరిగినా పనులు పూర్తి కాకుండా ఉంటే రూపాయితో కావలసిన దానిని వంద రూపాయలు అయ్యే పరిస్థితి మీ కాలంలో ఉంటే నిర్ణీత సమయంలో, నిర్ణీత ధరకు వాళ్లు చేసుకునే విధంగా చేసుకున్న కార్యక్రమాన్ని తప్పుపట్టి గోరంతలు కొండంతలు చేస్తున్నారు అని చెప్పాను . రు . 1166 కోట్లు వచ్చింది అన్నారు . ఈ రాష్ట్రప్రభుత్వం ఇలాంటి అనుమానం వచ్చి చాలా చెబుతున్నారు అని చాలా ధైర్యంగా ఓపెన్ డిబేట్లు పెట్టాము . ఎవరైనా సాంకేతికంగా అనుభవం ఉన్నవాళ్లు వచ్చి ఈ డిబేట్లో పాల్గొని సూచనలు ఇవ్వండి, తప్పులు ఉంటే మీ సూచనల ద్వారా సరిచేసుకోడానికి అవకాశం ఉంటుందని అన్నపుడు, ప్రాజెక్టుల మీద ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి చర్చ నాకు తెలిసి జరగలేదు . మా నాయకుడు డా . రాజశేఖర రెడ్డిగారు ఇలాంటి అనుమానాలు దూరం చేయడానికి, చట్టసభలలో సమయం వృధాకాకుండా ఉండడానికి సాంకేతికపరమైన అంశాల మీద కల్లబొల్లి మాటలు చెప్పి అంకెలగారడీ చేసి ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వకుండా ఉండే విధంగా సాంకేతికపరంగా ఎక్స్‌పర్ట్సును చర్చలలో పాల్గొనాలని కోరాము . సుమారు 43 ప్రాజెక్టుల మీద నాకు తెలిసిన మేరకు 39 చర్చా వేదికలు జరిగాయి .

శ్రీ ఇ . దయాకర రావు (వర్ధన్నపేట)ః ముందు ఫైలు సంగతి చెప్పండి .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః చెబుతాను . మన బండారం బయట పడుతుంది . చెబుతాను . ఈ చర్చా వేదికలలో మీరు చూడండి అధ్యక్షా .

( ఫైలు స్పీకరుగారికి చూపించుతూ )

ఇవన్నీ మీరు చూడాలి .

( అంతరాయం )

శ్రీ ఎ . రామనారాయణ రెడ్డి ః మాట మీద నిలబడాలి . మీ నాయకుడు నిలబడ్డారా ?

( తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరం )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ కాగితాలు మీరు చూడాలి అధ్యక్షా .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, ఇంకా దయాకర రావుగారు ఫైలు పెట్టండి అంటున్నారు . ఒక మాట వినండి . ఓపిక పట్టండి . సార్, అసలు సభలో ప్రతిపక్ష నాయకుడు లేచి మేము కావాలని అన్ని ఇలాంటి తప్పుడు సమాచారం ఇచ్చాము అని చెప్పిన తరువాత ఇంకా ఫైలు పెట్టమని అడగడం ఏమిటి ? దేనికి ? సభను మిస్‌లీడ్ చేయడానికి భారతదేశంలో ప్రజాస్వామ్య యుగంలో ఏ రాష్ట్రంలోనయినా ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకుడు నేను కావాలని మిస్‌లీడ్ చేశాను, తప్పుడు సమాచారం పెట్టాను అని చెప్పిన సందర్భం ఎక్కడయినా ఉందా ? ఇది సభను తప్పుదోవ పట్టించడం, 16 రోజుల పాటు ప్రభుత్వం, ప్రజలు ఇదేమిటి అని విస్తుపోయేవిధంగా చేశారు . ఈ సభ ద్వారా తమ అనుమతి ముందుగా కోరుతున్నాను . రేపు ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడానికి నాకు అనుమంతించాలని ఈ రోజే కోరుతున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, వారికి అంత ఉత్సాహం అవసరం లేదు . 5 నిముషాలు కూర్చుంటే అన్నీ బయటకు వస్తాయి . రెండు సమస్యలు ఇక్కడ వచ్చాయి . మంత్రిగారు వారి సమాధానంలో ఒక విషయం చెబుతూ వచ్చారు . కుక్కతోకను పట్టుకుని గోదావరి , దేనిని ఆధారం చేసుకుని ఈ డిబేట్ తెచ్చామనేదానికి వారికి ఒక క్వశ్చన్ చేస్తున్నాను . అదే కుక్క అని మీరు ఏదైతే చెబుతున్నారో, అదే కుక్క పంపిన ఎస్టిమేట్స్, అదే కుక్క పంపిన కంట్రాక్టర్లు, అదే కుక్క పంపిన వాటిని తమరు అప్రూవ్ చేశారు . వారికి అనుకూలంగా ఇస్తే మనిషి . అదేవ్యక్తి రాసిన లెటరు మేము తెచ్చి ఇస్తే కుక్క . ఇదండీ మీరు ఇచ్చే విధానం ? అదే ఎస్ . ఇ గారు .........

(అంతరాయం )

MR. SPEAKER: We have to set the records straight. (Addressing Sri T. Devender Goud) I will come to you.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఎంత ఫ్రస్టేషన్లో వున్నారో అర్థం అవుతున్నది . ఇది వాళ్ల తతంగం .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : ఏ ఎస్ . ఇ . అయితే లెటరు రాశారో దానిని ఆధారం చేసుకుని మీరు డిబేట్ చేస్తామని చెబుతున్నారు . కుక్క తోకను పట్టుకుని అన్నపుడు అది రికార్డుకు పోవాలని డిస్టర్బ్ చేయలేదు . ఆ విధంగా మాట్లాడారు . అదే ఎస్ . ఇ పంపిన ఎస్టిమేట్‌కు రు . 1525 కోట్లకు ఏదైతే 12వ తేదీ పంపామని చెబుతున్నారో అది మాత్రం కరక్టుగా ఉంది, దానిని అంగీకరించారు . దానికి టెండరు ఇచ్చారు, ఈ మహానుభావులు ఎగ్రిమెంట్ ఇచ్చారు, ఎడ్వాన్స్ ఇచ్చారు . అతను బయటకు వచ్చి బలవంతంగా 12వ తేది కాకుండా బ్లాంక్ డేట్‌తో సంతకం పెట్టించుకున్నారు అని చెబితే పత్రికలలో వచ్చింది . మేము ప్రశ్న 11వ వేశాము .

( అంతరాయం )

MR. SPEAKER: Let the full reply come. రిప్లయి పూర్తి కాలేదు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను ఒక సామెత చెప్పాను . ఎస్ . ని ఆ విధంగా అనలేదు .

శ్రీ కె . రోశయ్య ః  అధ్యక్షా,  గౌరవనీయులైన  దేవేందర్ గౌడ్‌గారికి  మనవిచేస్తున్నాను .   మామూలుగా  కుక్కతోక పట్టుకుని  గోదావరి  ఈదడం  అనే  సామెత  అందరికీ  తెలిసిన  సామెత .  ఏ  ఒక్క  ఆఫీసర్‌ను,  సభ్యులను  గానీ  ఎవరినీ  దూషించే  మాట  కాదు .  నార్మల్‌గా  మనం  అందరం  పల్లెటూళ్ల  నుండి  వచ్చాము .  ప్రతి  గ్రామంలో  చిన్నవయసు  నుండి  పెద్దవయసు  వరకు   తెలిసిన  సామెత,  సరైన  రీతిలో  పక్కాగా  ప్రయత్నం  చేయకపోతే  మనకు  తెలిసి  కుక్క  నీళ్లలో  ఈదుతూ  వెళుతుంది .  చిన్న  కాలువయితే  అవతలకు  చేరుతుంది .  గోదావరి  ఈదాలని  ప్రయత్నం  చేస్తే  ఎవరైనా  అమాయకంగా  దాని  తోక  పట్టుకుని  అవతలకు  చేరాలని  అనుకుంటే  మధ్యలోనే  మునిగిపోతారనే  ఉద్దేశ్యంతో  కుక్కతోక  పట్టుకుని  గోదావరి  ఈదే  ప్రయత్నం  చేయవద్దు  అంటారు .    ఆ  ఉద్దేశ్యంతో  అన్నారు .  తమరు,  సభ్యులు  అంగీకరించితే  పెద్ద  చర్చ  అవసరం  లేదు .  ఎందుకంటే  ప్రతిపక్షనాయకుడు  నుండి  ఒక  మాట  అన్నారు .  నేను   కావాలని  పెట్టాను  అన్నారు .  దానికి  నాకు  ఒక  విషయం  గుర్తుకు  వస్తుంది .  ఒకరోజు  పల్లెటూరులో  దొంగ  గోడను  త్రవ్వి  కలుగునుండి  లోపలకు  వెళ్లి  కంటబడిన  విలువైన  వస్తువులు  తీసుకోవాలని  ప్రయత్నం  చేశాడు .   అయితే  రెడ్ హ్యాండెడ్‌గా  దొరికాడు .  పదిమందీ  చేరారు,  పోలీసులు  వచ్చారు .  అతను  అంటాడు,  నేను  దొంగతనానికి  రాలేదు,  నాకు  అక్కరలేదు,   పోలీసులు  సరిగా   ఉన్నారా  లేదా  తెలుసుకోడానికి   వచ్చాను  అన్నాడు .  ఆ  రకంగా   ఇంత  గౌరవసభలో,  ఇన్నిరోజులు  సభా  సమయాన్ని  కావాలని  వృధాచేసిన   పరిస్థితి .  దీనికి  అభ్యంతరం  తెలియజేస్తున్నాను .

మ.1.00

శ్రీ  ఎన్.  చంద్రబాబునాయుడుః  అపోజిషన్ పార్టీ మామూలుగా ఏదైనా....

(గౌరవ కాంగ్రెస్ పార్టీ నుండి చాలా మంది సభ్యులు లేచి మాట్లాడసాగారు )

అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టాలి.

( అంతరాయం )

ఏదో ఒక దానిని పట్టుకొని కావాలని  అనడం కాదు.

(గౌరవ కాంగ్రెస్ పార్టీ నుండి చాలా మంది సభ్యులు లేచి మాట్లాడసాగారు )

శ్రీ పి. కేశవ్ః  రోశయ్యగారు చెప్పాలి.

(గౌరవ తెలుగుదేశం పార్టీ నుండి కూడా చాలా మంది సభ్యులు నిలబడి మాట్లాడసాగారు )

(  గౌరవ సభాపతి వారి ఆసనం నుండి లేచి నిలబడ్డారు )

( సభ్యులందరూ తమ తమ స్థానాలలో కూర్చున్నారు  )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః  మేము వేసిన ప్రశ్న ఇది.  మామూలుగా ప్రశ్న ఎందుకు వేస్తాము.  ప్రభుత్వం  వద్ద నుండి సరైన సమాచారం రాబట్టడానికి ప్రశ్న వేస్తాము.  కరెక్ట్  సమాచారం మా వద్ద ఉంటే ప్రభుత్వానికి ఎందుకు ప్రశ్న వేస్తాము. మొత్తం సమాచారం కొరకు ఒక ప్రశ్న వేయడం జరుగుతుంది.  అలాగే ప్రశ్న వేశాము.  ఆ రోజు ఉండే సమాచారం ప్రకారంగా క్వశ్చన్ వేసాము.  మా వద్ద డాక్యుమెంట్స్ అన్నీ ఉన్నాయి.  ఆ సమాచారం పెట్టాము.  క్వశ్చన్స్ వేసినప్పటికీ  చాలా సమాచారం

కలెక్ట్ చేశాము. వాస్తవాలు ఉన్నాయి. ఆ సమాచారం పెట్టుకొని మీ వద్ద పెట్టాము. మేము డాక్యుమెంట్ ఎవిడెన్స్ అన్నీ పెట్టాము. క్వశ్చన్ వేసిన దానిలో రు. 1,166 కోట్లు ఉన్నాయని మంత్రిగారు మాట్లాడి మా దగ్గర సమాచారం లేదన్నట్లు మాట్లాడుతున్నారు. మా దగ్గర ఏ సమాచారం ఉందో ఈ రోజు లెటర్స్అన్నీ కూడా మంత్రిగారు ఒప్పుకున్నారు. వీరు ఊరికే మాట్లాడి తప్పించుకోవాలని చూస్తున్నారు. ఫైల్స్ పెట్టించండి. అవి వెరిఫై చేయండి. తరువాత చెప్పండి. అనవసరంగా ఇలా చేయడం కరెక్ట్ కాదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సాధారణంగా నేను చాలా సెన్సిటివ్ ఫెలోని. అప్పుడప్పుడు ఆవేశానికి లోనవుతూ సెన్సిటివ్గా ఉంటాను.

(అంతరాయం )

ఆవేశం, ఆవేదన ఏదైనప్పటికీ, ఈ రకంగా స్పందంచడం ఏ మాత్రం న్యాయమని అడుగుతున్నాను. నేను ఒక సామెత చెప్పాను. గతంలోఒక ఐ.ఏ.ఎస్., అధికారి మీద ఎంక్వయిరీ చేసి ఇచ్చిన రిపోర్ట్లో " eccentric " అనే మాట వాడితే నేను మొదలే చెప్పాను. నాకు అర్ధమయినంతవరకూ అసంబద్దంఅని అన్నాను. కానీ ప్రతిపక్ష నాయకులు, మిగతా సభ్యులు పిచ్చి, పిచ్చిఅని పిచ్చి లేపారు. ఈ రోజు నేను మన దగ్గర ఉన్న ఒక సామెత ఏదైతే ఉందో అది చెబితే నేను ఆ అధికారిని ఈరకంగా అన్నానని మళ్లీ ఉల్టా చేసి మాట్లాడుతున్నారు. దేనినైనా ఎలా అయినా చేస్తారు వారు.ఇంకొకటి చెబుతాను. రామునితో కపివరుండిట్లనియెఅని డిక్టేషన్ చెబితే తెలిసో, తెలియకో, రాముని తోక పివరుండిట్లనియెఅని వ్రాసుకొన్నారు. ఇది ఏమి అంటే, ఆ కాగితం బహుశా వారికి ఎలాగో దొరికినట్లుంది. చూశారా, చూశారా రామునికి తోక ఉందని అంటున్న వాదన చేస్తున్న బాపతు వారిది. అది కూడా ఎలా అంటున్నారంటే, ఎవరు చేస్తున్నారు, లక్ష్మణుడు రాముని తోక మీదఅని వ్రాసే బాపతు. ఈ అసంబద్ధ వ్యత్యాసాల మధ్య ఉన్న ఒక లెటర్ని ఉటంఫిస్తూ, దానిని ఆధారంగా గోదావరి ఈదుతున్నారనే మాట చెప్పాను. నేను ఆ అధికారినికానీ, ఇంకో విషయాన్ని కానీ ప్రస్తావనకు తీసుకురాలేదు. ఇక సబ్జక్ట్లోకి వెళదాము. ఎందుకంటే, ఈ కాగితంలో అన్నీ ఓపెన్ డిబేట్. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన సాంకేతిక అర్హత పొందిన వారు ప్రశ్నలు వ్రాత పూర్వకంగా పంపించినవి ( ఒక ఫైల్ చూపుతూ అన్నారు ). యల్లంపల్లి ఫేజ్ 2కి సంబంధించి చర్చ జరిగే ముందే అందరి సభ్యులకు తెలుసు. నేను ఒకటే అడుగుతున్నాను. పత్రికలలో వచ్చింది. ఇంతకుముందు మరొ శాసనసభ్యుడు 28, 29వ తేదీన కంప్లయింట్ ఇచ్చారు. పత్రికలలో వచ్చింది. తెలుగుదేశం పార్టీ నాయకులు పత్రికాముఖంగా ఆరోపించారు. ఇవన్నీ చూస్తే రు.400 కోట్లు పెంచామని చెప్పే మహానుభావుల్లో సాంకేతికంగా 35 సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తి వ్రాతపూర్వకంగా ఆ ప్రశ్న వ్రాయలేదు. ఎందుకు?

( అంతరాయం )

ఎస్టిమేట్ ఎంత అయిందో తెలుసు. ఈ ఎస్టిమేట్ నేను చెబుతాను.

( అంతరాయం )

ఐయామ్ నాట్ ఈల్డింగ్. వారికి క్లారిఫికేషన్లో ఇవ్వండి.

( శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు లేచి అవకాశం ఇవ్వాలని అనసాగారు )

ఇంత రభస సృష్టించి, అవినీతి ఉందని ఈ సమయం వృధా చేసి రాజకీయంగా అడ్డుకునే వారు సాంకేతిక పరమైన అంశాన్ని, ఒకటి కాదు, రెండు కాదు, ప్రతిపక్ష నాయకులు చాలా చాలా మాట్లాడారు. అంతకన్నా పెద్దది ఇంకోటి పెడతాను అన్నారు.

( అంతరాయం )

నేను అన్నింటికి రిప్లయిలో చెబుతాను. కానీ, వారి పార్టీ నుండి సాంకేతికంగా 35 సంవత్సరాల అనుభవం కలిగిన వ్యక్తి ఇంత ప్రాధాన్యత కలిగిన అంశాన్ని .....

( శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు లేచి అవకాశం ఇవ్వాలని అనసాగారు )

ఐయామ్ నాట్ ఈల్డింగ్...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః వారిని పూర్తి చేయనివ్వండి....

( అంతరాయం )

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఈ విషయాన్ని వ్రాతపూర్వకంగా కూడా వ్రాసి ఇవ్వని పరిస్థితి ఉంటే....

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః వారు పూర్తి చేస్తున్నారు, వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఐయామ్ సారి. నేను మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమనండి.

( అంతరాయం )

ఐయామ్ సారీ. ఐయామ్ నాట్ ఈల్డింగ్.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబునాయుడుగారూ, మంత్రిగారు పూర్తి చేసిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. వారిని పూర్తి చేయనివ్వండి. ఈ విధంగా కంటిన్యుయస్ ఇంటరప్షన్ ఉంటే నేను హెల్ప్ చేయలేను. వారిని పూర్తి చేయనివ్వండి. ఇన్ని అంతరాయాలా. ఇది పద్ధతి కాదు. మధ్య మధ్యలో క్లారిఫికేషన్స్ అడగరు. ప్రతీ సెంటెన్స్‌కి క్లారిఫికేషన్‌కి అవకాశం ఉండదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఇన్ని రోజులూ చాలా ఓపికగా కూర్చున్నాను.

మిస్టర్ స్పీకర్ః వారిని పూర్తి చేయనివ్వండి. వారు సెంటెన్స్ మధ్యలో ఉన్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నేను ఇన్ని రోజులు ఓపికతో కూర్చున్నాను. వారు చెప్పింది వ్రాసుకొన్నాను. సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఐయామ్ నాట్ ఈల్డింగ్.

మ.1.10

(అంతరాయం)

MR.SPEAKER : He has been frequently saying that he is not yielding. ప్రతిసారి ఒక నిమిషం, ఒక సెకను అని అడిగితే ఎట్లా. వారు సెంటెన్స్ మధ్యలో ఉన్నారు. వారిని పూర్తిచేయనీయండి.

(అంతరాయం)

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. వారు తరువాత మాట్లాడవచ్చు.

MR.SPEAKER : During the course of Debate when the Member is not yielding, he has every right to complete his speech. వారు సెంటెన్స్ మధ్యలో ఉన్నారు. వారిని పూర్తిచేయనీయండి. మధ్య మధ్యలో ఇంటరప్ట్ చేయడం This is not proper. I will come back. రెగ్యులర్‌గా చెపుతూ వచ్చినప్పుడు you have to be sensitive. మంత్రి గారు మాట్లాడేటప్పుడు When he says I am not yielding వారు పూర్తి చేసిన తరువాత మీరు మాట్లాడవచ్చు.

(అంతరాయం)

మంత్రిగారు మాట్లాడిన తరువాత I will come back to you. వారు మధ్యలో ఉన్నారు. He said he is not yielding. ఈ విధంగా పంతాలకు పోరాదు. మీరు తరువాత ఎన్ని క్లారిఫికేషన్స్ అడుగుతారో అడగండి. Major Irrigation Minister continue.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- ఈ ఎస్టిమేట్స్ అన్ని ఎందుకు చెప్పాను అంటే.....

(అంతరాయం)

MR.SPEAKER : I have made my stand very clear.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- చాలా విషయాలు మీ దృష్టికి తేవాల్సి ఉంది. వారు చాలా విషయాలు మాట్లాడారు. వారు మాట్లాడిన ప్రతి అంశంపై మేము సమాధానం చెప్పాల్సి ఉంది. వివరాలు కూడా ఇవ్వాల్సి ఉంది. నా అవకాశాన్ని వారు అడ్డుకొంటున్నారు. ఇది మంచిది కాదు. ఈ అంశంపై చర్చా వేదికలపైన వ్రాత పూర్వకంగా రాకపోయినా, ప్రశ్న వేసిన తరువాత ఎవరు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కె.అచ్చన్నాయుడు :- ప్రతిపక్ష నాయకుడికి మీరు అవకాశం ఇచ్చారు. మళ్లీ కూర్చోమంటే ఎట్లా.

MR.SPEAKER : You cannot interrupt. వారు పూర్తి చేసిన తరువాత I will come back to you.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- రాజకీయ బురద చల్లడానికి, అవకాశాలు రాలిపోడానికి ఈ ప్రశ్న ఆధారంగా చేసుకొని, ఈ ప్రశ్నలో మొదట వేసి సంతకం పెట్టిన వారు కాకుండా, అప్పుడు చర్చా వేదికలో వ్రాతపూర్వకంగా వ్రాయకుండా, ఇక్కడ రాజకీయం చేస్తున్నారు.

(అంతరాయం)

MR.SPEAKER : Let him complete.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- ఇది ఈ రకంగా ఉంటే రూ. 1757కోట్లతో అంచనాలను .....

(అంతరాయం)

.మిస్టర్ స్పీకర్ః వారు సెంటెన్స్ మధ్యలో ఉన్నారు. మధ్య మధ్యలో ఇంటర్‌వెన్షన్ కావాలంటే నేను అలా చేశాను. ఇప్పుడు వారు మాట్లాడుతున్నారు. వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- వారు వాస్తవాలను తెలుసుకోడానికి ఇష్ట పడడం లేదు. ఎస్టిమేట్స్, ఎస్టిమేట్స్ అంటు రాజకీయం చేస్తున్నారు.

(అంతరాయం)

రూ.1755 కోట్ల ఎస్టిమేట్స్ తరూరుచేసి ఎస్.సి. గారు సి.ఇ. గార్కి పంపించడం, ఆ తరువాత ఆయన ప్రభుత్వానికి పంపించడం, ప్రభుత్వం ఫరోగా చెక్ చేయడం ఇదంతా రికార్డుల్లో పెట్టాము. దాని గురించి చెప్పక్కరలేదు. మీ 9 1/2 సంవత్సరాల కాలంలో ఎప్పుడైనా ఎల్లంపల్లి ప్రాజెక్టుల గురించి ఆలోచన చేశారా అంటే.......... చేశారు. చాలా చేశారు. చేయలేదని అనవద్దు. 1999వ సంవత్సరం ఎన్నికల ముందు వారు ఒక ఎస్టిమేట్ ని తెప్పించుకొన్నారు. ఆ ఎస్టిమేట్ ఈ ప్రాజెక్టుకి వేసినట్లు నాకు అనిపించడం లేదు. మిగతా వాటికి వేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకి ఒక ఎస్టిమేట్ 1999 ఎన్నికల ముందు చాలా ప్రేమ ప్రజలపై కురిపిస్తూ, ఒక రిపోర్టు తయారుచేశారు. ఎన్నిలక ముందు మేము చేస్తామని ప్రజలకు చెపుతున్నట్లు నటించడానికి 29వ తేదీ జూన్ 1999లో ప్రధానమంత్రి దగ్గరకు తీసుకొని వెళ్లి, ప్రధానమంత్రి కి చెప్పి ఈ పని చేయిస్తామని, ఎన్నికల ముందు ప్రచారానికి ఈ కార్యక్రమాలు చేశారు. ఎస్టిమేట్ అంటే కొద్దిగాతెలియాలని చెపుతున్నాను. ఇది దాదాపు ఒక లక్షా79వేల ఎకరాలకు రూ.1738 కోట్ల , మరో పేజీల్పో లక్షా 80వేల ఎకరాలకు 1660 కోట్ల అని, 1700 కోట్లు, 1600 కోట్లు అని .....

(ట్రెజరీ బెంచీల నుండి షేమ్ ...షేమ్..... అని నినాదాలు చేశారు.)

మ. 1.20

5 ఏళ్ల వరకూ మళ్లీ దాని గురించి ఆలోచన చేయలేదు. మళ్లీ అధ్యక్షా, 2004 వ సంవత్సరం ఎన్నికలు దగ్గర పడ్డాయి. ప్రధాన మంత్రి వద్దకు తీసుకుపోయారు. మన మీడియా వారు అంతా ఉంటారు. వారు చెప్పారు. ఏమి చేసినా వారు చూపుతారు కాబట్టి వారు మీడియా కోసం పోయారు తప్ప, ప్రజల కోసం పోలేదు. వారు అలా ప్రధాన మంత్రి వద్దకు పోయారు మీడియా వారు చూపించారు. ఇక విషయం మాత్రం ' ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది ' . మళ్లీ 2004 ఎన్నికలు వచ్చాయి. ఏదో చేయాలని మళ్లీ ఎస్టిమేట్ తయారు చేయించారు. ఇది 2001 వ సంవత్సరంలో అడిగితే 2003 సంవత్సరం మధ్యలో అంటే జూన్, లేక జూలై మాసంలో ఎస్టిమేట్ చేసి తయారు చేయించి తెచ్చారు.

( అంతరాయం )

నేను చెప్పేది ఎల్లంపల్లి గురించే. మీకు ఏమి అర్థం అవుతుందో నాకు ఏమి తెలుసు? ఎప్పుడు ఏమి అర్థం చేసుకుంటారు? ఎలా అర్థం చేసుకుని దాన్ని గురించి ఎలా మాట్లాడుతున్నారో ప్రజలంతా చూస్తున్నారు. నేను ఎల్లంపల్లి గురించే మాట్లాడుతున్నాను. దీనికి ఒక డి.పి.ఆర్ తయారు చేయించారు. రూ. 3,468 కోట్ల 80 లక్షలు . అందులో బ్యారేజీలకు సంబంధించి చూసినట్లయితే, ఎన్.టి.పి.సికి నీళ్లు లేవు. రూ. 3,468 కోట్ల 80 లక్షలు మాత్రమే చేశారు. ఇవన్నీ ఇందులో ఉన్నాయి. ( ఒక దస్త్రం చేతిలోకి తీసుకుని సభలో చూపారు. ) ఇందులో స్టీలు ధర రూ. 17 వేలు అని ఉంది. ఈ రోజు దాని రేటు రూ. 34 వేలు అధ్యక్షా! ఈ రోజు ఉన్న రేటుతో దానిని పోల్చి చూసినట్లయితే అది రూ. 5 వేలో, 6 వేలు అవుతుంది. నేను లెక్క పెట్ట లేదు. వాళ్ల ఎస్టిమేషన్ ఆ విధంగా ఉంది. అది ఎప్పుడు ? ఎన్నికల ముందు ఉన్న ఎస్టిమేషన్. అంటే ప్రభుత్వం వద్ద ఉన్న ఈ సమాచారం, ఈ ఎస్టిమేట్స్‌తో నేను వాళ్లను ఈ హౌస్ లో వాళ్లు సుమారు రూ. 2 వేల కోట్లు దగా చేద్దామనో, సొమ్ము చేసుకుందామనో, లేకపోతే ఎన్నికల కోసమనో, స్వంతం కోసమో చేశారనే ఆరోపణ చేయాలా? దానికి నేను మోటివ్స్ యాట్రిబ్యూట్ చేయాలా? నా సంస్కారం అందుకు అడ్డం వస్తున్నది. వాళ్ల మోటివ్ ఏమిటో ఏమో నాకు తెలియదు. కానీ, ఆ విధంగా చెప్పడానికి నా సంస్కారం మాత్రం అడ్డు వస్తున్నది. అయాం నాట్ ఈల్డింగ్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ...

( అంతరాయం )

MR. SPEAKER: What are you seeking from the Chair?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, నా రిక్వెస్ట్. ఇప్పుడు సమయం 1.30 గంటలు అవుతున్నది. మినిష్టరు గారు రిప్లై ఇస్తున్నారు. ఆయన సాయంకాలం వరకూ రిప్లై ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. కానీ మేము చెప్పిన ప్రతి అంశానికీ క్లారిఫికేషన్ ఇవ్వాలి. మేము ఇచ్చిన ప్రతి డాక్యుమెంటుకూ క్లారిఫికేషన్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారూ, నేను చెప్పాను. After the reply you will be given opportunity for clarification. మీకు అనుమానం ఎందుకు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా తొందర పడుతున్నారు. గంటల కొలదీ ఇక్కడ వారు మాట్లాడారు. నేను ఈ రోజే కాదు. రాత్రి కూర్చుంటాను. రేపు అంతా కూర్చుని అయినా సమాధానం చెప్పమని వారు అడిగినా వారి క్లారిఫికేషన్సుకు సమాధానం చెప్పడానికి తయారుగా ఉన్నాను. గౌరవ సభ్యులు ఈ చట్ట సభలో మాట్లాడినప్పుడు ఏ ఒక్క అంశం గురించి మాట్లాడినా వాటన్నింటికీ సమాధానం చెప్పేందుకు అవకాశం నేను తీసుకుంటాను. సమాధానం చెబుతాను. అప్పుడే వారు చాలా తొందర పడుతున్నారు. ఇంకా చాలా సమధానం చెప్పవలసిన అంశాలు ఉన్నాయి. దాని తర్వాత వారు క్లారిఫికేషన్స్ అడిగినా, వాటికి కూడా నేను ఈ రోజు, రేపు, ఎప్పుడైనా సమాధానం చెప్పడానికి తయారుగా ఉన్నాను.

ఎస్టిమేషన్స్ ఉన్నాయి. వాటికి వారు విపరీతార్థం తీసి రాజకీయంగా బురద జల్లడానికి చేసే ప్రయత్నంచేస్తున్నారు తప్ప మరొకటి కాదు. అందుకే నా సంస్కారం అడ్డు వస్తున్నది. కాబట్టి ఆ రకంగా నేను వారిపై ఆరోపణలు చేయడం లేదు. కానీ వాటిని పరిశీలించ వలసిన బాధ్యత, పరిశీలించవలసిన వ్యవస్థ, యంత్రాంగం దానికి కావాలి. వివిధ స్థాయిల్లో ఎస్టిమేట్స్‌ను పరిశీలించి అది ఆమోద ముద్ర వేస్తే తప్ప , ఆ ఎస్టిమేట్స్ పనికి రావు. ఉదాహరణకు ఎస్టిమేట్స్ విషయమై , నేను తమతో రెండు విషయాలు చెప్పవలసిన అవసరం ఉందనుకుంటున్నాను. ఎస్టిమేట్స్ విషయంలో వివిధ స్థాయిలలో అప్రూవల్ చేయవలసిన అవసరం ఉంది. ఇ.ఇ. స్థాయిలో రూ. 10 లక్షల వరకు మాత్రమే అతను అప్రూవల్ చేయడానికి అవకాశం ఉంటుంది. దానికి మించినట్లయితే అతనికి అప్రూవల్ చేసే అధికారం లేదు. Anything over and above he is not supposed to approve it. రూ. 10 లక్షలు దాటితే ఆ ఎస్టిమేషన్‌ను ఎస్.ఇ కి పంపాలి. ఆయనకు కూడా కొంత వరకే అప్రూవల్ అథారటీ ఉంటుంది. అతను కూడా రూ. 50 లక్షల మేరకు వరకే అప్రూవ్ చేయగలడు. దానిని దాటినట్లయితే, ఆ ఎస్టిమేషన్‌ను సి.ఇ. కి పంపవలసి ఉంటుంది. అప్పుడు సి.ఇ ప్రభుత్వానికి దానిని పంపిస్తే , అధికారులతో చర్చించి , ఎక్స్‌పర్ట్స్‌తో దాని మీద విశ్లేషణ చేసి దానిని అప్రూవ్ చేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేయడం జరుగుతుంది. Administrative sanction is only a commitment on the part of the Government to provide the required funds. It is not the final estimate. It is not the final amount that is required for the project. It is not the final amount that can be spent. This is what is called an administrative sanction. వారు దీనిని గురించి రకరకాలుగా మాట్లాడారు. ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండా ఇచ్చారని, దానిలో ఏదో జరిగిందనీ అన్నారు. వారికి ఈ ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ గురించి రెండు మాటలు చెబితే మంచిది.

( తెలుగు దేశం పార్టీ పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, వారికి తెలిసింది ఒకటే . ఇంకా చాలా ఉన్నాయి. ఇందులో అవన్నీ ఉన్నాయి. తర్వాత ఈ పబ్లిక్ వర్క్స్ ఇ.పి.సి లో మరి ఎస్టిమేట్‌కు సంబంధం లేదు. వాళ్లు లోయెస్ట్ ఇచ్చారని మనం అనుకుంటున్నాము. వాస్తవంగా ఆ విధంగానే చేయాలి. ఈ విధంగా ఉండే ఎస్టిమేట్స్ విషయంలో ఇ.ఇ, ఎస్.ఇ కి పంపిస్తే, ఎస్.ఇ. , సి.ఇ కి పంపిస్తే , సి.ఇ.

ప్రభుత్వానికి పంపిస్తే , ప్రభుత్వం వివిధ ఇస్థాయిలలో చర్చించి ఒక నిర్ణయం చేబడితే తప్ప దానికి శాంగ్టిటీ ఉండదు. వారు ఎక్కడెక్కడ నుంచో, ఏవేవో కాగితాలు తెచ్చారు. ఒకటి రూ. 1757 కోట్ల అంచనా పై ఇ.ఇ. సంతకం పెట్టారని, ఎస్.ఇ. తో చెప్పలేదని, ఒక డి.ఇ.ఇ లెటర్ రాశారని, ఈ విధంగా ఏదో తారుమారు చేసి, ప్రతి కార్యక్రమం చేస్తున్నారు.

మేము ఎడ్మినిస్ట్రేషన్ విషయంలో కూడా , చిత్తశుద్ధితో త్వరితగతిని ప్రాజెక్టుల నిర్మాణం చేయడం కోసం మేము భగీరథ ప్రయత్నం చేస్తున్నాము. అవే కాదు ఇంకా చాలా ఉన్నాయి. వాటిని గురించి ఆ సందర్భం వచ్చినప్పుడు చెబుతాను. ఆ విధంగా విరామం లేకుండా, అని వార్యంగా పని చేస్తున్నా కూడా వారు తొందరపడ్డారు. ఏడున్నర గంటలకు ఫోన్ వచ్చింది, ఇంకోటి జరిగింది అంటూ చెబుతున్నారు. ఆ విధంగా త్వరితగతిని పని పూర్తి చేయడంలో ఏదో ఒక చిన్న పొరపాటు వస్తే, ఎస్.ఇ లాంటి అధికారి దానిని సవరించుకోమని చెబితే , ఆ పక్షం వారు దానిని గోరంతలు కొండంతలు చేసి, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ మాట్లాడుతున్నారు. ఇది ధర్మం కాదు. న్యాయం కాదు. ప్రజలు ఈ విధంగా మీరు ప్రాజెక్టులను అడ్డు కుంటే క్షమించరు.

ఎందుకంటే ఎల్లంపల్లి ప్రాజెక్టు తెలంగాణా అభివృద్ధిలో ఒక పార్ట్ లాంటిది. అది ఆలశ్యం అయితే పాపం తెలంగాణా వారంతా బాధ పడాల్సి ఉంటుంది. వారేమో ప్రాణహిత చేయాలంటూ పాదయాత్ర చేశారు. ఎల్లంపల్లి పూర్తి కాకపోతే ప్రాణహిత లేలేదు. వారి విధంగా చేస్తున్నారు. అది ఎలా ఉందంటే, ఒక సామెత ఉంది. దానిని చెబితే బాగుండదు. దానిని వాళ్ల విజ్ఞతకే వదలి వేస్తాను.

మ.1.30

అది వాళ్ల విజ్ఞతకే వదిలివేస్తున్నాను. 91/2సంవత్సరాలలోప్రాణహిత దగ్గరకు వెళ్లారో లేదో నాకు తెలియదు కాని ప్రాణహిత నుంచి ఎల్లంపల్లి నుంచి నీళ్లు తెచ్చే ఆలోచన వాళ్లకి కల్గిందో లేదో నాకు తెలియదు కాని మొన్న ప్రాణహిత దగ్గరకు పోయి పూజలు చేసి మొదలు పెట్టారు చాలా సంతోషం . వాళ్లను అనడం లేదు, ఇత్తేసి పొత్తుకడదామని తెలంగాణా భాష లోపల ఇది ఒకటి వున్నది. విత్తనాలు వేస్తూ వుంటారు నేను కూడా రెండు గింజలు వేసినా చెట్టు వచ్చింది, పండు వచ్చిందని అనిపించుకోడానికి చేసే ప్రయత్నం చేశారు నేను కాదనను. అక్కడకుపోయిన తరువాత ప్రజలకు ఏమి చెప్పారు, వాళ్ల నాయకుడు కాని, వాళ్లు కాని చూశారా? ప్రాణహిత నీటి గురించి సంవత్సరాల నుంచి పట్టించుకోలేదు. కాంగ్రేస్ వాళ్లు వచ్చి ఈ నీళ్లను అక్కడిఎక్కడకో తీసుకుపోతారట, మీకు నీళ్లు రావని ప్రచారం చేశారు. ఇది నేను చెప్పేది కాదు, పత్రికల వాళ్లు అక్కడి రైతాంగాన్ని అడిగితే వాళ్లు ఇట్లా చెప్పిపోయారు, వాళ్లు అడిగితే వాళ్లు రాస్తే నేను ఈ సమాచారాన్నే చెప్పాను. నా కల్పితం కాదు. ఏ రకంగా దీనిని నిర్వీర్యం చేయడానికి, నామినేషన్ ఆడ్డుకోడానికి చేస్తున్నారనే విషయం తెలియచెప్పడానికి చెబుతున్నాను. ఇవి అన్ని ప్రతిపక్షనాయకుడు మాట్లాడిన మాటలు ప్రస్తావించిన అంశాలు. ఇది అంతా గౌరవ ప్రతిపక్షనాయకులు 14వ తేదీన మాట్లాడిన అసెంబ్లీ ప్రొసీడింగ్స్, ఏ రకంగా మసిపూసి మారేడుకాయ చేయడానికి చిన్న చిన్న అంశాల మీద కూడా ఏదో పెద్ద తప్పు జరిగిందని చెప్పడానికి ప్రయత్నం వాళ్లు చేస్తున్నారు. ఇది చాలా విచారకరం, బాధకరం, రాజకీయంగా ఎదుర్కోవాలంటే రాజకీయంగా ఎదుర్కోండి. అభివృద్దిని అడ్డుకోడానికి ప్రయత్నం చేస్తే నాకు అయితే చాలా బాధ వున్నది, ప్రజలు కూడా క్షమించరని నేను అంటున్నాను. అభివృద్దిలో రాజకీయాలువద్దు, ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉండాలి ఎన్నికల తరువాత రాజకీయాలు ఉండకూడదు అనే మాట వారే చెప్పారు. As a good person, I sincerely believe in it. కాని ఆ రోజు ఏమి జరిగింది ఇక్కడ ఒకటి చెప్పాలి, అందరు చెప్పిందే . He has entered by mistake as against Rs. 1757 crores, Rs. 1344 crores. On the same night, it was corrected. ఇది చేశారు. 4 గంటల 6 నిముషాల 15 సెకండ్లు అని ఎంత ఎఫర్‌మెట్‌గా చెప్పారు నేను కాదనడం లేదు. ఏమి అన్నారో అది ఇక్కడ వుంది. 4 గంటల 6 నిముషాల 15 సెకండ్లు అని బుకాయించడానికి ఎఫర్‌మెట్‌గా చెబుతున్నాడు. ఇది ఎక్కడ వుంది? మీ కంప్యూటర్లో వున్నది కంప్యూటర్ చూస్తే ఈ టైమ్

వుందని అడిగారు. నేను దానిని తప్పుపట్టడం లేదు. వాళ్లు ఇచ్చిన కాగితాలు కంప్యూటర్లో లాగ్అవుట్‌లో ఉంది. ఇది నా సృష్టి కాదు. లాగౌట్‌లో వున్నది. 4 గంటల 6 నిముషాల 15 సెకండ్లు అని నేను చదివితే ఏదో గట్టిగా చెప్పి తప్పులు చెబుతున్నారు అనే రకంగా మాట్లాడారు.I am really very sorry. ఈ రకంగా మాట్లాడి అదర కొట్టే ప్రయత్నం చేయడం అనేది జనం చూస్తున్నారు. ఇది మొదటిసారి కాదు, అంతకుముందు దేవాదుల రోడ్డు విషయంలోకూడా గౌరవ ప్రతిపక్షనాయకులు ఒక మాట అన్నారు. ఆ ప్రాజెక్టు ఇచ్చిన తరువాత అక్కడికి వాహనాలు చేరడానికి యంత్ర సామగ్రి పోవడానికి మంచి రోడ్డు వేయాలి ఇది ఫారెస్టు ఏరియా, అందులో ములుగు ఏరియాలో ఎవరు పని చేయడంలేదనే ఉద్దేశ్యంతో మేము ఆ టెండరు నామినేషన్ మీద వేశాము .6 మాసాలు కాలంలో వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడు ఎవరు రాలేదు. మేము వచ్చిన 3 నెలలు కూడా ఎవరు రాకపోతే మేము నామినేషన్ మీద ఇచ్చాము. ఆప్రాంతంలో నామినేషన్ తప్ప ఇంకో పనిచేయదు. అది వారికి కూడా తెలుసు. ఆ రకంగా ఇస్తే 4 కోట్ల 50 లక్షల రూపాయాలకు రోడ్డు తొందరంగా కావాలని పైపులు, మోటార్లు తీసుకొని పోయి త్వరితగతిని పూర్తి చేయడానికి మేము నామినేషన్ మీద ఇస్తే దానిని కూడా తప్పుగా చిత్రీకరించి 12 కోట్ల రూపాయలు పైచిలుకు ఇది నామినేషన్ మీద ఇచ్చి న్యాయమా అని అడిగారు. ఎవరికి ఇచ్చాము వారికి బాగా తెలుసు. ఆ కంట్రాక్టరు సమక్కాసారా అక్కా జాతర కోసం వారు ఇచ్చారు. ఒక ప్రాజెక్టు 40 రోజుల్లో పూర్తి చేసినందుకు ఆయనకు సర్టిఫికెట్ ఇచ్చారు, తరువాత. అంటే ఈ రకంగా 4.50 కోట్ల రూపాయలకు 12 కోట్ల రూపాయలని లేకపోతే ఈ రకంగా చెబితే అధైర్యపడతారని, ఆ అధైర్యంతో సరిగ్గా సమాధానం చెప్పలేకుండా ఉండడానికి చేసిన ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఈ విద్య నాకు రాదు. ఇది గమనించాల్సి వుంది. మా వద్ద ఒర్జినల్స్ ఉన్నాయి, ఒర్జినల్స్ ఉన్నాయి అంటున్నారు. మొదటి రోజు ఏమో మాదగ్గర కాగితాలు ఉన్నాయి అని మీకు ఇవ్వలేదు,మాకు ఇవ్వలేదు, వాళ్లు బయట ప్రచారం చేస్తున్నారు. రెండవ రోజు అడిగితే ఇచ్చారు. మళ్లీ 8వ తేదీన గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడ్‌గారు బుక్కు చూపించారు, అదే బుక్కు అక్బరుద్దీని చూపించారు నాకు ఇవ్వలేదు. ఆరోపణ చేయడానికి మా దగ్గర వుంది కాగితాలు మాత్రం ఈ రకంగా చూపించారు, చెప్పారు కాని అది పంపలేదు. దీనికి ఏమి అయినది అవి అన్నీ సీల్డు కవర్లో పెట్టి మీకు ఇచ్చారు. ఇచ్చినా బండారం బయటపడ్డది అది కూడా ఓపెన్ చేస్తే ఏమి పడుతుందో భయం తప్ప ఇంకొకటి లేదు. మేము దాచుకోవలసిన అవసరం ఏమి లేదు. స్పష్టంగా చాలా క్లియర్‌గా చేశాము. 14వ తేదీన ఇచ్చిన సమాచారం ఇక్కడ ఉన్నాయి. 1757 కోట్ల అది ఇది అంటే మేము చాలా స్పష్టంగా చెప్పాము. 22వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం 1.36 లక్షల ఎకరాల ఎస్టిమేట్ వాపస్ పంపిస్తున్నామని అన్న విషయాన్ని దాచి మాట్లాడినారు. స్టేట్‌మెంటులో క్లియర్‌గా వున్నది. అయినప్పటికి దానిని పరిగణలోకి తీసుకుంటామని,మేము ఏదో తప్పు చేశామని మాట చెబుతూ వచ్చారు. ఇంకా ఏమో అన్నారు. ప్లాన్స్ మారలేదని, పైప్ తిక్‌నెస్ మారలేదని, ఆయకట్ మారలేదని, చెరువులు మారలేదని, మారింది 400 కోట్ల రూపాపులు తప్ప ఏమి మారలేదు. అంట్ మ్యాప్స్ మారలేదు, పైపు తిక్‌నెస్ మారలేదు, ఆయకట్టు మారలేదు. 400 కోట్ల రూపాయలు మారిందని చెప్పడం ఇది ఎంత డ్రమిటిక్‌గా వుంటుంది అంటే పత్రికల వాళ్లకి, మీడియా వాళ్లకి, చాలా ఉపయోగ పడుతుంది. It has always happened. It is nothing new. There is nothing to hide. ఎవరెవరు మాట్లాడారో ఆ డిటేల్సుఅన్ని నేను చదివి వినిపిస్తాను, కాని తప్పుడు సమాచారం ప్రజలకు చేరవేయడానికి మీరు అనుసరించే విధానం అది తప్పు మంచిది కాదు నేను మనవిచేస్తున్నాను. ఈ డిటేల్సు అన్నీ తీసుకోవలసిన అవసరం వున్నది.

మ.1.40

Pipe thickness మారలేదని అంటున్నారు, Pipe thickness 0.50 కిలోమీటర్‌నుండి .15 కిలోమీటర్‌కు 18 మిల్లీమీటర్స్ Pipe thickness. అదేవిధంగా 0.15 కిలోమీటర్స్‌నుండి 10.67 కిలోమీటర్‌కు 16 మిల్లీమీటరు, మేడారం-గంగాధరం లెంగ్త్ 25 కిలోమీటర్లు. దీంట్లో .05 మిల్లీమీటర్స్‌నుండి 1.035 మిల్లీమీటర్స్‌కు 22 కిలోమీటర్స్ pipe thickness. 1.035 కిలోమీటర్‌నుండి 2 కిలోమీటర్‌వరకు 20 మిల్లీమీటర్స్ మందం. 2 కిలోమీటర్ నుండి 5.05 కిలోమీటర్‌వరకు 18 మిల్లీమీటర్స్ thickness. 5.05 కిలోమీటర్‌నుండి 25.336 వరకు 16 మిల్లీమీటర్స్. ఇవి సాంకేతికమైన అంశాలు. పైప్ thickness మారలేదు అంటున్నారు. తెల్లారేసరికి పైప్ తయారుచేసేవాడివద్దకు వెళ్లి 16 మిల్లీమీటర్స్ ఉందనే

స్టేట్‌మెంట్ ఇస్తారు.  అక్కడకు పత్రికలవారిని, మీడియావారిని పట్టుకుపోవటం చేశారు.  ఇక్కడ ఒక్కటే ఆలోచించాలి.  16 మిల్లీమీటర్స్ thickness పైప్ సుమారు 20 కిలోమీటర్ల లెంగ్థ్ ఉన్నది.  మిగతావి వేర్వేరుగా ఉన్నాయి, ఇంకా తక్కువగా ఉంది. ఎక్కువ పైప్స్ తయారుచేసే అవసరం ఉన్న thickness పైప్ మొదట వేసుకుంటే నేరమా?  ఇది వక్రీకరించినట్లు కాదా? వాస్తవాన్ని కప్పిపుచ్చినట్లు కాదా?  ఈ విధంగా చేస్తున్నారు.

మ్యాప్స్ ఒక్కటే అని అంటున్నారు.  ఇది 2 లక్షల ఎకరాలకు సంబంధించిన మ్యాప్ (ఒక మ్యాప్‌ను హౌస్‌కు చూపిస్తూ). పైప్‌లైన్ ఎక్కడకు పోతుంది, ఎంత ఆయకట్టు ఉంది అనేది దీంట్లో తెలుస్తుంది.  ఇది 1.36 లక్షలకు సంబంధించిన మ్యాప్ (మరొక మ్యాప్‌ను హౌస్‌కు చూపిస్తూ).  ఎంత ఆయకట్టు ఏవిధంగా ఉందో తెలిపే మ్యాప్ ఇది.  మీరు రెండూ ఒకటే, ఒకటే, నాలుగు వందల కోట్లు, నాలుగు వందల కోట్లు అని గగ్గోలుపెట్టి సమాధానం చెప్పేప్పుడు వినటానికి ఓపిక లేకపోతే ఎట్లా? నర్సింగాపూర్‌నుండి భావసాయిపేట వరకు 1.36 లక్షల ఎకరాలకు సంబంధించి 12 కిలోమీటర్స్ ఉంటే, భావసాయిపేటనుండి కొలనూరువరకు పదిన్నర కిలోమీటర్స్ ఉంటే, కొలనూరునుండి చిట్టివాగువరకు 18 కిలోమీటర్స్‌వరకు ఉంటే, క్రొత్త ట్యాంక్‌నుండి 14 కిలోమీటర్స్ ఉంటే, క్రొత్త ట్యాంక్‌నుండి నల్లవాగుకు 20 కిలోమీటర్స్ ఉంటే, క్రొత్త ట్యాంక్‌నుండి జోగాపూర్‌కు 5 కిలోమీటర్స్ ఉంటే, క్రొత్త ట్యాంక్‌నుండి రుద్రంగికి 15 కిలోమీటర్స్ అయితే, మొత్తం 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు 136.5 కిలోమీటర్స్ గ్రావిటి కెనాల్స్ ఉన్నాయి.  రెండూ ఒకటే, రెండూ ఒకటే అని నమ్మించటానికి వీరు ప్రయత్నం చేస్తున్నారు.  వారి ఆరోపణలకు బలం చేకూర్చేవిధంగా అబద్దాలు చెబుతున్నారు.

స్ట్రక్చర్స్ విషయానికి వస్తే 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సి.ఎమ్. అండ్ సి.డి. వర్క్స్ 53 ఉన్నాయి.  రోడ్ క్రాసింగ్స్ 33, నాళా క్రాసింగ్స్ 80 ఉన్నాయి.  మొత్తం 166  సి.ఎమ్. అండ్ సి.డి. వర్క్స్ 2 లక్షల ఎకరాల ఆయకట్టుక్రింద ఉంటే 1.36 లక్షల ఎకరాల ఆయకట్టులో సి.ఎమ్. అండ్ సి.డి. వర్క్స్ లేవు.  రోడ్ క్రాసింగ్స్ 20, నాళా క్రాసింగ్స్ 40 మాత్రమే ఉన్నాయి.  ఇక్కడ 166 ఉంటే అక్కడ 60 మాత్రమే ఉన్నాయి.  రెండూ ఒకటే, ఒకటే, ఒకటే అని మాట్లాడుతున్నారు.  స్టీల్ వాడకం 2 లక్షల ఎకరాలకు, 1.36 లక్షల ఎకరాలకు తేడా ఉంది.  2 లక్షల ఎకరాలకు సంబంధించిన స్టీల్ వాడకం 1,79,447 మెట్రిక్ టన్స్ కాగా 1.36 లక్షల ఎకరాలకు 1,35,000 మెట్రిక్ టన్స్‌గా ఉన్నది.

Number of tanks required 1.36 లక్షల ఎకరాలకు సంబంధించి 9 టాంక్స్ ప్రపోజల్‌పెడితే 2 లక్షల ఎకరాలకు సంబంధించిన దాంట్లో 16 టాంక్స్‌కు ప్రపోజల్ పెట్టారు.  అంతా ఒకటే అని వారు మాట్లాడుతున్నారు.  1.36 లక్షల ఎకరాలకు సంబంధించి స్టోరేజ్ కెపాసిటి .85 టి.ఎమ్.సి.లు కాగా 2 లక్షల ఎకరాలకు సంబంధించి స్టోరేజ్ కెపాసిటి 1.20 టి.ఎమ్.సి.లు. Length of pressure means 1.36 లక్షలకు సంబంధించి 113.5 కిలోమీటర్స్‌కాగా 2 లక్షల ఎకరాలకు సంబంధించి 132.5 కిలోమీటర్లు.  మిగతావి ఇప్పుడే చెప్పాను.  ఈరకంగా వాస్తవాలు ఉంటే అన్నీ ఒకటే, ఒకటే అని బూస్టర్ చేస్తూ వితండవాదాన్ని సృష్టిస్తున్నారు.  ఇవన్నీ సాంకేతికపరమైన విషయాలు, ప్రజలకు అర్ధంకాని విషయాలు.  ఇంత శ్రమ తీసుకుని చెప్పినా అర్ధమయ్యే అవకాశాలు తక్కువగా ఉన్న ఈ సమయంలో ఎటువంటి ప్రస్తావన తీసుకువచ్చినా, ఒప్పించటానికి ప్రయత్నం చేసినా, వాస్తవాలను అర్ధంచేసుకునే ప్రయత్నం చేసినా ఇబ్బందులు ఉన్న తరుణంలో రాజకీయంగా రెండూ ఒకటే, ఒకటే అని నమ్మబలుకుతుండటమంటే బురదచల్లటం తప్ప ఇంకొకటి కాదు.  మేమేదో తారుమారు చేశామని అంటున్నారు.  మేము అనని మాటలు ఆపాదిస్తూ ఈ హౌస్‌లో ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు.  ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో లేని మాట, somebody has informed me అని చెప్పి, ఈ somebody ఎవరు, సి.ఎమ్. పేషీనుండి వచ్చిందా, మంత్రి పేషీనుండి వచ్చిందా, ఇంకెవరు మాట్లాడారు, ఎవరు ఇచ్చారని అన్నారు.  Somebody అనే పదం మా స్టేట్‌మెంట్‌లో లేనే లేదు.  ఈ somebody పదానికి అర్ధంగాని, అలవాటుగాని మావద్ద లేదు.  గతంలో ఏమైనా ఉందో, లేదో వారే చెప్పాలి.

ఇంకొక విషయం ఏమంటే టెండర్ ఓపెనింగ్ నాడే, 29 నాడే స్టాంప్ పేపర్ కొన్నారని, 31 నాడు యాక్సెప్టెన్స్ లెటర్ ఇచ్చారని, యాక్సెప్టెన్స్ లెటర్‌కంటే ముందే 29 నాడే బాండ్ పేపర్ తీసుకున్నారనే మాట మాట్లాడారు. నిజమే, 29 నాడు వంద రూపాయల స్టాంప్ పేపర్ తీసుకుంటే ఆ స్టాంప్ పేపర్ దేనికైనా వాడుకోవచ్చు. 29 నాడు వంద రూపాయల స్టాంప్ పేపర్, ఒక జాయింట్ వెంచర్ కంపెని, మూడు కంపెనీలు కలిసి రూ.1700 కోట్ల విలువైన పనులుచేసే కంపెని వంద రూపాయల స్టాంప్ తీసుకుంటే, అది కూడా 29 నాడు ఎట్లా తీసుకుంటారని అంటున్నారు. 23 నాడు టెండర్ బిడ్ ఓపెన్ చేశారు. లోయస్ట్ ఎవరో వారికి తెలియకుండా ఉంటుందా? 23 నాడు ఎస్.ఇ. ధృవీకరించి రికమండ్ చేసిన సంగతి రికార్డ్స్‌లో ఉన్నది. టెండర్స్ వేసి ఇన్ని కోట్ల రూపాయలు పొందినామనే సమాచారం లేకుండా ఉంటారా? 29 నాడు వంద రూపాయల స్టాంప్ పేపర్ తీసుకుంటే అదేదో పెద్ద పొరపాటు చేసినట్లు మాట్లాడుతున్నారు. ఇది న్యాయమా? సి.ఎమ్. ఆఫీస్‌లో 12వ పేజీ లేదు, 11, 13 పేజీలు ఉన్నాయనే మాట మాట్లాడుతున్నారు. ఇది ఒకటి చెప్పాలి. చాలాకాలం వారికి పరిపాలనా అనుభవం ఉన్నది. నాకు ఉన్న అనుభవం అయితే 21 మాసాలు మాత్రమే. ఎప్పుడైనా, ఏదైనా ఫైల్ వచ్చినప్పుడు కూడా సాధారణంగా ఒక పేజ్‌లో లైన్‌పెట్టి ఇస్తారు. ముఖ్యమంత్రిగారికి ఫైల్ పంపాల్సి వస్తే సాధారణంగా ఒకటే ఫైల్ ఉండాలని అనుకుంటారు. అది కూడా తప్పుపట్టటం లేదు. అంతకాలం అనుభవం ఉన్నవారు అటువంటి పేజెస్ ఇప్పటివరకు చూడలేదా? మీరు నిజంగా పరిపాలించిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో పేజ్‌లో లైన్‌పెట్టిన దాఖలాలు లేవని చెప్పగలరా? ఈ రకమైన కారణాలన్నీ చట్టసభలో చెప్పి ఏదో జరిగింది, ఏదో ఒరిగిందనే విధంగా ప్రయత్నించటం తప్ప మరొకటి కాదు. It is a fact. It always happened. There is nothing new. You are ignoring and hiding that point. You are not telling something new in this August House. It is not proper అని చెబుతున్నాను. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడారు. కొన్ని అంశాలు ఏమి చెప్పారంటే ఐ.బి.ఎమ్. పెంచారు, అగ్రిమెంట్ చేసుకున్నారు, అగ్రిమెంట్ చేసుకున్న తెల్లారే మొబిలైజేషన్ అడ్వాన్సెస్ ఇచ్చారని మొదటి రోజే మాట్లాడారు. అగ్రిమెంట్ ఏప్రిల్ 3వ తేదీన చేసుకున్నారు.

మ.1,50

అధ్యక్షా, అగ్రిమెంట్ థర్డ్ ఏప్రిల్‌న చేసుకున్నారు. వాళ్లు మొదటి రోజు మాట్లాడుతున్నప్పుడు...... ఈ పాయింట్ ఎందుకు చెబుతున్నానంటే....... వాళ్లు ఈ విషయాన్ని స్ట్రెస్ చేసి చెప్పడానికి ఉపయోగించిన భాష కాని, భావం కాని చెప్పడానికి చెబుతున్నాను. ఏప్రిల్ మూడవ తారీఖున అగ్రిమెంట్ అయితే అగ్రిమెంట్ అయిన తెల్లారే మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకున్నారని దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. అధ్యక్షా, బాగా ఆలోచించాలి. ఎప్పుడో సెప్టెంబర్‌లో అంటే దాదాపు ఐదు మాసాల తరువాత మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇస్తే ఏ రకంగా చిత్రీకరించారు అధ్యక్షా? మూడవ తారీఖున అగ్రిమెంట్ అయిన తెల్లారే మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చామంటూ కావాలని ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చే ప్రయత్నం చేశారు. ఏదో తప్పు చేసినట్లు ప్రచారం చేయడం ఇది మంచి పద్ధతి కాదు అధ్యక్షా. అట్లాగే తెలుగుదేశం పార్టీ వాళ్లు ఏదో చిట్టా తయారు చేశామంటూ ఒక లిస్టు తయారు చేశారు. దానిలో క్రింద వారం రోజులలోగానే అడ్వాన్స్ ఇచ్చారని రాశారు. అంటే ఇది కేవలం దుష్ప్రచారం చేయడానికి చేశారు. అంతేకాదు మళ్లీ మూడవ సారి మాట్లాడుతున్నప్పుడు తరువాత ఇచ్చారని మాట మార్చారు. It is in the records. ఈ రకంగా దుష్ప్రచారం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఏదోవిధంగా ప్రజలను నమ్మించాలని చిన్న చిన్న వాటిని, చిన్న తప్పులను పెద్ద తప్పులుచేసినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఆ విషయాలన్నింటి జోలికి పోవడం లేదు. ఇక డేట్స్ తప్పుగా చెబుతున్నారు. ఈ రకంగా చెప్పడం వాస్తవాలను దాచి పెట్టి ఎక్కడెక్కడి పేపర్లో తీసుకొచ్చి ఈ విధంగా చెప్పడమనేది మంచిది కాదని నేను చెబుతున్నాను. ఇందులో ఇంకొక విషయం గురించి చెప్పాలి. ఓపెన్ టెండర్ సిస్టంలో ఎల్లంపల్లి రెండు లక్షల ఎకరాలకు టెండర్లు ఫ్లోట్ చేశాము. అందులో ఎవరెవరు పాల్గొన్నారు అధ్యక్షా? ఎల్ అండ్ టి, హెచ్ ఇ సి, తరువాత ఇప్పుడు కాంట్రాక్ట్ పొందిన జాయింట్ వెంచర్. ఎల్ అండ్ టి సంగతి గురించి మా మిత్రులు జీవన్ రెడ్డి గారు చెప్పారు. It is a darling of Indian Engineering Industry. దానికి కూడా మీరు సహకరించి గతంలో నామినేషన్ మీద ఇచ్చారు. నేను ఆ విషయాల జోలికి పోవడం లేదు. హూ ఈజ్ హెచ్ ఇ సి అధ్యక్షా? They are already working on దేవాదుల ఫేజ్ వన్‌లో పని చేస్తున్న నిర్మాణ సంస్థ. అన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ పెట్టుకొని, పైపుల తయారీ కేంద్రాలు పుంచుకొని చాలా అడ్వాన్స్‌డ్‌గా పున్న సంస్థ. ఎన్ని

కోట్లు ఎక్కువ వేసింది అధ్యక్షా టెండర్లలో? వంద కోట్ల పై చిలుకు. రు. 1725 కోట్లు లోయస్ట్ అయితే వారు వంద కోట్ల పై చిలుకు, అంటే ఆల్‌రెడీ పని చేస్తున్నవారు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వున్న వారి గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఒక ప్రైస్ కోట్ చేస్తే దానికి ఇవ్వలేదు. అదే కాకుండా తక్కువ రు. 1725కోట్లకు ఎందుకిచ్చామో ఆలోచించమని కోరుతున్నాను. ఈ రకంగా మేము కార్యక్రమాలు చేస్తూ వుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా ప్రచారం చేసే ప్రయత్నంలో భాగంగా ఈ రకంగా చేస్తున్నారు. అదే కాకుండా ఇక్కడ ఇంకొక అంశం ప్రస్తావనకు వచ్చింది. మిత్రులు కాశిపేట లింగయ్య గారు ఒక రెప్రజెంటేషన్ ముఖ్యమంత్రి గారికి 29న ఇచ్చారు. వెంటనే ముఖ్యమంత్రి గారు ఆ లేఖను 30వ తేదీన నాకు పంపి విచారణ జరిపించమని ఫోన్‌లో కూడా చెప్పడం జరిగింది. నేను, ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఆలేఖపై విచారణ జరిపి, రికార్డ్స్ తీసుకొని ముఖ్యమంత్రి గారి దగ్గరకు స్వయంగా వెళ్లి పెంచిన దానిలో వాస్తవం లేదని ఆ రోజే చెప్పడం జరిగింది. అంతే కాదు పత్రికల్లో వచ్చిన తరువాత కూడా ఆ ఎస్టిమేట్‌ను మళ్లీ విచారణ జరిపి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చేముందు కూడా కూలంకషంగా చర్చించి నిపుణులు పరీక్షించిన తరువాత ఇది వచ్చిందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. వాస్తవాలు ఈ రకంగా వుంటే అనేకరకాలుగా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

అన్నీ వినండి...... ఈ సీక్వెన్సెస్ సరిగా రావడం లేదు. వాళ్లుచాలా విషయాలు మాట్లాడారు. వాళ్లు ఏవైతే విషయాలు మాట్లాడారో....... వారి ఆలోచనలు ఎట్లా వుంటే అట్లాంటి మాటలే వస్తాయి. నేను గతంలో కూడా చెప్పాను. As the thought so the mind. ట్యాంకులు ఐదు వున్నాయి. 16 ట్యాంకులకు ఎనిమిది కోట్ల 30 లక్షలని, తొమ్మిది కోట్ల 30 లక్షలని, 86 కోట్లని ఆరోపణలు చేస్తూ అది ఒక ఇష్యూ చేశారు. అధ్యక్షా, వారి దగ్గర కూడా సాంకేతిక నిపుణులున్నారు. ఒక టి ఎం సి నీటిని నిల్వ చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో వారికి తెలియదా అధ్యక్షా? పెద్ద వాగు నియర్ బోథ్ ఇన్ ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ కెపాసిటి 0.2 టి ఎం సి ఇది మొత్తం రు. పది కోట్ల 34 లక్షలు. అదేవిధంగా అమ్మనమందు వాగు నియర్ కిరిమిణి, భీమిలి, ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ అది 0.135 అంటే 135 ఎం సి ఎఫ్ టి రు. 11 కోట్ల 85 లక్షలు. 0.1 టి ఎం సి కి రు. ఏడు కోట్ల 79 లక్షలు. 0.18 టి ఎం సి కి రు. ఎనిమిది కోట్లు. ఈ రకంగా చూస్తే ఒక టి ఎం సికి దాదాపు రు. 75 కోట్లు అప్రాక్సిమేట్‌గా కావాలి. ఆ లెక్కన 1.25 టి ఎం సిలకు రు. 90 కోట్లు రావలసి వుంటే రు. 81 కోట్లో, రు. 84 కోట్లో ఎస్టిమేట్‌లో వుంటే దానిని రు. 80 కోట్ల నుంచి రు. 86 కోట్లకి ఇచ్చారని చెబితే వినడానికి బాగుంటుంది కాని వాస్తవాలు తెలుసుకుంటే మాట్లాడడానికి అవకాశం లేదు. రాజకీయంగా మాట్లాడుతున్నారు కాని సాంకేతికపరమైన అంశాల మీద మాట్లాడలేరు. ఇది అసలు విషయం. ఈ రకంగా మాట్లాడుతూ ప్రాజెక్టులను అడ్డుకోవడానికి చేసే పని. ఇంకొక విషయాన్ని ఇక్కడ అర్థం చేసుకోవాలి. ఇప్పటివరకు 172 ప్యాకేజీలకు టెండర్లు పిలిచాము. ఇందులో 168 ప్యాకేజీలను ఇ పి సి విధానంలో తీసుకొచ్చాము. మిగతా నాలుగు ప్యాకేజీలు ఇలా వున్నాయి అధ్యక్షా.

(అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం.)

ఇప్పుడు 172 ప్యాకేజీలలో మొదటి కేటగిరి వన్, ఫేజ్ వన్ 21 ప్యాకేజీలు, కేటగిరి వన్, ఫేజ్ టు 27 ప్యాకేజీలు, కేటగిరీ టు 86 ప్యాకేజీలు, ఓపెన్ కాంపిటీషన్ 20 ప్యాకేజీలు, ఓల్డ్ ప్యాకేజీలు 14 టెండర్స్ అండర్ ఫైనలైజేషన్ 4 ఓల్డ్ ఆన్‌గోయింగ్ వర్క్ కన్వెన్షల్ ఇవన్నీ కలిపి రు.30 వేల 797 కోట్లు వున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకున్న టెండర్లు 172కి రు. 29 వేల674 కోట్లు. మేము అడాప్ట్ చేసిన ప్రొసీజర్ అంతా ఇదేవిధంగా వుంది.దాని వలన మొత్తం రు.16.77 కోట్లు ఐ బి ఎం వాల్యూ కంటే ఈ 172 ప్యాకేజీలలో తక్కువగా వుంది. అంటే ఆ మొత్తం ఆదా అయితే దానిగురించి ఎక్కడా ప్రస్తావన రాలేదు అధ్యక్షా. ఎక్కడా ఇంత పెద్దయెత్తున కనీవినీ ఎరుగని రీతిలో, ఏ ప్రభుత్వం కూడా ఈ దేశంలో చేపట్టనటువంటి పనిని ఎన్నికల తరువాత మరుసటి రోజు నుంచే ఇంత పెద్దయెత్తున జరుగుతున్న కార్యక్రమాలలో 172 ప్యాకేజీలలో కేవలం ఒక ప్యాకేజీలో ఒక అధికారి పొరపాటు చేస్తే..... ఆ పొరపాటు కూడా కేవలం పద్ధతి ప్రకారం చేయకపోవడమే..... I have failed to mention that he has not quoted the upgraded figures. Same thing, he has informed later. అంటే ఇన్‌కన్‌సిస్టెన్సీస్‌గురించి చెబుతున్నాను. ఆ రకంగా వుంటే..... ఇంత సేవింగ్స్ ఇంత త్వరితగతిన చేపట్టే కార్యక్రమాలలో తప్పులు జరిగితే..... నేను అనను

జరగలేదని...... తప్పులు జరిగితే సరిదిద్దడానికి సిద్ధంగా వున్నాము. ఈతప్పు జరిగిందని మేము ఒప్పుకొని దానిని సవరించమని కోరితే దానిని అభూత కల్పనలు చేసి మాట్లాడుతున్నారు.

మ.2.00

ఇంత పెద్ద ఎత్తున large scale లో రాష్ట్రంలో ప్రాజెక్టులు చేపట్టాం, never in the history of this country, have been taken-up. existing system ఏదైతే వుందో it is not tuned up to handle...వెయ్యి కోట్లు కూడా ఖర్చు పెట్టలేని పరిస్థితిలో వున్న నీటిపారుదల శాఖ , గత 30 సంవత్సరాల నుంచి వున్న వ్యవస్థను ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మార్చి పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపట్టిన సందర్భంలో మొదటి సంవత్సరంలో రూ. 3300 కోట్లు ఖర్చు పెట్టగలిగి, ఈ సంవత్సరం సుమారుగా రూ. 7వేల కోట్లు ఖర్చు పెట్టండని ఆదేశాలు ఇచ్చి , వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 10వేల కోట్లకు బడ్జెటు నిధులు పెంచి కార్యక్ర మాలు చేస్తున్న సందర్భంలో ...........

(అంతరాయం )

ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచీ ఈ చట్ట సభలో మాట్లాడినా, బయట మాట్లాడినా ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులకు మేము అడ్డం పడమని అంటూనే వాళ్లు ప్రాజెక్టులకు విఘ్నాలు కలిగిస్తున్నారు. ఇది demoralise చేయడం కాదా? ఈ ప్రశ్న వచ్చిన దగ్గర నుంచి మా డిపార్టుమెంటు వాళ్లు అహోరాత్రులు కష్టపడ్డారు.

(అంతరాయం)

ఎవరికి ఏ ఆలోచనలుంటే అవే ఆలోచనలు వస్తాయి. ఆదివారం కూడా పని చేస్తున్నారనే మాటన్నారు. మేము అనుమతుల కోసం ఎన్ని అహోరాత్రులు కృషి చేశాం అధ్యక్షా? రిహార్సల్స్ పెట్టుకున్నాం . మీ ప్రభుత్వ కాలంలో పునాది రాళ్లు వేస్తే వేశారు గాని, మొదలు పెట్టకపోయినా ఫర్వాలేదు గాని, అనుమతులు తీసుకరావడం కోసం పేపర్ వర్క్ అయినా చేసుకోవాలి కదా అధ్యక్షా ! మేము ఎన్నింటికి అనుమతులు తీసుకొచ్చాం అధ్యక్షా . ల్యాండ్ అక్విజిషన్ విషయంలో ఎంతో కార్యదీక్షతో పని చేస్తున్నాం . ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టులకు సంబంధించి హైదరాబాదులో కూర్చుని ఒక ఫోనులో మాట్లాడితే పనులు అవు తాయా అధ్యక్షా? నేను మొన్న మహబుబ్‌నగర్ జిల్లాకు ఒక భూమి పూజ చేయడానికి వెళితే, ల్యాండ్ అక్విజిషన్ కోసం అక్కడి ప్రజాప్రతినిధులు పట్టుబట్టి, మీరు దీన్ని తీసుకోవాలి, మీరు సమీక్ష చేయాలి, లేకపోతే పనులు అయ్యేటట్లు లేవు, వ్యవస్థ నిర్వీ ర్యంగా వుందంటే మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి రాత్రి పదకొండు గంటల వరకు జడ్చర్లలో రోడ్డు మీద వున్న చిన్న పాటి గెస్ట్‌హౌస్‌లో రెవ్యూ చేశాం . becuase we are committed. We are bent upon doing. We will go according to the directions of our Leader. ఈ రకంగా వుంటే మా పనులు డీమోరలైజ్ చేయడానికే మీ కార్యక్రమాలు పనికి వస్తాయే తప్ప పనులను వేగవంతం చేయడానికి ఉపయోగపడవు. The pace of activity has gone up. గతంలో డిపార్టుమెంటుకు సపోర్టు లేదు. Institutions like APERL, మొదలైన వాటిని లేకుండా చేశారు వీళ్ల regime లో . టెండర్స్ విషయంలో రీఫార్మ్స్ తీసుకొచ్చాం , కొత్త సిస్టం పెట్టాం . రీఫార్మ్స్ తీసుకొస్తున్న సమయంలో గౌరవ ప్రతిపక్షనాయకులు దాన్ని గోరంతలు కొండంతలు చేసి మెమో ను కూడా ప్రస్తావించారు. I will come back on a different occasion. ఇది కూడా ఆషామాషీగా వచ్చింది కాదు. ఇంతకు ముందు మనకున్న సిస్టం ఏమిటి? ఎప్పుడో బ్రిటిష్ కాలంలో వున్న PWD Code of system ఉండేది. 1970 లో ఎప్పుడో దాన్ని చూసి same code of system ను A.P. Code of system గా పెట్టారు. దీంట్లో ఏముంది? టెక్నికల్ శాంక్షన్ కావాలని, టెక్నికల్ శాంక్షన్ లేకపోతే బిల్లులు పే చేయవద్దని వుంది. ఇపిసి సిస్టంను పరిగణ లోకి తీసుకుని దానికి అనుగుణంగా చేయవలసిన కార్యక్రమాలు ఇప్పుడు చేస్తున్న సందర్భంలో మెమో గురించి కూడా తప్పు పట్టారు. చిన్నచిన్న విషయాల మీద కూలంకషంగా చర్చించవలసిన అవసరం వుంది. Code of system ను మార్చమని మేము ఇప్పటికే Centre for Good Governance వారికి ఇచ్చాం . ఆ మార్పుకు అనుగుణంగా ఇపిసి సిస్టంలో తీసుకరావలసిన సంస్క

రణలు తీసుకురావాలని అనుకుంటున్నాం . సంస్కరణల గురించి నేను ఎక్కువగా మాట్లాడితే బాగుండదు . ఎందుకంటే సంస్కరణల గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడారో రాష్ట్ర ప్రజలకు తెలుసు . సిస్టంనుక్లీనప్ చేయడానికి, సంస్కరించడానికి, వేగ వంతంగా పనులు చేయడానికి, పారదర్శకంగా చేయడానికి Centre for Good Governance వాళ్లకు ఇచ్చాం మేము. నిన్న సాయంత్రం మీటింగు పెట్టి కూడా చెప్పాం . ఒకటి, రెండు మాసాలలో ఈ సిస్టంను పూర్తిగా సంస్కరించి, సంస్కరణలు తీసుకొ స్తున్నాం . మనం రెండు సంవత్సరాలలో కొన్ని, ఐదు సంవత్సరాలలో మరి కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో – అసలు కాంట్రాక్టర్స్ ఎక్కడి నుంచో పుట్టుకురారు. He must be part and parcel of the whole activity. ఆ రకంగా సంస్కరణలు తీసుకొస్తుంటే దాన్ని కూడా దురుద్దేశ పూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. దయచేసి వీటన్నింటినీ కూడా ఆపండి. ఈ రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన జలయజ్ఞం లో భాగం పంచుకోమని, దీనికి విఘ్నాలు కలిగిస్తే చరిత్రలో ఏమంటారో అన్నది కాకుండా, చరిత్రలో నిలిచిపోమని కోరుతున్నాను. ఏ రకంగా నిలబడుతారో అది వారికే వదలిపెడుతున్నాను. ఈ ప్రాజె క్టులలో, ఈ టెండర్లలలో ఎలాంటి అవినీతి గాని, ఎస్టిమేట్లు పెంచడం గాని జరగలేదు, ప్రజలకు సాగునీటి సౌకర్యం కల్పించడం కోసమే ఇంత పెద్ద ఎత్తున చేస్తున్నామే తప్ప ఇంకొకటి కాదు. నాకు ఒకటి గుర్తుకు వస్తోంది అధ్యక్షా . " ఒథేలో '' అనే సినిమా చూశాను. హైస్కూల్‌లో వున్నపుడు మా ఇంగ్లీష్ టీచర్ ఆ సినిమాను చూడమన్నారు. ఆ కామెడీని షేక్స్పియర్ వ్రాశా రట . షేక్స్పియర్ చాలా ట్రాజడీస్, కామెడీస్ వ్రాశారు. అందులో ఒకటి వుంది. much trouble about nothing. అంటే who are enacting comedy in this House, but the tragedy is that the people will suffer. అని అర్థం . అది నేను అర్థం చేసుకున్నది. మిగతా వాళ్లు ఏమి అర్థం చేసుకున్నారో నాకు తెలియదు. ఇందులో అవినీతి జరిగిందని డబ్బాకొట్టి తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే వాళ్లు ఒకసారి అర్థం చేసుకోమంటున్నాను. పొలిటికల్ అడ్వాంటేజ్ కోసం చేశారు. The tragedy is that the people will suffer. It is a comedy. It is a political advantage for you. మీరు చేస్తున్న కార్యక్రమాల వల్ల ప్రాజెక్టులు డిలే అవుతాయి. కావున ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని, ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకరించకపోయినా ఫర్వాలేదు గాని అడ్డంకులు సృష్టించవద్దని, దీంట్లో అవినీతి లేదని మరొకసారి స్పష్టం చేస్తూ, ఈకార్యక్రమా లకు అడ్డు తగలవద్దని వాళ్లను కోరుతూ మీదగ్గర సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చాలా డీటెయిల్డ్‌గా చాలా విషయాలు చెప్పిన తర్వాత పెద్దగా చెప్పవ లసిన పని నాకైతే ఏమీ లేదని అనుకుంటున్నాను. కాని కొన్ని జనరల్ కామెంట్స్‌కు సంబంధించి తప్పనిసరిగా క్లారిఫై చేయవల సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా, అన్నింటి కంటే ప్రధానంగా ఫైల్స్ పెట్టండి, ఫైల్స్ పెట్టండని వారంటున్నారు. దాని గురించి జవాబు నన్నే చెప్పమని మంత్రిగారు కోరారు కాబట్టి దాంతోబాటు మరి కొన్ని విషయాలు కూడా చెప్పవలసిన అవసరం వుంది.

ము.2.10

అధ్యక్షా, ఇపిసి విషయంలో కొంత ప్రియాంబుల్ చెప్పాలి. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీలోకి అధికారంలోకి వచ్చిన తరువాత క్యాబినెట్ మీటింగ్‌లోనే చాలా గట్టిగా నిర్ణయం తీసుకున్నాము. రాష్ట్రంలో అన్ని పెండింగ్ ప్రాజెక్ట్సు పూర్తి చేయించాలి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చాలా చోట్ల రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు వెళ్లినప్పుడు మేము అధికారంలోకి వస్తే ప్రతి ఇరిగేషన్ పెండింగ్ ప్రాజెక్టు కాలపరిమితి విధించి, ఆ టైమ్‌లో తప్పకుండా పూర్తి చేస్తామని వాగ్దానం చేశాము. మొట్టమొదటి క్యాబినెట్ మీటింగులో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిసైడ్ చేసుకున్నాము. అంతకుముందు పది సంవత్సరాలలో 8 సంవత్సరాలు కరువు చూశాము. ప్రజలు పడ్డ ఈతిబాధలు చూశాము. వాటిని తగ్గించాలని ప్రయత్నం చేశాము. ఏమి అడాప్ట్ చేస్తే, ఏమి కార్యక్రమాలు చేస్తే ఈ ప్రాజెక్టులు పూర్తి అవుతాయని అనుకున్నాము. తెలుగుదేశం ప్రభుత్వంలో అధికారంలో ఉన్న చివరి రోజులలో దేవాదుల ఫేజ్-1 అనే టర్న్‌కీ ప్రాజెక్టు, తాడిపూడి, పుష్కరం, పులిచింతలకు పిలిచారు. కన్వెన్షనల్ మెథడాలజీలో ఈ ప్రాజెక్ట్సు కడితే అవకాశం ఉంటుందా? ఇంజనీరింగ్

ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ అనే పద్ధతిలో పిలిస్తే బాగుంటుందని చూశాము. కొన్ని ప్రాజెక్ట్స్‌కు డీటెయిల్డు ప్రాజెక్టు రిపోర్ట్స్ లేనే లేవు. కొన్ని ప్రాజెక్ట్స్‌కు లిఫ్ట్స్ లేవు. ఇపిసి సిస్టమ్‌లో అయితే అడ్వాంటేజ్ ఏమిటంటే అల్టిమేట్‌గా డెలివరీ ఈజ్ ది రెస్పాన్సిబిలిటీ ఆఫ్ ది కాంట్రాక్టర్. In the conventional methodology, construction is the only responsibility of the contractor. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ తనదే. అల్టిమేట్‌గా ప్రాజెక్టు డెలివరీ ప్రజలకు రెండు మూడు సంవత్సరాల వరకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం తనదే. కన్‌వెన్షనల్ సిస్టమ్‌లో చూశాము. డిపిఆర్‌లలో ఒక కెనాల్ 100 కి.మీ. లేక 200 కి. మీ. పోవాలంటే ఆ ఏరియా అంతా 2, 4 కి. మీ. వరకు బోర్ హోల్ డ్రిల్లింగ్ చేయాలి. తరువాత రాక్ ఎంత? గ్రావెల్ ఎంత? సాఫ్ట్ వర్క్ ఎంత అని లెక్కలు తీసుకోవాలి. డిజైన్సుకు సంబంధించిన పారామీటర్సు అన్నీ పూర్తి చేసుకోవాలి. ఒక్కొక్క ప్రాజెక్టు ఇలా చేయాలంటే కనీసం 2, 3 సంవత్సరాలు పడుతుంది. ఒకటేసారి ఇన్ని ప్రాజెక్ట్స్ తీసుకోవాలంటే మన దగ్గర అంత స్టాఫ్ లేదు. ఓన్లీ మెథడాలజీ వి కెన్ అడాప్ట్ అని ఇపిసి అనుకున్నాము. మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. ఒక్క ప్రాజెక్టు కూడా టైమ్ బౌండ్ సిస్టమ్‌లో పూర్తి కాలేదు. నాగార్జున సాగర్‌కు 25 సంవత్సరాలు పట్టింది. డిపిఆర్ ఎస్టిమేట్సు అన్ని పూర్తి చేస్తే డ్యూరింగ్ ది కన్‌స్ట్రక్షన్ చేంజ్ ఆఫ్ డిజైన్సు క్లాసిఫికేషన్ మారిస్తే రాక్ అంటే రాక్, గ్రావెల్ అంటే రాక్ వస్తే అడిషినల్ ఎస్టిమేట్సు చేయాలంటే అవి శాంక్షన్ చేయాలంటే అది మరొక ప్రక్రియ. అటువంటి ప్రాబ్లమ్స్ లేకుండా చేయడానికి ఒకే పద్ధతి ఇపిసిలో Government responsibility would be only limited to designs. Approval will be the responsibility of the Government. Designs preparation will be the responsibility of the construction company. గవర్నమెంట్ క్వాలిటీ కంట్రోల్స్ వరకు చూడగలిగితే ప్రాజెక్ట్స్ ఇంప్లిమెంటేషన్ చక్కగా ఉంటుందని it was a conscious decision. We took upon this EPC. ఆ విధంగా కన్‌వెన్షనల్ మెథడాలజీకి వెళ్లాము. I just give few examples. శ్రీరామ్‌సాగర్ స్టేజ్-1లో రు.491 కోట్లు అనుకుంటే రు.631కోట్లు అంటే 29 శాతం ఎక్సెస్ అయింది. డిపిఆర్ తయారుచేసి కాంట్రాక్టు టెండర్సు ఇచ్చిన తరువాత ఎగ్జిక్యూషన్ వచ్చేసరికి క్లాసిఫికేషన్, డిజైన్సు వల్ల 29 శాతం ఎక్కువ అయింది. ఫ్లడ్‌ఫ్లో కెనాల్స్ ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన 90 శాతం ఎక్సెస్ అయింది. ఎస్ఆర్ఎస్‌పి హెడ్ రెగ్యులేటర్‌లో 123 శాతం ఎక్సెస్ , అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 39 శాతం, ఔక్ రిజర్వాయర్ 37 శాతం , ఔక్ రిజర్వాయర్ కెపాసిటీ 1.4 ఉంది. దానికి రు.60 కోట్లకు టెండర్సు పిలిచారు. అది పూర్తి అయ్యేసరికి రు.80 కోట్లు అయింది. ఈ ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన 1.5 టిఎమ్‌సికి దాదాపు 16 రిజర్వాయర్స్ వస్తే రు.80 కోట్లు అప్పనంగా దోచిపెడుతున్నారని దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. మా మంత్రిగారు చిన్న చిన్న ప్రాజెక్టుల గురించి కోట్ చేశారు. చిన్న చిన్న ప్రాజెక్ట్స్ 10, 15 కడితే ఎక్కువ కాస్ట్ అవుతుంది. ఒకటే కడితే తక్కువ ఖర్చు అవుతుంది. కాని 3, 4 సంవత్సరాల క్రితం ఔక్ ప్రాజెక్టుకు 1.5 టిఎమ్‌సికి రు.80 కోట్లు ఖర్చు అయింది. ఈ రోజు అదే కెపాసిటీకి 16 రిజర్వాయర్సు కడుతుంటే ఏదో దోపిడి జరుగుతుందని మాట్లాడడం బాగాలేదు. ఇంతకంటే సత్యదూరం ఇంకొకటి ఉండదు. జూరాలలో ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు 76 కోట్లు అనుకుంటే 20 సంవత్సరాలలో రు.762 కోట్లు అయింది. వంశధార స్టేజ్-1 రు.8 కోట్లతో మొదలు పెట్టి 20 సంవత్సరాలలో రు.113 కోట్లు అయింది. నాగార్జున సాగర్ రు.91 కోట్లతో మొదలు పెట్టి 25 సంవత్సరాలలో రు.1300కోట్లు అయింది. శ్రీశైలం రు.45 కోట్లతో మొదలు పెట్టి 20 సంవత్సరాలలో రు.524 కోట్లు అయింది. ఏలేరు రు.107 కోట్లు 20 సంవత్సరాలలో రు.334 కోట్లు ఖర్చు అయింది. ఇటువంటి ప్రాబ్లమ్స్ ఉంటాయి. కాబట్టి దశాబ్దాలు జరుగుతున్నాయి. ఏదో ఒక విధంగా ఈ ప్రాజెక్ట్స్ పూర్తి చేయాలని కృతనిశ్చయంతో మేము ఉన్నాము.

మ. 2.20

దీనికి సంబంధించి ఇ.పి.సిలో estimates based on detailed investigations and designs are not used in this E.P.C. System. Only detailed estimates based on broad parameters comparing with other projects are prepared. అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పినట్లు ప్రతి కిలోమీటరులో హార్డ్ రాక్స్ వస్తాయి, ఇంకొకటి వస్తుంది, ఇంకొకటి వస్తుంది. ఎక్కడెక్కడ అయితే స్ట్రక్చర్ వస్తుందో అక్కడ ఫౌండేషన్స్‌లో .... వారు చాలా చూసి ఉంటారు. ప్రాజెక్టు

వస్తుంది అనుకుంటే ముందు ట్రయిల్ పిట్స్ చేస్తారు. ఆ ట్రయిల్ పిట్స్‌లో ఎటువంటి ఫౌండేషన్ ఉంటుందో లెక్క చూస్తారు. అటువంటి పారామీటర్స్ లేకుండా ఉంటే దీనికి సంబంధించి ఇ.పి.సిలో some sort of bench marks. Anything is an estimate. ఈ బెంచ్ మార్క్ ప్రిపేర్ చేయడానికి detailed investigations and designs are also not used. Only some sort of detailed estimates based on broad parameters, జనరల్‌గా ఒక కెనాల్ త్రవ్వాలంటే ఇరవై శాతం మడ్ ఉంటుంది, సాయిల్ 20 శాతం, గ్రావల్ 20 శాతం, 60% or 40% హార్డ్ రాక్ ఆ విధంగా లెక్కలు కట్టుకొని చేసే కార్యక్రమం జరుగుతుంది తప్ప it won't be a foolproof system. దీనికి సంబంధించి డీటెయిల్డ్ డిజైన్స్ తయారు చేసుకోవడమో, డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ తయారుచేసుకోవడమో, ఇవన్నీ will be the responsibility of the contractor.

అధ్యక్షా, ఈ సిస్టమ్‌లో పోవాలనే ఉద్దేశ్యంతో ఒకొక్క ప్రాజెక్టుకు ఒకొక్కసారి టెండర్లు పిలిచి, వచ్చిన కాంట్రాక్టర్లను మళ్లీ వారికి క్వాలిఫికేషన్ ఉందా, లేదా అని చూడడం కష్టమవుతుందనే ఉద్దేశ్యంతో ప్రీ క్వాలిఫికేషన్ రూట్ అడాప్ట్ చేశాము. ప్రీ క్వాలిఫికేషన్‌కు ఎక్స్‌ప్రెషన్ అఫ్ ఇంట్రస్ట్‌తో పిలిస్తే ఆ ఎక్స్‌ప్రెషన్ అఫ్ ఇంట్రస్ట్ ద్వారా వచ్చిన వాళ్లలో 9 మందిని సెలక్ట్ చేస్తే 9 మందికి పూర్తిగా పనులు కట్టబెడుతున్నారు, అది అన్యాయం, పోటీకి స్కోప్ చాలా తగ్గిస్తున్నారని గగ్గోలు పెట్టారు. దీని పైన హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఇ.పి.సి సిస్టమ్‌ను గురించి ఈ విధంగా చెప్పింది.

"We do not find any illegality or irrationality in the policy decision of the Government warranting interference of the Court."

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ టి.దేవేందర్ గౌడ్‌చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీకు క్లారిఫికేషన్స్ అప్పుడు అవకాశం ఇస్తాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: ఆ విధంగా 9 మందిని ప్రీ క్వాలిఫైడ్ చేసినప్పుడు హైకోర్టు అన్నది. ఆ 9 మందిలో పూర్తిగా, ప్రీ క్వాలిఫికేషన్ ఎక్స్‌ప్రెషన్ అఫ్ ఇంట్రస్ట్ ప్రకారం అన్ని పారామీటర్స్ ఫుల్‌ఫిల్ చెయ్యగలిగింది ముగ్గురే అన్నారు. టెండర్స్ మధ్యలో ఒక చిన్న రిలాక్సేషన్ ఇచ్చారు, ఇటువంటి రిలాక్సేషన్ ఉందని తెలిస్తే ఇంకా కొంతమంది వచ్చి ఉండేవారు అనే మాట అన్నారు. అందుకని మళ్లీ ప్రీ క్వాలిఫికేషన్‌కి పిలిచాము. ఈ 9 మందికి ఇచ్చిన వర్క్స్ గురించి సుప్రీంకోర్టుకు వెళ్లారు పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్. Even Supreme Court also categorically said that whatever we have done is right. But in view of the High Court Order, మరింత ఎక్కువ మందికి అవకాశం ఇవ్వాలని, ఎక్కడైతే మధ్యలో రిలాక్స్ చేశామో, ఒక చిన్న కండిషన్ పెట్టారు. ఆ కండిషన్‌తో ముందే రిలాక్స్ చేసి, మళ్లీ ఎక్స్‌ప్రెషన్ అఫ్ ఇంట్రస్ట్ పిలిచి ఇంకొక పది మందిని, టోటల్‌గా 19 మందిని ప్రీ క్వాలిఫై చేశాము. ఈ 19 మందిని ప్రీ క్వాలిఫై చేసిన కార్యక్రమాలు ఒక వైపు జరిగితే, మళ్లీ కొన్ని పనులు మరీ ముఖ్యంగా లిఫ్ట్స్ ఇటువంటి ఉన్నాయి. More of technical specifications అటువంటి అవసరం ఉన్నవాటికి ఓపెన్ టెండర్స్ సిస్టమ్‌ను పెట్టాము. అది కూడా EPC. But, open tender system. In fact, ప్రతిపక్షనాయకులు శ్రీపాదసాగర్ ప్రాజెక్టు, ఎల్లంపల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడినప్పుడు ఇదేదో ప్రీ క్వాలిఫైడ్ ఇచ్చినట్లు మాట్లాడారు. Not in so many words. మీరేదో ప్రీ క్వాలిఫై చేస్తున్నారని ఆ విధంగా మాట్లాడారు. Let me assure you Sir, ఎక్కడ ఏ విధంగా చేసినా కూడా either ప్రీ క్వాలిఫైడ్ టెండర్స్ సిస్టమ్‌లో చేసినా, ఓపెన్ టెండర్స్‌లో చేసినా పూర్తి స్థాయిలో పారదర్శకత ఉంటుంది తప్ప మరొకటి ఉండదు.

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఒకటి గమనించాలి. ఈ అసెంబ్లీలో గడచిన రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మాట్లాడినా టెండర్లు, కాంట్రాక్టర్లు తప్ప మరొక విషయం మాట్లాడిందా? సామాన్య ప్రజల యొక్క మేలు, ఇంకొక 5 వేల ఎకరాలకు నీళ్లు ఎక్కువ ఇవ్వండి, ఇంకా కొంత మంది రైతాంగానికి సాయం చేయండని ఎప్పుడైనా మాట్లాడారా? మిగిలిన

పార్టీలు even TRS Party have got some sort of ideology. పోతిరెడ్డిపాడు గురించి ఒక సెషన్ అంతా మాట్లాడారు. దాని వల్ల మంచి జరుగుతుందా, లేదా అనేది పక్కన పెట్టండి. But, they have got a commitment. పోతిరెడ్డి పాడు వస్తే తెలంగాణా ప్రాంతానికి నష్టం వస్తుందనే వ్యూ తో వారు మాట్లాడారు. సి.పి.యం పార్టీ పోలవరం గురించి మాట్లాడారు. ఛాన్స్ దొరికినప్పుడల్లా పోలవరం గురించి చాలా గట్టిగా మాట్లాడారు. గిరిజనులకు నష్టం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మాత్రం కాంట్రాక్ట్స్, టెండర్లు, కాంట్రాక్టర్లు, టెండర్లు ఇంతే. రెండవది లేదు.

అధ్యక్షా, ఈ బాధలు భరించలేక ..... మొత్తం భారతదేశంలో భూ ప్రపంచంలో ఏ ఒక్క చోట కూడా ప్రాజెక్టు సైడ్‌లో టెక్నికల్ స్పెసిఫికేషన్స్ ఇంతకు ముందు లక్ష్మయ్య గారు చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. I do not want to go into all those details. ఎక్కడా జరగలేదు. 39 ఆదివారాలు దాదాపు సంవత్సరం రోజులు జరిగింది. 44 ప్రాజెక్టులను గురించి ఎక్కడైనా తప్పు జరిగిందో చెప్పమనండి. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఒక్కటి రుజువు చెయ్యగలిగారా? ఏదో జరిగిపోయింది, ఏదో జరిగిపోయింది అంటున్నారు. వీళ్ల ప్రచారం ఎంత దూరం పోయిందంటే ... మొన్న మున్సిపల్ ఎన్నికల ముందు ఎంత పెద్దఎత్తున ప్రచారం చేశారంటే, అసెంబ్లీ, అసెంబ్లీ సమావేశల తరువాత కుడా, ప్రతిచోటా అధ్యక్షా, I very well remember, జగ్గయ్యపేట, ఉదయాభాను అసెంబ్లీ సిగ్మెంట్‌లో అనుకుంట, నగరబాట సందర్భంగా నేను మాట్లాడుతూ వ్యంగ్యంగా అన్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ప్రాజెక్టు కట్టలేదు. మేము కడుతుంటే అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారు. మేము ఏదో లంచాలు భోం చేస్తున్నాము, కమీషన్లు తీసుకుంటున్నామని అన్నారు. వారే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే బాగుండేది.
మ.2.30

ఏ కమిషన్ కొట్టడానికి అవకాశం ఉండి ఉండేది కాదు కదా అన్నాను. దానిని గురించి వారికి వత్తాసు పలుకుతున్న రెండు పత్రికలు పెద్దఎత్తున బ్యానర్ హెడ్‌లైన్స్ పెట్టి రాశారు. ఇక ఏవిధంగా మాట్లాడినా కూడా అల్టిమేట్‌గా మాచిత్తశుద్ధిని గురించి ప్రజలకు బాగా తెలుసు. ఆ విధంగా నేను వ్యంగ్యంగా మాట్లాడిన మాటలను ఆ పత్రికలు వీరు విపరీతంగా ప్రచారం చేసే ప్రయత్నం చేసినా మునిసిపల్ ఎన్నికలలో మిద్దెలు, మేడలు ఎక్కి ఎంత ఎక్కువగా మాట్లాడినా జగ్గయ్యపేటలో మొత్తం 23 వార్డులకులో 22 వార్డులు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. అయితే జగ్గయ్యపేటలో మాట్లాడినా పెద్దఎత్తున మెజారిటీ వచ్చింది. ప్రతి వార్డులోను యావరేజ్‌న వాళ్లకు మూడు వేల ఓట్లు కూడా రాలేదు. ఇక తునిలో అయితే చెప్పాల్సిన పనిలేదు. అధ్యక్షా, నేను అనేది అల్టిమేట్‌గా కాంట్రాక్టర్లు గురించి We are not holding any brief for any contractor. We are totally aware. . కాంట్రాక్టర్లు స్వాతంత్ర్య సమరయోధులు కాదు. ప్రజాసేవకోసమే కాంట్రాక్టు పనులు చేయడం లేదు. వారేమీ సోషల్ ఆర్గనైజర్స్ కాదు. వారు ఉండేది లాభంకోసం . వారు 5 శాతమో, 6 శాతమో, 7 శాతమో ఉంటేనే ఎక్కువ ప్రాఫిట్ చేసుకోగలుగుతారో అక్కడ ఎక్కువ చేసుకుంటారు. ప్రీక్వాలిఫైడ్ కాంట్రాక్టర్లలో పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు ఇచ్చిన దానిలో అడ్వంటేజ్ ఏమంటే ఎక్కడైనా ఒక పెద్ద పని వారికి అప్పజెప్పినపుడు అటువంటి పనులు వారికి పది, ఇరవై వరకు ఉంటాయి కాబట్టి ఒక పనిలో నష్టం వచ్చినా కూడా పరుగెత్తిపోరు. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇంతింత పెద్ద పనులు ఇవ్వాలంటే దాదాపు 30 వేల కోట్ల రూపాయల పనులు ఇచ్చాము. ఒక కోటి రూపాయలలో, పది కోట్ల రూపాయల పనులు ఇస్తే ముప్పై వేల మంది కాంట్రాక్టర్లకు ఇవ్వలేము. ఏ ఒక్కటి మంచిగా పనిచేయకపోయినాఇబ్బందే. అలాగే ఒక కాలువలో 4 కిలోమీటర్లు త్రవ్వలేకపోయినా మిగతా కాలువ పూర్తి అయినా మధ్యలో నీరు పోయే అవకాశం ఉండదు కదా? ఈ పెద్ద కాంట్రాక్టర్లకు పనులిస్తే ఎక్కడికీ పరుగెత్తిపోరు. ఏదైనా ఒక ప్రత్యేక పనిలో లాస్ వచ్చినా కూడా. I remember. ఈ సభలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అంటే దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం . My son was doing a hydropower project in Karnataka. 150 కోట్ల రూపాయల హైడల్ పవర్ ప్రాజెక్టు. దానికి ఎల్ అండ్ టి వారు లోయస్ట్ కాంట్రాక్టరుగా వచ్చారు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ప్రాజెక్టు పూర్తి అయింది . L & T was the contractor. What my son told me was..... కనీసం పది శాతమైనా ఎల్ అండ్ టికి నష్టం

వచ్చింది . They have completed the work. That is the only advantage in having the bigger contractors. ఈ సిస్టమైతేనే చేసుకోగలుగుతామనే అనుకొన్నాము. ఈ సభలో వచ్చింది పులిచింతల గురించి పులిచింతల కాంట్రాక్ట్ పని 400 కోట్ల రూపాయల పని కనీసం రూ.60 కోట్లకు తక్కువ పని కోట్ చేశారు. ..Let us not be fooled about it. He was the lowest tenderer and he got the work. డిజైన్స్‌లో He could prove the engineering. Let me talk about Engineering (Designs) Department. They are the best in the country. ఏ ఒక్కరైనా కూడా వచ్చి చూసుకోవచ్చు. దేశంలో ఉన్న అత్యున్నతమైన పేరున్న వాళ్లను డిజైన్స్ డిపార్టుమెంట్‌లో ప్రత్యేకంగా నియమించాము. ఎందుకంటే ఈపిసి సిస్టమ్‌లో most important thing is that. 16 మంది ఉన్నారు. బెస్ట్ ఆఫ్ ది పీపుల్ అవర్. వారందరూ కూడా అన్ని విధాలుగా డిజైన్స్‌లో నిపుణులైన ఇంజనీర్లు. పులిచింతల విషయంలో కొన్ని డిజైన్స్ మార్చడంవల్ల 55 కోట్ల రూపాయల లాభం కాంట్రాక్టర్లకు వచ్చిందని పెద్ద పెద్దగా రాశారు. డిపార్టుమెంటు ఇంజనీర్లు అయితే అంత లాభం లేదంటున్నారు. కొంత మిగులుతుందని వారు కూడా ఒప్పుకున్నారు. It is not our responsibility...It is his responsibility. It is his efficiency..... కాంట్రాక్టర్లుకు పది రూపాయలు తగిలితే మనం ఇవ్వం . పది రూపాయలు మిగిలితే మనకు సంబంధం లేదు. ఎల్లంపల్లికి సంబంధించిన కాంట్రాక్టర్లు ఈ ప్రత్యేక పరిస్థితిలో మామీద ఏదో బురద జల్లే కార్యక్రమం జరుగుతోంది. మేము పద్ధతిగల కాంట్రాక్టు సంస్థ అని వారు పేపర్లో అడ్వర్‌టైజ్ చేసుకొంటే దేవేందర్‌గౌడ్‌గారు ఏమో కాంట్రాక్టర్లా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపేది ప్రభుత్వమాఅన్నారు. ఇదెక్కడి న్యాయం? ఇంతకు ముందు వాళ్లు ఇక్కడున్నప్పుడు కోనసీమ పవర్ ప్రాజెక్టు మీద డిస్కషన్ జరిగితే కోనసీమ కాంట్రాక్టరు ప్రభుత్వాన్ని నడిపారా?

Dr. N. JANARDHAN REDDY: Sir, Point of Order. Where he is going? You direct the CM. You direct him to speak only about Yellampally.

MR. SPEAKER: When reply comes. There is bound to be some criticism. But criticism , మీరు ఎప్పుడైనా మాట్లాడినప్పుడు, దానిపైన మీకేమన్నా క్లారిఫికేషన్స్ ఉంటే I can definitely allow. Definitely you will be given opportunity. You will be allowed. But, the question is personal criticism without notice is not allowed.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, కోనసీమకు సంబంధించన కాంట్రాక్టర్లు, లేకపోతే IMFL పైన డిస్కషన్ జరుగుతున్నప్పుడు మద్యం వ్యాపారులు, కాంట్రాక్టర్లు పేపర్లో ఇచ్చుకుంటే ఆ రోజు మద్యం వ్యాపారులు ప్రభుత్వాన్ని నడిపినట్లా? కోనసీమ ప్రభుత్వాన్ని నడిపినట్లా? క్వాలిటీ కంట్రోల్ విషయంలో ఈ ప్రభుత్వం అంత గట్టిగా ఇంతకు ముందు ఎప్పుడూ ఏ ప్రభుత్వం ఉండలేదని మనవి చేస్తున్నాను. మామూలుగా క్వాలిటీ కంట్రోల్ ఈజ్ ద most important thing. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈపీసీ సిస్టమ్‌లో The responsibility of the Government is to provide land, approve designs as well as provide the money. గవర్నమెంటు ముఖ్యంగా చూసుకోవాల్సింది క్వాలిటీ కంట్రోల్. పది కాలాలపాటు ఉండబోయే ప్రాజెక్టులు. మన భావి తరాలవారు వంద సంవత్సరాలు లేక రెండు వందల సంవత్సరాల తర్వాత ఈ ప్రాజెక్టులు బాగా కట్టబడ్డాయని అనుకోవాలి. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేను అక్కడ కూర్చొని ఎన్ని ప్రాజెక్టులు విషయంలోనో ప్రత్యేకంగా చెప్పాలంటే ఏరాసు ప్రతాపరెడ్డిగారి నియోజకవర్గంలోని వెలుగోడు రిజర్వాయర్ అయితేనేమి, ఇంకా అలా చాలా ఉన్నాయి. అనంతపురం జిల్లాలోని యోగి వేమన అయితేనేమి, పిఏబిఆర్ అయితేనేమి, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయితేనేమి. వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టులు కట్టింది తక్కువ. కట్టిన ప్రతి ప్రాజెక్టు లోపభూయిష్టంగా ఉంది. ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి క్వాలిటీ కంట్రోల్ విషయంలో ఎక్కడైనా గానీ కాంప్రమైజ్ అనే దానికి అవకాశం లేకుండా చేయాలి.

మ 2.40

ఈ క్వాలిటీ కంట్రోలు అన్నది కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సంబంధించిన క్వాలిటీ కంట్రోలర్స్ ఉంటారు. డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన క్వాలిటీ కంట్రోలర్స్ ఉంటారు. మామూలుగా చిన్న కంట్రాక్టర్లకైతే క్వాలిటీ కంట్రోలు అనేది ఉండదు. పెద్ద కన్‌స్ట్రక్షన్ కంపెనీలకు వారి క్వాలిటీ కంట్రోలర్స్ ఉంటారు. వారు చిన్న చిన్న విషయాలలో రాజీ పడరు. సో అల్టిమేట్‌గా కొంత నాణ్యత బాగా ఉంటుంది. సో వారికి సంబంధించిన క్వాలిటీ కంట్రోలర్స్, డిపార్టుమెంట్‌కు సంబంధించిన క్వాలిటీ కంట్రోలర్స్ కాక థర్డ్ పార్టీకి సంబంధించిన క్వాలిటీ కంట్రోలర్స్‌ను తీసుకు వచ్చాము. Best of the companies and the best of the agencies across the country have been brought.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– ది బెస్టా? వారి పేర్లు చెప్పండి.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– వారికి సంబంధించి మొన్న నిజామాబాద్ రెవ్యూలో మాట్లాడుతూ ఏదైనా కూడా ఈ థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ వారు ఏదో మా మీద చెక్‌కు వచ్చినట్లుగా ఉంది అని చెప్పి లోకల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ కానీ, లోకల్ కంట్రోలర్స్ కానీ అనుకుంటారు కాబట్టి వారి పేమెంట్స్ It should be under the control of Engineer-In-Chief at every given point of time. We want to see that quality is not compromised in any way.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– అందుకే కంట్రాక్టర్లకు ఇచ్చారు. క్వాలిటీ కంట్రోల్‌ని.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– అధ్యక్షా, శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని డీటెయిల్స్ మినిస్టర్ గారు చెప్పారు. The original line estimate is Rs. 935 crores. 1.36 లక్షలకు సంబంధించిన డిపిఆర్ రు.1366 కోట్లు. ఆ డిపిఆర్ కూడా బెంచ్ మార్క్,రెండు లక్షలకు సంబంధించిన బెంచ్ మార్క్. డిపిఆర్ రు.1756 కోట్లు. అన్ని విషయాలు కూడా చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. తరువాత లింగయ్య గారి ఉత్తరానికి ఏ విధంగా రెస్పాన్స్ ఇవ్వాలి అని నా దగ్గరకు వచ్చారు. ఈనాడు పేపర్లో వచ్చిన ఆర్టికల్‌కు సంబంధించి ఏ విధంగా వెంటనే ఎంక్వయిరీ కండక్ట్ చేసి ఆ ఎంక్వయిరీ రిపోర్టు కూడా మాకు తీసుకు వచ్చి పంపించినదీ అవి కూడా అన్నీ చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. పెరామీటర్స్ అన్ని కూడా చెప్పారు. స్టీల్, కెనాల్ లెంగ్త్ అన్నీ డీటెయిల్డ్‌గా చెప్పారు. I do not go into all those things. మొత్తం మీద ఈ ప్రాజెక్టులో చేయవలసిందల్లా ఒక్కటే. ఈ డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ అన్నీ బెంచ్ మార్క్స్‌ను కూడా they cannot be too accurate. They are only estimates. They cannot be too accurate. కానీ అల్టిమేట్‌గా ఎక్కడ కంపేర్ చేసుకుంటాము. అంతకు ముందు దేవాదుల ఫేజ్–1 I think almost about 1 ½ years detailed investigation was done by Vapcos , Government of India Company. ఆ కంపెనీ తయారు చేసిన డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు చూసి ఆ టెండర్ ఫైనలైజ్ చేయబడింది. జనరల్ గైడ్‌లైన్స్ చూసుకుని మళ్లీ దేవాదులను కంపేర్ చేసుకుని దేవాదులకు సంబంధించిన లిఫ్ట్ 275 మీటర్లు ఉంటే Cost per TMC. Rs. 162 crores per TMC lift. ఇప్పుడు శ్రీపాదసాగర్ స్టేజ్–2 లో 320 మీటర్లు లిఫ్ట్ కు The cost of lifting 4 TMC of water has come down to Rs. 144 crores. దానికంటే లిఫ్ట్ ఎక్కువ. ఇదేమో 320 మీటర్లు, దేవదాలకు సంబంధించి లిఫ్ట్ 275 మీటర్లు. దీని కాస్ట్ రు.144 కోట్లు. దీని కాస్ట్ per TMC రు.162 కోట్లు. కాస్ట్ లిఫ్ట్‌లో per TMC lift అని కూడా నేను అనడం లేదు. టోటల్ పెరామీటర్స్ రకరకాలుగా ఉంటాయి. లిఫ్టింగ్ అన్నది ఒక ఇంపార్టెంట్ పెరామీటర్ అయినా కూడా బోల్డన్ని other factors ఉంటాయి. The length of this detron. స్ట్రెయిట్‌గా లిఫ్ట్ కావడమా, స్లోప్‌గా లిఫ్ట్ కావడమా అన్నది రకరకాలుగా పెరామీటర్స్ ఉంటాయి. I am not going into all those things. నేను కూడా చెప్పదలచుకున్న వాటిలో ఎంత

తేడాలుంటాయి అంటే మీరు లిఫ్ట్ అన్నది అన్ని ఒక్కటే లిఫ్ట్‌గా వేసుకోడానికి వీలు ఉండదు. బీమాకు సంబంధించి 128 మీటర్లు లిఫ్ట్ అయితే 71 కోట్లరూపాయలు పర్ TMC lift. కోయిల్‌సాగర్‌లో 118 మీటర్లు అంటే బీమా కంటే తక్కువ ఉన్నా కోయిల్‌సాగర్‌కు దాదాపు 92 కోట్లు అయ్యింది. It all depends upon so many parameters. కేవలం వంకాయల బేరం మాదిరిగా ఒక కిలో వంకాయలు రెండు రూపాయలు అయితే, నాలుగు కేజీలు ఎనిమిది రూపాయలు అనే పద్ధతిలో ఉండదు. బట్, జనరల్‌గా మనం పోవలసి ఉంది, అంతకు ముందు జరిగిన పనులు చూసుకొని ఏ మేరకైతే Maximum possible savings to the Government చేయాలి. ఎఫిషియంట్ సిస్టమ్ రన్ చెయ్యాలి. ఉన్న పద్ధతిలో తొందరగా ఎఫిషియంట్‌గా అల్టిమేట్‌గా ప్రాజెక్టులు ప్రజలకు త్వరగా డెలివరీ ఇవ్వాలనే విధంగా చూస్తున్నాము. మంత్రి గారు చాలా డాక్యుమెంట్స్ చూపించారు. ఎన్ని లేని డాక్యుమెంట్స్ ఉన్నట్లుగా వచ్చాయి, ఫోర్జరీ ఎన్ని ఉన్నాయి, ఫాబ్రికేషన్ డాక్యుమెంట్స్, ఫోర్జరీ ఎన్ని ఉన్నాయి అన్ని చెప్పారు. మొత్తం మీద మినిస్టర్ గారు చెప్పింది పక్కన పెట్టండి. చంద్రబాబు నాయుడు గారు స్వయంగా అన్నాడు. మా క్వశ్చన్‌ని మీరు ఛాలెంజ్ చెయ్యడానికి అవకాశమే లేదు. మేము ఎగ్జాక్ట్ ఫిగర్ ఎప్పుడూ పెట్టము. ఎందుకు పెట్టము అంటే, మేము ఎగ్జాక్ట్ ఫిగర్ పెడితే గవర్నమెంట్ కూడా అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంది. అందుకని డెలిబరేట్‌గా ఆ ఫిగర్ పెట్టాము. ఎందుకంటే మీరు ఏ ఫిగర్ ఇస్తారో చెప్పడానికి ఇచ్చాము అన్నారు.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి షేమ్ షేమ్ అన్న మాటలు)

ఈరోజు కూడా చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను అని చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. ఈ సెషన్‌లో ఆ విధంగా చెప్పడం రెండవ సారో, మూడవ సారో. మీరు ముఖ్యమంత్రి గా ఉన్నట్లు మేము ఎవరిమైనా చెప్పాలి గాని మాటి మాటికి మీరు చెప్పేది కాదు. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నది మాకు తెలియదా? We are all aware, Sir. నిజంగానే ఆయన ఈరోజు యధాలాపంగా మాట్లాడలేదు. ఎప్పుడైనా అప్పుడప్పుడూ నిజాలు మాట్లాడుతారు. ఈ రాష్ట్రంలో దొంగనోట్ల రామకృష్ణ గౌడు ఎవరికి సంబంధించిన వారు? స్టాంపుల కుంభకోణానికి సంబంధించిన కృష్ణ యాదవ్ ఎవరు?

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)

కోలా కృష్ణమోహన్ ఎవరు? బిగ్ బాస్ ......

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి తిరిగి అంతరాయం)

ఆ కాలంలో మా పక్కనే కూర్చుని మైసూరా రెడ్డి గారు బిగ్‌బాస్ అని ఒక డాక్యుమెంట్ తీసుకొచ్చారు. మేము అందరమూ ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు ఒక బిగ్ బాస్ కాగితం తీసుకొచ్చి ఈ బిగ్ బాస్ ఎవరు అని చాలా గట్టిగా అడిగారు. ఆయనతోబాటు మేము కూడా అడిగాము. తీరా ఆ బిగ్‌బాస్‌ని ఎక్స్‌పోజ్ చేసిన పెద్ద మనిషే ఇప్పుడు వారికి సంబంధించిన పార్లమెంట్ మెంబర్ అయ్యారు.

మ 250

అటువంటి వారు ఏ ఒక్కరైనా పొరబాటుగా మాలో వుంటే అటువంటి వారిని రకరకాలుగా ప్రలోభపెట్టి ' మీరు వుండవలసింది అక్కడ కాదు. మా దగ్గర వుండాలి ' అని చెప్పి తీసుకు వెళ్లారు కదా.

( ఇంటరప్షన్స్ )

చెప్పండి అధ్యక్షా. అధ్యక్షా, రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ఒక పెద్ద లిస్టు యిచ్చారు. 2583 మంది రైతులు ఈ రాష్ట్రంలో నా ప్రభుత్వం వచ్చిన తరువాత ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు.

( ఇంటరప్షన్స్ )

మేము సాధారణంగా ఊరికే వొదిలిపెట్టలేదు . ఒక జ్యుడిషియల్ కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీని ఎపాయింట్ చేస్తే ఆ కమిషన్ వారు 2583 మందిలో 1294 మంది నాట్ రిలేటెడ్ అని కేటగారికల్‌గా చెప్పారు. అందులో పది మంది బ్రతికి వున్న వారిని చనిపోయినట్లుగా చూపించారు.

( ఇంటరప్షన్స్ )

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాలను వొదిలి ముందుకు వచ్చారు )

అదే విధంగా స్టార్వేషన్ డెత్స్ అధ్యక్షా. 277 మంది అన్నారు. ఆ 277మందిలో suicidal deaths for other reasons 264 మంది. మిగిలిన 13 మంది మాత్రమే చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే, బ్రతికున్న వారిని కూడా తెచ్చిపెట్టారు.

MR. SPEAKER: You have to go back to your seats.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం ముందుకు వచ్చారు )

( అధికార పార్టీ సభ్యులు తమ స్థానాలను వొదిలి ముందుకు వచ్చారు )

మీరు ముందు మీ మీ స్థానాలకు వెళ్లండి. తరువాత మాట్లాడండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాలలో కూర్చున్నారు )

( ' నకిలీ బాబు, గో బ్యాక్ ' అంటూ అధికార పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

మిస్టర్ స్పీకర్: దివాకరరావు గారూ కూర్చోండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం ముందుకు వచ్చి ' ఇదేమి రాజ్యం? దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం' అంటూ నినాదాలు చేయసాగారు )

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా,

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు )

అధ్యక్షా, మేము ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి జరిగిన అవినీతి పైన, మా పర్వ్యూ దాటకుండా, మేము కానివ్వండి, మా లీడర్ కానివ్వండి మాట్లాడినప్పుడు స్పెసిఫిక్‌గా ఎల్లంపల్లిలో ఏ విధంగా అవకతవకలు జరిగాయనేది, ఏవిధంగా వీళ్లు కాగితాలు మార్చారనేది, ఏ విధంగా రు.400 కోట్లు యిష్టం వచ్చినట్లుగా పెంచారనేది స్పష్టంగా చెప్పాము. ఈరోజు ఆ మంత్రిగారు కానివ్వండి, ముఖ్యమంత్రి కానివ్వండి ఎల్లంపల్లిలో జరిగిన అవినీతి పైన ఆ సబ్జెక్టుకు కన్‌ఫైన్ అవుతే ఫరవాలేదు. మేము మా యొక్క ఆర్గ్యుమెంట్‌తో మా ఆధారాలు మీ ముందు పెడతాము. మరలా చర్చ పెడదాము. వాళ్ల పీరియడ్‌లో యిరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అదే విధంగా మా పీరియడ్‌లో యిరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి జరిగిన, జరుగుతున్న అవకతవకలు ఏమిటో చర్చించడానికి మీరు ఎలౌ చేయండి. మేము అందుకు సిద్ధంగా వున్నాము. అంతే తప్ప దీని నుండి తప్పించుకోవడానికి ఏవో పిట్టకథలు చెప్పి బయటపడడానికి వారిని ఎలౌచేయకూడదు. ఎల్లంపల్లికి కన్‌ఫైన్ కావలసిందిగా కోరుతున్నాము.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నేను యింతకుముందు కోట్ చేసింది చంద్రబాబు నాయుడు గారు చెప్పిందే. వారి సహజ గుణాన్ని చెప్పాను. మరీ ఎగ్జాక్ట్‌గా ఎప్పుడూ పెట్టం అని ఆయనే అన్నారు.

( ఇంటరప్షన్స్ )

ఆయన, ఆయన అసోసియేట్స్ ఎలా వుంటారో చెప్పాను. మొన్న మా జీవన్‌రెడ్డి మన్యం మరణాలను గురించి చెప్పారు. చెప్పాలంటే చాలా వున్నాయి. బెజవాడ కనకదుర్గమ్మకు నకిలీ నగలు పెట్టి మోసం చేసిన ఘనత వారిది. నేను చెప్పదలచుకోలేదు.

( ఇంటరప్షన్స్ )

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం ముందుకు వచ్చారు )

( అధికార పార్టీ సభ్యులు కూడా తమ స్థానాలను వదిలి ముందుకు వచ్చారు )

( ' ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం' అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

( శ్రీ వట్టి వసంత కుమార్, శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు ' రావయ్యా తేల్చుకుందాం ' అంటూ పోట్లాడుకోసాగారు )

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, 16 రోజుల చర్చ జరిగిన తరువాత కనీసం ఫైల్స్ సభ ముందు పెట్టి వాస్తవాలను తేల్చుకోవాలంటే మాట మాటకి ఎత్తిపోయే కార్యక్రమం చేస్తున్నారు. చర్చ పూర్తి కావాలి. ఖచ్చితంగా ఫైల్స్ పెట్టవలసిన అవసరం వుంది. దానికోసం రెచ్చిపోవలసిన అవసరం లేదు. సంప్రదాయాలకు విరుద్ధంగా మాట్లాడడం కాకుండా సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయి ఈ సబ్జెక్టును పూర్తి చేయవలసిన అవసరం వుంది. అంతే కాకుండా మాటమాటకు రెచ్చిపోయే కార్యక్రమం కాకుండా, పాలకపక్షం రెచ్చగొట్టడం, ప్రతిపక్షం రెచ్చిపోవడం కాకుండా ఈచర్చ ఈరోజు పూర్తి చేయవలసిన అవసరం వుంది. వాస్తవాలు ప్రజలకు తెలియవలసిన అవసరం, ప్రజలకు చాటి చెప్పవలసిన అవసరం వుంది.

(ఇంటరప్షన్స్ )

MR. SPEAKER: Vasanta Kumar, go back to your seat.

మ.3.00

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గర నిలబడి అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, దయచేసి ప్రధాన ప్రతిపక్షం వాళ్లు వాళ్ల సీట్లోల్లో కూర్చోవాలి. అదే విధంగా అధికార పక్షం కూడా రెచ్చిపోకుండా ఉండవలసిన అవసరం ఉంది. దానిని గమనించాలి. ప్రతిపక్ష నాయకులకు, సభా నాయకులకు ఇద్దరికీ విజ్ఞప్తి చేస్తున్నాను--ఎట్టి పరిస్థితుల్లోనూ రెచ్చగొట్టుకునే మాటలు మాట్లాడవద్దు. రెచ్చిపోవడం వల్ల సమస్యలు పరిష్కారం కావు, అనుమానాలు నివృత్తి కావు. ప్రజల్లో ఉన్న అనుమానాల్ని నివృత్తి చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి మీరు మీ సీట్లోల్లో కూర్చోండి. సభా నాయకుల మైక్ కూడా కంట్రోలులో ఉండవలసిన అవసరం ఉంది. అనుమానాల్ని తప్పకుండా నివృత్తి చేయవలసిన అవసరం ఉంది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం నుండి తిరిగి తమ తమ సీట్ల వద్దకు వెళ్లిపోయారు)

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇష్యూని డైవర్ట్ చేయవలసిన అవసరం మాకు ఏ మాత్రం లేదు. మేము ఎందుకు చేస్తాము?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ నాయకుడికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్......చంద్రబాబునాయుడుగారూ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నేను ఆ రోజున క్వశ్చన్ వేసిన దాని గురించి పదే పదే చెప్పాను........

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు బిగ్ బాస్ అని అంటుండగా, ఫ్యాక్షనిస్టు అని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అనసాగారు)

నాకు అయితే అప్పీల్ చేయడం చేత కాదు. అది గుర్తు పెట్టుకోవాలి. ఆ విషయంలోకి నేను పోదలచుకోలేదు. ఆ విషయమే మాట్లాడవలసి వస్తే, చాలా మాట్లాడవలసి ఉంటుంది.

అధ్యక్షా, ఆ రోజున మా పార్టీ తరపున క్వశ్చన్ వేసింది --ఇంటర్నెట్‌లో ఇ.పి.సి. ఓపెన్ టెండరు సిస్టమ్ ద్వారా శ్రీపాదసాగర్ రెండవ దశ అంచనా వేయాలని రూ.1166 కోట్లు చూపించిన విషయం వాస్తవమేనా? అయినచో, అంచనా వ్యయాన్ని రూ.1737 కోట్లు పెంచడానికి గల కారణాలేమిటి? ఇక్కడ కూడా రూ.1757 కోట్లు అని మేము పెట్టలేదు. రూ.1737 కోట్లే పెట్టాము. అక్కడ రూ.1166 కోట్లు పెట్టాము. ఎందుకంటే, ప్రభుత్వం దగ్గర నుండి ఇన్‌ఫర్మేషన్ రాబట్టడానికి మేము ఒక strategy ప్రకారం ఇచ్చాము. అది చెప్పాను తప్ప, దానిని కూడా మిస్‌లీడ్ చేస్తున్నారు. ఇప్పుడు నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రిని, మంత్రిని అడుగుతున్నాను. వాళ్లు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వాళ్ల డాక్యుమెంటే. వాళ్ల స్టేట్‌మెంట్ ఇది. ఎవర్ని మోసం చేస్తారా మీరే ఆలోచించుకోవాలి. అందరూ వినాలి, అన్ని పార్టీల వాళ్లు వినాలి, ఈ హౌజ్‌లో అందరూ వినాలి. అధ్యక్షా, chrnological events గురించి మాట్లాడుతూ .....

(శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి లేచి మాట్లాడబోతుండగా )

ఏమిటి అధ్యక్షా ఇది? హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టడండి, మాట్లాడుతాను. అధ్యక్షా,chrnological events పెడుతూ, ఐ--లో "Meanwhile the estimate for 1 lakh 36 thousand acres for an amount of RS.1366 crores was submitted signed by the E.E. to C.E. As required, the S.E. has not signed the estimate. The C.E. has not acted on this estimate as it is not relevant in view of the increased ayacut of two lakh acres. అధ్యక్షా, ఇక్కడ చూడండి. వాళ్లు ఇచ్చిన సమాచారంలోనే ఎగ్జిబిట్ 5 ఇచ్చారు. ఇక్కడేమి చెప్పారు? 1.36 లక్షల ఎకరాలకు ఎస్టిమేట్ తయారుచేశారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు, అదే సి.ఇ.కి పంపించాడు, ఎస్.ఇ. సంతకం పెట్టలేదు. కాబట్టి దానిని మేము cognizance లో తీసుకోలేదు, in the meanwhile రెండు లక్షల ఎకరాలకు ఆర్డర్ పేశామన్నారు......

(అధికారపక్షం నుండి అంతరాయం )

అధ్యక్షా, వినాలి. వారు ఇచ్చిన ఎగ్జిబిట్ 6లో చూస్తే, నోట్ ఫైల్‌లో చాలా స్పష్టంగా ఉంది. "Phase I of Stage II of Sripadasagar Project was originally contemplated for 1.36 lakh acres for which an estimate was prepared for Rs.1366 crores. నేను అడుగుతున్నాను అధ్యక్షా, subsequent గా మార్చారు. ఇప్పుడు మంత్రిగారు అక్కడ మాత్రం మేము cognizance లోకి తీసుకోలేదు, ఎస్.ఇ.యే తనంతట తాను పోయాడని చెప్పి తప్పుడు సమాచారం ఇచ్చిన ఈ ప్రభుత్వాన్ని ఏమి చేయాలని అడుగుతున్నాను. సమాధానం చెప్పాలని అడుగుతున్నాను.....

(అధికార పక్షం నుండి అంతరాయం )

ఈ ప్రభుత్వాన్ని డిస్‌మిస్ చేయాలి.

(ఈ దశలో కాంగ్రెస్ మరియు తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

SRI N.KIRAN KUMAR REDDY: Sir, point of order.

MR.SPEAKER: What is your point order?

SRI N.KIRAN KUMAR REDDY: I am on a point of order, Sir. Please see page 278 of Kaul and Shakdher. "It is breach of privilege and contempt of the House to present forged or false or fabricated documents to either the House or the Committee thereof with a view to deceive them. The necessity of preventing the production before the House a false or fabricated document was here." పదే పదే అపోజిషన్ లీడర్ నేను మిస్‌లీడ్ చేసే దానికి ఈ విధంగా చెపుతున్నాను అని అంటున్నప్పుడు, తప్పకుండా, it is a contempt of the House, Sir.

(అధికారపక్షం నుండి హర్షాతిరేకం )

తప్పకుండా, you have to take action under contempt of the House.

మిస్టర్ స్పీకర్ : ఎస్....ముఖ్యమంత్రిగారు ....

డా.ఎన్. జనార్ధనరెడ్డి : మీరు రూలింగ్ ఇవ్వండి సార్. కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పిన దానికి రూలింగ్ ఇవ్వండి.

MR.SPEAKER: The matter is before me. I will get back to you. The issue is before me. I will examine it.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, సామెతలు ఊరికే రావు. అబద్ధం చెప్పితే, నిజం చెప్పే వాడి కళ్లల్లో కారం కొట్టినట్లుగా ఉండాలి అనేది ఒక సామెత. సరిగా అటువంటి పని చేయడంలో చాలా నిష్ణాతులు వాళ్లు ....

( అధికారపక్ష సభ్యులు బల్లలను చరిచారు)

అధ్యక్షా, నానా విధాలైన కష్టాలు పడి ఏదో ఒక విధంగా వచ్చే ఖరీఫ్ కల్లా ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని మేము ప్రయత్నం చేస్తుంటే, జలయజ్ఞం, ఇరిగేషన్ మిషన్ అనే పేరుతో వ్యయప్రయాసాలకు ఓర్చి వచ్చే ఖరీఫ్ సీజన్‌కల్లా ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని మేము విశ్వ ప్రయత్నం చేస్తుంటే, పనులు సక్రమంగా జరగకుండా ఉండాలనే ఒకే ఒక ఉద్దేశ్యంతో చేస్తున్నారు తప్ప మరొకటి కానే కాదు. అధ్యక్షా, ఒకటి గమనించాలి. ఇది ఏ నెల? మార్చి నెల. సాధారణంగా ఫిబ్రవరి మార్చి నెలల్లో బాగా పనులు జరిగే నెలలు. డిపార్టుమెంట్‌కు సంబంధించి ఇంజనీర్లు కాని, సెక్రటరీలు గాని అందరూ బాగా ఎక్కువ పనులు చేయించుకుని, ఎంత తొందరగా సంవత్సరం చివరి లోపల డబ్బు ఖర్చు పెడదమా లేకపోతే పనులు ప్రోగ్రెస్‌లోకి తీసుకుని వెళ్లదామా అని ప్రయత్నాలు చేస్తారు. కాని ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ఏమి చేస్తోంది including the Principal Secretary, Irrigation. ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు అసెంబ్లీకి చంకల్లో ఫైళ్లు పెట్టుకుని రావడమే కదా ! లేదూ, ఎప్పుడైనా ఆదివారం టైమ్ దొరికితే, ప్రాజెక్టులను సందర్శిస్తున్నారు. మొన్న ఆదివారం సెక్రటరీ కడప జిల్లాకు పోయి

వచ్చారు. అంతకు ముందు ఆదివారం ఇంకొక చోటకు వెళ్లి వచ్చారు. ఆ విధంగా ఆదివారాల్లో కూడా అధికారులు పనిచేస్తుంటే మీకెందుకు అభ్యంతరం? మీ ఉద్దేశ్యమల్లా ఒక్కటే ఎవరూ పనులు చేయకూడదు .......

డా.ఎన్. జనార్దన రెడ్డి : దొంగ పనులు ...

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఎక్కడ ఉంది? నేను ఎందుకు బెజవాడ కనకదుర్గమ్మ నకిలీ నగలు గురించి మాట్లాడవలసి వచ్చింది? కేవలం వీరి యొక్క సహజ గుణం గురించి చెప్పడానికి.

**మ.3.10**

వీరి యొక్క ఆలోచనా విధానం గురించి చెప్పాలనే ఉద్దేశ్యంతో చెప్పాను. తప్పుడు డాక్యుమెంట్సు సభలోనో ఇంకో చోటో పెట్టి, ఏదో ఒక విధంగా ఆఫీసర్సులో నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయాలని. ఆఫీసర్సు పని చేయకుండా చూడాలని చూస్తున్నారు.. మేము చెప్పాము ఒక మాట. వచ్చే ఖరీఫ్‌లో 7.5 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని. అది కాకపోతే వాళ్లు సంతోషిస్తారు.

ఈ పర్టిక్యులర్ ప్రాజెక్టుకి సంబంధించి 1 లక్షా 36 వేల ఎకరాలకు, 2 లక్షల ఎకరాలకు స్టీలుకు సంబంధించి తేడానే 2 లక్షల ఎకరాలలో total quantum of steel that has been used is 1,79.495 MT, 1 లక్షా 36 వేల ఎకరాలు అయితే 1 లక్షా 35 వేల 526 మెట్రిక్ టన్నుల స్టీలు. దాదాపు 44 వేల మెట్రిక్ టన్నుల స్టీలులో తేడా ఉంది. 44 వేల మెట్రిక్ టన్నులు అంటే కనీసం రూ. 35 వేలు రేటు ఉందను కుంటాను, ఇంకో రూ.20 వేలు ఫ్యాబ్రికేషన్ రేటు అనుకుంటే, దాదాపు రూ.50 – 55 వేలు ఉంటే రూ.220 లేక రూ.240 కోట్లు కేవలం స్టీలు రేటు లోనే తేడా ఉంటుంది. అసలు నాకు తెలియక అడుగుతాను. ఊరికే, జనరల్ పార్లెన్స్. రూ.1344 కోట్లకే 2 లక్షల ఎకరాలకు ఎస్టిమేట్ ముందు ప్రిపేర్ అయివుందని అనుకుందాము. డీటెయిల్డు ప్రాజెక్టు రిపోర్టు అనుకుందాం. ఆఖరు నిముషంలో దానిని రూ.1760 కోట్లకు పెంచాలని సి.ఇ. అనుకున్నాడనుకుందాం. సి.ఇ. నుంచి ఫోన్సు అంటున్నారు, వచ్చాయో లేదో అది పక్కన పెట్టండి, తర్వాత మాట్లాడదాం, నిజంగా ఒక సి.ఇ. ఎస్.ఇ. లెవెల్లో ఉన్న ప్రాజెక్టు రిపోర్టు ఎస్టిమేట్‌ను బూస్టప్ చేయాలనుకుంటే ఆ సి.ఇ. ఉండేది వరంగల్లులో అనుకుంటాను. ఎస్.ఇ .ఉండేది మంచిర్యాలలో. అక్కడకు రోడ్డు మీద పోవాలంటే రెండున్నర గంటలు పట్టవచ్చు. అటువంటి పని సి.ఇ. ఎస్.ఇ.తో చేయించాలనుకుంటే, మామూలుగా మనం ఆలోచిస్తే, సి.ఇ. ఎస్.ఇ. వద్దకు పోయి, లేదా ఎస్.ఇ.ని సి.ఇ. తన వద్దకు పిలిపించుకుని will he not take him into confidence. ఇదేదో అవసరం వచ్చింది, పై నుంచి ప్రెషర్సు వచ్చాయని రూ.1300 కోట్లను రూ.1500 కోట్లు చేయాల్సి వస్తోంది నువ్వు సహకరించమని పిలిపించి మాట్లాడుకుని ఏదైనా చేస్తాడా లేక చాలా క్యాజువల్‌గా రొటీన్‌గా జరిగిందని సి.ఇ. ఎస్.ఇ.కి ఫోన్ చేయడానికి ప్రయత్నం చేస్తాడా? ఎస్.ఇ. ఫోనులో లేడు. ఎస్.ఇ. లేకపోతే డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి చెప్పి, some sort of తప్పుడు ఫీడింగ్ ఏదో చేశాడు మీ ఎస్.ఇ. , please ask him to correct it. ఒక్కటి దయచేసి ఆలోచించమని కోరుతున్నాను. రూ.400 కోట్లు ఎస్టిమేట్లను చేస్తే just like that మార్చేస్తారా? రూ.400 కోట్లు నీళ్లకు ఎట్లా కనిపిస్తున్నాయి? ఊరికే రూ.400 కోట్లు మార్చేస్తారా అధ్యక్షా? మా దివాకర రెడ్డి గారు అంటున్నారు, చంద్రబాబు నాయుడు గారు ఏనుగుల్ని తినే అలవాటున్న వాడు, ఇలాంటి పీనుగులు కనపడవు, అందరూ కూడా ఇలా పీనుగుల్ని తింటారని అనుకుంటాడు అంటున్నారు.

( డా. నాగం జనార్దన రెడ్డి నుంచి అభ్యంతరాలు)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఇంతా చేస్తే, ఏమిటి అధ్యక్షా. ఈ పర్టిక్యులర్ ఇష్యూలో 2వ తేదీన ఈ హౌసులో ఈ ఇష్యూ వచ్చినపుడు ఆ రోజు సాయంత్రమే నేను, మినిస్టరు గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ, దీనికి సంబంధించిన ఇద్దరు అడ్వయిజర్‌లు సీతాపతి, ప్రకాశరావు, సంబంధిత చీఫ్ ఇంజనీర్, మా ఆఫీసులో ఇరిగేషను డిపార్టుమెంటు చూసుకునే సెక్రటరీ మేమందరమూ కలిసి మాట్లాడుకుని ఆ రోజు అందరం యునానిమస్‌గా, ఆఫీసర్సు అయితే మరీను, వాళ్లు అడిగినట్లు ఫైల్సు పెడదామని అనుకున్నాం. we have taken a policy decision. కేవలం తెలుగుదేశం పార్టీ వారయితే ఏదో ఒక విధంగా జలయజ్ఞాన్ని సబ్‌వెర్ట్ చేసే ఆలోచనలో ఉన్నారు. ఏదో ఒక విధంగా ఇరిగేషనుకి సంబంధించినవి జరగకూడదు. ఏదో ఒక విధంగా ప్రాజెక్టులు కట్టడానికి అడ్డంకులు సృష్టించాలని. ప్రతి రోజూ ఫైల్సు అడుగుతారు. ఫైల్సు తీసుకుని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకుల వద్దకు పోయి చూపించాలా, డిపార్టుమెంటు పనులు చేసుకోవాలా? Let us take a policy decision. రైట్ ఆఫ్ ఇన్ఫర్మేషను యాక్టు వచ్చింది. ఆ యాక్టు ప్రకారం ఎవరు ఏ ఇన్ఫర్మేషను అడిగినా కూడా ఆ ఇన్ఫర్మేషను ఇవ్వవలసిన అవసరం ఉంటుంది కాబట్టి let them take అంతే గాని, we will not show the files. We will not bring the files befor the House. ... అనుకున్నాము.

అధ్యక్షా, నిజంగానే ఇరిగేషను ప్రాజెక్టు విషయంలో ప్రత్యేకంగా ఎక్కడైనా ఒక రోజు ఆలస్యమైనా కూడా, ఆత్మహత్యలు చేసుకునే రైతులకు జవాబు చెప్పలేము. అల్లాడిపోతున్న పేద ప్రజలకు జవాబు చెప్పలేము. ఎంత త్వరగా అయితే అంత త్వరగా ఇరిగేషను ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతోనే ఫైల్సు పెట్టడానికి ఒప్పుకోలేదు తప్ప మరొకటి కానే కాదు. మాలో పారదర్శకత లేకపోతే, ఈవేళ చంద్రబాబు నాయుడు గారు అడిగేరు, హైకోర్టు జడ్జితో ల్యాండ్ సీలింగు ఎగ్జెంప్షన్సుకు సంబంధించి ఎంక్వయిరీ చేయించమని. జుడీషియల్ ఎంక్వయిరీ అన్నాడు ఆయన. ఆయన జుడీషియల్ ఎంక్వయిరీ అంటే, నేను సిట్టింగ్ హైకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయిస్తానని అన్నాను. ఇందులో ఏదో దాచిపెట్టాలనుకుంటే ఎందుకు ఎంక్వయిరీకి ఒప్పుకుంటాము? అధ్యక్షా, ఇరిగేషను ప్రాజెక్ట్సు విషయంలో ఒక రోజు ఆలస్యం అయినా ఇబ్బంది వస్తుందని దీనిలో ఫైల్సు పెట్టడానికి ఇష్టపడలేదు కానీ ఇంకొకటి కాదు.

అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చేక రెండు మూడు కాంట్రవర్సీస్ వచ్చాయి. పరిటాల రవి హత్య కేసులో మా వద్ద అన్ని రకాల ఎవిడెన్సులూ ఉన్నాయి, సిబిఐ ఎంక్వయిరీ వేయండి, రుజువు చేస్తాము, అంటూ మా క్యాబినెట్ మంత్రి దివాకరరెడ్డి, నా కుమారుడు ప్రమేయం ఉందని, సిబిఐ ఎంక్వయిరీ వేయమంటే వెంటనే వేశామా లేదా? వోక్సు వేగన్ లో మేము దోచుకు తిన్నామని, మినిస్టరు అయితే రూ.10 కోట్లో 11 కోట్లో తినేశాడని రకరకాలుగా మాట్లాడితే సిబిఐ ఎంక్వయిరీ అంటే వేశామా లేదా? చంద్రబాబు నాయుడు తన తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఏ ఒక్క రోజైనా సిబిఐ ఎంక్వయిరీ వేశాడా? On the other hand కోడెల శివప్రసాద్ బాంబుల కేసులో ఇంట్లో నలుగురు చచ్చిపోతే సిబిఐ ఎంక్వయిరీ వేయమని అడిగితే, మేము కోర్టుకు వెడితే, కోర్టు సిబిఐ ఎంక్వయిరీ వేస్తే, నెలలు విచారణ జరిపి, సిబిఐ ఎంక్వయిరీ పూర్తి చేసి, కోడెల శివప్రసాద్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషను ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే, చంద్రబాబు గారు తనకు ఉన్న మొత్తం ఇన్ఫ్లుయెన్సు వాడి, కేంద్ర ప్రభుత్వం సిబిఐకి పర్మిషను ఇవ్వకుండా చేసినది అవాస్తవమా, అధ్యక్షా?

మ . 3 . 20

కం .

అధ్యక్షా, లిక్కర్ స్కాంలో రు . 600 కోట్లు జరిగితే, కోర్టుకు పోయి, స్టే తీసుకుని వచ్చి ఎంక్వయిరీ జరగకుండా ఎందుకు ఆపాడు ? ఏలేరు స్కాంలో కోర్టుకు పోయి ఎంక్వయిరీ ఎందుకు ఆపారు ? వాళ్లి చిన్నత్త లక్ష్మీపార్వతి డిస్‌ప్రపోర్షనేట్ ఎసెట్స్ అని కోర్టుకు పోతే దానిమీద స్టే ఎందుకు తెచ్చారు ?

( టిడిపి సభ్యులు సర్వశ్రీ ఇ . దయకార రావు, పి . కేశవ్, ఎ . శ్రీదేవి, డి . వెంకటరమణ తదితరులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ పోడియం దగ్గరకు వచ్చారు )

MR. SPEAKER : Kindly resume your seats. This is not fair.

డా వై ఎస్ . రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇప్పటికిప్పుడు ఈ హౌస్‌లో రికార్డు ప్రకారం చూస్తే తొమ్మిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నానని ఈ రోజు కూడా చెప్పారు . మావాళ్ల లెక్క ప్రకారం చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చింది 1 . 9 . 1995 అయితే, మేము అధికారంలోకి వచ్చింది 14 .5 . 1995, 2004 నుండి 1995 తీసివేస్తే 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు అయిందని మా గాదె వెంకటరెడ్డిగారు చెప్పారు . ఇక్కడికిక్కడ తొమ్మిదిన్నర సంవత్సరాలు అని మాకెందుకయ్యా ? అది కూడా అబద్ధమేనా ? అసలు మీ నోటివెంట నిజాలు వచ్చే సమస్య లేనే లేదా ? మీకు ఏమైనా ముని శాపం ఉందా ? పొరబాటున నిజం చెబితే చంద్రబాబూ నీ తల వెయ్యి ముక్కలవుతుందని ఏవరైనా ముని శాపం ఇచ్చారా ? ఎందుకయ్యా ఇని అబద్దాలు ?

( అంతరాయం )

శ్రీ ఎన్ చంద్రబాబు నాయడు : అధ్యక్షా, నేను ఎప్పుడూ కూడా తొమ్మిదిన్నర సంవత్సరాలు, తొమ్మిది సంవత్సరాలు అని ఎప్పుడూ చెప్పలేదు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా ఉండే అవకాశం ప్రజలు ఇచ్చారు అంటే నాకు మాత్రమే ఇచ్చారని మీకు తెలుసు . అది ప్రజలకు తెలుసు . అది కూడా నేను చెప్పదలచుకోలేదు . ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారికి నా మీద ఎంత అక్కసు, కోపం ఉందో వారు మాట్లాడే మాటలను బట్టి అర్థం అవుతున్నది . నేను ఆయనను కౌంటర్ చేయను, డీవియేట్ చేయదలచుకోలేదు కానీ ఎల్లంపల్లి ఫైల్స్ పెట్టమని కోరుతున్నాను . ఆ ఫైల్స్ పెట్టమని మరీ మరీ మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను . ఆయన తిట్టినా, మమ్మలను ఎన్నివిధాలుగా టీజ్ చేసినా ఆపదలచుకోలేదు . మీరు తిట్టాలంటే తిట్టుకోండి . ఈ హౌస్ లో అనవసరంగా సమయం వృధా చేస్తున్నారు . ఇప్పటికే చాలా టైం అయింది . మీరు ఫైల్స్ పెట్టమని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను .

డా వై . ఎస్ . రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నాకు ఎవరినీ హర్ట్ చేయాలనే ఉద్దేశ్యం లేదు . కానీ విషయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది . అందులో మాటి మాటికి ఫైల్స్ పెట్టండి , ఫైల్స్ పెట్టండి అని అడుగుతున్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతవరకు సీక్రెసీ ఉంటుందా ? మా దగ్గర ఫైల్స్ సీక్రెట్ కానే కాదు . మా ఫైల్స్‌లో కాగితాలు వారి దగ్గర ఉన్నాయని వారే చెబుతుంటే మా ఫైల్స్ సీక్రెట్‌గా ఎందుకు ఉంటాయి ? కానీ మేము రాష్ట్రప్రజలకు చెప్పాల్సింది ఉంది . మీరు తమాషాలు చేస్తున్నారు అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు . తమాషా చేస్తున్నామో లేదో చెప్పాల్సిన అవసరం ఉందా లేదా ? మరొక మాట అన్నారు . మీరు ఎన్నిచెప్పినా ఇరిగేషన్ మీద ఖర్చుపెట్టి, వెల్ఫేర్‌ను పూర్తిగా నెగ్లెక్ట్ చేస్తున్నారు అన్నారు . వెల్ఫేర్ మీద ఎంత ఖర్చుచేశామో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను . చెప్పిన వాగ్దానం నిలబెట్టుకోవాలనే సదుద్దేశ్యంతో గట్టి నమ్మకంతో వెల్ఫేర్‌మీద ఖర్చుపెడుతున్నాము అంటే ఏమిసార్ అంటారు . వినే ఓపిక లేకపోతే ఎట్లా దయాకర్ ? ఈ పెన్షన్లకు సంబంధించి మీరు అధికారంలో ఉన్న 8 సంవత్సరాల 8 మాసాల యావరేజ్ తీసుకుంటే సంవత్సరానికి మీరు పెన్షన్ల మీద ఖర్చుచేసింది రు . 112 కోట్లు . వచ్చే సంవత్సరంం బడ్జెట్‌లో రేపు ఏప్రిల్

నుండి మేము ప్రొవైడ్ చేసింది రు . 471 కోట్లు . రు . 125 ల చొప్పున 21 లక్షల మందికి పెన్షన్లు ఇస్తూ ఉంటే, మరొక 8 లక్షల మందిని కలిపి మొత్తం 30 లక్షల మందికి రు . 185 ల చొప్పున రు . 471 కోట్లు అవుతుంది . కాని నేను వీలున్నంతవరకు రు . 200 లుగా దీనిని చేసే ప్రయత్నం చేస్తున్నాను . దీనితో మొత్తం పెన్షన్లపైన ఖర్చుచేసే డబ్బు రు . 753 కోట్లు అవుతుంది . మీరు అధికారంలో ఉన్నపుడు సగటున సంవత్సరానికి రు . 112 కోట్లు ఖర్చుచేస్తే మేము రాబోయే సంవత్సరంలో ఖర్చుపెట్టబోయే డబ్బు రు 753 కోట్లు . ఇది మీకంటే ఏడింతలు ఎక్కువ 700 శాతం ఎక్కువ . హౌస్‌కు సంబంధించి మీరు అధికారంలో ఉన్నపుడు సంవత్సరానికి పెట్టిన సగటు ఖర్చు రు . 505 అయితే, మేము వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసింది రు . 4928 అని తెలియజేస్తున్నాను .
మ.3.30

ఆ రు.500 కోట్లు ఎక్కడా, ఈ రు.5,000 కోట్లు ఎక్కడా? వారు అధికారంలో ఉన్న 8 సంవత్సరాల 8 నెలల 9 రోజుల కాలంలో ఖర్చు పెట్టిన సగటు డబ్బు ఇళ్ల స్థలాలకు రు.20 కోట్లు అయితే, మేము ఈ సంవత్సరంలో బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసింది రు.500 కోట్లు. 4,400 శాతం ఎక్కువ. చంద్రబాబునాయుడుగారు ఎప్పుడైనా అలా కల కన్నారాఅని తమ ద్వారా అడుగుతున్నాను. ఇరిగేషన్‌కి సంబంధించి రు.1,040 కోట్లు ఖర్చు పెడుతున్నాము. సంక్షేమానికి ఇంకా ఎక్కువ ఖర్చు పెడుతున్నాము. చాలా విషయాలు ఉన్నాయి. మైనారిటీ వెల్ఫేర్‌కి సంబంధించి 2003-04 ఎన్నికల సమయంలో వారి బడ్జెట్‌లో ఎన్నికలు వచ్చాయి కాబట్టి రు.1,400 కోట్లు అడిషనల్‌గా పెట్టి రు.50 కోట్లు పెడితే 2004-05లో రు.30 కోట్లు పెట్టాము. 2005-06లో రు.40 కోట్లు పెట్టాము. వచ్చే సంవత్సరానికి రు.69 కోట్లు పెడుతున్నాము. ఎక్కడ తగ్గించాము. వారు ఎప్పుడైనా కలలో కూడా ఊహించని విధంగా పెంచామని తమ ద్వారా చంద్రబాబునాయుడుగారికి తెలియచేస్తున్నాను. మేము సంక్షేమాన్ని నెగ్లెక్ట్ చేయడం లేదని చెబుతున్నాను. మేము కాదు తమాషాలు చేస్తున్నది. తమాషాలు ఎవరు చేసింది తెలుసు. వారి మాదిరి ప్రతి సంవత్సరం రు.8,000 కోట్లు అప్పులు తెస్తున్నాము. మీరు అధికారంలో ఉన్నప్పుడు రు.8,000 కోట్లు అప్పులు తెచ్చారు. మేము ప్రతి సంవత్సరం రు.8,000 కోట్లు అప్పులు తెస్తున్నాము. మాకన్నా టోటల్ జి.ఎస్.డి.పి., కంపేర్ చేస్తే పర్సంటేజ్ చాలా తక్కువ. కానీ మేము తీసుకువస్తున్న అప్పుతో ప్రాజెక్టులు కడుతున్నాము. మీరు తెచ్చిన అప్పులు ఎక్కడకు పోయాయో చెప్పమనండి? మేము తమాషా చేయడానికి రాలేదు. మేము అడ్మినిస్ట్రేషన్‌ని చాలా చాలా చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాము. తమాషాలు మీరు చేశారు. విజన్ 2020 అని మేము చెప్పలేదు. విజన్ 2020 చూసి స్విట్జర్లాండ్ నుండి వచ్చిన ఎకానమి మినిస్టర్ ఏమన్నారంటే, మా దేశంలో ఇటువంటి డాక్యుమెంట్ చూస్తే జైళ్లలో అయినా పెట్టేవారు, లేకుంటే పిచ్చాసుపత్రిలో పెట్టేవారన్నారు. అవునా, కాదా? మేమయితే, మొత్తానికి మనం సిస్టం మారుస్తామని చెప్పలేదు. ఉన్న సిస్టంలో మ్యాగ్జిమం పాజిబుల్ ఎఫిషియన్సీ, ట్రాన్సపరెన్సీ చేసే ప్రయత్నం గట్టిగా చేస్తున్నాము. మేము కోరేదేమంటే, ఎస్టిమేట్స్ విషయంలో చంద్రబాబునాయుడుగారి చివరి రెండు సంవత్సరాల్లో అనుకుంటాను, సి.ఇ.ఎస్., ఢిల్లీ సంస్థతో ఇదే యల్లంపల్లి స్టేజ్ 2కి మంత్రిగారు కూడా చెప్పారు. ఎన్‌టిపిసి లిఫ్ట్ 6 టియంసి లేకుండా రెండు లక్షల ఎకరాలకు అనుకుంటాను. రు.3,468 కోట్లతో ఎస్టిమేట్ తయారుచేశారని మంత్రిగారు చెప్పారు. రు.3,468 కోట్లలో ఆ రోజు వారు ఎస్టిమేట్స్ తయారుచేయిస్తే ఆ ఎస్టిమేట్స్ ఇప్పుడు కేవలం రు.1,757 కోట్లకు వస్తే ఆ మిగిలిన 50 శాతం ఆయన ఎందుకు అంత ఎస్టిమేట్ బూస్టప్ చేశారని అడగాలా? మొత్తానికి మొత్తం సిస్టం ఓవర్ నైట్ చేయలేము. ఎంత త్వరగా వీలుంటే, టైమ్ బౌండ్ ఎఫిషియన్సీ మ్యానర్ ప్రాజెక్ట్ కట్టాలనే విషయంలో ఆలోచనా, ఆశ గట్టిగా ఉంది. మరొక ఉదాహరణ చెబుతాను. ఖమ్మం జిల్లాకు సంబంధించి మన శాసనసభ్యులు, సి.పి.యం., పార్టీకి చెందిన శాసనసభ్యులు అందరూ కూడా ఖమ్మం జిల్లాలో గోదావరి నది జలాలు బాగా వాడాలి, 4 లక్షల ఎకరాలలో నీరు ఇప్పించాలని చాలా గట్టిగా చెప్పారు. ఈ 4 లక్షల ఎకరాలకు సంబంధించి ఒక లైన్ ఎస్టిమేట్ తయారుచేస్తే కేవలం రు.726 కోట్లతో దానికి సంబంధించి లైన్ ఎస్టిమేట్‌కి ఒక అడ్మినిస్ట్రేషన్ క్లియరెన్స్ 18.3.2005న మా ప్రభుత్వం ఇచ్చింది. సంవత్సర రోజుల క్రితం జరిగింది. రు.726 కోట్లతో నాలుగు లక్షల ఎకరాలకు గోదావరి నుండి దుమ్ముగూడెం దగ్గర లిఫ్ట్ అది. కానీ దుమ్ముగూడెం నుండి కొత్తగూడెంకి ఫేజ్ వైజ్ తీసుకుందామని డిపార్ట్‌మెంట్

అనుకుంది. అడ్మినిస్ట్రేటివ్ క్లియరెన్స్ రు.700 కోట్లకు నాలుగు లక్షల ఎకరాలకు తీసుకున్నారు. దుమ్ముగూడెం నుండి కొత్తగూడెం మెయిన్‌లైన్ తీసుకొని 36,000 ఎకరాలకు మళ్లీ డిపిఆర్ తయారుచేసుకొంటే, ఆ డిపిఆర్ రు.1122 కోట్లకు వచ్చింది. దానికి టెండర్స్ పిలిచారు. లోయస్ట్ టెండర్ ఎల్ అండ్ టి.,కి రు.1,575 కోట్లకు కోట్ చేశారు. 40 శాతం ఎక్సెస్ చేశారు. మళ్లీ నిగోసియేషన్స్ పిలిచినా 10 శాతం తగ్గామన్నారు. ఈ విషయం మాకు తెలుసు. 36,000 ఎకరాలకు చేయడం ఏమిటి? నేను రాజీవ్ పల్లెబాటలో ఖమ్మం జిల్లాకు వెళ్లినప్పుడు 4 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని వాగ్దానం చేసి వచ్చాను. మా పార్టీ యం.యల్.ఏలు ఊరుకోరు. 36,000 ఎకరాలకు ఇవ్వడం సమస్య రానే రాదు. మీ లైన్ ఎస్టిమేట్ తప్పయితే వివరాల్లోకి పోమ్మని రాజశేఖర్‌అనే ఒక ఐఏఎస్., అధికారిని పెట్టడం జరిగింది. ఉన్నటువంటి ఇంజనీర్స్ మీద వారిని పెట్టి త్వరలో ఎస్టిమేట్ తయారుచేయాలంటే ఇంతలో జిల్లాకు సంబంధించిన శాసనసభ్యుల నుండి ఎస్టిమేట్స్ వచ్చాయి. సత్తుపల్లి యం.యల్.ఏ., వెంకటరెడ్డిగారు నాలుగు లక్షల ఎకరాలకు దుమ్ముగూడెం నుండి కాదు. నాలుగు లక్షల ఎకరాలలో రెండు లక్షల ఎకరాలు దుమ్ముగూడెం నుండి తీసుకోండని మరొక రెండు లక్షల ఎకరాల్లో డౌన్ స్ట్రీమ్ నుండి తీసుకోండని చెప్పారు. మళ్లీ యం.యల్.ఏల దగ్గర నుండి వచ్చిన సమాచారం తీసుకున్నారు. రాజశేఖర్‌గారు ఆరు నెలలు దీని కోసం పని చేశారు. టోటల్ ఎస్టిమేట్ ప్రిపేర్ చేశారు. దాని ప్రకారంగా సెకండ్ అడ్మినిస్ట్రేషన్ అప్రూవల్ డిసెంబర్ మూడున అంటే తొమ్మిది నెలల తరువాత సెకండ్ అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ ఇచ్చారు. దానిలో మొదటి రెండు లక్షల ఎకరాలకు అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ రు.1,681 కోట్లు అవుతుంది. మరొక రెండు లక్షల ఎకరాలకు రు.1,824 కోట్లు మొత్తం రు.3,505 కోట్లు అవుతుంది. ఇందులో లైన్ ఎస్టిమేట్ రు.726 కోట్లు .

మ.3.40

టోటల్ ఎస్టిమేషన్ రూ.205 కోట్లు, 2779 కోట్లు ఖర్చు అయింది. టెండర్లు పిలిచారు. నెక్స్ట్‌మంథ్ ఓపెన్ చేస్తారు. చంద్రబాబునాయుడు గారు 8 సంవత్సరాల 8 నెలల 9 రోజులు పనిచేశారు. ఆయనకు తెలిసిన కాంట్రాక్టర్లు చాలా మంది ఉన్నారు. నేను వచ్చిన తరువాత కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ ఒక్కడు లేడు. ఇంతకు ముందున్న కాంట్రాక్టర్లే నేడూ ఉన్నారు. వారి పార్టీ తరఫున ఎన్నికల్లో కంటెస్ట్ చేసిన కాంట్రాక్టర్లూ ఉన్నారు. అధికారులు వారే ఉన్నారు. ఈ రెండు పనులకు రూ.3505 కోట్లు అయ్యే ఖమ్మ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సంబంధించిన టెండర్లు కోట్ చేశాము. రూ.3505కోట్లు కాకుండా రూ.726 కోట్లు కోట్ చేయించి వారినే తీసుకోమనండి. రూ. 726కోట్లు కోట్ చేస్తే వారికే ఇచ్చేస్తాము. టెక్నికల్లీ క్వాలిఫైడ్ కాంట్రాక్టర్స్‌తో కోట్ చేయించమని చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకరరావు :- ఎల్లంపల్లి గురించి అడిగాము. దానిపై చెప్పమనండి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- కారణం లేకుండానే పూర్తిగా అకారణంగా ఏదో ఒక అంశాన్ని తీసుకువచ్చి మాపై బురద చల్లే ప్రయత్నం చేశారు. ఈ పనులు పూర్తి కాబడి, ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావడం జరిగితే మాకు వచ్చే క్రెడిట్‌ని ఎంతో కొంత తగ్గించే పరిస్థితి ఇది. అధికారులను డీమోరలైజ్ చేసి నేను చెప్పిన సమయానికి పనులు జరగకపోతే మమ్మల్ని ఎగతాళి చేసే పరిస్థితుల్లో ఉన్నారే తప్ప మరొకటి కాదు. ఈ సంవత్సరం పదివేల కోట్లు బడ్జెటులో కేటాయిస్తున్నామని అంటే ఎవరూ నమ్మలేదు.

(అంతరాయం)

ఇది తప్పు మరో ఆలోచన ఉండదా మీకు. మీరు తల క్రింద పెట్టి కాళ్లుపైకి చేసి తపస్సు చేసినా బడ్జెటులో ఇంత కేటాయింపులు చేయలేరు. సాంఘీక సంక్షేమంలో ఇంత బడ్జెట్ కేటాయించాము. ఇంత బడ్జెటు కేటాయిస్తామని మీరు కలలోనైనా ఊహించారా. తల క్రిందకు పెట్టి కాళ్లు పైకి చేసి తపస్సుచేయి జనార్ధన్. We know our duty. మేము ప్రజలకు ట్రాన్స్‌పరెంట్‌గా,

ఎఫీషియంట్‌గా, అకౌంటబుల్‌గా వాళ్ల పొలాలకు నీరు ఇస్తామా లేదా అనేదే మాకు లెఖ్ఖ. తప్పనిసరిగా చెపుతున్నాము. ఉన్న సిస్టంలో ఎంతో ట్రాన్స్‌పరెంట్‌గా ఎఫీషియంట్‌గా అకౌంటబుల్‌గా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము.

నాకున్న ప్రధానమైన సమస్య ఏమంటే, నాకు నా ప్రక్కన ఉన్న వారెవరైనా మైనర్ అబద్ధం చెప్పినా నాకు ఇష్టం ఉండదు. నా ప్రక్కన ఒకరు ఉండి మా ముఖ్యమంత్రి గారు రోజుకు 18 గంటలపాటు పనిచేస్తారని అన్నారు. నేను ఒప్పుకోలేదు. నేను 18 గంటలు పనిచేయడం లేదు. నేను ప్రతి రోజు రాత్రి 10.30 ని.లకు నిద్రపోతాను. ఉదయం 4.30 లేస్తాను. మధ్యాహ్నం ఒక అరగంట రెస్ట్ తీసుకొంటాను. నేను రోజుకు ఆరుగంటల పాటు నిద్రపోతాను. ఒక గంట సేపు వ్యాయామం చేస్తాను. పేపర్స్ చదువుతాను. నేను రోజుకి మూడు పూటల భోజనం చేస్తాను. రెండు పూటలా స్నానం చేస్తాను. అంతో ఇంతో సమయం భార్యా బిడ్డలతో ఉండాలికదా. ఇవన్నీ చేయడానికి నాకు రెండు, మూడు గంటలు పడుతుంది. ఇవన్నీ చూస్తే నేను రోజుకి 15 గంటల కంటే ఎక్కువ సేపు పనిచేయలేకపోతున్నాను. నేను 18 గంటల పాటు పనిచేస్తున్నానని నా ప్రక్కన వారు చెపితే నాకు బాధ వేస్తుంది. మొత్తం మీద నేను చేసే ప్రతి పని ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలి. ఉన్నది ఉన్నట్లు మాట్లాడి, నిజాన్ని నిర్భయంగా మాట్లాడాలన్నది నేను చిన్నప్పటి నుండి చేర్చుకొన్నాను. నిజానికి ఫైల్స్ విషయంలో చూపించడానికి ఏమాత్రం మాకు ఇష్టం లేదు. మేము ఫైల్స్ చూపించవద్దని గట్టిగా నిర్ణయించుకొన్నాము. కానీ, వారు చూపించిన కాగితాలు నూటికి నూరుపాళ్లు ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్స్. ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్స్. 420 డాక్యుమెంట్స్ అని రుజువు చేయడానికైనా ఫైల్స్ చూపించదలచుకొన్నాను. రేపటి నుండి ఫైల్స్ From tomorrow onwards , the files will be available with the Minister.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :– ఫైల్స్ మంత్రి గారి వద్ద కాదు. స్పీకర్ గారి దగ్గర పెట్టమని అన్నాము.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, లోకాయుక్త దగ్గర కొన్ని ఫైల్స్ ఉన్నాయి. లోకాయుక్త దగ్గర ఉన్న ఫైల్స్ తప్ప మిగిలిన ఫైల్స్‌ని ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన రిప్రజంటేటీవ్, అన్ని పార్టీలకు సంబంధించిన ఒక్కో రిప్రజంటేటీవ్, ఒక్కో పార్టీకి సంబంధించిన ఫ్లోర్ లీడర్‌కానీ, ఫ్లోర్ లీడర్ లేకపోతే మరో ఎమ్.ఎల్.ఏ. కానీ, మంత్రి గారితో మాట్లాడుకొని ఎప్పుడైనా ఫైల్స్ చూడవచ్చు. స్పీకర్ గార్ని ఎంబరాస్ చేసే ఉద్దేశ్యం మాకు లేదు. కారణమేమంటే, ప్రధాన ప్రతిపక్ష పార్టీ వారు, గడచిన కొన్ని రోజులుగా స్పీకర్ గురించి మాట్లాడిన మాటలను విన్నాము. We do not వ్విష్ to embarrass the speaker. ఆఖరుకి, స్పీకర్ గారి దగ్గర కొన్ని డాక్యుమెంట్ పంపించాల్సి వస్తే వారు సీల్డ్ కవర్ చేసి పంపించారు. స్పీకర్ గారంటే వారికి నమ్మకం లేదు. We do not want to bring the Speaker's position into embarrassment. The files will be available with the Minister. ఎప్పుడైనా చూడవచ్చు. వారు మంత్రి గారితో మాట్లాడుకొని చూడవచ్చు. నేను ఇదే సభలో సంవత్సరన్నర క్రితం చెప్పాను. భతృహరి సభాషితం లోనిది.

ఆరంభించరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై అరంభించి పరిత్యజింతురు మధ్యములు విఘ్నాయుక్తులై ధీరుల్

మిస్టర్ స్పీకర్ :– జనార్ధనరెడ్డి గారు the issue is over.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ఫైల్స్ ఈసారి ఎందుకు పెడుతున్నామంటే, వారు పెట్టిన ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్స్‌ని ఎక్స్‌పోజ్ చేయడానికే పెడుతున్నామని చెపుతున్నాను. but again I want to bring it to the kind notice of the Speaker that this can not become a precedent. ఆ రోజు పెట్టారు కాబట్టి ఈ రోజు పెట్టాలని అడిగే సమస్య రాకూడదు. వారు రోజు ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్స్ తెచ్చి, రోజూ ఫైల్స్ పెట్టమంటారు. మాకు మా ఆఫీసర్లకు వీటితోనే సరిపోతుంది.

మ. 3.50

MR. SPEAKER: The major issue has been resolved. The files are available with the Government.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చాలా వివరణాత్మకమైన సమాధానం చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఫైల్సు కూడా చూచుకోవడానికి అవకాశం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కనుక వారిని దయచేసి రమ్మనమని ఆహ్వానిస్తున్నాము. టైం ఫిక్స్ చేసుకుని , వారి కన్వీనియన్సును బట్టి వాళ్లు వచ్చి చూడవచ్చు. వారికి సందేహాలు గానీ ఇంకోటి గానీ ఉందని మరల చర్చ పెట్టకుండా సభను తమరు ఎడ్జర్న్ చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం )

MR. SPEAKER: Now files are available. You can look into them. మీరు ఎప్పుడైనా అక్కడికి వెళ్లి చూడవచ్చు.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సార్, ఈ ఫైల్సు అన్నీ కూడా ఎప్పుడూ మంత్రి గారి వద్ద సెక్రటేరియట్‌లో ఉంటాయి. ఇప్పుడు వాటిని మంత్రి గారి వద్ద పెట్టడం కరెక్టు కాదు. ఈ సభ ముందు వా టిని దయచేసి స్పీకరు ముందు ఉంచాలని మేము డిమాండు చేస్తున్నాము. ఆ లోపల వాళ్లు ఇచ్చినటువంటి నోటీసు ఏదయితే ఉందో దాన్ని గురించి కొన్ని సందేహాలు ఉన్నాయి. వాటికి సమాధానాన్ని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

MR. SPEAKER: The files are available with the Minister. ప్రభుత్వం ముందుకు వచ్చి ఫైల్సును ఇక్కడ ఉంచింది. అందువల్ల మళ్లీ దాని పైన మాట్లాడవద్దు. I will advise you to use that opportunity.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మీరు నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. ఇంకా మేము మా క్లారిఫికేషన్సు అడిగిన తర్వాతనే మీరు హౌస్‌ను అడ్జర్న్ చేయాలి.

( INTERRUPTIONS)

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మా డిమాండు ఫైల్సు స్పీకరు గారి వద్ద ఉండాలి. ఎప్పుడైనా ఈ సభలో ఈ విధంగా మంత్రి గారి వద్ద ఉంచుకుని చూడమనడం జరగలేదు. నేను గత 20 సంవత్సరాలుగా ఈ శాసన సభా సభ్యునిగా ఉన్నాను. మంత్రుల వద్దకు వెళ్లి ఫైల్సు చూసుకోమని చెప్పిన సంఘటన ఒక్కటి కూడా లేదు. స్పీకరు గారి వద్ద ఫైల్సు పెట్టిన సంప్రదాయం ఉంది. దానికి భిన్నంగా మనం చేయవద్దని నా మనవి. అదే విధంగా నేను మొట్టమొదట చర్చ జరిగినప్పటి నుంచి తమరిని రిక్వెస్టు చేస్తున్నాను. 10 నిమిషాలు నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని. క్లారిఫికేషన్సు అడగమని చెప్పారు. మీరు మీ మాట మీద నిలబడాలని కోరుతున్నాను. నేను ఒకటే చెబుతున్నాను , ప్రభుత్వం ఇచ్చిన నోట్ ప్రకారం ....

MR. SPEAKER: If you go into the subject, you will not get reply. Files are available with the Minister. ఇప్పుడు మీరు సబ్జెక్టు పైన అడగాలి అంటున్నారు. క్లారిఫికేషన్సు కావాలి అంటున్నారు.

(INTERRUPTIONS)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, జనార్దన రెడ్డి గారు పవర్ పర్చేజ్ ఎగ్రిమెంటు చూసుకోమని అంటే అలాగే చేశాము. ఆ డిమాండు వెంటనే ఆనాటి మంత్రివర్యులు గౌరవ కొత్తపల్లి సుబ్బారాయుడు ఆఫీసులో ఉన్నాయి, చూసుకోమన్నారు. ఇదేమీ కొత్త కాదు. ఆ రోజు సుబ్బారాయుడు గారి ఆఫీసులో పెడితే, వెళ్లిన వారందరికీ చక్కటి ఆతిథ్యం ఇచ్చి, ఫైల్సు చూపించి పంపించారు. అలాగే, లక్ష్మయ్య గారి వద్దకు వెడితే వెజిటేరియన్ తీసుకునే వారికి వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ తీసుకునే వారికి నాన్ వెజిటేరియన్ పెట్టించి, సకల మర్యాదలూ చేస్తారు. దయచేసి ఆసక్తి ఉన్న వారందరూ చూసి రండి. మీరు స్పీకరు గారికి ఏమేమో కాగితాలు పంపించి, అప్పుడే విశ్వాసం లేని వారు. మీరు ఆ కవరు విప్పకూడదని కండిషన్ పెట్టిన వారు. ఈవేళ గవర్నమెంటు సభకు ఫైల్సు చూపిస్తామని చెప్పారు. మీరు దయచేసి, ఇదేదో అని అనవద్దు. కొత్త కాదు, ఇది వరకే ఈ సాంప్రదాయం ఉంది. కనుక అర్థం చేసుకోవాలి. ఫైల్సు పెట్టము అంటే, పెట్టేంత వరకూ పెట్టండి అన్నారు. చూపిస్తామంటే, అక్కడ కాదు ఇక్కడ అంటారు. ఇక్కడ చూపిస్తాము అంటే, పొద్దున్న అంటారు. పొద్దున్న అంటే రాత్రికి చూపించాలి అంటారు. ఏం వాదనో ఏమిటో ఇది?

సా.4.00

శ్రీ నోముల నర్సింహయ్య:అధ్యక్షా, మేము 11 గంటలు చర్చ జరిగిన తరువాత ప్రభుత్వం 5 గంటలు ఎక్స్‌ప్లేషన్ తరువాత వాళ్లు మా అందరి డిమాండ్‌ను పురస్కరించుకొని మీ దగ్గర ఫైల్సు పెట్టడం కాకుండా మంత్రిగారు పెడతామని అంటున్నారు. మీరు ఒకసారి ఆలోచించండి, ప్రభుత్వం ఆలోచించాలి తమరి ద్వారా చెప్పేది ఏమంటే అయ్యా మీరు మంత్రిగారు దగ్గర పెడతారని అంటున్నారు ఒక టెక్నికల్ అసిస్టెంట్ లేకుండా ఎంఎల్ఎలకు పూర్తి వివరాలు తెలియదు అనేది ,డేట్ పెట్టి చేస్తే మంత్రిగారు దగ్గర వుంటే నివృత్తి చేసే వాళ్లు జడ్జి చేసే వాళ్లు ఎవరు వుండరు. మీ దగ్గర అయితే జడ్జి చేయడానికి వీలు వుంటుంది. మీరు చెప్పడానికి వీలు వుంటుంది . ఆ డేట్ నిర్ణయం చేసి ఒక టెక్నికల్ అసిస్టెంట్‌ని పార్టీకి ఒక్కరిని మీ దగ్గర పెడితే ఉపయోగం జరుగుతుంది. ప్రజలలో ఉన్నటువంటి ఆందోళన, ప్రజలలో ఉన్న అనుమానాలు నివృత్తి అవుతాయి. ఈ విషయంలో ప్రభుత్వం కూడా పరిగణలోకి తీసుకోవలసిన అవసరం వుంది. మీరు ఇప్పుడు దాకా చెప్పారు, పూర్తిగా అనుమానాలు నివృత్తి చేస్తాము. ప్రజాధనం అవినీతికి లోను రాకుండా చేస్తామని చెప్పారు. ఇప్పుడు మంత్రిగారి దగ్గరకి ఎవరి ఇష్టం వచ్చినప్పుడు వాళ్లుపోతే ఎట్లా, అసలు కనీసం ఒకడేట్ పెట్టి ఆ డేట్‌కు సంబంధించి ప్రతి పార్టీకి ఒక ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్స్‌ను చూడమని చెబితే తప్పా, ఇది పరిష్కారం అయ్యే దానికి ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ముసుగు వేసుకొని గుద్దుకుంటే ఎవరికి ఎన్ని తగిలాయే తెలియదు. ముసుగుతీసి కొట్టుకుంటే ఎవరు కొట్లాడినారు ఎవరు కొట్టినారో తెలుస్తుంది. అందుకని దయచేసి ఆ రకంగా టైమ్ పెట్టమనండి, టెక్నికల్ అసిస్టెంట్ ఇవ్వమనండి. తమరి దగ్గర పెడితే మొత్తం ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది, వీలు వుంది. అది ఆలోచించమనండి, ఇప్పుడు ప్రజల కోసం పెడుతున్నామని అంటున్నారు. తమరి దగ్గర 16 రోజులగా ఈ విషయం నానుతూ వున్నది. ఈనాని ఉన్న అంశానికి సంబంధించి ఈ రోజు 5 గంటలు ఇరిగేషన్ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత ఒక మంచి సిగ్నల్ పోవడానికి తమరి దగ్గర గౌరవంగా ఎదుర్కొనడానికి వీలువుంది, జడ్జి చేయడానికి వీలువుంది.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ఇది పట్టింపులు దీంట్లో కాదు మీరు అడిగారు. Government has come forward. They are available with the Minister.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, ఇదే ఇస్యూ మీరు సజెస్టు చేశారు. ఇన్‌క్లూడింగ్ లెఫ్టు పార్టీస్‌కి అపోజిషన్ పార్టీస్‌కి మీరు సజెస్టు చేస్తే మీ సజెషన్ తిరస్కరించారు. మీరు చెప్పిన డైరక్షన్ కూడా వినలేదు. అందుకని ప్రభుత్వం ఒకసారి వాళ్లు అడిగిన దానికి మేము ఒప్పుకొని మినిష్టర్ దగ్గర పెడతాము అంటే ఏం అబ్జె క్షన్? ఇంకా చర్చలు ఎందుకు సర్? ఇది బాగా లేదు. పిపిఎలు గురించి నేను అప్పుడు మంత్రి సుబ్బారాయుడు దగ్గరకు పోయాను మంచి ఫుడ్ పెట్టారు. అసలు సంతకాలు

అక్కడ ఏమి లేవు, ఒక్కటిన్నరరోజు నేను పోయాను ఆఫీసులో కూర్చోని చూశాను. అప్పటి ప్రిసిడెంటు , దాని ప్రకారం పెట్టారు లెట్ అజ్ ఫినిష్ నవ్.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, 16 రోజులుగా శ్రీపాదసాగర్ ప్రాజెక్టు మీద చర్చ జరిగింది. దాదాపు మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు 5 గంటలు దీనికి సమాధానం ఇచ్చారు. స్పీకర్ దగ్గర ఫైల్సు పెట్టామని అన్నాము, మంత్రిగారు సమక్షంలో పెడతామని అన్నారు, ఫర్వాలేదు. దేవేందర్‌గౌడ్‌గారి నుంచి డాక్యుమెంట్సు వచ్చినాయి, డాక్యుమెంట్సు పరిశీలించడానికి మంత్రిగారి సమక్షంలో టెక్నికల్ ఆఫీసర్ వుంటే, తరువాత మేము అందరం కూడా దానికి ఒక టైమ్ పెడితే తప్ప, ఏ పార్టీకి ఆ పార్టీ పోవాలి చూసుకోవాలి రావాలి అంటే పద్ధతి కాదు. దానికి సంబంధించిన డాక్యుమెంట్సు ఎంతవరకు కరక్టు ఉన్నాయి, ఎంతవరకు బోగస్ ఉన్నాయి, ఎంతవరకు ఫాల్సు ఉన్నాయి చూడడానికి టైమ్‌బౌండ్ ప్రోగ్రాము పెడితే బాగుంటుంది.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను అన్నది పొరపాటు అయితే ఉపసంహరించుకుంటాను అండీ, మీ కన్‌వీనియన్సుతో వెళ్లండి అన్నాను. అలా కాదు టైమ్ ఫిక్స్ చేయండి, ఆ టైమ్‌లో మేము అందరం వస్తామంటే మాకు ఏమి అభ్యంతరం లేదు. విడివిడిగా రమ్మంటే మిమ్ములను విడివిడిగా రమ్మనమని కాదు. మీరు మీ కన్‌వీనియన్స్ బట్టి దయచేసి రండి అన్నాను. కాని మిమ్ములను విడగొట్టాలని కాని కలిసి వుండే వాళ్లని విడగొట్టాలని గాని మాకు ఏమి లేదు. ఎవరు కలిసి వుంటారో వాళ్లు కలిసి ఉండండి కాని మీ సౌకర్యం కోసం నేను చెప్పాను. అది పొరపాటుగా వుంది అంటే నేను ఉపసహరించుకుంటాను, మీరుఅందరు కలిసి ఎప్పుడు అనుకుంటారో మంత్రిగారితో మాట్లాడి టైమ్ ఫిక్స్ చేసుకోండి, వెళ్లండి, నాకు ఏమి అభ్యంతరం లేదు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:అధ్యక్షా, బహుశ శాసన సభ చరిత్రలో 16 రోజులు ఒకే సబ్జెక్టుపైన చర్చ అనేది ఎప్పుడు కూడా జరగలేదు. ఈ 16 రోజులు చర్చ సందర్భంలో, నాతోబాటు ఉన్న శాసన సభ్యులకు నా పర్సనల్‌గా ఒక రిక్వెస్టు చేస్తున్నాను ఇక్కడ. 16 రోజులు అయినది శాసన సభ గౌరవానికి సంబంధించి ఒక సబ్జెక్టు ఇది. ఇక్కడ ఫోర్జరీ అయినాయా, ఫోర్జరీ కాలేదా, మీ ముఖ్యమంత్రిగారు మాట్లేడేటప్పుడు అనేక సందర్భాలు వచ్చినా మేము లేవకుండా అన్నీ విన్నాము. We expected a lot of information from him. ఈ యొక్క సబ్జెక్టు స్టార్ట్ అయిన తరువాత వాళ్లు ఒకసారి నిజామాబాదులో రెవ్యూ చేశారు, మరొకసారి కరీంనగర్ జిల్లా వెళ్లినప్పుడు రెవ్యూ చేశారు. కనుక వారు సరైనటువంటి సమాచారంతో వారు మాట్లాడుతారని మేము ఎక్స్‌పెక్టు చేశాము. ఒకసారి ఆలోచన చేయండి. ఈ క్వొశ్చన్ వేసేటప్పుడు కైండ్లీ మై రిక్వెస్టు యు 4, 4 ½ గంటలపైన సమాధానం ఉభయలు చెప్పినారు. మమ్ములను కూడా చాలా విషయాల మీద మాట్లాడారు. It is a credibility of the Members also. కనుక దయచేసి మీరు ఒక్క 10 నిమిషాలు అన్నా అన్‌ఇంటర్‌ప్రిటెడ్‌గా ఇవ్వాలని నేను ఎవర్నీ విమర్శించను, ఎవరి మీద అభండాలు వేయదల్చుకోలేదు. 16 రోజులు చర్చ జరిగిన తరువాత ప్రజానీకానికి ఇక్కడ నుంచి ఏమి సందేశం పంపుతున్నామో ఆలోచన చేసుకోవాలి.

మిష్టర్ స్పీకర్: మీరు క్లారిఫికేషన్సు అడిగేది ఏదో అడగండి. సబ్జెక్టు ఇస్యూ దాని మీద 10 రోజులు, 15 రోజలు చర్చ తరువాత అల్టిమేట్లీ Government has come to some conclusion. The conclusion is that the files will be placed before the Minister and all the Floor Leaders can look into them.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, వాళ్లు ఒకవేళ ఏ మాత్రం తప్పులేదు ఎలాంటి పొరపాట్లు లేనప్పుడు మొదటి రోజే ఫైళ్లకు అంగీకరించే వాళ్లు. కాని ఈ రోజు ఏమి జరిగిందో చెబుతున్నాను. ఇక్కడ ఉన్న సమాచారం ఏమిటి, వాళ్లు ఏవిధంగా బిల్డప్ చేశారో అనే విషయం పోవాలి. ఈ క్వొశ్చన్ వేసే ముందు ఇది ఏదో ఈ క్వొశ్చన్ లోపల గందరగోళం జరిగింది. కనుక దీంట్లో రిసెర్చి చేయాలి అని కాదు. నేను మొదట వెళ్లింది ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఏమి జరిగింది మేము కనుక్కోవాలని అసలు నీళ్లు వస్తున్నాయా

అని చెప్పిన సందర్భంలో ఇది అంతా బయటకు వెళ్లింది. ఎల్లంపల్లి లోపల 935 కోట్ల రూపాయలకు ఎస్టిమేట్ వేసి వాళ్లు పంపించారు లక్షా 36 వేల ఎకరాలకు ......................

మిస్టర్ స్పీకర్: 10 రోజులు చర్చ జరిగింది ప్రభుత్వం సమాధానం వచ్చింది. మళ్లీ దీనిపైన రెండు గంటలకు చర్చిస్తామంటే

(INTERRUPTIONS)

సా.4.10

డా. జి. విజయరామారావు: స్పీకర్ సర్, ఫైల్స్ మీ ముందు పెట్టాలనేది మొదటిరోజునుండి అన్ని పక్షాల ప్రధానమైన డిమాండ్. ఈనాడు ప్రభుత్వం నిజాయితీగా ఆరోపించిన విధంగా ఎక్కడా తప్పులు జరగలేదనే నిర్ణయానికి వచ్చి ఫైల్స్ పెట్టటానికి సిద్ధమైనది. ఇలాంటి సందర్భంలో మధ్యవర్తి ఎవరూ లేకుండా ఎవరికి వారు ఫైల్స్ చూసుకుంటే నిర్ణయించేది ఎవరు? దానిని రెక్టిఫైచేసే వారు ఎవరు? ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడితే ఎట్లా? సభలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ మాట్లాడుతున్నప్పటికీ ఫైల్స్‌చూసే అవకాశం కల్పించారు. ఎలాగూ ఫైల్స్ చూపించటానికి సిద్ధమయ్యారు కాబట్టి మీ ముందే వాటన్నింటినీ పెట్టి అన్ని పక్షాలవారిని పిలిచినట్లయితే బాగుంటుంది. ఆయా పక్షాలవారు ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకురానీయండి. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ను పార్టీలవారీగా తీసుకువచ్చి ఫైల్స్ చూపిస్తే తప్పేమి ఉంటుంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, 20 రోజులుగా ఈ ఇష్యూపైన చర్చించాము. ఆల్ పార్టీస్ ఒక అభిప్రాయం చెప్పటం జరిగింది. మా వెర్షన్ మేము చెప్పాము. గవర్నమెంట్ వెర్షన్ వారు చెప్పారు. మీ దృష్టికి ఒక చిన్న విషయం తీసుకువస్తాను. క్వశ్చన్ వేసినప్పుడు ఆ రోజు ఉన్న సమాచారం ప్రకారం ఫిగర్స్ ఇస్తే డాక్యుమెంట్స్‌ను వక్రీకరించి మాట్లాడే పరిస్థితి ఈ హౌస్‌లో వచ్చింది. గవర్నమెంట్ ఇచ్చిన డాక్యుమెంట్‌లోగాని, స్టేట్‌మెంట్‌లోగాని, నోట్‌లోగాని కాంట్రవర్సీ ఉందని చూపించినప్పటికీ వివరాలు చెప్పే పరిస్థితిలో ప్రభుత్వంలేదు. అందుకనే అడుగుతున్నాము. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు 5 గంటలపాటు మాట్లాడారు. నన్నుగాని, తెలుగుదేశంపార్టీనిగాని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. భరించాము. ఎందుకంటే మేము ఎల్లంపల్లి ఇష్యూ తీసుకువచ్చి వాస్తవాలు బయటకు రావాలని ప్రయత్నించాము. మేము ఎందుకు చెబుతున్నామో మీరు వినాలి. చిన్న ఎగ్జాంపుల్ చూస్తే మంత్రిగారు ఒప్పుకున్నారు..........................(అంతరాయం)

MR. SPEAKER: You have to kindly understand. Don't go into the subject. Matter is already settled. The question is that the concerned files will be available with the government as demanded by all of you. పది, పన్నెండు రోజుల చర్చ జరిగిన తరువాత they came forward and ready to keep the files before the Minister. Further, if there is any demand from your side, please put forward.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇప్పుడే నోముల నర్సింహయ్యగారు చెప్పారు. వెంకటరెడ్డిగారు, విజయరామారావుగారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఫైల్స్ మంత్రివద్ద పెట్టుకుని ఎప్పుడో ఒకసారి రండి, చూసుకోండని అనటం కరెక్ట్ కాదు. ఒక చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. 18వ తేదీనాడు సి.ఇ.గారు ఎస్.ఇ.గారికి ఫోన్‌చేసి సి-1లో పెట్టమని చెప్పారు. 17వ తేదీ సాయంత్రం రెండుసార్లు లాగాన్ అయ్యారు. అంటే మొత్తం రికార్డ్స్ అన్నీ టాంపర్ అయ్యాయి. రికార్డ్స్ తారుమారు అయ్యాయి. ప్రభుత్వం కావాలనే బుల్‌డోజ్ చేయటానికి ప్రయత్నిస్తోంది. 17వ తేదీ సాయంత్రం 7.13 నిమిషములకు ఈ ఐ.బి.ఎమ్.ను కేన్సిల్ చేస్తూ, ఇది ఎవరు చేశారని అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్: మీరు వినాలి. Files will be kept with the minister. That is the government's stand. You wanted the files to be kept here.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సర్, ఒక్క విషయం అర్ధంచేసుకోవాలి. 16 రోజుల చర్చ జరిగింది, 20 రోజుల చర్చ జరిగింది అని అంటున్నారు. దీనికి ఎవరు కారణం? తప్పుడు డాక్యుమెంట్స్ ఇక్కడ పెట్టి, తప్పుడు పేపర్స్ తీసుకువచ్చి పెట్టామని ప్రతిపక్ష నాయకుడు స్వయాన ఒకటి, రెండుసార్లు చెప్పి, వారే ఈ చర్చకు కారకులై సభా సమయాన్ని వృధాచేసినందుకు క్షమార్పణ కోరకుండా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారిగురించి ఒక విషబీజాన్ని ప్రజలలోకి పంపారు, అనుమాన బీజాన్ని ప్రజల్లోకి పంపారు. అది తొలగించుకోవటానికై మీవద్ద ఫైల్స్ పెట్టటానికి కూడా మాకు ఎటువంటి ఇబ్బందిలేదు. కాని వారు మిమ్మల్ని, మీ స్థానాన్ని అవమానపరచారు. వారు ఇచ్చిన పేపర్స్ సీల్డ్‌కవర్‌లో పెట్టి స్పీకర్‌గారూ, ఇది మీరు ఓపెన్‌చేయటానికి వీలులేదని ఒకటికి నాలుగుసార్లు చెప్పి రహస్యంగా, అతి రహస్యంగా ఉంచటానికి ప్రయత్నించారు. అవి తప్పుడు పేపర్స్ కాబట్టే, దొంగ డాక్యుమెంట్స్ కాబట్టే, ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్స్ కాబట్టే ఈరోజు ధైర్యంలేకుండా............... .........(అంతరాయం)

MR. SPEAKER: Let me clarify one point. Now, the issue is that the files will be kept before the minister. Is there any data or procedure to be adopted in this regard?

SRI K. ROSAIAH: Sir, any date convenient to the opposition members can be fixed up. మాకేమి అభ్యంతరం లేదు. లక్ష్మయ్యగారూ, మీరు లేచి టైమ్, డేట్ చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, డిమాండ్ ఒప్పుకున్నాము. ఫైల్స్ పెడతామని అంటున్నారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు పెడతారని అంటున్నారు? వారిని అడగమనండి. వారి కన్వీనియెంట్ ప్రకారం ఎప్పుడు పెట్టమంటే అప్పుడు పెడతాము.

MR. SPEAKER: The House is adjourned to meet again at 8.30 AM tomorrow, i.e., Wednesday, the 22nd day of March, 2006.

(The House then adjourned at 4.17 PM to meet again at 8.30 AM tomorrow, i.e., on Wednesday, the 22nd day of March, 2006.)